
87. రాక్షసుల భయం అనే సమాసానికి విగ్రహ వాక్యాన్ని గుర్తించండి.
1) రాక్షసులకు భయం 2) రాక్షసుల యొక్క భయం
3) రాక్షసులయందు భయం
4) రాక్షసుల వలన భయం

88. సంస్కరణ పాఠాన్ని రాసిన వారు?
1) నండూరి రామ్మోహనరావు
2) ఉప్పల లక్ష్మణరావు 3) కందుకూరి వీరేశలింగం
4) గురజాడ అప్పారావు

కింది పద్యాన్ని చదివి ప్రశ్నలకు సరైన సమాధానాలు రాయండి.

కటకటలాడుతున్నా కనికరించని మేఘాన్ని
నేలపై చినుకుల శతకంగా ఆవిష్కరిద్దాం!
పచ్చని చెట్లను గొడుగులు జేసి
పసికొనలాంటి వర్షపు చినుకును ఆహ్వానిద్దాం!
నేల పొరలు మూట గట్టిన నీటి ముత్యాలను
నేల హృదయంలో పొదిగించుదాం!

89. నేల హృదయంలో పొదిగించుదాం అంటే .....
1) చెరువులను నిర్మిస్తాం 2) సముద్రాలను నిర్మిస్తాం
3) ఇంకుడు గుంతలు నిర్మిస్తాం 4) వైర్లు పండిస్తాం

90. పచ్చని చెట్లు భూమికి....
1) గొడుగుల వంటివి 2) మేఘాల వంటివి
3) ముత్యాల వంటివి 4) చాప వంటివి

91. ఓ యామంత్రణంబునందగు - ఆ మంత్రము అంటే
1) వేరు 2) పిలుపు 3) మర్యాద 4) అన్యాయం

92. ఎవరి శైలి అద్భుతమైన గ్రాంథిక భాషా ప్రవాహంతో సున్నితమైన వ్యంగ్యంతో, చురుక్కుమనే హాస్యంతో అలరారుతుంది?
1) పానుగంటి లక్ష్మీనరసింహం
2) చిలకమర్తి లక్ష్మీనరసింహం
3) మునిమాణిక్యం నరసింహారావు
4) మొక్కపాటి నరసింహారావు

93. పల్లెటూరు అనే సంధి రూపంలో అదనంగా చేరిన వర్ణం?
1) ట 2) టు 3) టూ 4) ట్

94. తీర్మానములు గావించియున్నారు - ఈ వాక్యానికి ఆధునిక రూపం?
1) తీర్మానాలు చేస్తున్నారు 2) తీర్మానాలు చేస్తారు
3) తీర్మానాలు చేశారు 4) తీర్మానాలు చేయవచ్చు

95. కొడిగట్టిన సూర్యుడు అనే వచన కవిత్వ కథల సంపుటి ఎవరిది?
1) శిలా వీర్రాజు 2) అనిశెట్టి సుబ్బారావు
3) ఆవంత్స సోమసుందర్ 4) జ్వాలాముఖి

96. మ్యూజింగ్స్ ప్రక్రియలో రచనలు చేసినవారు?
1) శ్రీపాద సుబ్రహ్మణ్య శాస్త్రి 2) త్రివిక్రమ్ 3) చలం 4) శ్రీశ్రీ

97. మార్కండేయ పురాణంలో శ్రోత?
1) పరీక్షిత్ మహారాజు 2) జనమేజయుడు
3) వైశంపాయనుడు 4) క్రోష్టి

98. తిర్యక్కులంటే?
1) అచేతనాలు 2) పశుపక్ష్యాదులు
3) నీటిలో తిరిగేవి 4) ఆకాశంలో తిరిగేవి

99. ఆ - ఈ - ఏ అనేవి?
1) ఉపసర్గలు 2) ప్రత్యయాలు
3) అవ్యయాలు 4) సర్వనామాలు

100. లలనా జనాపాంగ వలనావ సదనంగా ద్యోప్రసంగ ..... ఈ పద్యపాదం ఏ గ్రంథంలోది?
1) వసుచరిత్ర 2) మనుచరిత్ర
3) పారిజాతాపహరణం 4) రాజశేఖర చరిత్ర

101. కేంద్ర సాహిత్య అకాడెమీ అవార్డు అందుకున్న జానపద సాహిత్య గ్రంథం ఏది?
1) జానపద గేయ గాథలు
2) జానపద గేయ వాఙ్మయ చరిత్ర
3) స్త్రీల రామాయణపు పాటలు
4) జానపద వాఙ్మయం - ఒక పరిశీలన

102. 'ప్రాచీన గాథాలహరి' రచించినవారు ఎవరు?
1) వేమూరి శ్రీనివాసమూర్తి
2) ముసునూరు వేంకటశాస్త్రి
3) పిలకా గణపతిశాస్త్రి 4) శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి

103. భృంగం అనే పదానికి వ్యుత్పత్త్యర్థం-
1) రెక్కలు కలిగింది 2) తేనెను తాగేది
3) వేగంగా వెళ్లగలిగేది 4) నీలిమను భరించేది

104. రాయలు అనే పదానికి ప్రకృతిని గుర్తించండి.
1) తేడు 2) రాట్టు 3) రాజు 4) రాజ

105. అర్థము ధర్మము వలెను ధర్మము అర్థము వలెను నీయందు లక్ష్మీ సమన్వితంగా నున్నది - దీనిలో అలంకారం..
1) ఉపమేయోపమ 2) ఉల్లేఖం
3) అనన్వయం 4) దీపకం

106. 'గూడు కోసం గువ్వలు' అనే రచన ఎవరిది?
1) నండూరి రామ్మోహనరావు
2) పులికంటి కృష్ణారెడ్డి
3) బాలగంగాధర తిలక్ 4) ఆవంత్స సోమసుందర్

107. పునర్జన్మ నాటకం రాసినవారు-
1) వావి కొలను సుబ్బారావు
2) పానుగంటి లక్ష్మీనరసింహం
3) బెల్లంకొండ రామదాసు 4) జ్వాలాముఖి

108. వజ్రాయుధం అనే పదానికి పర్యాయపదం కానిది?
1) పవి 2) జీమూతం 3) కులిశం 4) అశని

109. కిందివాటిలో ఏది దంత్యయుక్తంగా కనిపిస్తుంది?
1) జెజ్జి 2) చెలి 3) చిలుక 4) రాజు

110. పూర్వ మండలంలో ఏ భాషా పదాలు అధికంగా చేరతాయి?
1) ఒరియా 2) కన్నడం 3) ఉర్దూ 4) తమిళం

111. యుష్మదర్థక సర్వనామానికి ఉదాహరణ-
1) వాడు 2) ఆమె 3) నేను 4) నీవు

112. దక్షిణాంధ్ర యుగంలో మిక్కిలి ప్రసిద్ధి చెందిన ప్రక్రియ
1) తోలుబొమ్మలాటలు 2) కూచిపూడి భాగవతం
3) కోలాటం 4) యక్షగానం

113. పండు పండుకు ముప్పది విత్తులు. పదిహేను నలుపు, పదిహేను తెలుపు అనేది-
1) చమత్కారమైంది 2) ధ్వని ప్రధానమైంది
3) పదకల్పన కలది 4) తాత్వికమైంది

114. పాల్కురికి సోమన ఏ గ్రంథంలో పిచ్చుకకుంట్లు ప్రస్తావన తెచ్చారు?
1) అనుభవసారం 2) పండితారాధ్య చరిత్ర
3) బసవోదాహరణలు 4) బసవ పురాణం

115. తథాగతుడు అంటే ఎవరు?
1) అశోకుడు 2) విష్ణువు
3) గౌతమ బుద్ధుడు 4) ఇంద్రుడు

116. య - హ అనే అక్షరాలకు తమలో తాము 'యతి' చెల్లితే అది ఏ యతి?
1) భిన్న యతి 2) ఋజు యతి
3) అభేద యతి 4) విశేష యతి

117. కిందివాటిలో ఏ పద్యంలో ఎక్కువగా సూర్య గణాలు ఉంటాయి?
1) సీసం 2) ద్విపద 3) తేటగీతి 4) ఆటవెలది

Key

86-2	93-4	100-1	107-3	114-2
87-4	94-3	101-2	108-2	115-3
88-1	95-1	102-3	109-4	116-2
89-3	96-3	103-4	110-1	117-4
90-1	97-4	104-3	111-4	
91-2	98-2	105-1	112-4	
92-1	99-4	106-2	113-1	

ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజబిలిటీ టెస్ట్

పేపర్ - 2 (ఎ) తెలుగు మోడల్ పేపర్

No.of Questions: 150 | Marks: 150 | Time: 2.30 hrs

(నిన్నటి తరువాయి)

118. త్యాగోద్దేశ్యంలో వచ్చే కారకం?
1) ద్వితీయ 2) చతుర్థి
3) తృతీయ 4) పంచమి

119. వచనాలను ఎవరు చూళికలు అని పేర్కొన్నారు?
1) కృష్ణమాచార్యులు 2) విన్నకోట పెద్దన
3) అప్పకవి 4) విశ్వనాథుడి స్థానాపతి

120. శ్రీవేంకటేశ్వరస్వామి కిందివాటిలో ఏ కావ్యాన్ని అంకితం పొందాడు?
1) ఆంధ్రనాయక శతకం 2) విజయ విలాసం
3) ఆముక్తమాల్యద 4) చంద్రికా పరిణయం

121. 'విగ్రహ తంత్ర విమర్శనం' అనే విమర్శన గ్రంథాన్ని రచించినవారు?
1) కందుకూరి వీరేశలింగం
2) వేదం వేంకటరాయశాస్త్రి
3) కట్టమంచి రామలింగారెడ్డి
4) కొక్కొండ వేంకటరత్నం పంతులు

122. 'అభినవ తిక్కన' బిరుదు పొందినవారు?
1) తుమ్మల సీతారామ్మూర్తి చౌదరి
2) పుట్టపర్తి నారాయణాచార్యులు
3) కందుకూరి వీరేశలింగం
4) వానమామలై వరదాచార్యులు

123. కాస్త ఆ పుస్తకమును అందుకో - అనేది ఏ వాక్యం?
1) విధ్యర్థకం 2) నిశ్చయార్థకం
3) ప్రార్థనార్థకం 4) సంభావనార్థకం

124. ఎవరి కవిత్వం ఉద్దండ లీలతో అలరారుతూ ఉంటుంది?
1) తిక్కన 2) ఎఱన
3) నన్నయ 4) వేములవాడ భీమకవి

125. 'పసురాయ కవి' అని ఎవరిని పిలుస్తారు?
1) నార్ల చిరంజీవి
2) శిష్ట్లా ఉమామహేశ్వరరావు
3) ఆవంత్స సోమసుందర్
4) వడ్డాది సుబ్బారాయుడు

126. భాస్కర రామాయణంలో ఎక్కువ భాగాలను రాసినవారు?
1) భాస్కరుడు 2) మల్లికార్జున భట్టు
3) అయ్యలార్యుడు 4) కుమార రుద్రుడు

127. 'గుణాలతో ఏర్పడే రీతి కావ్యాత్మ' అని నిర్వచించినవారు?
1) అభినవ గుప్తుడు 2) భామహుడు
3) వామనుడు 4) దండి

128. 'తొలి స్త్రీవాద విప్లవ రచయిత్రి'గా పేరు పొందిన వారు?
1) సావిత్రి 2) రేవతీదేవి
3) విమల 4) మహాజాబీన్

129. 'మును మార్గ కవిత లోకంబున వెలియఁగ దేశ కవిత పుట్టించిరి' అని నన్నెచోడుడు ఏ రాజులను ప్రస్తావించాడు?
1) పల్లవులు 2) కాకతీయులు
3) చాళుక్యులు 4) గుప్తులు

130. అలరుబోడి అనేది ఏ సమాసం?
1) బహువ్రీహి 2) నఞ్‌తత్పురుష
3) ఉపమాన పూర్వపదం 4) ఉపమాన ఉత్తరపదం

131. ఆ దుర్యోధనుడంత మాత్రమును జేయం జాలడో గాని పెం - ఈ పద్యపాదంలో బేసి గణాలు ఏవి?
1) ర, భ, భ, వ 2) ర, భ, ర, వ
3) న, భ, ర, వ 4) ర, భ, ర, ర

132. అనుచిత విభాగానికి ఉదాహరణలు-
1) ఒయ్యారం - వయ్యారం 2) ఆమంత్రణ - ఆమెత
3) కిళి + కళ = చిలుకలు 4) తర్వాత - తరువాత

133. నీతి శతకాల్లో మొదటిది?
1) వృషాధిప శతకం 2) వేమన శతకం
3) సుమతీ శతకం 4) నారాయణ శతకం

134. పొడుపు కథలో కనిపించే అలంకారం?
1) రూపకం 2) ఉపమ
3) దృష్టాంతం 4) రూపకాతిశయోక్తి

135. సిద్ధ సమాసానికి ఉదాహరణ-
1) రాజు నాజ్ఞ 2) సిరిచెలువుడు
3) తటాకోదకము 4) సిరివల్లభుడు

136. కిందివాటిలో న్యూన ప్రామాణిక రూపం కానిది-
1) కూడు 2) భారతం 3) బువ్వ 4) అలు

137. కింది ఏ మండలంలో ప్రజలు ద్వితీయా విభక్తికి బదులుగా షష్ఠీ విభక్తిని వాడుతున్నారు?
1) పూర్వ మండలం 2) దక్షిణ మండలం
3) మధ్య మండలం 4) ఉత్తర మండలం

138. 'ప్రతి వ్యక్తి మాట్లాడేది మాండలికమే కానీ భాష కాదు. మాండలికాల సమాహారమే భాష' అని నిర్వచించింది?
1) సఫేర్ 2) మోనియల్ విలియమ్స్
3) హీమనీ 4) మాక్స్‌ముల్లర్

139. మాక్స్‌ముల్లర్ ప్రతిపాదించిన భాషోత్పత్తి వాదం-
1) టట్ వాదం 2) ధ్వన్యనుకరణ సిద్ధాంతం
3) డింగ్-డాంగ్ వాదం 4) ధాతుజన్య వాదం

140. అధికార భాషా సంఘం ఏ సంవత్సరంలో ఏర్పడింది?
1) 1974 2) 1964 3) 1966 4) 1970

141. 'త్రిభాషా సూత్రం వల్ల ఏ భాషకు స్థానం లేకుండా పోయింది' అని కె.ఎం. మున్షీ వాపోయారు?
1) సంస్కృతం 2) ఆంగ్లం 3) ఉర్దూ 4) తెలుగు

142. పాత్రోచిత భాష పేరిట ఎవరు ఆధునిక భాషకు స్థానం కల్పించారు?
1) గురజాడ అప్పారావు
2) గిడుగు రామ్మూర్తి పంతులు
3) కందుకూరి వీరేశలింగం
4) వేదం వేంకటరాయశాస్త్రి

143. జాతీయాలు - నుడికారాలు అనేవి ఏ జ్ఞానానికి చెందిన అంశాలు?
1) విషయ జ్ఞానం 2) భాషా జ్ఞానం
3) సాహిత్య జ్ఞానం 4) లోక జ్ఞానం

144. 'విద్యార్థులు వేమన పద్యాలు సేకరించి చదువు తారు' అనేది ఏ స్పష్టీకరణకు చెందుతుంది?
1) అవగాహన 2) రసానుభూతి
3) భాషాభిరుచి 4) సముచిత మనోవైఖరులు

145. ప, ఫ, బ, భ, మ అనేవి-
1) కంఠ్యాలు 2) మూర్ధన్యాలు
3) దంత్యాలు 4) ఓష్ఠ్యాలు

146. ఉచ్చారణ, వర్ణక్రమానికి సరైన సమన్వయం కుదిర్చి, విద్యార్థుల రచనల్లో వర్ణక్రమ దోషాలు లేకుండా చేయడానికి తోడ్పడేది?
1) ఉక్తలేఖనం 2) కాపీ లేదా ఒరవడి
3) దృష్ట లేఖనం 4) పాఠ్యపుస్తక పఠనం

147. సంవత్సరానికి ఒక తరగతికి నిర్ణయించిన పాఠ్య ప్రణాళికలోని అంశాలను నెలలవారీగా విభజించడాన్ని ఏమంటారు?
1) పాఠ్య పథకం 2) విద్యా ప్రణాళిక
3) సమగ్ర పథకం 4) వార్షిక ప్రణాళిక

148. 'అత్తునకు సంధి బహుళము' అనే సూత్రం ఏ వ్యాకరణానికి చెందింది?
1) వర్ణనాత్మక వ్యాకరణం 2) చారిత్రాత్మక వ్యాకరణం
3) తులనాత్మక వ్యాకరణం 4) 1, 3

149. సంవత్సరంలో ఎన్ని సంగ్రహణాత్మక మూల్యాంకనాలు చేస్తారు?
1) ఒకటి 2) రెండు 3) మూడు 4) నాలుగు

150. సంగీత వాయిద్యాలు ఏ బోధనోపకరణానికి చెందినవి?
1) దృశ్య బోధనోపకరణాలు
2) శ్రవ్య బోధనోపకరణాలు
3) దృశ్య, శ్రవ్య బోధనోపకరణాలు 4) పైవేవీకావు

Key

118-2	125-4	132-3	139-3	146-1
119-1	126-2	133-3	140-1	147-4
120-3	127-3	134-4	141-1	148-1
121-4	128-1	135-3	142-4	149-2
122-1	129-3	136-2	143-2	150-1
123-3	130-1	137-1	144-3	
124-4	131-2	138-4	145-4	

ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజబిలిటీ టెస్ట్ (ఏపీ టెట్)

పేపర్ - 2 (ఎ) మ్యాథ్స్, సైన్స్ మోడల్ పేపర్

No.of Questions: 150 | Marks: 150 | Time: 2.30 hrs

CHILD DEVELOPMENT AND PEDAGOGY

1. పుట్టిననాటికి తల నిలపలేని శిశువు 4 నెలల వయసు వచ్చేసరికి ఎలాంటి శిక్షణ లేకుండా తల నిలపగలుగుతున్నాడు. అయితే ఆ శిశువు నాలుగు నెలల్లో తల నిలపగలగడం అనేది దేన్ని తెలియజేస్తుంది?
1) పెరుగుదల 2) వికాసం
3) పరిపక్వత 4) అభ్యసనం

2. నందన్ అనే శిశువు అన్నప్రాసన సమయంలో తనకు ఎదురుగా కనిపిస్తోన్న పుస్తకాన్ని తీయడానికి ముందుగా భుజాన్ని, మోచేతిని ఉపయోగించిన తర్వాత మణికట్టు, చేతివేళ్లను ఉపయోగించి తీస్తే ఇది ఏ వికాస నియమం?
1) వికాసాన్ని ప్రాగుపత్తికరించవచ్చు
2) వికాసం సమీప దూరస్థ దిశగా జరుగుతుంది
3) వికాసం ఏకీకృత మొత్తంగా జరుగుతుంది
4) వికాసం అవిచ్ఛిన్నమైంది

3. అన్నం తినడం, వస్త్రధారణ, స్నానం చేయడం అనే కృత్యాలతో నైపుణ్యాన్ని పెంపొందించుకోవడం ఏ దశ?
1) శైశవ దశ 2) పూర్వబాల్య దశ
3) ఉత్తరబాల్య దశ 4) యవ్వనారంభ దశ

4. ఎవరూ చెప్పకుండా ట్రాఫిక్ నియమాలను పాటించడం, రోడ్డుకు ఎడమ వైపు నడవడం, చెత్తను చెత్త బుట్టలోనే వేయడం చేసే విద్యార్థి కోల్‌బర్గ్ ప్రకారం ఏ దశకు చెందుతాడు?
1) ఉత్తర సాంప్రదాయ స్థాయి
2) సాంప్రదాయ స్థాయి
3) పూర్వ సాంప్రదాయ స్థాయి
4) శైశవ సాంప్రదాయ స్థాయి

5. తన తాత పేరు అడిగితే చెప్పగలిగే శిశువు ఆ తాత మనవడి పేరు ఏమిటని అడిగితే చెప్పలేకపోతే పియాజె ప్రకారం ఆ శిశువు ఏ దశకు చెందుతాడు?
1) స్వీయ కేంద్రీకృత భావన - మూర్తప్రచాలక దశ
2) కన్జర్వేషన్ భావన - అమూర్తప్రచాలక దశ
3) అహంకేంద్రీకృత భావన - ఇంద్రియ చాలకదశ
4) ఏకమితి భావన - పూర్వ ప్రచాలక దశ

6. రవి, రాము అనే ఇద్దరు అన్నదమ్ములో రవి అందంగా, పొడవుగా ఉంటాడు, సాధారణ ప్రజ్ఞ కలవాడు. రాము అందవిహీనంగా ఉన్నప్పటికీ అత్యున్నత ప్రజ్ఞా సామర్థ్యం కలిగి ఉన్నట్లయితే దీన్ని సమర్థించే మెండల్ అనువంశిక నియమం ఏది?
1) సారూప్య నియమం 2) వైవిధ్య నియమం
3) ప్రతిగమన నియమం 4) ఏదీకాదు

7. కిందివాటిలో సామూహిక ఆశ్చిక పరీక్ష కానిది ఏది?
ఎ) ఆర్మీ జనరల్ క్లాసిఫికేషన్
బి) ఆర్మీ ఆల్ఫా పరీక్ష సి) ఆర్మీ బీటా పరీక్ష
1) ఎ మాత్రమే 2) బి మాత్రమే
3) ఎ, బి 4) సి మాత్రమే

8. దర్పిత ఎప్పుడూ టీవీలో వచ్చే కార్టూన్ సీరియల్స్ చూస్తుంది. హాసిని అంగం చాలా కష్టమైన సబ్జెక్టుగా భావిస్తుంది. అయితే వాళ్ల కలిగి ఉన్న మనో వైజ్ఞానిక అంశాలు వరుసగా-
1) సహజ సామర్థ్యం, అభిరుచి 2) అభిరుచి, వైఖరి
3) వైఖరి, అభిరుచి
4) అభిరుచి, సహజ సామర్థ్యం

9. 'Educational Determinism' గ్రంథ రచయిత?
1) డబ్ల్యు.సి. భాగ్లే 2) ఎలిజబెత్ హార్లాక్
3) పియాజె 4) బినే

10. వైయక్తిక భేదాలకు సంబంధించి సరికాని అంశం?
1) ప్రజ్ఞ అనే అంశంలో వైయక్తిక భేదాలుంటాయి
2) వ్యక్తుల భౌతిక అంశాల్లో కనిపిస్తాయి
3) సమరూప కవలల్లో వైయక్తిక భేదం ఉండదు.
4) వ్యక్తుల అన్ని రంగాల్లో వైయక్తిక బేదాలు కనిపిస్తాయి

11. మనస్విని సరిగా చదవడంలేదని తల్లి దండించింది. అప్పుడు మనస్విని ఆ కోపాన్ని తన చెల్లెలు నిత్యపై చూపించింది. అయితే ఆమె ఉపయోగించిన రక్షక తంత్రం ఏది?
1) పరిహారం 2) విస్తాపనం
3) దమనం 4) హేతుకీకరణం



12. రాము అనే వ్యక్తి భయానికి గురికావడం వల్ల గుండె వేగం, రక్తపీడనం కూడా పెరిగాయి. అయితే రాములో సంభవించే ఈ మార్పుకి కారణమైన గ్రంథి ఏది?
1) పీయూష గ్రంథి 2) అడ్రినల్ గ్రంథి
3) అవటు గ్రంథి 4) క్లోమ గ్రంథి

13. తరుణ్‌కు డీఎస్సీ కోచింగ్‌కు వెళ్లి చదువుకోవాలని ఉంది కానీ ఎట్టి పరిస్థితుల్లో ఫీజు మాత్రం కట్టాలని లేదు. ఇలాంటి సందర్భంలో అతడు ఎదుర్కొంటోన్న సంఘర్షణ?
1) ఉపగమ- ఉపగమ 2) ఉపగమ- పరిహార
3) ద్విఉపగమ - పరిహార 4) పరిహార - పరిహార

14. కిందివాటిలో మూర్తిమత్వ లక్షణం కానిది?
1) జ్ఞానాత్మక, భావావేశ అంశాలను కలిగి ఉంటుంది
2) మూర్తిమత్వం అద్వితీయమైంది
3) మూర్తిమత్వం స్థబ్దంగా ఉంటుంది
4) మూర్తిమత్వ వికాసం పరిసరాలపై కూడా ఆధారపడి ఉంటుంది

15. డీఎస్సీలో మొదటి ర్యాంకు సాధించిన వ్యక్తిని తన అనుభవాలను చెప్పమనడం అనేది ఏ రకమైన పద్ధతికి ఉదాహరణగా చెప్పవచ్చు?
1) వ్యక్తిచరిత్ర పద్ధతి
2) సాధారణ పరీక్ష పద్ధతి
3) ప్రయోగాత్మక పద్ధతి 4) అంతఃపరీక్షణా పద్ధతి

16. ఆల్బర్ట్ అనే 11 నెలల శిశువుపై వాట్సన్ ప్రయోగం నిర్వహిస్తున్నప్పుడు అనుకోకుండా ఆల్బర్ట్‌కు తీవ్ర జ్వరం రావడంతో పరిశోధన మధ్యలో ఆగిపోయింది. అయితే అనుకోకుండా జ్వరం అనేది ఏ చరం?
1) స్వతంత్ర చరం 2) పరతంత్ర చరం
3) మధ్యస్థ చరం 4) ఉద్దీపనా చరం

17. CAVD పరీక్షను రూపొందించినవారు ఎవరు?
1) థార్న్‌డైక్ 2) ధర్‌స్టన్
3) బినే 4) గోల్‌మన్

18. అభ్యసన ప్రక్రియ అనేది-
1) తరగతి సన్నివేశాల్లో మాత్రమే సంభవించే ప్రక్రియ
2) బోధనా సమయంలో మాత్రమే జరుగుతుంది
3) ఎప్పుడైనా ఎక్కడైనా జరగవచ్చు
4) అభ్యసనం కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లో జరుగుతుంది

19. విద్యార్థులు తమకు ఇష్టమైన ఉపాధ్యాయుడి బోధనా విధానాన్నిగానీ క్రీడాకారుడి ఆట విధానాన్నిగానీ అన్ని కారణాలతో పరిశీలించడం అనేది-
1) యత్నదోష అభ్యసనం 2) పరిశీలనా అభ్యసనం
3) శాస్త్రీయ నిబంధనం 4) అంతర్‌దృష్టి అభ్యసనం

20. 'మెంటాలిటీ ఆఫ్ ఏప్స్' గ్రంథ రచయిత?
1) థార్న్‌డైక్ 2) కోహిలర్ 3) వర్థిమర్ 4) కోఫ్కా

21. ఉపాధ్యాయుడు విద్యార్థులకు ఒక ప్రశ్నావళిని ఇచ్చి, ఆ విద్యార్థులు ఇచ్చే ప్రతి రెండు సరైన ప్రతిస్పందనలకు పునర్బలనం కల్పిస్తున్నట్లయితే స్కిన్నర్ ప్రకారం ఇది ఏ రకమైన పునర్బలన నియమం?
1) స్థిర నిష్పత్తి పునర్బలనం
2) స్థిరకాల వ్యవధి పునర్బలనం
3) నిరంతర పునర్బలనం
4) చరశీల పునర్బలనం

22. బండూరా పేర్కొన్న పరిశీలనా అభ్యసన ప్రక్రియలో దశల వరుస క్రమం-
1) ధారణ -పునరుత్పాదనం - అవధానం - పునర్బలనం
2) అవధానం- పునరుత్పాదనం - ధారణ - పునర్బలనం
3) అవధానం - ధారణ - పునరుత్పాదన - పునర్బలనం
4) ధారణ - అపదానం - పునరుత్పాదనం - పునర్బలనం

23. ఒక వ్యక్తి తన ఎదురుగా జరిగిన కొట్లాటను చూసి నప్పటికీ కొంత సమయం తర్వాత పోలీసుల విచారణలో ఉన్నది ఉన్నట్లు చెప్పలేకపోవడం అనేది శాశ్చిక పునఃస్మరణలో ఏమని పేర్కొనవచ్చు?
1) స్మృతి - విస్మృతి 2) ద్వంద్వ సంసర్గం
3) శబ్ద ప్రమాణం
4) ఆకృతుల పునరుత్పాదనం

24. గతంలో అభ్యసించిన విషయ పరిజ్ఞానం నూతనంగా నేర్చుకునే విషయానికి అవరోధం కలిగించినట్లయితే ఆ రెండు అంశాల మధ్య జరిగిన బదలాయింపు?
1) అనుకూల బదలాయింపు 2) ప్రతికూల బదలాయింపు
3) శూన్య బదలాయింపు 4) ద్విపార్శ్వ బదలాయింపు

25. ప్రక్రియల పద్ధతికి మూలం?
1) వ్యవహారిక సత్తావాదం 2) ప్రాకృతిక వాదం
3) నియోజన పద్ధతి 4) ఉపన్యాస పద్ధతి

26. నిర్మాణాత్మక మూల్యాంకనంలో విరివిగా ఉపయోగించే మూల్యాంకన సాధనం?
1) దినచర్య పుస్తకం 2) ప్రజ్ఞా నికష
3) శోధనా సూచిక 4) మౌఖిక పరీక్ష

27. కౌన్సిలింగ్ కోసం తన వద్దకు వచ్చిన రమేష్ సమస్య తెలుసుకున్న కౌన్సిలర్ తను స్వయంగా నిర్ణయం తీసుకోలేడు అని గ్రహించినప్పుడు అతడికి ఏ రకమైన కౌన్సిలింగ్ చేస్తాడు?
1) నిర్దేశిత కౌన్సిలింగ్ 2) అనిర్దేశిత కౌన్సిలింగ్
3) మిశ్రమ కౌన్సిలింగ్ 4) శ్రేష్ఠగ్రహణ కౌన్సిలింగ్

28. ఎన్.ఎఫ్.సి - 2005 ప్రకారం భారంలేని అభ్యసనం కోసం ఏ వ్యవస్థ తేవాలి?
1) జాతీయ విద్యావ్యవస్థను బలోపేతం చేయాలి
2) బారరహిత పాఠ్య ప్రణాళిక ఉండేలా చూడాలి
3) అందరికీ నాణ్యతతో కూడిన విద్యను అందించాలి
4) పైవన్నీ

29. RTE - 2009 పై అవగాహన కోసం నిర్మించిన లఘు చిత్రం?
1) రోల్ ప్లే 2) రోల్‌కాల్
3) ఎడ్యుకేషన్ ఫర్ ఆల్ 4) వైల్డ్ మెచ్యూరిటీ

30. చలన సంబంధ వైకల్యంతో బాధపడే విద్యార్థికి ఒక ఉపాధ్యాయుడిగా మీరు సూచించే పాఠశాల?
1) సక్షైస్ పాఠశాల 2) మోడల్ స్కూల్
3) కేంద్రీయ విద్యాలయ
4) ప్రత్యేక అవసరాలున్న పిల్లల పాఠశాల

Language - I (Telugu)

31. సంస్కృతంలో 'చేత్' ప్రత్యయం ఆధారంగా తెలుగులో వచ్చిన అసమాపక క్రియ?
1) క్త్వార్థం 2) శత్రర్థకం
3) చేదర్థకం 4) అప్యర్థకం

32. శ్రీలు పొంగిన జీవగడ్డయి, పాలు పారిన భాగ్య సీమయి - అనే దేశభక్తి గేయ రచయిత?
1) దేవులపల్లి కృష్ణశాస్త్రి 2) గురజాడ అప్పారావు
3) బసవరాజు అప్పారావు
4) రాయప్రోలు సుబ్బారావు

33. పూర్వ కాయము అనేది ఏ సమాసం?
1) విశేషణ పూర్వపద 2) విశేషణ ఉత్తరపద
3) ప్రథమ తత్పురుష 4) రూపక

34. అనుచితం పదాన్ని విడదీయగా-
1) నఞ + ఉచితం 2) అను + ఉచితం
3) అన్ + ఉచితం 4) న + ఉచితం

35. 'దీనబంధు' శతకాన్ని రాసినవారు?
1) నండూరి సుబ్బారావు 2) నార్ల వెంకటేశ్వరరావు
3) శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి
4) ఎస్.టి. జ్ఞానానంద కవి

36. దేవేంద్రుడి సభలో హరిశ్చంద్రుడి గుణ గణాలను పొగిడిన వారు?
1) విశ్వామిత్రుడు 2) వశిష్ఠుడు
3) గౌతముడు 4) భరద్వాజుడు

37. 'క్ష్మి' అనే అక్షరంలో ఎన్ని ధ్వనులు ఉన్నాయి?
1) మూడు 2) రెండు 3) నాలుగు 4) ఒకటి

(38-39): కింది పద్యం చదివి, సరైన సమాధానాలను గుర్తించండి.

భూమి నాది యనిన భూమి పక్కున నవ్వు
దానహీనుని చూసి ధనము నవ్వు
కదన భీతుని చూసి కాలుండు నవ్వును
విశ్వాభిరామ వినుర వేమ

38. ధనము ఎవరిని చూసి నవ్వుతుంది?
1) ధనవంతుడిని 2) పేదవాడిని
3) పండితుడిని 4) లోభిని

39. కాలుడు అంటే?
1) యముడు 2) ఇంద్రుడు
3) సూర్యుడు 4) చంద్రుడు

40. కిందివారిలో ఎవరి రచనలు రష్యన్, తమిళం, కన్నడ, ఆంగ్ల, హిందీ భాషల్లోకి అనువాదమయ్యాయి?
1) శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి
2) మధురాంతకం రాజారావు 3) రావూరి భరద్వాజ
4) నండూరి రామ్మోహనరావు

41. విసర్గ అనేది ఏ పదాల్లో మాత్రమే కనిపిస్తుంది?
1) తెలుగు 2) ఉర్దూ
3) సంస్కృతం 4) ప్రాకృతం

42. 'కవిబ్రహ్మ', 'ఉభయ కవిమిత్రుడు' అనే బిరుదులు ఎవరికి ఉన్నాయి?
1) నన్నయ 2) తిక్కన 3) ఎర్రన 4) పోతన

43. అల్పాక్షరాలతో అనల్పార్థ రచన అనేది ఏ ప్రక్రియకు సరిపోయే లక్షణం?
1) జాతీయం 2) పొడుపు కథ
3) సామెత 4) బుర్రకథ

44. గౌతమి బాగా పాడి, అందరి మన్ననలను పొందింది - ఇది ఏ వాక్యం?
1) సామాన్య 2) సంశ్లిష్ట 3) సంయుక్త 4) ప్రశ్నార్థక

45. జింక పేరేమిటి?
1) చిత్రాంగుడు 2) మందరుడు
3) లఘుపతనకుడు 4) హిరణ్యకుడు

46. 'రాధ బొమ్మలు బాగా వేస్తుంది కదూ' - ఈ వాక్యం చివర ఉండాల్సిన విరామ చిహ్నం?
1) ? 2) . 3) , 4) !

47. 'సత్తి' దీనికి ప్రకృతి పదాన్ని గుర్తించండి.
1) ఆసక్తి 2) సత్తువ 3) శక్తి 4) సత్తు

48. అదిగదిగో మేడ
మేడకున్నది గోడ
గోడ పక్కన నీడ
నీడలో కోడె దూడ - ఈ గేయంలోని అలంకారం?
1) అంత్యానుప్రాసం 2) ముక్తపదగ్రస్తం
3) యమకం 4) లాటానుప్రాసం

49. ఓహో! అలా అన్నారా, ఆయన.
ఈ వాక్యంలో గీత గీసిన పదం ఏ భాషాభాగం?
1) నామవాచకం 2) సర్వనామం
3) విశేషణం 4) అవ్యయం

50. 'పలనాడు వెలలేని మాగాణిరా' అని పల్నాటి ప్రాంతాన్ని పొగిడినవారు?
1) కన్నెగంటి హనుమంతు
2) పులుపుల వెంకటశివయ్య
3) పైడిమర్రి వెంకటసుబ్బారావు
4) శ్రీనాథుడు

Key

1-3	10-3	19-2	28-4	37-3	46-4
2-2	11-2	20-2	29-2	38-4	47-3
3-3	12-2	21-1	30-4	39-1	48-1
4-2	13-2	22-3	31-3	40-2	49-4
5-4	14-3	23-3	32-4	41-3	50-2
6-2	15-4	24-2	33-3	42-2	
7-3	16-3	25-1	34-1	43-3	
8-2	17-4	26-4	35-4	44-2	
9-1	18-3	27-1	36-2	45-1	

ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజబిలిటీ టెస్ట్ (ఏపీ టెట్)

పేపర్ - 2 (ఎ) మ్యాథ్స్, సైన్స్ మోడల్ పేపర్

No.of Questions: 150 **Marks: 150** **Time: 2.30 hrs**

(నిన్నటి పేజీ తరువాయి)

51. మా యీ డాస్యము వాయు నుపాయము సేయుడు - ఈ వాక్యాన్ని ఎవరు ఎవరితో చెప్పారు?
1) వినత గరుడుడితో 2) గరుడుడు కద్రువతో
3) గరుడుడు పాములతో 4) గరుడుడు వినతతో

52. ప్రాణులకు జీవనాధారమైన వాడు (వాయువు) అని అర్థమిచ్చే వ్యుత్పత్యర్థ పదం?
1) అనిమిషులు 2) అమరుడు
3) అనంతుడు 4) అనిలుడు

53. తుమ్మెద అనే పదానికి సరైన సమానార్థక పదాన్ని గుర్తించండి
1) పిపీలికం, మర్కటం 2) ద్విరేఫం, బంబరం
3) పంచాస్యం, కేసరి 4) కులిశం, దుర్దురం

54. 'బాల్య క్రీడలు' పాఠాన్ని భాగవతంలోని ఏ స్కంధం నుంచి గ్రహించారు?
1) దశమ స్కంధం 2) సప్తమ స్కంధం
3) అష్టమ స్కంధం 4) పంచమ స్కంధం

55. 'ఎందుకు పారేస్తా నాన్నా' పాఠంలో ఇతివృత్తం?
1) సామాజిక చైతన్యం 2) సంస్కృతి, సంబంధాలు
3) మానవ సంబంధాలు 4) బాలికల విద్య

(56-57): కింది గద్యాన్ని చదివి సరైన సమాధానాన్ని గుర్తించండి.

ధ్రువపు ఎలుగుబంట్లు ఏ మాత్రం విశ్రాంతి తీసుకోకుండా ఏకబిగిన 60 మైళ్ల దూరం దాకా ఈదగలవు. సీల్ చేపల వాసనను 20 మైళ్ల దూరం నుంచే పసిగట్టగలవు. ఒక గంట వ్యవధిలో ధ్రువపు ఎలుగుబంట్లు తమ బరువులో పదో వంతు ఆహారాన్ని తీసుకెళ్లడం మరో ప్రత్యేకత. వీటిది ఎడమచేతి వాటం కావడం మరో విశేషం.

చలికాలంలో ఇవి శీతల నిద్రలోకి జారుకోవడం నిజమే అయినా అది అన్ని ఎలుగుబంట్లకు వర్తించదు. కేవలం గర్భంతో ఉన్న ఆడ ధ్రువపు ఎలుగుబంట్లు మాత్రమే శీతల నిద్రలోకి జారుకుంటాయి.

56. ధ్రువపు ఎలుగుబంట్లు గర్భం దాల్చినప్పుడు...
1) ఎక్కువ ఆహారం తీసుకుంటాయి
2) ఎక్కువ కాలం నిద్రపోతాయి
3) ఎక్కువ దూరం ప్రయాణిస్తాయి
4) అసలు ఆహారం తీసుకోవు

57. ధ్రువపు ఎలుగుబంట్ల విషయంలో నిజం కానిది-
1) ఇవి 20 మైళ్ల దూరం నుంచే ఆహారాన్ని పసిగట్టగలవు
2) ఇవి చలికాలంలో శీతల నిద్రలోకి వెళతాయి
3) ఇవి ఏకబిగిన 60 మైళ్ల దూరం ఈదగలవు
4) వీటిది కుడిచేతి వాటం కావడం మరో విశేషం

58. రసాభ్యుచిత బంధం ఎవరి కవితా లక్షణం?
1) నన్నయ 2) తిక్కన 3) ఎర్రన 4) పోతన

59. 'కూలీ నుంచి కళాప్రపూర్ణ వరకు' అనే ఆత్మకథను రాసిన వారు?
1) జ్ఞానానందకవి 2) నండూరి రామ్మోహనరావు
3) వాడ్రేవు చినవీరభద్రుడు 4) జిడ్డు కృష్ణమూర్తి

60. 'రామాభ్యుదయం' అనే ప్రబంధాన్ని రాసినవారు-
1) గౌరన 2) అల్లసానిపెద్దన
3) నంది తిమ్మన 4) అయ్యలరాజు రామభద్రుడు

Language - II (English)

61. Complete the 'Phrasal Verb' in the following sentence.
The tourist guide pointed ..... the most important buildings.
1) in 2) out 3) off 4) on

62. Choose the correct prefix for the following words:
Belief, respect
1) mis 2) non 3) dis 4) un

63. Which one of the following sentences has the correct verb form?
1) They already seen the film.
2) They already saw the film.
3) They will already see the film.
4) They have already seen the film.

64. While learning about the passive voice form, students learn about
1) Use of 'By' 2) Position of verbs
3) Position of nouns 4) Use of verb form

65. It has been two years ..... I last saw her.
1) that 2) since 3) when 4) before

66. Choose the word the meaning of which is opposite to 'Refulgent'.
1) effortless 2) dim 3) noisy 4) snoring

67. Rani said to Veena, "Please return my books early".
In reported speech, the above sentence will be: Rani requested Veena to...
1) return her books early.
2) return my books early.
3) return his books early.
4) return their books early.

68. Choose the correct sentence:
1) You should either come today or tomorrow.
2) I had scarcely reached home when it started raining heavily.
3) He is cleverer than me.
4) I prefer coffee with tea.

69. 'Example' for homohym would be
1) aisle/ isle 2) beer/ bear
3) stale/ stall 4) stock/ stoke

70. The capital phrase is:
His father is 'THE CHAIRMAN'.
1) subject 2) subject complement
3) object 4) object complement

71. Choose the word with the correct spelling.
1) Fenancial 2) Financial
3) Finencil 4) Financil

72. To express 'Necessity' we use the modal:
1) may 2) must 3) can 4) might

73. Fill in the blank with the correct option.
I gave him a punch on ..... nose
1) the 2) a 3) an 4) No Article

74. Identify the part of speech of the underlined word in the given sentence.
He has been asked to acccount for his conduct.
1) Noun 2) Verb 3) Adverb 4) Phrase

75. Pick out the correct 'Wh' - question?
1) How much money do you want?
2) How much money wanted?
3) How much do you money want?
4) 1 & 3

76. He never drinks milk, ...?
Choose the correct Question tag to complete the sentence.
1) does he? 2) doesn't he?
3) didn't he? 4) did he?

77. Inspite of poverty, he is honest.
The underlined part of the sentence is..
1) one main clause
2) one sub-ordinate clause
3) one phrase
4) one relative clause

78. A letter to a friend should be written in:
1) a conversational style
2) a colloquial style
3) formal style 4) Both 1, 2

79. Which of the following is correctly related to a dictionary?
1) A dictionary is sometimes known as a word book
2) The words are arranged in an alphabetical order
3) It gives meanings and others
4) All the above

80. Identify the irregular verbs forms:
1) break-broke 2) learn-learnt
3) Both 1 & 2 4) train-trainer

Directions (81-84): Read the passage carefully and answer the following questions.

Europeans in the middle ages were great builders of churches and castles. These two classes of buildings expressed the ideas that ruled medieval life. The village might be and generally was a collection of damp, dirty and droughty bowels, the city, an insanitary huddle of houses fit breeding place for plague, the castle primarily a fortreess and secondarily a dark, cold inconvenient dwelling. But the church was built as well as decorated, as lavishly as local effort could manage. Its windows were of glass and its walls were painted with pictures in bright colours. Its spire or the tower pointing upwards, directed the gaze of villager and citizen away from an unsatisfactory condition of earthly life to a cloud-land of vision and fancy.

81. What kind of buildings were built in Europe in the middle ages?
1) cottages 2) farmhouses
3) terraced houses 4) Churches and castles

82. Why were the medieval cities fit places for breeding plague?
1) The houses were built very near to each other.
2) Insanitary conditions prevailed everywhere.
3) The dwellings were damp and cold
4) The houses were droughty and inconvenient.

83. The churches were made specially beautiful in the middle ages because...
1) The beauty of the church made the people forget their miseries.
2) People believed that God could live only in beautiful places.
3) The church was considered to be supreme.
4) Angels come to live only in beautiful churches.

84. According to the passage, the author attempts to project....
1) The blind faith and ignorance of people.
2) The simple philosophy of life of the people.
3) The contrasts in living conditions.
4) The insanity conditions of the cities.

85. Take an umbrella with you. It ..... rain.
1) can 2) shall 3) will 4) may

86. Choose the primary auxiliary verb among the following.
1) Can 2) Should 3) Is 4) Would

87. Choose the correct article for the following.
He is ..... European.
1) a 2) an 3) the 4) No article

88. Hasini is always in the kitchen, she enjoys .....
1) cook 2) to cook
3) cooking 4) with cook

89. The silent letter in 'lamb'.
1) l 2) a 3) m 4) b

90. Find out the synonym of 'Audacious'.
1) Humble 2) Modest
3) Arrogant 4) Genuine

Mathematics

91. ఒక దేవాలయంలో 1600 మందికి 28 రోజులకు సరిపడే ఆహార పదార్థాలు ఉన్నాయి. 4 రోజుల తర్వాత 400 మంది ఆ దేవాలయం విడిచి వెళ్తే, మిగిలిన ఆహార పదార్థాలు మిగిలిన వారికి ఎన్ని రోజులకు సరిపోతాయి?
1) 28 2) 30 3) 35 4) 32

92. నేను ఉజ్వల్ వద్ద నుంచి రూ. 8,000లను 10% సాధారణ వడ్డీ చొప్పున 2 సంవత్సరాల కాలానికి అప్పుగా తీసుకున్నాను. అలాకాకుండా 10% చక్ర వడ్డీ చొప్పున అదే కాలానికి అప్పు తీసుకుంటే ఎంత మొత్తం అదనంగా చెల్లించాలి? (రూపాయల్లో)
1) 80 2) 160 3) 180 4) 200

93. 100 సెం.మీ. వ్యాసార్ధం ఉన్న వృత్తంలో ఒక జ్యా కేంద్రం వద్ద లంబకోణాన్ని ఏర్పరిస్తే, ఆ జ్యా ఏర్పరిచే అల్ప వృత్తఖండం వైశాల్యం ఎంత?
1) 25 సెం.మీ.^{2} 2) 28.5 సెం.మీ.^{2}
3) 25.5 సెం.మీ.^{2} 4) 12.5 సెం.మీ.^{2}

94. ABCD చతుర్భుజం భుజాల మధ్య బిందువులు P, Q, R, S లను కలిపితే ఏర్పడే చతుర్భుజం?
1) ట్రెపీజియం 2) చతుర్భుజం
3) సమాంతర చతుర్భుజం 4) ఏదీకాదు

95. రాంబస్ చుట్టుకొలత 100 మీ., ఒక కర్ణం పొడవు 40 మీ. అయితే రెండో కర్ణం పొడవు ఎంత?
1) 40 మీ. 2) 20 మీ. 3) 35 మీ. 4) 30 మీ.

96. 6 సెం.మీ., 8 సెం.మీ., 10 సెం.మీ., వ్యాసార్ధాలు ఉన్న 3 గోళాలను కరిగించి, ఒక గోళంగా పోతపోస్తే కొత్త గోళం వ్యాసం ఎంత?
1) 24 సెం.మీ. 2) 16 సెం.మీ.
3) 12 సెం.మీ. 4) 10 సెం.మీ.

97. $P(x) = x^2 + x + K$ అనే బహుపదికి $(x - 1)$ కారణాంకం అయితే K విలువ ఎంత?
1) 2 2) –2 3) 3 4) –3

98. $3x^2 - 4\sqrt{3}x + 4 = 0$ వర్గ సమీకరణం మూలాల మొత్తం ఎంత?
1) $\frac{4}{3}$ 2) $\frac{-4}{\sqrt{3}}$ 3) $\frac{-4}{3}$ 4) $\frac{4}{\sqrt{3}}$

99. $x = 5 + 2\sqrt{6}$ అయితే $x + \frac{1}{x} = ?$
1) 10 2) $4\sqrt{6}$ 3) 20 4) $2\sqrt{6}$

100. కిందివాటిలో ఏది సత్యం?
1) అన్ని సహజ సంఖ్యలు కరణీయ సంఖ్యలు
2) అన్ని అకరణీయ సంఖ్యలు పూర్ణాంకాలు
3) అన్ని పూర్ణ సంఖ్యలు పూర్ణాంకాలు
4) అన్ని పూర్ణాంకాలు అకరణీయ సంఖ్యలు

101. కిందివాటిలో సాంద్రత ధర్మాన్ని పాటించే సంఖ్యా సమితి .....
1) సహజ సంఖ్యలు 2) పూర్ణాంకాలు
3) పూర్ణ సంఖ్యలు 4) అకరణీయ సంఖ్యలు

Key

51-3	62-3	73-1	84-3	95-4
52-4	63-4	74-2	85-4	96-1
53-2	64-4	75-1	86-3	97-2
54-1	65-2	76-1	87-1	98-4
55-3	66-2	77-1	88-3	99-1
56-2	67-1	78-4	89-4	100-4
57-4	68-2	79-4	90-3	101-4.
58-2	69-1	80-3	91-4	
59-1	70-2	81-4	92-1	
60-4	71-2	82-1	93-2	
61-2	72-2	83-1	94-3	

ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజబిలిటీ టెస్ట్ (ఏపీ టెట్)

పేపర్ - 2 (ఎ) మ్యాథ్స్, సైన్స్ మోడల్ పేపర్

No.of Questions: 150 | Marks: 150 | Time: 2.30 hrs

(నిన్నటి పేజీ తరువాయి)

102. కిందివాటిలో ఒక ఘటన సంభావ్యత కానిది ఏది?
1) $\frac{2}{3}$ 2) 15% 3) -1.5 4) 0.5

103. బాగా కలిపిన పేకముక్కల కట్టలో ఉన్న 52 కార్డుల నుంచి యాదృచ్ఛికంగా ఒక కార్డును తీస్తే అది 'ముఖకార్డు' అయ్యే సంభావ్యత ఎంత?
1) $\frac{1}{26}$ 2) $\frac{3}{13}$ 3) $\frac{3}{26}$ 4) $\frac{1}{52}$

104. A, B లు రెండు వియుక్త సమితులైతే $n(A \cup B)$ =
1) $\emptyset$ 2) $n(A)$
3) $n(A) + n(B)$ 4) ఏదీకాదు

105. $3x + 2y = 5$, $2x - 3y = 7$ అనే రేఖీయ సమీకరణం జత .....
1) సంగత 2) అసంగత
3) పరస్పరాధార 4) ఏదీకాదు

106. రోహిత్ ప్రవాహ దిశలో 20 km దూరాన్ని 2 గంటల్లో, ప్రవాహ వ్యతిరేకదిశలో 4 km దూరాన్ని 2 గంటల్లో చేరుకుంటే, నిలకడ నీటిలో రోహిత్ వేగం ఎంత? (kmph లలో)
1) 4 2) 6 3) 2 4) 8

107. A(2, -5), B(-2, 9) బిందువులు సమాన దూరంలో ఉంటే x అక్షంపై ఉన్న బిందువు నిరూపకం....
1) (0, -7) 2) (7, 0) 3) (-7, 0) 4) (0, 6)

108. (7, -2), (5, 1), (3, -k) అనేవి సరేఖీయ బిందువులు అయితే k విలువ ఎంత?
1) 8 2) 6 3) 5 4) 4

109. 3, 8, 13, 18, ... అంకశ్రేఢిలో '78' అనేది ఎన్నో పదం అవుతుంది?
1) 10 వ 2) 16 వ 3) 18 వ 4) 20 వ

110. ఒక గుణశ్రేఢిలో మొదటి పదం '2', 7వ పదం '192' అయితే 12వ పదం ఎంత?
1) 1872 2) 2072 3) 4032 4) 3072

111. $\frac{2\tan 30^\circ}{1-\tan^2 30^\circ}$ = ...
1) $\cos 60^\circ$ 2) $\sin 60^\circ$
3) $\tan 60^\circ$ 4) $\sin 30^\circ$

112. $\tan 2A = \cot(A - 18^\circ)$, 2A అల్పకోణం అయితే A =
1) 16° 2) 35° 3) 36° 4) 72°

113. $9\sec^2 A - 9\tan^2 A$ = ...
1) 1 2) 9 3) 8 4) 0

114. $\sqrt{10+\sqrt{25+\sqrt{108+\sqrt{154+\sqrt{225}}}}}$ = ...
1) 2 2) 4 3) 8 4) 5

115. యంత్రాల మధ్య ఘర్షణను తగ్గించే పదార్థాలను ఏమంటారు?
1) కందెనలు 2) అయస్కాంతాలు
3) 1, 2 4) ఏదీకాదు

116. మొక్కల నుంచి వచ్చే సహజ దారాలకు ఉదాహరణ?
1) పట్టు చీర 2) సిల్కు ధోతి
3) నూలు చీర 4) ఏదీకాదు

117. వెంట్రుకలు, చేతిగోళ్లలో ఉండే ఆలోహం ఏది?
1) కార్బన్ 2) సల్ఫర్ 3) అయోడిన్ 4) ఏదీకాదు

118. గాలితో చర్య జరపని లోహానికి ఉదాహరణ?
1) ప్లాటినం 2) ఇనుము 3) వెండి 4) తగరం

119. నీటి బాష్పీభవన స్థానం 100°C, అంటే ఎన్ని కెల్విన్లకు సమానం?
1) 373 K 2) 437 K 3) 573 K 4) 673 K

120. పదార్థాన్ని ఒక స్థితి నుంచి మరో స్థితిలోకి మార్చవచ్చు. స్థితిమార్పు దేనిపై ఆధారపడి ఉంటుంది?
1) ఉష్ణోగ్రతపై 2) పీడనంపై
3) పీడనం - ఉష్ణోగ్రతపై 4) తేమ - ఉష్ణోగ్రతపై

121. ఆధునిక భౌతిక శాస్త్ర పితామహుడు ఎవరు?
1) గెలీలియో 2) రూథర్‌ఫర్డ్
3) రామానుజం 4) డార్విన్

122. సిరాలో ఉండే రంగులో అనుఘటకాలను వేరుచేయడానికి ఉపయోగించే పద్ధతి?
1) ఆగమన పద్ధతి 2) నిగమన పద్ధతి
3) క్రొమటోగ్రఫీ 4) ఫొటోగ్రఫీ

123. సబ్బుల పరిశ్రమల్లో సహ ఉత్పన్నం ఏది?
1) గ్లిజరిన్ 2) గ్లైకాల్
3) ఇథైల్ ఆల్కహాల్ 4) ఎసిటోన్

124. కారు రేడియేటర్లలో శీతలీకరణి (యాంటీ ఫ్రీజ్)గా దేన్ని ఉపయోగిస్తారు?
1) టెట్రా ఇథైల్ లెడ్ 2) ఇథిలీన్ గ్లైకాల్
3) గ్లిజరాల్ 4) ఇథైల్ ఆల్కహాల్

125. వాహనాలకు "రియర్ వ్యూ" మిర్రర్‌గా దేన్ని ఉపయోగిస్తారు?
1) సమతల దర్పణం 2) కుంభాకార దర్పణం
3) పుటాకార దర్పణం 4) పరావర్తన గాజు పలక

126. రాజాకు కుంభాకార కటకంలో ఒక వస్తువు యదార్థ ప్రతిబింబం అదే పరిమాణంలో కనిపించింది. అప్పుడు వస్తువు ఉన్న ప్రదేశం?
1) కటకం నాభి వద్ద
2) నాభ్యాంతరానికి రెట్టింపు దూరంలో
3) అనంత దూరంలో 4) దృక్ కేంద్ర సమీపంలో

127. ఆప్టికల్ ఫైబర్స్ ఏ నియమం ఆధారంగా పనిచేస్తాయి?
1) పరావర్తనం 2) వక్రీభవనం
3) బహు పరావర్తనాలు
4) సంపూర్ణాంతర పరావర్తనం

128. ప్రాచీన, ఆధునిక మానవుల జీవన విధానాల గురించి తెలిపే శాస్త్రం?
1) శరీర ధర్మశాస్త్రం 2) మానవశాస్త్రం
3) సూక్ష్మ జీవశాస్త్రం 4) ఖగోళశాస్త్రం

129. రాబర్ట్ బ్రౌన్ మొదటిసారి కేంద్రకాన్ని ఏ పత్రాల్లో పరిశీలించాడు?
1) సైకస్ 2) కాకస్
3) ఆర్కిడ్ 4) యుట్రిక్యులేరియా

130. మానవ శరీరంలోని వివిధ రకాల కణాల్లో పెద్దది?
1) రక్త కణాలు 2) ఎముక కణం
3) రేఖిత కండరం 4) నాడీకణం

131. పోలియో వ్యాధిని కలిగించే కారకం ఏది?
1) బ్యాక్టీరియా 2) వంగస్
3) వైరస్ 4) శిలీంధ్రం

132. గరుకుతలం ఉన్న అంతర్జీవ ద్రవ్యజాలం కింది వాటిలో ఏ విధిని నిర్వర్తిస్తుంది?
1) ప్రోటీన్ల సంశ్లేషణ 2) కొవ్వుల సంశ్లేషణ
3) పిండిపదార్థాల సంశ్లేషణ 4) ఏదీ కాదు

133. కణానికి కావలసిన శక్తి ఎక్కడ ఉత్పత్తి అవుతుంది?
1) కేంద్రకం 2) కణత్వచం
3) మైటోకాండ్రియా 4) లైసోజోములు

134. కొవ్వు పదార్థాలను నిల్వ చేసే కణజాలం ఏది?
1) పరియోత కణజాలం 2) ఎడిపోజ్ కణజాలం
3) సంయోజక కణజాలం 4) ఏదీ కాదు

135. రక్తంలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేసేది?
1) మోనోసైట్లు 2) లింఫోసైట్స్
3) బేసోఫిల్స్ 4) న్యూట్రోఫిల్స్

136. $6CO_2 + 12H_2O \xrightarrow{\text{కాంతి}} C_6H_{12}O_6 + 6H_2O + 6O_2$
పై కిరణజన్య సంయోగక్రియ సమీకరణంలో లోపించింది ఏది?
1) నీరు 2) CO_2 3) కాంతి 4) పత్రహరితం

137. ప్రయోగంలో KOH ఉపయోగం ఏమిటి?
1) O_2 ను గ్రహించడం 2) CO_2ను గ్రహించడం
3) N_2ను గ్రహించడం 4) ఏదీ కాదు

138. కాంతి చర్యలో ఏర్పడే అంత్య ఉత్పన్నాలు ఏవి?
1) NADPH, ATP 2) NADP
3) ATP 4) CO_2, ATP

139. పరాన్న జీవనం గడిపే కక్కుటా (బంగారు తీగ) మొక్క ఏ కుటుంబానికి చెందింది?
1) సోలనేసి 2) పాబేసి
3) కన్వాల్యులేసి 4) లెగ్యుమినేసి

140. విద్యార్థి నమూనాలను తయారుచేస్తే అతడిలో ఉన్న నైపుణ్యం?
1) హస్తలాఘవ నైపుణ్యం 2) పరిశీలన నైపుణ్యం
3) చిత్రలేఖన నైపుణ్యం 4) అభివ్యంజన నైపుణ్యం

141. గణితాధ్యయనం వల్ల విద్యార్థిలో తార్కిక ఆలోచన, సృజనాత్మకత పెంపొందితే అతడిలో పెంపొందిన గణిత విలువ?
1) ప్రయోజన విలువ 2) క్రమశిక్షణ విలువ
3) సాంస్కృతిక విలువ 4) నైతిక విలువ

142. ఒక విద్యార్థికి నిరంతర సమగ్ర మూల్యాంకనంలో నిర్వహించే నిర్మాణాత్మక మదింపులో లఘు పరీక్షకు వచ్చిన మార్కులు 15 అయితే, అతడి గ్రేడు?
1) A+ 2) B+ 3) B 4) A

143. కిందివాటిని జత చేయండి.

i) సంబంధాలను గుర్తిస్తాడు	a) కౌశలం
ii) దత్తాంశాన్ని, సారాంశాన్ని గుర్తిస్తాడు	b) జ్ఞానం
iii) ఇచ్చిన పటంలో తప్పును గుర్తిస్తాడు	c) వినియోగం
iv) గుర్తిస్తాడు	d) అవగాహన

1) i-d, ii-c, iii-a, iv-b 2) i-c, ii-a, iii-d, iv-b
3) i-c, ii-d, iii-a, iv-b 4) i-d, ii-a, iii-c, iv-b

144. విద్యార్థిలో సంపూర్ణ మూర్తిమత్వాన్ని పెంపొందించే అంశం?
1) విద్యా ప్రణాళిక 2) విషయ ప్రణాళిక
3) 1, 2 4) ఏదీ కాదు

145. విద్యార్థి తరచుగా చారిత్రక ప్రదేశాలను సందర్శించడం, శాస్త్రవేత్తల జీవిత చరిత్రలను, మ్యాగజైన్లను చదవడం చేస్తుంటే అతడు సాధించిన లక్ష్యాలు వరుసగా....
1) ఆసక్తి, వైఖరి 2) వైఖరి, ఆసక్తి
3) ఆసక్తి, ఆసక్తి 4) వైఖరి, వైఖరి

146. ప్రక్రియా నైపుణ్యాలకు సంబంధించి సమకాలీన ప్రక్రియ కానిది ఏది?
1) దత్తాంశ నిర్వహణ 2) ప్రయోగాలు చేయడం
3) పరికల్పన చేయడం 4) ప్రాగుక్తీకరించడం

147. ఒక విద్యార్థి ఉల్కలు భూమి ఆవరణలోకి రాగానే మండిపోవడానికి ఉన్న కారణాలను తెలిపితే, అతడు సాధించిన లక్ష్యం ఏది?
1) జ్ఞానం 2) అవగాహన
3) వినియోగం 4) నైపుణ్యం

148. చేయడం ద్వారా అభ్యసనం, జీవించడం ద్వారా అభ్యసనం అనే సూత్రాలపై ఆధారపడిన బోధనా పద్ధతి?
1) ఆగమన పద్ధతి 2) అన్వేషణ పద్ధతి
3) ప్రకల్పన పద్ధతి 4) పరిష్కార పద్ధతి

149. Apperceptive mass theory of learning ప్రభావం చూపే అంశం?
1) హెర్బార్ట్ బోధన దశలు 2) విషయ విశదీకరణ
3) ఉపాధ్యాయుడి సన్నాహం 4) సిమ్యులేషన్

150. ఒక పరీక్షలో విద్యార్థికి వచ్చిన మార్కులు 49/50. ఆ విద్యార్థికి అదే పరీక్షను ఒక వారం రోజుల తర్వాత నిర్వహిస్తే అతడికి వచ్చిన మార్కులు 43/50. అయితే పరీక్షలో లోపించిన లక్షణం.
1) విశ్వసనీయత 2) సప్రమాణత
3) లక్ష్యాత్మకత 4) ఆచరణాత్మకత

Key

102-3	111-2	120-3	129-3	138-1	147-3
103-2	112-3	121-1	130-4	139-3	148-3
104-3	113-2	122-3	131-3	140-1	149-1
105-1	114-2	123-1	132-1	141-2	150-1
106-2	115-1	124-2	133-3	142-4	
107-3	116-3	125-2	134-2	143-1	
108-4	117-2	126-2	135-1	144-1	
109-2	118-1	127-4	136-4	145-3	
110-4	119-1	128-2	137-2	146-4	

ఏపీ టెట్ సివిక్స్ - అభ్యాస ప్రశ్నలు

1. సాధారణ బిల్లుల విషయంలో పార్లమెంట్ ఉభయ సభల మధ్య అభిప్రాయ భేదాలు వస్తే ఆర్టికల్ 108 ప్రకారం రాష్ట్రపతి ఏర్పాటు చేసే ఉభయ సభల సంయుక్త సమావేశానికి ఎవరు అధ్యక్షత వహిస్తారు?
ఎ) రాష్ట్రపతి బి) ప్రధానమంత్రి
సి) లోక్‌సభ స్పీకర్ డి) ఉపరాష్ట్రపతి

2. ప్రధాని నాయకత్వంలోని కేంద్ర మంత్రిమండలి 'సమష్టి'గా ఎవరికి బాధ్యత వహించాలి?
ఎ) రాష్ట్రపతి బి) లోక్‌సభ
సి) రాజ్యసభ డి) కాగ్

3. రాష్ట్రపతిని ఎన్నుకునే 'Electoral College' లో ఓటర్లుగా ఎవరుంటారు?
ఎ) పార్లమెంట్‌కు ఎన్నికైన సభ్యులు
బి) విధానసభలకు ఎన్నికైన సభ్యులు
సి) ఎ, బి
డి) పార్లమెంట్, శాసనసభల మొత్తం సభ్యులు

4. పార్లమెంట్ సమావేశాలు లేనప్పుడు ప్రజా శ్రేయస్సు కోసం ఆర్టికల్ 123 ప్రకారం రాష్ట్రపతి జారీచేసే ఆర్డినెన్స్ గరిష్ఠ జీవిత కాలం ఎంత?
ఎ) పార్లమెంట్ సమావేశమైన 6 వారాలు
బి) 6 నెలల 6 వారాలు
సి) $7\frac{1}{2}$ నెలలు లేదా 222 రోజులు
డి) పైవన్నీ సరైనవే

5. లోక్‌సభకు తొలి మధ్యంతర ఎన్నికలు ఇందిరా గాంధీ కాలంలో ఎప్పుడు జరిగాయి?
ఎ) 1971 బి) 1977
సి) 1984 డి) 1989

6. సాధారణ ఎన్నికల అనంతరం నూతనంగా ఎన్నికైన లోక్‌సభ సభ్యులతో ప్రమాణ స్వీకారం చేయించేది ఎవరు?
ఎ) స్పీకర్ బి) రాష్ట్రపతి
సి) ప్రోటెం స్పీకర్ డి) రాజ్యసభ ఛైర్మన్

7. 1971 జనాభా లెక్కల ఆధారంగా నిర్దేశించిన లోక్‌సభ, విధానసభల సభ్యుల సంఖ్యను ఏ సంవత్సరం వరకు మార్పు చేయరాదని వాజ్‌పేయి ప్రభుత్వం 84వ సవరణ చట్టం (2001) ద్వారా నిర్ణయించింది?
ఎ) 2021 బి) 2022 సి) 2026 డి) 2031

8. లోక్‌సభ లేదా రాజ్యసభలో ప్రధాన ప్రతిపక్ష పార్టీగా గుర్తింపు పొందాలంటే ఆయా సభల్లో కనీసం ఎన్ని సీట్లు సాధించాలి?
ఎ) 1/3 వంతు బి) 1/10 వంతు
సి) 2/3 వంతు డి) 1/2 వంతు

9. పార్లమెంట్‌లో "జీరో అవర్" (శూన్యగంట) సాధారణంగా ఎప్పుడు ప్రారంభమవుతుంది?
ఎ) ప్రశ్నోత్తరాల సమయం తర్వాత
బి) ప్రశ్నోత్తరాల సమయం కంటే ముందు
సి) ప్రశ్నోత్తరాల సమయం మధ్యలో
డి) ఎప్పుడైనా

10. ప్రభుత్వం అధికారాన్ని కోల్పోయే విధానాన్ని గుర్తించండి?
ఎ) లోక్‌సభలో విశ్వాస తీర్మానం వీగిపోయినప్పుడు
బి) లోక్‌సభలో అవిశ్వాస తీర్మానం నెగ్గినప్పుడు
సి) లోక్‌సభలో బడ్జెట్ తిరస్కరణకు గురైనప్పుడు
డి) పైవన్నీ సరైనవే

11. మన దేశంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఖర్చులను పర్యవేక్షించడానికి ఆర్టికల్ 148 ప్రకారం దేన్ని ఏర్పాటు చేశారు?
ఎ) అటార్నీ జనరల్
బి) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
సి) అడ్వకేట్ జనరల్
డి) పార్లమెంటరీ స్థాయీ సంఘం

జవాబులు

1-సి	3-సి	5-ఎ	7-సి	9-ఎ	11-బి
2-బి	4-డి	6-సి	8-బి	10-డి	

ఏపీ టెట్ కమ్ టీఆర్‌టీ మోడల్ పేపర్

సమయం: 2 : 30 గంటలు | మొత్తం ప్రశ్నలు: 160 | మార్కులు: 80

పార్ట్ - I
జనరల్ నాలెడ్జ్ అండ్ కరెంట్ అఫైర్స్

1. కెనడా రచయిత మైఖేల్ ఆండాజీ రాసిన ఏ నవల గోల్డెన్ మ్యాన్ బుకర్‌ప్రైజ్ 2018 గెలుచుకుంది?
1) ఫ్లైట్ 2) సీక్రెట్ హంగర్
3) ది ఇంగ్లిష్ పేషంట్ 4) సీక్రెట్ ఆఫ్ ది స్టోరీ

2. 2018 జులై 18 న నెల్సన్ మండేలా శతజయంతి ఉత్సవాల సందర్భంగా ఐక్యరాజ్యసమితి సెక్రటరీ జనరల్ ఆంటోనియో గుటెరస్ ఏ దశాబ్దాన్ని "నెల్సన్ మండేలా దశాబ్దం"గా ప్రకటించారు?
1) 2018 - 2027 2) 2019 - 2028
3) 2020 - 2029 4) 2021 - 2030

3. 2018 జకార్తా - పాలెంబాంగ్ (ఇండోనేసియా) ఆసియా క్రీడల ప్రారంభోత్సవం సందర్భంగా గతంలో భూకంపం కారణంగా చనిపోయిన 460 మందికి ఎక్కడ నివాళులు అర్పించారు?
1) మలయ్ ద్వీపం 2) లంబోక్ ద్వీపం
3) సిలాట్ ద్వీపం 4) జావా ద్వీపం

4. దేశంలోని అణు విద్యుత్ కేంద్రాలను జతపరచండి.
i) తారాపూర్ అణువిద్యుత్ కేంద్రం, 1969 a) గుజరాత్
ii) కాక్రపార అణువిద్యుత్ కేంద్రం, 1992 b) ఉత్తర్ ప్రదేశ్
iii) నరోరా అణువిద్యుత్ కేంద్రం, 1989 c) రాజస్థాన్
iv) రావత్‌భట్ అణువిద్యుత్ కేంద్రం, 2005 d) మహారాష్ట్ర
1) i-b, ii-c, iii-d, iv-a 2) i-c, ii-d, iii-b, iv-a
3) i-d, ii-a, iii-b, iv-c 4) i-d, ii-a, iii-c, iv-b

5. జవహర్‌లాల్ నెహ్రూ నాగార్జున సాగర్ ప్రాజెక్టు నిర్మాణానికి ఎప్పుడు శంకుస్థాపన చేశారు?
1) 1 ఆగస్టు 1986 2) 10 డిసెంబరు 1955
3) 1 అక్టోబరు 1956 4) 1 నవంబరు 1956

6. భారతదేశంలో శాసనమండలి వ్యవస్థను అమలుచేస్తోన్న రాష్ట్రాలు 7. అయితే కిందివాటిలో శాసనమండలిని అమలుపరుస్తున్న రాష్ట్రాన్ని గుర్తించండి.
1) గుజరాత్ 2) పశ్చిమ్ బంగ
3) కర్ణాటక 4) ఒడిశా

7. కింది అంశాలను జతపరచండి.
i) గోల్డెన్ బూట్ పురస్కారం a) ఎంబాపె
ii) గోల్డెన్ బాల్ పురస్కారం b) బెంజమిన్ పావర్డ్ (ఫ్రాన్స్)
iii) యంగ్ ప్లేయర్ c) లూకా మాడ్రిక్ (క్రొయేషియా)
iv) వరల్డ్ కప్ గోల్ ఆఫ్ ది టోర్నీ - 2018 d) హ్యారికెన్ (ఇంగ్లండ్)
1) i-b, ii-c, iii-d, iv-a 2) i-d, ii-b, iii-c, iv-a
3) i-d, ii-c, iii-a, iv-b 4) i-d, ii-c, iii-b, iv-a

8. భారత సుప్రీంకోర్టు 46 వ ప్రధాన న్యాయమూర్తిగా ఎన్నికైన రంజన్ గొగోయ్ ఏ రాష్ట్రానికి చెందిన వ్యక్తి?
1) మేఘాలయ 2) హరియాణా
3) అసోం 4) మణిపూర్

9. మొక్కల పెంపక కార్యక్రమం "పాదగిరి"ని ప్రారంభించిన రాష్ట్రం?
1) నాగాలాండ్ 2) మణిపూర్
3) ఒడిశా 4) హరియాణా

10. ఉగాండా దేశ రాజధాని?
1) కిగాలి 2) కంపాలా 3) బ్రజ్జావిల్లి 4) కిన్షాసా

11. 2018 సంవత్సరానికి ఆక్స్‌ఫర్డ్ నిఘంటువులో ఎన్నికైన పదం?
1) Post -truth 2) Toxic
3) Communal 4) Techno

12. 2018 నవంబరు 19 న నిర్వహించిన ప్రపంచ టాయ్‌లెట్ డే నేపథ్యం ఏమిటి?
1) వెన్ నేచర్ కాల్స్ 2) హైజీన్ & శానిటేషన్
3) ఎండ్ ఓపెన్ డెఫకేషన్
4) శానిటేషన్ ఇంపాక్టెన్స్

13. 2018 నవంబరు 28 నుంచి 16 డిసెంబరు వరకు ప్రపంచకప్ హాకీ క్రీడలు ఒడిశా రాజధాని భువనేశ్వర్‌లోని కళింగ స్టేడియంలో జరిగాయి. భారత్ తరపున హాకీ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించింది?
1) పి.ఆర్. శ్రీజేష్ 2) మన్‌ప్రీత్ సింగ్
3) హరేంద్రసింగ్ 4) అర్జున్ హలెప్పా

14. 2018 సెప్టెంబరు 15 న జరుపుకున్న అంతర్జాతీయ ప్రజాస్వామ్య దినోత్సవం నేపథ్యం ఏమిటి?
1) ప్రజాస్వామ్యం, సంఘ నివారణ
2) ఒత్తిడిలో ప్రజాస్వామ్యం - మారుతున్న ప్రపంచానికి పరిష్కారాలు
3) ప్రజాస్వామ్యం, సుస్థిరమైన అభివృద్ధి కోసం 2030 అజెండా
4) సుపరిపాలనకు ప్రజాస్వామ్యం

15. భారతదేశంలో ఒక రాష్ట్రానికి అత్యధిక కాలం ముఖ్యమంత్రిగా పనిచేసిన జ్యోతిబసు రికార్డును (23 సంవత్సరాల 4 నెలల 17 రోజులు) సిక్కిం సీఎం పవన్‌కుమార్ చామ్లింగ్ ఇటీవల ఏ రోజున అధిగమించారు?
1) 2018 మార్చి 24 2) 2018 ఏప్రిల్ 29
3) 2018 మే 28 4) 2018 ఆగస్టు 8

16. ప్రపంచంలోనే మొట్టమొదటిసారిగా హైడ్రోజన్ శక్తితో నడిచే రైలును ప్రారంభించిన దేశం?
1) చైనా 2) జపాన్ 3) జర్మనీ 4) అమెరికా

17. జమ్మూ, కశ్మీర్ రాష్ట్ర హైకోర్టు తొలి మహిళా ప్రధాన న్యాయమూర్తిగా ఎవరు నియమితులయ్యారు?
1) జస్టిస్ సుభాషిణి 2) జస్టిస్ ఇందూమల్హోత్రా
3) జస్టిస్ గీతామిట్టల్ 4) జస్టిస్ ఇందూ బెనర్జీ

18. గ్లోబల్ పాస్‌పోర్ట్ ఇండెక్స్ తాజా ర్యాంకింగ్‌లో భారతదేశ పాస్‌పోర్ట్ ర్యాంక్ ఎంత?
1) 55 2) 66 3) 13 4) 68

19. 2018 నోబెల్ వివరాలను సరిచూసి, తప్పుగా ఉన్నది గుర్తించండి.
ఎ) 2018 సంవత్సరానికి 5 రంగాల్లో 12 మందిని ఎంపిక చేయగా, వీరిలో ఆరుగురు అమెరికన్లు, ముగ్గురు మహిళలు ఉన్నారు.
బి) 2018 సంవత్సరానికి నోబెల్ శాంతి బహుమతి ఇద్దరికి (డెనిస్ ముక్వేజ్, నదియా) ప్రకటించారు.
సి) భౌతికశాస్త్రంలో నలుగురికి నోబెల్ వచ్చింది. వీరిలో ఇద్దరు అమెరికాకు, ఒకరు ఫ్రాన్స్, ఇంగ్లండ్ దేశాలకు చెందినవారు.
డి) భారతదేశానికి చెందిన ఇద్దరికి గతంలో భౌతిక శాస్త్రంలో నోబెల్ వచ్చింది.
1) ఎ, బి సరైనవి 2) సి, ఎ, డి సరైనవి
3) సి మాత్రమే తప్పు 4) మొత్తం సరైనవే

20. చైనా మాజీ మంత్రి మెంగ్‌హంగ్వే స్థానంలో ఇంటర్‌పోల్ నూతన అధ్యక్షుడిగా ఎవరు ఎన్నికయ్యారు?
1) కింగ్ జోంగ్‌లీ 2) కిమ్‌జోంగ్‌యాంగ్
3) జేన్‌ఇన్‌మూన్ 4) ఖలీద్ లింగ్రి

పార్ట్ - II
విద్యా దృక్పథాలు

21. కిందివాటిలో సరికానిది గుర్తించండి.
1) విద్య అనేది వర్తమానం, దేశ భవిష్యత్ కోసం చేసే ఒక అద్వితీయమైన పెట్టుబడి - కొఠారి
2) ఆంగ్ల విద్య నవీన విజ్ఞానానికి తాళం చెవి లాంటిది అని పేర్కొన్నది - లార్డ్ మెకాలే
3) భారతదేశంలో ఏర్పాటైన మొదటి విద్యాకమిషన్ - హంటర్ కమిషన్
4) దేశంలోనే తొలిసారిగా స్త్రీలకు విద్యాప్రవేశం కల్పించిన విశ్వవిద్యాలయం - కలకత్తా విశ్వవిద్యాలయం

22. ప్రాచీన విద్యాభావాలను జతపరచండి.
I) బిస్మిల్లా A) ముస్లిం ప్రాథమిక పాఠశాల
II) మక్తబ్ B) బౌద్ధ విద్యా ముగింపు కార్యక్రమం
III) ఉపసంపద C) ముస్లిం విద్యా ప్రారంభ ఉత్సవం
IV) ఉపనయనం D) హిందూ విద్యా ప్రారంభ సంబరం

I	II	III	IV		I	II	III	IV
1) A	C	D	B		2) A	C	B	D
3) C	A	B	D		4) C	B	A	D

స్కూల్ అసిస్టెంట్స్ - సోషల్ స్టడీస్

23. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రతిభావంతులైన విద్యార్థుల కోసం ఏర్పాటు చేసిన నవోదయ పాఠశాలలు ఏ తరగతులవారికి విద్యను అందిస్తున్నాయి?
1) 5-12 తరగతులు 2) 1-12 తరగతులు
3) 6-10 తరగతులు 4) 6-12 తరగతులు

24. పాఠశాలలో నగదు పుస్తకంలో రాసిన ప్రతి ప్రతిపాదనకు వివరణగా ప్రధానోపాధ్యాయుడు ఏ పుస్తకాన్ని ఉపయోగించాలి?
1) నగదు పుస్తకం 2) లాగ్‌బుక్
3) ఆవర్జా పుస్తకం 4) విజిటర్స్ బుక్

25. ఇన్‌స్పైర్ అవార్డులను ఏ రంగంలో కృషి చేసిన విద్యార్థులకు ఇస్తారు?
1) విద్యార్థి తన తరగతిలో మొదటి సాధన చూపినందుకు
2) ప్రతి తరగతిలోనూ గణితంలో ప్రతిభ చూపినవారికి
3) 10 వ తరగతిలో రాష్ట్రస్థాయి ప్రతిభ చూపినవారికి
4) విజ్ఞానశాస్త్ర ప్రదర్శనలో ప్రతిభ చూపినవారికి

26. 'ఆటిజమ్' అంటే...?
1) మస్తిష్క పక్షవాతం
2) వినికిడిలోప తీవ్రత
3) అభ్యసనా వైకల్యం
4) ఒక రకమైన మానసిక వైకల్యం

27. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సర్వశిక్షా అభియాన్ పథకంలో భాగంగా ఆడపిల్లల విద్యోన్నతి సాధికారత కోసం ప్రవేశపెట్టిన నెలసరి పుస్తకం ఏది?
1) కస్తూర్బా 2) కస్తూరి
3) బాలిక 4) ఆడపిల్ల

28. ఇటీవల కేంద్ర ప్రభుత్వం ఒకటో తరగతి నుంచి పన్నెండో తరగతి వరకు వివిధ దశల్లో అమల్లో ఉన్న సర్వశిక్షా అభియాన్, రాష్ట్రీయ మాధ్యమిక శిక్షా అభియాన్, టీచర్ ఎడ్యుకేషన్ పథకాలను కలిపి సమగ్ర శిక్షా అభియాన్‌గా ఏ తేదీ నుంచి మార్పు చేసింది?
1) 2018 జూన్ 12 2) 2017 జూన్ 12
3) 2018 మే 24 4) 2017 సెప్టెంబరు 5

29. విద్యా హక్కు చట్టం - 2009 ప్రకారం సరికానిది ఏది?
1) సెక్షన్ 21 - కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఖర్చుల పంపిణీ
2) సెక్షన్ 25 - ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి
3) సెక్షన్ 26 - ఉపాధ్యాయ ఖాళీల నియామక ప్రక్రియ
4) సెక్షన్ 9 - స్థానిక ప్రభుత్వాల బాధ్యత

30. జాతీయ ప్రణాళికా చట్రం - 2005 ప్రకారం గణితం ముఖ్య లక్షణం ఏది?
1) చతుర్విధ ప్రక్రియలు కల్పించడం
2) లెక్కలు చేయగల సామర్థ్యాన్ని కల్పించడం
3) ఎక్కాలు చక్కగా చెప్పగలగడం
4) గణితీకరణం ద్వారా తార్కిక ఆలోచనాభివృద్ధి

పార్ట్ - III
అనుప్రయుక్త విద్యామనోవిజ్ఞానశాస్త్రం

31. ఉన్నత చదువులు చదవాలని భావించిన ఒక అమ్మాయిని తమ కుటుంబ కట్టుబాట్లు, సామాజిక పరిస్థితుల వల్ల గ్రామీణ ప్రాంతం నుంచి పట్టణ ప్రాంతానికి పంపడానికి తల్లిదండ్రులు అంగీకరించలేదు. ఇక్కడ ఈ విద్యార్థినికి కలిగిన ఆటంకం ఏది?
1) భౌతిక శారీరక ఆటంకం
2) మానసిక ఆటంకం
3) సాంఘిక - పరిసర ఆటంకం
4) అంతర్గత శారీర అవసరం

32. పునీత్ తన పాఠశాలలో చెప్పిన ఏ విషయాన్నైనా తనకు అనుకూలంగా మార్చుకుని, అర్థం చేసుకుని గుర్తుంచుకుంటాడు. అయితే అతడి స్మృతి రకం?
1) తక్షణ సమైక్య స్మృతి 2) క్రియాత్మక స్మృతి
3) నిష్క్రియాత్మక స్మృతి 4) బట్టీ స్మృతి

33. ప్రజ్ఞా స్వరూప సిద్ధాంతంలో విషయానికి చెందని అంశం ఏది?
1) చిత్రాలు 2) మూలకాలు
3) ధ్వనులు 4) ప్రవర్తన

34. తరగతి గదిలో ఒక పాఠ్యాంశాన్ని అర్థం చేసుకున్న మోహిత్, కొంతకాలం తర్వాత మరొక పాఠ్యాంశాన్ని అర్థం చేసుకోవడంలో ఏర్పడిన పురోగమన, తిరోగమన అవరోధాలు దేనికి సంబంధించినవి?
1) సృజనాత్మకత 2) విస్మృతి
3) ప్రజ్ఞ 4) సహజ సామర్థ్యం

35. తరగతిలోని పిల్లల్లో ఉన్న ప్రజ్ఞాంశాన్ని తెలుసుకోవడానికి ఉపయోగించే శాబ్దిక, నిష్పాదనా పరీక్ష ఏది?
1) భాటియా ప్రజ్ఞామాపని
2) బినే - సైమన్ ప్రజ్ఞామాపని
3) జనరల్ మెంటల్ ఎబిలిటీ టెస్ట్
4) వెష్లర్ ఇంటెలిజెన్స్ స్కేల్ ఫర్ చిల్డ్రన్

36. ఒక విద్యార్థికి తన పాఠశాలలోని ఉపాధ్యాయుల్లో ఒకరంటే ఇష్టం లేదు. అతడు అందరికీ ఈ ఉపాధ్యాయుడు అంటే ఇష్టం లేదని చెప్పడంలో దాగి ఉన్న రక్షక తంత్రం ఏది?
1) ప్రక్షేపణం 2) విస్తాపనం
3) హేతుకీకరణం 4) ప్రతిగమనం

37. ఒక విద్యార్థి పాఠశాలలోని రాజు అనే ఉపాధ్యాయుడి చేతిలో దండనకు గురవడంతో ఆయన పట్ల అధికంగా భయాన్ని కల్పించుకున్నాడు. కానీ ఆ భయాన్ని పాఠశాలలోని ఇతర ఉపాధ్యాయుల పట్ల చూపకపోవడం ఆనేది శాస్త్రీయ నిబంధనం ప్రకారం?
1) ఉన్నతక్రమ నిబంధనం 2) విరమణ
3) విచక్షణ 4) అయత్నసిద్ధస్వాస్థ్యం

38. కిందివాటిలో ప్రక్షేపక పరీక్ష లక్షణం కానిది ఏది?
1) వ్యక్తిలోని చేతన అంశాలను మాత్రం వెలిబుచ్చుతుంది.
2) ప్రయోజ్యుడు ఊహతో సమాధానమిస్తాడు.
3) అస్పష్టమైన ఉద్దీపనలు ఉంటాయి
4) సైవస్నీ

39. కార్యసాధక నిబంధనానికి సంబంధించి కిందివాటిలో ఏది సత్యం?
1) అభ్యాసకులు నిష్క్రియాత్మకంగా ఉంటారు
2) ఉద్దీపనలకు అధిక ప్రాధాన్యం ఉంటుంది
3) పునర్బలనానికి ప్రాధాన్యం లేదు
4) ప్రతిస్పందనకు అధిక ప్రాధాన్యం ఉంటుంది

40. సైకాలజీ ఆఫ్ ఆర్ట్ గ్రంథ రచయిత ఎవరు?
1) వైగాట్స్కీ 2) నోమ్ ఛోమ్స్కీ
3) కార్ల్‌రోజర్స్ 4) పియాజె

ఏపీ టెట్ కమ్ టీఆర్‌టీ మోడల్ పేపర్

సమయం: 2 : 30 గంటలు | మొత్తం ప్రశ్నలు: 160 | మార్కులు: 80

(నిన్నటి తరువాయి)

పార్ట్ - IV
కంటెంట్, మెథడాలజీ

41. కిందివాటిలో సరికానిది గుర్తించండి.
1) ఖనిజ వనరులకు ప్రసిద్ధి చెందిన పీఠభూమి - చోటా నాగపూర్
2) ఇంధన ఖనిజాలు - నేల బొగ్గు, పెట్రోలియం
3) అగ్ని శిలలను ప్రథమ శిలలు అని కూడా అంటారు.
4) అణుశక్తి ఖనిజాలు - ఆస్‌బెస్టాస్, జిప్సం

42. ప్రపంచంలో మొదటి రైలుమార్గం ఇంగ్లండ్‌లో 1825 సెప్టెంబరు 27న ఏ ప్రాంతాల మధ్య ప్రారంభమైంది?
1) స్టాక్‌టన్ - డార్లింగ్‌టన్
2) లండన్ - మాంచెస్టర్
3) బ్రిస్టల్ - లండన్
4) ఆక్లటన్ - స్టాక్‌టన్

43. మన దేశంలోని ఆనకట్టలకు సంబంధించి సరికానిది ఏది?
1) దుర్గాపూర్ బ్యారేజ్ దామోదర్ నదీలోయ కార్పొరేషన్‌లో అంతర్భాగం
2) నాగార్జున సాగర్ కుడి కాలువకు జవహర్ కాలువ అనే పేరు ఉంది
3) భాక్రానంగల్ ఆనకట్ట ద్వారా పంజాబ్ లబ్ధి పొందుతుంది
4) హీరాకుడ్ ప్రాజెక్టు ఛత్తీస్‌గఢ్‌లో ఉంది

44. మన దేశంలో 1941లో సింధియా స్టీమ్ నావిగేషన్ కంపెనీని ఎక్కడ స్థాపించారు?
1) కలకత్తా 2) విశాఖపట్నం
3) బొంబాయి 4) మద్రాస్

45. కిందివాటిలో సరికానిది గుర్తించండి.
1) కొల్లేరు సరస్సు పశ్చిమ గోదావరి జిల్లాలో విస్తరించి ఉంది
2) పులికాట్ సరస్సు గుంటూరు జిల్లాలో విస్తరించి ఉంది
3) నల్లమల కొండలు కర్నూలు జిల్లాలో ఉన్నాయి
4) కొండవీటి కొండలు గుంటూరు జిల్లాలో ఉన్నాయి

46. కింద పేర్కొన్న నదీ వ్యవస్థలకు సంబంధించి సరికానిది ఏది?
1) పెన్నా నది రాయలసీమలో ప్రవహిస్తుంది
2) పులిచింతల ప్రాజెక్ట్ కృష్ణా నదిపై ఉంది
3) పోలవరం ప్రాజెక్ట్ గోదావరి నదిపై నిర్మిస్తున్నారు
4) మాచ్‌ఖండ్ ప్రాజెక్ట్ బీమా నదిపై ఉంది

47. కొండరెడ్ల జీవన విధానానికి సంబంధించి సరికానిది ఏది?
1) వీరు ఉమ్మడి కుటుంబాన్ని అనుసరిస్తారు
2) వీరు వృష్టి కుటుంబాన్ని అనుసరిస్తారు
3) వీరు సెప్టెంబరు నెలలో దేవతలకు కూరగాయలు సమర్పించే "గోంగూర పండుగ" నిర్వహిస్తారు
4) వీరు వేసవిలో ఉపయోగించే ప్రత్యేక ఆహార పానీయం - జీలుగు

48. 2011 జనాభా గణాంకాల ప్రకారం భారతదేశంలో 1000 మంది పురుషులకు ఎంతమంది స్త్రీలు ఉన్నారు?
1) 943 2) 982 3) 892 4) 989

49. యూరప్‌లో వ్యవసాయ విప్లవానికి సంబంధించి కిందివాటిలో వివిధ ఆవిష్కరణలు, వాటి ఆవిష్కర్తల వివరాలకు సంబంధించి సరికానిది ఏది?
1) నార్‌ఫో పద్ధతి - జెఫర్‌సన్
2) కలుపు తీసే యంత్రం - జెత్రోటోల్
3) పంట నూర్చే యంత్రం - ఆండ్రూమైక్
4) నూతన పశుగణాభివృద్ధికి కృషి - బేక్‌వేల్

50. అమెరికా, రష్యా, కెనడా దేశాల్లో అనుసరించే వ్యవసాయ విధానాన్ని గుర్తించండి.
1) జీవనాధార వ్యవసాయం
2) సాంద్ర వ్యవసాయం
3) విస్తృత వ్యవసాయం 4) జూమ్ వ్యవసాయం

51. వివిధ రకాల చిత్రపటాలకు సంబంధించి సరికానిది ఏది?
1) బహుళ బార్ పటాలు - ఏకపరిమాణ చిత్రాలు
2) శాతపు బార్ పటాలు - బహుళపరిమాణ చిత్రాలు
3) వృత్తాలు - ద్విపరిమాణ చిత్రాలు
4) గోళాలు - త్రిపరిమాణ చిత్రాలు

52. ఏ దేశం నుంచి వచ్చిన ప్రజలను "ఎస్కిమోలు" అంటారు?
1) సైబీరియా 2) దక్షిణాఫ్రికా
3) ఘనా 4) ఇథియోపియా

53. కిందివాటిలో సరికానిది ఏది?
1) థార్ ఎడారిలో వార్షిక వర్షపాతం - 100 నుంచి 150 మి.మీ.
2) ఇందిరా కాలువ ద్వారా థార్ ఎడారిలోని గ్రామాలకు నీరు అందిస్తున్నారు.
3) ఆరావళి వర్షచ్ఛాయ ప్రాంతంలో థార్ ఎడారి విస్తరించింది.
4) థార్ ఎడారి రాజస్థాన్, ఉత్తరాఖండ్, ఛత్తీస్‌గఢ్‌లలో విస్తరించింది

54. కిందివాటిలో ఏది సరైంది?
1) అస్సోంలో విస్తాపన వ్యవసాయ విధానం ఉంది
2) సాంద్ర వ్యవసాయంలో సరాసరి సగటు దిగుబడి ఎక్కువ
3) విస్తృత వ్యవసాయంలో సరాసరి సగటు దిగుబడి తక్కువ
4) పైవన్నీ సరైనవే

55. ప్రపంచంలో వరి ఉత్పత్తిలో అగ్రస్థానంలో ఉన్న దేశం?
1) రష్యా 2) అమెరికా 3) చైనా 4) భారత్

56. ప్రపంచంలో 1975లో 62 ఆనకట్టలను ధ్వంసం చేసిన తుపాన్ ఏది?
1) నైనా (చైనా) 2) ట్రేసీ (ఆస్ట్రేలియా)
3) కత్రినా (అమెరికా) 4) బోలా (బంగ్లాదేశ్)

57. రాతియుగ మానవుల పశుపోషణ, వ్యవసాయం గురించి తెలిపే ఎరుపు, తెలుపు రంగుల్లోని 200 పైగా చిత్రాలున్న రాతి స్థావరం ఎక్కడ లభించింది?
1) బళ్లారి 2) చింతకుంట
3) కశ్మీర్ 4) దైమాబాద్

58. కృష్ణా జిల్లాలోని "దివిసీమ"లో ఏ సంవత్సరంలో సంభవించిన భయంకరమైన తుపాన్ వల్ల అనేక మంది మృత్యువాత పడ్డారు?
1) 1977 2) 1981 3) 1991 4) 1998

59. మైదానాలకు సంబంధించి కిందివాటిలో ఏది సరైంది?
1) కశ్మీర్ లోయ సరోవరీయ మైదానానికి ఉదాహరణ
2) ఈజిప్ట్‌ను నైలునదీ వరప్రసాదం అంటారు
3) మైదానాలు నాగరికతకు చిహ్నాలు
4) పైవన్నీ సరైనవే

60. అంకలేశ్వర్ పెట్రోలియం క్షేత్రం ఉన్న రాష్ట్రాన్ని గుర్తించండి.
1) అస్సోం 2) మహారాష్ట్ర
3) గుజరాత్ 4) ఆంధ్రప్రదేశ్

61. వివిధ పంటలకు సంబంధించి సరైంది గుర్తించండి.
1) నల్లరేగడి నేలలు - పత్తి
2) ఒండ్రుమట్టి నేలలు - వరి
3) వాణిజ్య పంటలు - చెరకు, పొగాకు
4) పైవన్నీ సరైనవే

62. కిందివాటిలో సరికానిది ఏది?
1) పశ్చిమ తీర మైదానం తూర్పు తీర మైదానం కంటే వెడల్పు ఎక్కువ
2) పశ్చిమ తీర మైదానం తూర్పు తీర మైదానం కంటే వెడల్పు తక్కువ.
3) పశ్చిమ తీర మైదానం "రాణ్ ఆఫ్ కచ్" నుంచి కన్యాకుమారి వరకు విస్తరించి ఉంది.
4) తూర్పు తీర మైదానం మహానది నుంచి కావేరి నది డెల్టా వరకు విస్తరించి ఉంది

63. మన దేశంలో రోడ్డు రవాణా వ్యవస్థకు సంబంధించి సరికానిది గుర్తించండి.
1) దేశంలో అత్యంత పొడవైన జాతీయ రహదారి - ఎన్.హెచ్. 7
2) నాగ్‌పూర్ ప్రణాళిక ప్రకారం రోడ్లను 3 రకాలుగా వర్గీకరించారు.
3) మన దేశంలో అత్యధిక రహదారులు ఉన్న రాష్ట్రం ఉత్తర్ ప్రదేశ్
4) జాతీయ రహదారులను పర్యవేక్షించే సంస్థ - నేషనల్ హైవే అథారిటీ ఆఫ్ ఇండియా

64. ప్రపంచంలో పొడవైన ఇనుప గనుల్లో ఒకటైన "కుద్రేముఖ్" ఇనుప గనులు ఉన్న రాష్ట్రం ఏది?
1) కర్ణాటక 2) ఝార్ఖండ్
3) ఒడిశా 4) పశ్చిమ్ బంగ

65. ఒక రోజులో అత్యధిక, అత్యల్ప ఉష్ణోగ్రతలు నమోదు చేయడానికి ఉపయోగించే పరికరాన్ని గుర్తించండి.
1) ఆల్మ్‌నార్ 2) సిక్స్ గరిష్ఠ కనిష్ఠ మాపకం
3) ట్రై గరిష్ఠ కనిష్ఠ మాపకం
4) బహుళ కనిష్ఠ, గరిష్ఠ మాపకం

66. అధిక వర్షపాతం, అధిక ఉష్ణోగ్రతలు ఉండే ప్రాంతాల్లో పెరిగే అడవులను గుర్తించండి.
1) ఆకురాల్చే అడవులు 2) ముళ్ల అడవులు
3) సతత హరితారణ్యాలు 4) మడ అడవులు

67. ఎండోసల్ఫాన్ పిచికారీ వల్ల దుష్పరిణామాలు ఎదుర్కొనే ప్రాంతం ఏది?
1) కాసర్‌గోడ్ 2) ఘజియాబాద్
3) కర్నాల్ 4) గడ్‌వాల్

68. కిందివాటిలో సరికానిది గుర్తించండి.
1) ఆర్కియన్ శిలల్లో పెట్రోలియం లభిస్తుంది
2) పెట్రోలియం అధికంగా వినియోగించే దేశం - అమెరికా
3) పెట్రోలియం అధికంగా ఎగుమతి చేసే దేశం - సౌదీ అరేబియా
4) పెట్రోలియం వినియోగించని దేశం - ఐర్లాండ్

69. మన దేశంలో వివిధ పంచవర్ష ప్రణాళికల ప్రాధాన్యత అంశాలకు సంబంధించి సరికానిది ఏది?
1) వ్యవసాయం, నీటిపారుదల - మొదటి పంచవర్ష ప్రణాళిక
2) బారీపరిశ్రమల అభివృద్ధి - రెండో పంచవర్ష ప్రణాళిక
3) స్వయం పోషకత్వం, పేదరిక నిర్మూలన - ఆరో పంచవర్ష ప్రణాళిక
4) మానవ వనరుల అభివృద్ధి - ఎనిమిదో పంచవర్ష ప్రణాళిక

70. రిజర్వ్ బ్యాంక్ ద్రవ్య సరఫరా కొలమానాల్లో M_3 అంటే...?
   4) వికాసం ఒక వరుసక్రమాన్ని అనుసరించే ప్రక్రియ
5. కిందివాటిలో వ్యక్తి అంతర్గత భేదం ఏది?
   1) పవన్ కంటే శ్రీను బాగా డ్రైవింగ్ చేస్తాడు
   2) శ్రీను కంటే పవన్‌కు కంప్యూటర్ పరిజ్ఞానం ఎక్కువ
   3) కిరణ్ ఆటల్లో చూపే ప్రతిభ సంగీతంలో చూపడు.
   4) లోకేష్ తన తరగతిలోని విద్యార్థులందరి కంటే మంచి సాంఘిక సంబంధాలున్న బాలుడు
6. ఒక ఉపాధ్యాయుడు తన పాఠశాలలో వేర్వేరు తరగతుల్లోని విద్యార్థులను ఎంపిక చేసుకుని వారిలోని ఉద్వేగ వికాసాన్ని తరగతి పూర్తయ్యేంత వరకు పరిశీలిస్తే ఇది ఏ రకమైన పద్ధతి..?
   1) అనుదైర్ఘ్య పద్ధతి 2) తిర్యక్ పద్ధతి
   3) పరిశీలనా పద్ధతి 4) ప్రయోగ పద్ధతి
7. Educating Exceptional Children గ్రంథ రచయిత?
   1) బెర్నార్డ్ 2) శామ్యూల్ కిర్క్
   3) క్లిఫర్డ్ బీర్స్ 4) బినే
8. ఉపాధ్యాయుడు పాఠం చెబుతూ శ్రీ ప్రజ్ఞ అనగానే ఒక విద్యార్థికి టీచర్ ఉద్యోగం గుర్తుకువస్తే ఇది ఏ రకమైన స్మృతిగా చెప్పవచ్చు?
   1) క్రియాత్మక స్మృతి 2) తక్షణ సమైక్య స్మృతి
   3) దమన స్మృతి 4) సంసర్గ స్మృతి
9. ఒక వ్యక్తి తను అనుకున్న కోరికను తీర్చుకోలేక పోయాడు. తర్వాత ఆ కోరికను తీర్చుకోవడానికి ప్రయత్నించకుండా నిరాశ, నిస్పృహకు గురైతే ఈ సందర్భంలో ఆ వ్యక్తిలో కలిగే భావన ఏది?
   1) సంఘర్షణ 2) కుంఠనం
   3) సర్దుబాటు 4) వ్యాకులత
10. నిర్ధారణ మాపనిలో ఒక వ్యక్తి లక్షణాంశాన్ని ఎక్కువ స్థాయిలో గుర్తించడం జరిగితే దీన్ని ఏ దోషంగా పేర్కొంటారు?
    1) ఔదార్య దోషం 2) హలో ప్రభావం
    3) కేంద్రీయ స్వభావ దోషం 4) సాధారణ
11. CAT పరీక్షలో ఏ కార్డులు ఉంటాయి?
    1) జంతువుల బొమ్మలతో కూడిన 10 కార్డులుంటాయి.



    2) అస్పష్టమైన ఉద్దీపనలతో 21 కార్డులుంటాయి.
    3) స్పష్టమైన పశువక్ష్యాదులతో 30 కార్డులుంటాయి
    4) అస్పష్టమైన రంగులతో ఉన్న 10 కార్డులుంటాయి
12. మానసిక రోగులకు ఉపయోగించే 'విటిన్ బర్నెస్ సైకియాట్రిక్ రేటింగ్ స్కేలు' అనేది?
    1) మూర్తిమత్వ శోధిక 2) నిర్ధారణ మాపని
    3) శోధన సూచికలు 4) ప్రక్షేపణ పరీక్ష
13. 'దమనం' అనే రక్షకతంత్రానికి సంబంధించి సరికాని భావన ఏది?
    1) ఇది ప్రాథమిక రక్షక తంత్రం
    2) ప్రేరేపిత స్మృతి
    3) అన్ని రక్షకతంత్రాలకు ఆధారం 4) పైవన్నీ
14. వికాసానికి సంబంధించి కిందివాటిలో సరికానిది?
    1) వికాసం క్రమానుగత, సంచితత్వ గుణాలను కలిగి, పురోగమనంగా నిరంతరం సంభవించే ప్రక్రియ
    2) ప్రతి అంశంలో వ్యక్తికి వ్యక్తికీ మధ్య వికాస సంబంధమైన వైయక్తిక భేదాలు ఉంటాయి
    3) ప్రతి వ్యక్తిలోనూ వికాసం అనేది సంపూర్ణంగా, ఏకీకృత మొత్తంగా జరుగుతుంది
    4) వికాస ప్రక్రియ దాదాపు ప్రతి వ్యక్తిలోనూ కౌమార దశలో ఆగిపోతుంది
15. బాలబాలికల వికాసంపై ఉపాధ్యాయుడికి అవగాహన అవసరం. ఈ ప్రక్రియ ఉపాధ్యాయుడికి ఏ రకంగా ఉపయోగపడుతుంది?
    1) తన ఉపాధ్యాయ వృత్తిలో ఏర్పడిన సమస్యలను సులభంగా పరిష్కరించుకోవడానికి
    2) విద్యార్థుల జీవితాలను వారు మెరుగుపరుచుకోవడానికి
    3) భిన్న వికాసాంశాలు కలిగిన విద్యార్థులకు పాఠ్యబోధన చేయడానికి
    4) ఉపాధ్యాయుడు తనలోని ఉద్వేగాలను నియంత్రణ చేసుకోవడానికి
16. ఒక ప్రముఖ వ్యాపారవేత్త సంతానంలో ఒకరు ప్రభుత్వ ఉద్యోగి, మరొకరు వ్యాపారవేత్త, ఇంకొకరు రాజకీయవేత్త అయితే ఇది ఏ వికాస ప్రక్రియకు సంబంధించిన అంశం?
    1) సారూప్య నియమం 2) ప్రతిగమన నియమం
    3) వైవిధ్య నియమం 4) ఏదీకాదు
17. హాసిని మొదట భాస్కర శతక నీతిపద్యం నేర్చుకున్న తర్వాత సుమతీ శతక పద్యం నేర్చుకుంది. కొంత కాలానికి భాస్కర శతక పద్యం చెప్పమంటే మరిచిపోయాను అని సమాధానమిస్తే ఇక్కడ జరిగిన అవరోధ ప్రక్రియ ఏది?
    1) పురోగమన అవరోధం 2) తిరోగమన అవరోధం
    3) కన్సాలిడేషన్ 4) వేర్పాటు
18. స్మృతి ప్రక్రియ క్రమాన్ని గుర్తించండి.
    1) ధారణ - ఎన్‌కోడింగ్ - డీకోడింగ్ - జ్ఞప్తికి తెచ్చుకోవడం
    2) ఎన్‌కోడింగ్ - ధారణ - డీకోడింగ్ - జ్ఞప్తికి తెచ్చుకోవడం
    3) ఎన్‌కోడింగ్ - డీకోడింగ్ - ధారణ - జ్ఞప్తికి తెచ్చుకోవడం
    4) ధారణ - డీకోడింగ్ - ఎన్‌కోడింగ్ - జ్ఞప్తికి తెచ్చుకోవడం.
19. నోమ్‌చోమ్స్కీ ప్రకారం భాషా సామర్థ్యం అనేది?
    1) జన్యుసంబంధంతో కలుగుతుంది
    2) సాంఘికపరంగా సంక్రమిస్తుంది
    3) పరిసర సంబంధమైంది
    4) సాంస్కృతికపరమైంది
20. వెష్లర్ ఇంటెలిజెన్స్ స్కేల్ ఫర్ చిల్డ్రన్ ప్రజ్ఞా పరీక్షలో ఉపఅంశాలు .....
    1) 4 శాబ్దిక, 4 అశాబ్దిక అంశాలు
    2) 4 శాబ్దిక, 6 అశాబ్దిక అంశాలు
    3) 6 శాబ్దిక, 4 అశాబ్దిక అంశాలు
    4) 5 శాబ్దిక, 5 అశాబ్దిక అంశాలు
21. పునీత్ అనే బాలుడికి మోహిత్ అనే తమ్ముడు ఉన్నాడని తెలుసు. ఇదే క్రమంలో తన తమ్ముడికి అన్నయ్య ఉన్నాడని, అది తనే అని పునీత్ గ్రహించడం ప్రారంభమవడం అనేది పియాజె ప్రకారం ఏ దశలో జరుగుతుంది?
    1) ప్రాక్ ప్రచాలకదశ 2) మూర్తప్రచాలకదశ
    3) అమూర్త ప్రచాలకదశ 4) సంవేదనాచాలకదశ
22. ఒక విద్యార్థి శారీరక, మానసిక వయసులు రెండూ సమానమైతే ఆ విద్యార్థి ఏ వర్గీకరణకు చెంది ఉంటాడు?
    1) సగటు కంటే అధిక ప్రజ్ఞ
    2) సగటు కంటే అల్ప ప్రజ్ఞ
    3) సగటు ప్రజ్ఞ 4) అధిక ప్రజ్ఞ
23. అభ్యాసకుడు ఆలోచిస్తాడు, వివేచన చేస్తాడు, మొత్తాలను గ్రహించిన తర్వాత పరస్పర సంబంధాన్ని గుర్తించగలడు, సమస్యా పరిష్కార శక్తిని అంతర్గతంగా కలిగి ఉంటాడని తెలిపిన సిద్ధాంతం ఏది?
    1) శిక్షణ సిద్ధాంతం 2) అనుకరణ సిద్ధాంతం
    3) అంతర్ దృష్టి సిద్ధాంతం 4) సాంఘిక సిద్ధాంతం
24. సహకార చింతనంతో ప్రభావితమైన వ్యక్తి పునర్బలనాన్ని ఆశించకుండా సంతృప్తి కోసం ఇతరుల ప్రవర్తనాంశాలను పునరుత్పాదన చేయడం అనేది పరిశీలన ప్రకారం ఏ పునర్బలనం అవుతుంది?
    1) స్వీయ పునర్బలనం 2) ప్రత్యక్ష పునర్బలనం
    3) పరోక్ష పునర్బలనం 4) ప్రతికూల పునర్బలనం
25. NCF-2005 ప్రకారం సరికాని అంశమేది?
    1) నిరంతర సమగ్ర మూల్యాంకన ప్రాధాన్యతను పెంచడం
    2) బట్టీ విధానాలకు స్వస్తి పలకడం
    3) విద్యార్థి జ్ఞానాన్ని తరగతి గదితో మాత్రమే అనుసంధానం చేయడం
    4) పైవన్నీ
26. RTE ప్రకారం సరికాని వాక్యమేది?
    1) సెక్షన్ 3 ప్రకారం 6-14 సం.పిల్లలకు ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను పొందే హక్కు ఉంది.
    2) సెక్షన్ 10 ప్రకారం 6-14 సం. పిల్లలకు ఉచిత నిర్బంధ ప్రాథమిక విద్యను కల్పించడం తల్లిదండ్రుల బాధ్యత
    3) సెక్షన్ 8 ప్రకారం పూర్వ ప్రాథమిక పాఠశాలను స్థానిక ప్రభుత్వం ఏర్పాటు చేయాలి
    4) సెక్షన్ 13 ప్రకారం ప్రాథమిక తరగతికి ఎలాంటి ఎంపిక పరీక్ష నిర్వహించకూడదు
27. విద్యాహక్కు చట్టంలో సెక్షన్ 21 ఏ అంశానికి చెందింది?
    1) ఉపాధ్యాయుడి నియామకానికి సంబంధించిన అర్హతలు
    2) ఉపాధ్యాయుడి విధులు - సమస్య పరిష్కారం
    3) బడిలో పాఠశాల యాజమాన్య సంఘం ఏర్పాటు
    4) బడి అభివృద్ధి ప్రణాళికా తయారీ
28. ఉపాధ్యాయుడు ప్రజాస్వామ్య నాయకుడిగా...
    1) తరగతిలో అందరి అభిప్రాయాలు వినాలి
    2) తెలివైన వారి అభిప్రాయం మాత్రమే వినాలి
    3) తెలివి తక్కువ వారి అభిప్రాయం వినాలి
    4) ఎవరి అభిప్రాయం వినకూడదు
29. కౌన్సిలీకి మంచి మార్గదర్శకత్వం అందించడానికి కౌన్సిలర్ చేపట్టాల్సిన మొదటి చర్య?
    1) ఉపాయాత్మక ప్రశ్నల ద్వారా సమాచారాన్ని రాబట్టడం
    2) సేకరించిన సమాచారం, కౌన్సిలీ భావన సూచనల ద్వారా సమస్యను విశ్లేషించడం
    3) కౌన్సిలీతో మంచి సామరస్యతను ఏర్పరచుకోవడం
    4) ఉపయోగించడానికి సరైన సాధనాలను ఎన్నుకోవడం
30. విద్యార్థులకు పరీక్షల సమయం అధికంగా ఉంటే వారు చూపించే సామర్థ్యం తగ్గిస్తారు. అదే సామర్థ్యం పెరగాలంటే సమయాన్ని తగ్గించాలి అని థారన్ డైక్ ఏ నియమం వివరిస్తుంది?
    1) ప్రేరణా కారక నియమం
    2) కాలవ్యవధి నియమం
    3) బహుళ ప్రతిస్పందన నియమం
    4) సానిత్యత నియమం

Language - I (Telugu)

31. "ప్రబంధ పరమేశ్వరుడై విరచించె శబ్దివైచిత్ర అరణ్య పర్వమున శేషము" అంటూ ఎర్రన గురించి ప్రస్తావించింది?
    1) గౌరన 2) జక్కన
    3) మారన 4) మంచన
32. గాథలో నాలుగు పాదాలకు ఎన్ని మాత్రలుంటాయి?
    1) 64 2) 54 3) 74 4) 32
33. తెలుగు కోసం తెలుగులో మొదటి వ్యాకరణ గ్రంథం రాసింది?
    1) కేతన 2) చిన్నయసూరి
    3) నన్నయ 4) తిక్కన
34. 'ఈక్షోజిన్ నినుబోయి సత్కవుల్ లేరనాటి కాలమ్మునన్' అని అందరితో ప్రశంసలు పొందిన కవి ఎవరు?
    1) పెద్దన 2) నంది తిమ్మన
    3) నన్నయ 4) శ్రీనాథుడు
35. 'పెన్నేటి పాట'ను రచించి మానవీయ కవి అనిపించుకున్నదెవరు?
    1) పులికంటి కృష్ణారెడ్డి 2) శ్రీశ్రీ
    3) బసవరాజు అప్పారావు 4) విద్వాన్ విశ్వం
36. 'ఈ రోజు ఉదయం వర్షం కురిసింది' - ఇది ఏ రకమైన వాక్యం?
    1) విధ్యర్థకం 2) నిశ్చయార్థకం
    3) సంభావనార్థకం 4) ఆత్మార్థకం
37. 'పరమానందం వెల్లోడు' అనే వాక్యం?
    1) అసమాపకం 2) సకర్మకం
    3) అకర్మకం 4) కర్మణీ వాక్యం
38. రెండు లేదా అంతకంటే ఎక్కువ వాక్యాలను ఒక సముచ్చయంలో కలిపి రాసే వాక్యాలను ఏమని పిలుస్తారు?
    1) సంశ్లిష్ట 2) సంయుక్త
    3) ప్రత్యక్ష 4) సామాన్య
39. 'నేను తెలుగులో ముప్పైకి ముప్పై మార్కులు తెచ్చుకొంటాను' అని కామాక్షి అంది - ఇది ఏ రకమైన వాక్యం?
    1) ప్రత్యక్ష 2) పరోక్ష
    3) కర్తృక 4) కర్మక
40. తెలుగు, కన్నడల ఉమ్మడి లిపి....
    1) బ్రహ్మ లిపి 2) ప్రాచీన జావా లిపి
    3) హలగన్నడ లిపి 4) వేంగీ చాళుక్య లిపి
41. భారతదేశంలో మొట్టమొదటిసారిగా మాండలిక పరిశీలన జరిపిన రాష్ట్రం ఏది?
    1) కర్ణాటక 2) తమిళనాడు
    3) కేరళ 4) ఆంధ్రప్రదేశ్
42. కిందివాటిలో అర్థవిస్తృతికి ఉదాహరణ?
    1) నెయ్యి 2) మూత్రం
    3) హారతి 4) తైలం

Key

1-3	8-4	15-3	22-3	29-3	36-2
2-3	9-2	16-3	23-3	30-2	37-3
3-1	10-1	17-2	24-1	31-2	38-2
4-4	11-1	18-2	25-3	32-1	39-1
5-3	12-2	19-1	26-3	33-3	40-4
6-2	13-2	20-4	27-3	34-4	41-3
7-2	14-4	21-2	28-1	35-4	42-4

ఏపీటెట్ పేపర్ - I మోడల్ పేపర్

No. of Questions: 150 | Maximum Marks: 150 | Time: 2.30 Hrs

నిన్నటి తరువాయి

43. 'మ' అనేది ఒక....
1) తాలవ్యానునాసికం 2) ఓష్ఠానునాసికం
3) మూర్ధన్యానునాసికం 4) వంత్యానునాసికం

44. తుమన్నార్థక ధ్రుతప్రకృతికం కానిది?
1) కొట్టన్ 2) తిట్టన్
3) చేసినన్ 4) కొట్టగన్

45. 'కానీ' అనే ప్రత్యయం కింద పేర్కొన్న ఏ అవ్యయానికి సంబంధించింది?
1) వికల్పబోధక 2) సామ్యబోధక
3) కారణవాచక 4) సంతాపార్థక

46. కిందివాటిలో సమాన సంధి పదం కానిది గుర్తించండి.
1) ధ్వర్థి 2) మధ్వరి
3) మాత్రీశ్వరి 4) కవీశ్వర

47. ఉపమాన ఉత్తరపద కర్మధారయ సమాసానికి ఉదాహరణ?
1) కుసుమ కోమల 2) చరణ కమలములు
3) వృద్ధ కపోతం 4) జుంటి మోవి

కింది పద్యాన్ని చదివి అడిగిన ప్రశ్నలకు సమాధానం రాయండి.

రంగదరాతి భంగ, ఖగరాజ తురంగ, విపత్సరంపరోత్తుగం తమఃపతంగ పరితోషితరంగ, దయాంతరంగ, సత్సంగ, ధరాత్మజాహృ

దయ సారసభృంగ, నిశాచరాబ్జమా తంగ శుభాంగ, భద్రగిరి దాశరథీ కరుణాపయోనిధి

48. పై పద్యంలో 'ఖగరాజు' అంటే ఎవరు?
1) పక్షిరాజు 2) చంద్రుడు
3) ఇంద్రుడు 4) గరుత్మంతుడు

49. పై పద్యంలోని అలంకారాన్ని గుర్తించండి.
1) వృత్త్యనుప్రాసం 2) ఛేకానుప్రాసం
3) అంత్యానుప్రాసం 4) యమకం

50. 'ధరాత్మజ' అనే పదానికి సమానార్థక పదాన్ని గుర్తించండి.
1) భూమి 2) సీత
3) తుమ్మెద 4) చెట్టు

51. పద్యంలోని చందస్సు ఏది?
1) చంపకమాల 2) ఉత్పలమాల
3) శార్దూలం 4) మత్తేభం

కింది గద్యం చదివి ప్రశ్నలకు జవాబులు రాయండి.

ఆంధ్రుల మొట్టమొదటి గిరిజన కళారూపమైన దృశ్య కావ్యంగా కురవంజిని పేర్కొంటారు. అరణ్యాల్లో నివసించే చెంచులు, కోయలు, కురవలు ఈ నృత్యాన్ని ప్రదర్శించేవారు. కురవంజి అంటే నృత్య వేషంతో కూడిన లయబద్ధమైన అడుగు. కురవలనే గిరిజనులు ప్రదర్శించే కాబట్టి దాన్ని కురవంజి లేదా కొరవంజి అని పిలుస్తారు.

52. ప్రధానంగా ఎవరు ప్రదర్శిస్తారు కాబట్టి 'కురవంజి' అనే పేరు వచ్చింది?
1) చెంచులు 2) కోయలు
3) కురవలు 4) పైవారందరూ

53. 'మొట్ట మొదట' లోని సంధిని గుర్తించండి.
1) ఆమేడిత 2) ద్విరుక్తటకారం
3) సరళాదేశం 4) 1, 2

54. కురవంజి అంటే.....
1) నృత్యవేషంతో కూడిన లయబద్ధమైన పాదం
2) నృత్యవేషంతో కూడిన లయబద్ధమైన అడుగు
3) నృత్యవేషం లేని లయబద్ధమైన అడుగు
4) పైవన్నీ

55. శాస్త్రేతర విషయాలైన సాహిత్యాది కళల వల్ల కలిగే ప్రయోజనం?
1) సాంకేతిక ప్రయోజనం 2) ఉద్దీపన ప్రయోజనం
3) భావ పరిపుష్టిత ప్రయోజనం 4) 1, 2

56. విద్యార్థుల క్షుణ్ణపఠనం కోసం ఉపాధ్యాయుడు ఉపయోగించేది?
1) వాచకం 2) ఉపవాచకం
3) వ్యాకరణ పుస్తకం 4) శబ్దరత్నాకరం

57. విద్యార్థి సర్వతోముఖాభివృద్ధికి తోడ్పడే ప్రణాళిక?
1) పార్శ్వప్రణాళిక 2) పాఠశాల ప్రణాళిక



3) విద్యాప్రణాళిక 4) పైవన్నీ

58. కిందివాటిలో దీర్ఘకాలంలో సాధించే అంశం ఏది?
1) లక్ష్యం 2) స్పష్టీకరణ 3) గమ్యం 4) ఉద్దేశం

59. ప్రాథమికోన్నత స్థాయిలో సంగ్రహణాత్మక మూల్యాంకనంలో తెలుగులో స్వీయరచన, సృజనకు ఎన్ని మార్కులు కేటాయిస్తారు?
1) 24 2) 34 3) 36 4) 20

60. భాష సామాజిక ప్రయోజనం ఏది?
1) మానవ సంబంధాలు 2) ఆలోచనాశక్తి
3) భావప్రకటన 4) మూర్తిమత్వ వికాసం

Language - II (English)

61. Attitude is everything (Part of speech of underlined word)
1) Noun 2) Pronoun
3) Adjective 4) Adverb

62. Silent letter in 'lamb'...
1) L 2) A 3) M 4)B

63. Mrs. Sunitha is ..... MLA.
1) a 2) an 3) the 4) None

64. I congratulated him ..... his success.
1) of 2) at 3) on 4) for

65. The boys ..... the TV since morning.
1) are watching 2) watch
3) have been watching 4) will watch

66. APPSC has announced the results.
1) The results have been announced by APPSC
2) The result has been announced by APPSC
3) The results were announced by APPSC
4) The results are announced by APPSC

67. Sravani knows Tamil .....
1) Didn't she? 2) Doesn't she?
3) Don't she? 4) Aren't she?

68. He ordered his men to cease fire (meaning of the underlined word)
1) start 2) blow
3) huge 4) stop

69. No other boy is as clever as Ravi (Change the sentence into Comparative degree)
1) Ravi is clever boy.
2) Ravi is cleverer than any other boy.
3) Ravi is clever than many other boys.
4) Ravi is cleverer than all the boys.

70. When the thief saw the police, he ran away (Write the Simple sentence)
1) The thief saw the police and he ran away.
2) As soon as the thief saw the police, he ran away
3) The thief saw the police and at once, he ran away
4) Seeing the police, the thief ran away

71. Which of the following is incorrect?
1) When did you come to this town?
2) How long have you been living in this town?
3) Have you a pen?
4) Why don't you go to a doctor?

72. If I had the choice I ..... stayed on.
1) had 2) could have
3) have 4) would have

73. His father died ..... Jaundice ..... the age of sixty.
1) of, on 2) in, from 3) of, in 4) of, at

74. Which of the following consists of adverb clause of manner?
1) He stared at me as if he were mad.
2) Though he is poor, he is honest.
3) No sooner did he see us than he disappeared.
4) We eat that we may live.

75. He is a man of straw. (Meaning of underlined word)
1) an intelligent person
2) a man with weak character
3) a strong person
4) a handsome person

76. Which of the following doesn't belong to a letter?
1) Heading 2) Subscription
3) Solution 4) Superscription

77. Hundreds of destitute are dying in the streets of Kolkata. (Antonym of underlined word)
1) Broke 2) Needy
3) Penniless 4) Prosperous

78. The train ..... before he reached there.
1) left 2) has left
3) had left 4) was left

Read the passage and answer the following questions.

On the night of Friday, November 13, 1998, as India and Zimbabwe clashed in the final of the Coca-Cola cup at Sharjah, school children who were participating in the 'shotgun shoots' talk show over star TV, loudly declared that their favourite cricketer was Sachin Tendulkar. It was easy to understand their choice. The Doordarshan direct telecast of the Sharjah match showed Tendulakar single-handedly annihilating the Zimbabwe players. Skittling out Zimbabwe for 196, the 'Hit pair" of Tendulkar and Sourav Ganguly, passed that score enabling India to register an easy ten-wicket win. Tendulkar played like a man possessed. His 124 not out, came from just 92 balls. He hit the ball as he liked. Six sixers and 12 boundaries flowed from his bat. He was the 'man of the match'.

79. Which of the following is correct?
1) Sourav was selected 'man of the match'
2) Sachin played with only one hand
3) The school children's favourite cricketer was Sachin.
4) The match was held in Zimbabwe.

80. Which word in the above passage means 'announced'?
1) Clashed 2) Declared
3) Annihilating 4) Possessed

81. How may runs did Sachin score by hitting over the boundary?
1) 124 2) 48 3) 36 4) 196

82. What is the adjectival form of the word 'loudly"?
1) Loud 2) Loudness
3) Lousily 4) Loudity

83. The match was held in .....
1) India 2) Zimbabwe
3) Sharjah 4) Mumbai

84. 'Wood's Despatch' was introduced in .....
1) 1851 2) 1854 3) 1881 4) 1857

85. Planning a lesson is compulsory for a teacher .....
1) to maintain record
2) to specify content
3) to mention objectives
4) to make class affective

86. ..... method lays emphasis on speaking and negates reading and writing.
1) Direct method
2) Grammar - translation method
3) Bilingual method
4) New method

87. ..... is the most widely used visual aid.
1) Chart 2) Textbook
3) Picture 4) Black board

88. 'Eighteen persons were killed as Golconda Express fell off a bridge". (structural words.)
1) were 2) a 3) killed 4) 1, 2

89. How many pure vowels are there in English? (Vowel sounds)
1) 20 2) 12 3) 8 4) 5

90. SAT stands for.....
1) Scholastic Achievement Test
2) Secondary Authority Teaching
3) Summative Assessment Test
4) School Assistant Test

91. సంకలనం దృష్ట్యా సహజ సంఖ్యలు పాటించని ధర్మం?
1) సంవృత ధర్మం 2) తత్సమ ధర్మం
3) విలోమ ధర్మం 4) 2, 3

92. నాలుగు చతుర్విధ ప్రక్రియల్లోనూ సంవృత ధర్మాన్ని సంఖ్యా సమితి?
1) N, W 2) W, Z 3) Z, Q 4) Q, R

93. కిందివాటిలో ఆవర్తన సంఖ్య అవధి '6' గా ఉన్న ఆకరణీయ సంఖ్య?
1) $\frac{7}{15}$ 2) $\frac{3}{11}$ 3) $\frac{3}{7}$ 4) $\frac{1}{3}$

94. $\sqrt[m]{512^n} = 64$ అయితే $\frac{m}{n} =$
1) $\frac{2}{3}$ 2) $\frac{3}{2}$ 3) $\frac{1}{2}$ 4) $\frac{3}{4}$

95. 12 ను రెండు ప్రధాన సంఖ్యల మొత్తంగా రాయడానికి ఉన్న అవకాశాల సంఖ్య?
1) 1 2) 6 3) 4 4) 3

96. *abcde* అనే అయిదు అంకెల సంఖ్యను 2 తో, 5 తో నిశ్శేషంగా భాగించాలంటే *e* విలువ?
1) 6 2) 0 3) 5 4) 8

Key

43-2	52-3	61-1	70-4	79-3	88-4
44-3	53-1	62-4	71-3	80-2	89-2
45-1	54-3	63-2	72-4	81-3	90-1
46-4	55-2	64-3	73-4	82-1	91-4
47-2	56-1	65-3	74-1	83-3	92-4
48-4	57-3	66-1	75-2	84-2	93-3
49-3	58-4	67-2	76-3	85-4	94-2
50-2	59-3	68-4	77-4	86-1	95-1
51-2	60-1	69-2	78-3	87-4	96-2

ఏపీటెట్ పేపర్ - I మోడల్ పేపర్

No. of Questions: 150 | **Maximum Marks: 150** | **Time: 2.30 Hrs**

నిన్నటి తరువాయి

97. $(1^3 + 2^3 + 3^3 + 4^3 + 5^3)^{1/2}$ =
1) 15 2) 10 3) 25 4) 5

98. $10a^2 + 5b^2 + 4c^2$ సమానానికి ఎంత కూడితే $3a^2 + 4b^2 - 7c^2$ సమానం వస్తుంది?
1) $-7a^2 - b^2 + 2c^2$ 2) $7a^2 - b^2 + 2c^2$
3) $7a^2 + b^2 + 2c^2$ 4) $-7a^2 - b^2 - 11c^2$

99. $x^2 - 16x + 64 = 0$ మూలాల స్వభావం.....
1) నమూనాలు, వాస్తవాలు
2) కల్పితాలు, అసమానాలు
3) విభిన్న వాస్తవ సంఖ్యలు 4) సంకీర్ణ సంఖ్యలు

100. రైల్వే పట్టాల మధ్య ఉన్న కోణం?
1) సరళ కోణం 2) సంపూర్ణ కోణం
3) పరావర్తన కోణం 4) శూన్య కోణం

101. శంఖంలో అడ్డగీత ఆకారాన్ని ఏమంటారు?
1) దీర్ఘ చతురస్రం 2) చతురస్రం
3) వృత్తం 4) దీర్ఘ వృత్తం

102. రాంబస్‌లోని సౌష్టవాక్షాల సంఖ్య?
1) 2 2) 3 3) 0 4) 4

103. గురుత్వ కేంద్రం మధ్యగతాన్ని ఏ నిష్పత్తిలో విభజిస్తుంది?
1) 2 : 1 2) 2 : 2 3) 1 : 3 4) 3 : 1

104. కింది పటంలో $\overrightarrow{OA} || \overrightarrow{PC}, \overrightarrow{OB} || \overrightarrow{PD}$ అయితే x + y =



1) x = y = 90° 2) 120°
3) 180° 4) 100°

105. ఒక క్రమ బహుభుజి బాహ్యకోణం అంతరకోణం 2 : 3 అయితే ఆ బహుభుజి భుజాల సంఖ్య?
1) 4 2) 6 3) 5 4) 7

106. 5 సెం.మీ., 12 సెం.మీ. వ్యాసార్ధాలుగా ఉన్న అంతరంగా స్పర్శించుకున్న రెండు వృత్తాల మధ్య దూరం?
1) 5 సెం.మీ. 2) 6 సెం.మీ.
3) 7 సెం.మీ. 4) 8 సెం.మీ.

107. 8 సెం.మీ. వ్యాసార్ధం ఉన్న అర్ధవృత్తంలో గీసిన అతిపెద్ద త్రిభుజ వైశాల్యం? (సెం.మీ.లలో)
1) 16 2) 64 3) 32 4) 8

108. ఒక వ్యాపారి రూ.1800 ఖరీదు ఉన్న పట్టుచీరపై 20% రిబేటును ప్రకటించాడు. కొనుగోలుదారుడు తాను చెల్లించవలసిన దానిపై 10% రిబేటును అడగ్గా వ్యాపారి అంగీకరించాడు. మొత్తం మీద అతడు ప్రకటన వెల మీద ఎంత శాతం రిబేటు ఇచ్చాడు?
1) 30% 2) 28% 3) 32% 4) 40%

109. P = రూ.6,600 R = $8\frac{1}{3}$%, n = 2 సం.లు అయితే బారువడ్డీ, చక్రవడ్డీల తేడా ఎంత?
1) రూ. 45 2) రూ. 45.83
3) రూ. 45.38 4) రూ. 43.58

110. ఒక రైలుబండి 125 మీటర్ల పొడవైన ప్లాట్‌ఫామ్ మీద ఉన్న మనిషిని 15 సెకన్లలో, ఆ ప్లాట్‌ఫామ్‌ను 30 సెకన్లలో అతిక్రమించగలిగితే బండి వేగం ఎంత?
1) 35 కి.మీ./గంట 2) 30 మీ./సెకను
3) 30 కి.మీ./గంట 4) 35 మీ./సెకను

111. కిందివాటిలో ఏది అసత్యం?
1) లాటిన్ భాషలో Menstruation అంటే కొలత
2) క్షేత్ర గణితం నైలునది వరప్రసాదమని హెరిడోటస్ భావించాడు.
3) Menstruation of Circle గ్రంథకర్త ఆర్కిమెడిస్
4) హీరోస్ సూత్రాన్ని ప్రాచీన భారతీయ గణితవేత్త లైన బ్రహ్మగుప్తుడు, భాస్కరాచార్యులు తెలియజేశారు.

112. MATHEMATICS పదంలోని బాహుళక అక్షరం?
1) M 2) A 3) T 4) పైవన్నీ

113. ఒక తరగతిలో ఆరోహణ సంచిత పౌనఃపున్యం 35, దాని ముందు తరగతి సంచిత పౌనఃపున్యం 16 అయితే ఆ తరగతి పౌనఃపున్యం?
1) 16 2) 19 3) 35 4) 61

114. ఒక విద్యార్థికి నాలుగు పాఠ్యాంశాల్లో వచ్చిన మార్కులు ఈ విధంగా ఉన్నాయి. ఆంగ్లం 40, గణితం 70, సైన్సు 50, సాంఘికశాస్త్రం 20. ఈ దత్తాంశాన్ని చూపే వృత్తాకార రేఖాచిత్రంలో సాంఘికశాస్త్రం మార్కులను చూపే సెక్టారు కోణం .....
1) 40° 2) 30° 3) 50° 4) 60°

115. కింది రూపాంతర వేర్లలో వేటిని 'ద్విపార్శికాలు' అంటారు?
1) దుంపవేర్లు 2) ఊడవేర్లు
3) ఊతవేర్లు 4) వెలమిన్‌వేర్లు

116. గాలి ప్రవాహదిశను, వేగాన్ని కొలిచే పరికరం ఏది?
1) అల్టీమీటర్ 2) అనిమోమీటర్
3) బ్రామాప్రెస్ 4) భారమితి

117. దంతాల్లో కొరికే దంతాలు, కోర, నమిలే, విసిరే దంతాల నిష్పత్తి ఎలా ఉంటుంది?
1) 4 : 2 : 4 : 6 2) 2 : 1 : 2 : 3
3) 9 : 1 : 5 : 4 4) 8 : 4 : 4 : 2

118. రోడ్లను శుభ్రంచేసే ఉద్యోగుల్లో పురుషులను స్ట్రీట్ డెకరేటర్స్‌గా, స్త్రీలను నగదీపికలుగా పేర్కొన్న పురపాలక సంఘం ఏది?
1) చిత్తూరులోని తిరుపతి 2) కృష్ణాలోని విజయవాడ
3) గుంటూరులోని తెనాలి 4) పైవన్నీ

119. రాజ్యాంగ అధికరణలను సవరించే అధికారం ఎవరికుంది?
1) శాసనసభ 2) సుప్రీంకోర్టు
3) పార్లమెంట్ 4) రాష్ట్రపతి

120. చండీగఢ్‌లోని రాక్ గార్డెన్ విశిష్టత ఏమిటి?
1) చాలా పెద్ద గార్డెన్ 2) ప్రకృతి రమణీయమైంది
3) రాళ్లతో నిర్మించింది
4) పారేసిన చెత్తను సేకరించి, రూపొందించింది

121. సముద్రంలో ఒకే లవణీయత ఉన్న ప్రాంతాలను కలిపే రేఖలను ఏమంటారు?
1) ఐసోహేలైన్స్ 2) ఐసోబాక్స్
3) ఐసోహైట్స్ 4) ఐసోలెవల్స్

122. ఆరోగ్యవంతమైన మానవుడిలో సగటు రక్తపరిమాణం ఎంత? (లీటర్లలో)
1) 5 2) 10 3) 3 4) 8

123. లాలాజలంలో ఉండే ఎంజైమ్ ఏది?
1) పెప్సిన్ 2) అమైలేజ్
3) టయలిన్ 4) లైపేజ్

124. ఆహారాన్ని నమలకుండా మింగే జంతువులేవి?
1) ఆవు 2) కంగారు
3) కప్ప, పాము 4) మేక, పిల్లి

125. ఏ ఆటను పెద్దమనుషుల ఆటగా పిలుస్తారు?
1) కబడ్డీ 2) గోల్ఫ్ 3) క్రికెట్ 4) టెన్నిస్

126. విజయనగర సామ్రాజ్య పతనానికి ఏ యుద్ధం కారణం?
1) తళ్లికోట యుద్ధం 2) పానిపట్టు యుద్ధం
3) రాయచూరు యుద్ధం 4) బొబ్బిలి యుద్ధం

127. డా. బి.ఆర్. అంబేద్కర్ చేపట్టిన మంత్రి పదవి ఏది?
1) విద్యాశాఖ మంత్రి 2) న్యాయశాఖ మంత్రి
3) హోమ్ శాఖ 4) కార్మిక శాఖ మంత్రి

128. ఏ సందర్భంలో అతివాదులు, మితవాదులు తిరిగి ఏకమయ్యారు?
1) 1916 లక్నో ఒప్పందం 2) హోమ్‌రూల్ ఉద్యమం
3) బెంగాల్ విభజన 4) పైవేవీ కాదు

129. కాళిదాసు ఏ సామ్రాజ్య కాలం నాటి ప్రసిద్ధ కవి?
1) విజయనగరం 2) శాతవాహనులు
3) మౌర్యులు 4) గుప్తులు

130. కిందివాటిలో తుపానులను ప్రభావితం చేసేవి ఏవి?
1) గాలి వీచే వేగం, దిశ 2) ఉష్ణోగ్రత
3) ఆర్ద్రత 4) పైవన్నీ

131. కీ ఇచ్చే బొమ్మల స్ప్రింగ్‌లలో ఉండే శక్తి ఏది?
1) స్థితి శక్తి 2) రసాయనిక శక్తి
3) యాంత్రిక శక్తి 4) 1, 3

132. కిందివాటిని జతపరచండి

i) యమునా నది ఒడ్డున	a) శ్రీనగర్
ii) వాల్ సరస్సు ఒడ్డున	b) కాశీ, అలహాబాద్
iii) గంగా నది ఒడ్డున	c) దిల్లీ
iv) హుగ్లీ నది ఒడ్డున	d) కోల్‌కతా

1) i-d, ii-b, iii-c, iv-a
2) i-c, ii-a, iii-b, iv-d
3) i-c, ii-d, iii-a, iv-b
4) i-c, ii-b, iii-a, iv-d

133. 'అక్బర్ నామా' గ్రంథ రచయిత ఎవరు?
1) తులసీదాస్ 2) అబుల్ ఫజల్
3) అమీర్‌ఖుస్రూ 4) అక్బర్

134. కాకతీయ పాలనను అంతం చేసిన ఢిల్లీ సుల్తాన్?
1) మహ్మద్‌బీన్ తుగ్లక్ 2) అల్లాఉద్దీన్ ఖిల్జీ
3) ఫిరోజ్‌షా తుగ్లక్ 4) బాల్బన్

135. శాస్త్రవేత్తలకు సంబంధించి సరికాని జత ఏది?
1) న్యూటన్ ఆఫ్ ఎంటిక్విటి - ఆర్కిమెడిస్
2) ఫాదర్ ఆఫ్ జామెట్రీ - యూక్లిడ్
3) ఫాదర్ ఆఫ్ ఆల్‌జీబ్రా - ఆల్ఫో వారిజ్మ
4) ఫాదర్ ఆఫ్ స్టాటిస్టిక్స్ - పైథాగరస్

136. ఆర్యభట్ట xy అంశాల మధ్య స్థిర నిష్పత్తి 3.1416. ఇది ఉజ్జాయింపు విలువ మాత్రమే అని ప్రకటించిన మొదటి భారతీయుడు. అయితే xy అంశాలు వరుసగా-
1) వృత్తపరిధి, వృత్త వ్యాసం
2) వృత్త వ్యాసం, వృత్త పరిధి
3) వృత్త వ్యాసం, వృత్తం చుట్టుకొలత
4) వృత్తం చుట్టుకొలత, వృత్త వ్యాసం

137. బోధన పద్ధతులకు సంబంధించి సరైనవి?
ఎ) గణిత గ్రంథ రచయితలు ఉపయోగించే పద్ధతి - సంశ్లేషణ పద్ధతి
బి) గణితానికి ముఖ్యమైన భాగం - నిగమన పద్ధతి
సి) సమస్యా సాధనలో సోపానాల్లో తార్కిక క్రమం - సంశ్లేషణ పద్ధతి
1) ఎ, బి సత్యాలు, సి సత్యం కాదు
2) ఎ సత్యం, బి, సి సత్యం కాదు
3) అన్నీ సత్యం కాదు 4) అన్నీ సత్యం

138. పియాజె సంజ్ఞానాత్మక దశలకు సంబంధించి సరైన జత ఏది?

i) వస్తు స్థిరత్వ భావన	a) అంతర్భాధిక దశ
ii) ఏకమితి ఆలోచన	b) మూర్త ప్రచాలక దశ
iii) బహురూప నిత్యత్వ భావన	c) ఇంద్రియ చాలక దశ

1) i-c, ii-a, iii-b 2) i-a, ii-c, iii-b
3) i-b, ii-a, iii-c 4) i-c, ii-b, iii-a

139. మూల్యాంకన రకానికి సంబంధించి సరికాని జత ఏది?

i) బోధనకు ముందు నిర్వహించేది	a) నిర్మాణాత్మక మూల్యాంకనం
ii) నిర్ణీత కాలానంతరం సాధనా స్థాయిని గుర్తించేవి	b) సంకలన మూల్యాంకనం
iii) బోధన జరుగుతున్న సందర్భంలో నిర్వహించేది	c) లోప నిర్ధారణ మూల్యాంకనం

1) i-c, ii-b, iii-a 2) i-b, ii-a, iii-c
3) i-a, ii-b, iii-c 4) i-b, ii-c, iii-a

140. 'రైజింగ్ ఆఫ్ ది స్టార్స్' పుస్తక రచయిత?
1) నికోమాకస్ 2) హిప్సీక్లీస్
3) అపలోనియస్ 4) డయోఫాంటస్

141. శూల్వ సూత్రాలను ఉపయోగించి నిర్మించిన బలిపీఠాలకు సంబంధించిన ఆకారాలు కానివి?
1) చతురస్రాలు : దీర్ఘ చతురస్రాలు
2) చతురస్రాలు : త్రిభుజాలు
3) చతురస్రాలు : వృత్తాలు
4) భుజాలు : కర్ణాలు

142. నికషోశ రూపాల్లో ఉమ్మడి సంబంధం ఆధారంగా రూపొందించిన నికషోశ రూపం?
1) పూరణ ప్రశ్నలు 2) సాదృశ్య ప్రశ్నలు
3) సంసర్గ ప్రశ్నలు 4) ప్రశ్న రూపం

143. అధిక ఆత్మాశ్రయత, అధిక విశ్వసనీయత ఉన్న ప్రశ్నల రకం వరుసగా-
1) వ్యాసరూప, విషయనిష్ఠ
2) విషయనిష్ఠ, వ్యాసరూప
3) విషయనిష్ఠ, విషయనిష్ఠ
4) వ్యాసరూప, వ్యాసరూప

144. విద్యార్థి ముందు తరగతులకు వెళ్లేందుకు నిత్య జీవితంలో ముడిపడి ఉండే అంశాలకు కరికులమ్‌లో చోటు కల్పించాలని సూచించే కరికుల నిర్మాణ సూత్రాలు వరుసగా-
1) సహసంబంధ, సన్నాహ
2) సన్నాహ, శిశుకేంద్రీకృత
3) సన్నాహ, సహసంబంధ
4) సన్నాహ, కఠినతా

145. ప్రవాహ చార్టు ఏ చార్టును పోలి ఉంటుంది?
1) వంశ 2) వృక్ష 3) టేబుల్ 4) స్ట్రిప్‌టేజ్

146. పూర్ణాంక భాగాన్ని దశాంశ భాగాన్ని వేరుచేసి చూపడానికి ఉపయోగపడే గణితశాస్త్ర బోధనా పేటిక బోధనోపకరణం?
1) డామినోలు 2) నేపియర్ పట్టీలు
3) క్యూసినేయర్ పట్టీలు 4) పూసల చట్రం

147. కోబిన్ పరిశోధన ప్రకారం 11% అభ్యసన స్మృతి ఫలితాన్ని కలగజేసే జ్ఞానేంద్రియం?
1) కన్ను 2) ముక్కు 3) చర్మం 4) చెవి

148. పవన్‌కల్యాణ్ తన కుటుంబసభ్యులను గ్రాఫ్ ద్వారా సూచిస్తే అతడు ఏ గ్రాఫ్ ద్వారా విషయ వివరణ చేసి ఉండవచ్చు?
1) బార్ 2) సచిత్ర 3) రేఖా 4) వృత్త

149. మదన్ కళ్యాణ్ అనే ఉపాధ్యాయుడు తనకు కేటాయించిన తరగతిలో ఒక విద్యార్థికి బొమ్మలు గీసే సామర్థ్యం ఉందా? లేదా? అని తెలుసుకోవడానికి, ఒకవేళ సామర్థ్యం ఉన్నా అది ఏ స్థాయిలో ఉందో తెలుసుకోవడానికి ఆ ఉపాధ్యాయుడు ఉపయోగించాల్సిన మూల్యాంకన సాధనాలు వరుసగా-
1) నిరాకార మాపని, శోధనా సూచిక
2) శోధనా సూచిక, నిర్ధారణ మాపని
3) సామర్థ్య నిర్ణయ నికష, శోధనా సూచిక
4) నిర్ధారణ మాపని, సామర్థ్య నిర్ధారిత నికష

150. పవన్ కోహ్లీ అనే విద్యార్థికి ఒక పరీక్షను నిర్వహిస్తే అతడికి వచ్చిన మార్కులు 24/25. అదే విద్యార్థికి అదే పరీక్షను 11 రోజుల తర్వాత నిర్వహిస్తే అతడికి వచ్చిన మార్కులు 24/25 అయితే పరీక్షకు ఉన్న లక్షణం?
1) సప్రమాణత 2) విశ్వసనీయత
3) విషయనిష్ఠత 4) ఆచరణాత్మకత

Key

97-1	106-3	115-1	124-3	133-2	142-3
98-4	107-2	116-2	125-3	134-1	143-1
99-1	108-2	117-2	126-1	135-4	144-3
100-4	109-2	118-3	127-2	136-2	145-1
101-3	110-3	119-3	128-1	137-4	146-4
102-1	111-4	120-4	129-4	138-1	147-4
103-1	112-4	121-1	130-4	139-1	148-4
104-3	113-2	122-1	131-4	140-2	149-2
105-3	114-1	123-3	132-2	141-2	150-2

ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజబిలిటీ టెస్ట్ (ఏపీ టెట్)

పేపర్ - I మోడల్ పేపర్

No.of Questions: 150 | **Marks: 150** | **Time: 2.30 hrs**

1. మోహిత్ అనే బాలుడు తను ఆడుకునే ఆట బొమ్మను నిద్రించే సమయానికి ముందు భద్రపరిచి, ఆ తర్వాత నిద్రిస్తే, పియాజె ప్రకారం ఈ బాలుడిలోని భావనను ఏ విధంగా చెప్పవచ్చు?
   1) పదిలపరచుకునే భావనాభివృద్ధి
   2) అవిపర్యయాత్మక భావన లోపం
   3) ఏకమితి ఆలోచన
   4) వస్తుస్థిరత్వ భావన ఏర్పడటం
2. బాలుడు తన బాధ్యతను గుర్తించి, సహజ నియమాలతో ఇతరుల ప్రమేయం లేకుండా పని చేయడం అనేది కోల్‌బర్గ్ ప్రకారం ఏ స్థాయిని తెలుపుతుంది?
   1) సాంప్రదాయ స్థాయి
   2) పూర్వ సాంప్రదాయ స్థాయి
   3) ఉత్తర సాంప్రదాయ స్థాయి
   4) నియత సాంప్రదాయ స్థాయి
3. తన అవసరాలను తీర్చే స్త్రీలందరినీ తల్లిగా భావించే బాలుడు వయసు పెరిగిన తర్వాత తన తల్లిని మాత్రమే అమ్మ అని గుర్తించడంలో దాగి ఉన్న వికాస నియమం ఏది?
   1) వికాసం క్రమానుగతమైంది
   2) వికాసం సంచితమైంది
   3) వికాసం సాధారణం నుంచి నిర్దిష్టానికి సాగుతుంది
   4) వికాసం వైయక్తిక భేదాలను చూపుతుంది
4. 'A mind that found itself' గ్రంథ రచయిత?
   1) క్లిఫర్డ్ బీర్స్ 2) బెర్నార్డ్
   3) సిగ్మండ్ ఫ్రాయిడ్ 4) ఎరిక్‌సన్
5. ఏ దశలోని వారు 'వ్యక్తిపూజ' ప్రదర్శిస్తారు?
   1) శైశవ దశ 2) బాల్య దశ
   3) వయోజన దశ 4) కౌమార దశ
6. పరిపక్వతకు సంబంధించి సరికానిది ఏది?
   1) అనుపంశికతపై ఆధారపడుతుంది
   2) జైవికంపై ఆధారపడుతుంది
   3) తోటి స్నేహితులపై ఆధారపడుతుంది
   4) పైవన్నీ
7. కింది పదాలను జతపరచండి.

i. డెజావు	ఎ. ఫ్రెంచ్
ii. గెస్టాల్ట్	బి. జర్మన్
iii. పర్సోనా	సి. లాటిన్

   1) i-ఎ, ii-సి, iii-బి 2) i-బి, ii-సి, iii-ఎ
   3) i-సి, ii-బి, iii-ఎ 4) i-ఎ, ii-బి, iii-సి
8. కింది ఏ పద్ధతి కార్యాకరణ సంబంధాన్ని కలిగి ఉంది?
   1) పరిశీలనా పద్ధతి 2) ప్రయోగ పద్ధతి
   3) వ్యక్తి అధ్యయన పద్ధతి 4) పరిపృచ్ఛ పద్ధతి
9. పాఠ్యాంశ బోధనలో ఉపాధ్యాయుడికి వైయక్తిక భేదాలు అనే అంశం ఏ రకంగా ఉపయోగపడుతుంది?
   1) విద్యార్థులకు నిష్పక్షపాతంగా బోధించడానికి
   2) విభిన్న విద్యార్థులకు విభిన్నంగా బోధించడానికి
   3) ఉపాధ్యాయుడికి ఏ విధంగానూ అనుపయోగం
   4) పైవన్నీ
10. గార్డినర్ ప్రకారం క్రీడాకారుల్లో అధికంగా ఉన్న ప్రజ్ఞ ఏది?
    1) వ్యక్తంతర్గత ప్రజ్ఞ
    2) పరస్పర వ్యక్తి సంవేదనా ప్రజ్ఞ
    3) శారీరకగతి సంవేదనా ప్రజ్ఞ
    4) స్మృతి ప్రజ్ఞ
11. వైఖరి లక్షణం కానిది ఏది?
    1) వైఖరులకు గతిశీలత లక్షణం ఉంటుంది
    2) వైఖరులు అభ్యసనం ద్వారా ఏర్పడతాయి
    3) వైఖరులను మాపనం చేయవచ్చు
    4) వైఖరులు పుట్టుకతో వస్తాయి
12. సహజ సామర్థ్య అధ్యయనానికి మూలపురుషుడిగా ఎవరిని పేర్కొనవచ్చు?
    1) టెర్మాన్ 2) సి.ఎల్.హల్
    3) గాల్టన్ 4) బినే
13. మూర్తిమత్వానికి సంబంధించి సరైంది ఏది?
    1) మానసికపరమైంది 2) శారీరకపరమైంది
    3) నైతికపరమైంది 4) అన్ని అంశాల కలయిక



14. వ్యక్తి మూర్తిమత్వాన్ని ప్రభావితం చేసే గ్రంథి ఏది?
    1) పీయూష గ్రంథి 2) అధివృక్క గ్రంథి
    3) కాలేయం 4) అవటు గ్రంథి
15. సలీమ్‌కి హోమ్‌వర్క్ చేయడం ఇష్టం లేదు, ఉపాధ్యాయుడి వద్ద దెబ్బలు తినడం ఇష్టం లేదు. ఈ సందర్భంలో విద్యార్థిలోని సంఘర్షణ ఏది?
    1) ఉపగమ - ఉపగమ సంఘర్షణ
    2) పరిహార - పరిహార సంఘర్షణ
    3) ఉపగమ - పరిహార సంఘర్షణ
    4) ఏదీకాదు
16. బెల్స్ సర్దుబాటు శోధిత అనేది?
    1) సహజ సామర్థ్య పరీక్ష 2) ప్రజ్ఞా పరీక్ష
    3) మూర్తిమత్వ పరీక్ష 4) వైఖరి పరీక్ష
17. ఉద్యోగం సాధించిన వ్యక్తి మా ఊరికి చెందినవాడు అని గర్వంగా చెప్పుకుని, సంతృప్తి పడుతున్న వ్యక్తి ఉపయోగించుకుంటున్న రక్షక తంత్రం?
    1) ఉదాత్తీకరణం 2) అంతర్వీనం
    3) తదాత్మీకరణం 4) బౌద్ధీకరణం
18. ప్రశాంత్ అనే ఉపాధ్యాయుడు తన విద్యార్థికి ఒక ప్రశ్నావళిని ఇచ్చి, విద్యార్థి ఇచ్చిన ప్రతి సరైన ప్రతిస్పందనకు పునర్బలనం కల్పిస్తుంటే, స్కిన్నర్ ప్రకారం ఇది ఏ పునర్బలనం అవుతుంది?
    1) నిరంతర పునర్బలనం
    2) స్థిరనిష్పతి పునర్బలనం
    3) స్థిరకాల వ్యవధి పునర్బలనం
    4) చరశీల పునర్బలనం
19. మోహిత్ అనే విద్యార్థి పోలీస్ పట్ల ఉన్న భయాన్ని పోలీస్ జీప్ హారన్ శబ్దానికి కూడా వ్యక్తపరచడం అనేది పావ్‌లోవ్ ఏ నియమంగా చెప్పవచ్చు?
    1) సామాన్యీకరణం 2) ఉన్నత క్రమ నిబంధనం
    3) విచక్షణ 4) పునర్బలనం
20. అంతర్ దృష్టి అభ్యసనానికి సంబంధించి సరికానిది?
    1) ప్రజ్ఞతో కూడిన సంక్షిప్త అభ్యసనం
    2) వినూత్న సమస్యా పరిష్కార అభ్యసనం
    3) అభ్యసనం అవసరం అంతగా లేనిది
    4) అభ్యసనం నెమ్మదిగా జరుగుతుంది
21. కిందివాటిలో అభ్యసనా లక్షణం కానిది ఏది?
    1) అభ్యసనం సార్వత్రికమైంది
    2) అభ్యసనం సమ్మిళితం, సంపూర్ణం
    3) అభ్యసనం ప్రక్రియ కాదు ఫలితం
    4) అభ్యసనం పరిపక్వతపై ఆధారపడే ప్రక్రియ
22. ఒక విద్యార్థికి గులాబీ పువ్వును చూపిస్తే, ఆ పువ్వును తన స్నేహితురాలికి ఇచ్చినపుడు తన స్నేహితురాలు తనపై చూపిన ప్రేమ, స్నేహం గుర్తుకు రావడం ఏ రకమైన స్మృతి?
    1) క్రియాత్మక స్మృతి 2) సంసర్గ స్మృతి
    3) రెడెన్షిగ్రేటివ్ స్మృతి 4) డిమెనిక్స్
23. సంగీతంలో మంచి పరిజ్ఞానం ఉన్న విద్యార్థి కంప్యూటర్ పరిజ్ఞానంలో కూడా బాగా రాణించగలగడం ఏ రకమైన అభ్యసనా బదలాయింపు?
    1) ధనాత్మక 2) శూన్య
    3) ఋణాత్మక 4) ద్విపార్శ్వ
24. జిలేబీ అనే పదం నేర్చుకున్న తర్వాత అర్పితకు మొదట నేర్చుకున్న గులాబీ అనే పదం గుర్తుకు రాకపోవడం?
    1) దమనం 2) అమ్నీషియా
    3) పురోగమన అవరోధం 4) తిరోగమన అవరోధం
25. విద్యార్థుల్లో ప్రకృతిని ప్రశంసించే అలవాటును అలవర్చడానికి ఉపాధ్యాయుడు ప్రయత్నించాడు. ఇది ఏ అభ్యసనా రంగానికి సంబంధించింది?
    1) భావావేశ 2) సంజ్ఞానాత్మక
    3) మానసిక - చలనాత్మక 4) క్రియాత్మక
26. విద్యాహక్కు చట్టం - 2009 ప్రకారం స్థానిక ప్రభుత్వం విధి కానిది?
    1) పాఠశాల అభివృద్ధి ప్రణాళిక తయారీ
    2) ఉపాధ్యాయ ప్రమాణాలను రూపొందించడం
    3) పాఠశాల క్యాలెండరు నిర్ణయించడం
    4) వలస కుటుంబాల పిల్లలను బడిలో చేర్పించడం
27. సాధారణంగా ఉపాధ్యాయుడు బోధనాభ్యసన ప్రక్రియలో బోధనోపకరణం ప్రవేశపెట్టే దశ?
    1) పూర్వ చర్యాదశ 2) పరస్పర చర్యాదశ
    3) చర్యానంతర దశ 4) ఏదీకాదు
28. ఎన్.సి.ఎఫ్ - 2005 ప్రకారం భాష విద్య ఎవరి బాధ్యత?
    1) తల్లిదండ్రులు 2) భాషోపాధ్యాయులు
    3) పాఠశాల ఉపాధ్యాయులందరు 4) ఎవరూ కాదు
29. నిరంతర సమగ్ర మూల్యాంకనం ప్రాధాన్యం ఇవ్వని అంశం?
    1) బహుళ రకాల మదింపు
    2) క్రమబద్ధమైన ఫీడ్ బ్యాక్
    3) ఏకకాల మదింపు 4) పైవన్నీ
30. ఏ రకమైన నాయకత్వంలో పిల్లలు చాలా నిర్లక్ష్యంగా తయారవుతారు?
    1) ప్రజాస్వామ్య నాయకత్వం
    2) నిర్దేశిక నాయకత్వం
    3) అనుజ్ఞ నాయకత్వం
    4) నిరంకుశ నాయకత్వం

Language - I (Telugu)

31. తెలుగు పూలు శతక కర్త?
    1) నార్ల వేంకటేశ్వరరావు 2) నార్ల చిరంజీవి
    3) జంధ్యాల పాపయ్యశాస్త్రి 4) గుర్రం జాషువా
32. కొలను దేవరకు గొబ్బియల్లో యదుకుల స్వామికి గొబ్బియల్లో - గేయ రచయిత?
    1) అన్నమయ్య 2) క్షేత్రయ్య
    3) త్యాగయ్య 4) కంచెర్ల గోపన్న
33. పురాణపండ సూర్య ప్రకాశ దీక్షితులను ఏమని పిలుస్తారు?
    1) వాణిశ్రీ 2) విజయశ్రీ
    3) కరుణశ్రీ 4) ఉషశ్రీ
34. 'ఆనందం' పాఠంలో సుశీల్, సునీత, సాగర్ తమ మిత్రులతో కలసి ఏ నాటకం వేశారు?
    1) పరమానందయ్య శిష్యులు
    2) హద్దులు - హద్దులు
    3) పరోపకారం 4) గుశ్వం
35. ప్రకటన పాఠానికి ఇతివృత్తం ఏది?
    1) సామాజిక చైతన్యం 2) శాంతి
    3) మానవ సంబంధాలు 4) భాషాభిరుచి
36. పూరి అంటే అర్థం?
    1) తినుబండారం 2) ఆహారం
    3) గడ్డి 4) వస్త్రం
37. ద్వితీయా తత్పురుష సమాసానికి ఉదాహరణ?
    1) జటాధారి 2) ధనాశ
    3) రాజపూజితుడు 4) మామిడి గున్న
38. విద్యార్జన పదాన్ని విడదీస్తే-
    1) విద్య + అర్జన 2) విద్యష + అర్జన
    3) విద్యా + ఆర్జన 4) విద్యా + అర్జన
39. పిల్లల కోసం ఎవరు 'చిలుక చెప్పిన రహస్యం', 'మయూర కన్య' లాంటి రచనలు చేశారు?
    1) నార్ల వేంకటేశ్వరరావు 2) నండూరి సుబ్బారావు
    3) రావూరి భరద్వాజ్
    4) నండూరి రామ్మోహన్‌రావు
40. సి.నారాయణ రెడ్డి 'విశ్వంభర' కావ్యానికి ఏ సంవత్సరంలో జ్ఞానపీఠ్ అవార్డు లభించింది?
    1) 1980 2) 1992 3) 1988 4) 1990
41. ఆయత పక్షతుండ అంటే?
    1) ఆయన పక్షిశ్రేష్ఠుడు 2) ఆయన పక్షపాతి
    3) పెద్దరెక్కలు కలవాడు 4) పెద్ద పక్షిని నేను
42. నైతు తెలివి పాఠంలో రామయ్య మూడో పంటగా దేన్ని వేశాడు?
    1) వేరుశెనగ 2) వరి
    3) కందగడ్డ 4) చెరకు
43. నవరసాల్లో 'రౌద్రం' అంటే?
    1) కోపం 2) ఆశ్చర్యం
    3) భయం 4) జుగుప్స
44. కిందివాటిలో దేన్ని పీర్ల పండగ అంటారు?
    1) రంజాన్ 2) బక్రీద్ 3) మొహరం 4) గుడ్‌ఫ్రైడే
45. 'త్వమేవాహం' కావ్యకర్త?
    1) శ్రీశ్రీ 2) ఆరుద్ర 3) నారాయణరెడ్డి 4) జాషువా
46. 'ఏద' అనేది ఏ పదానికి వికృతి?
    1) హృదయం 2) ఆకాశం 3) అవకాశం 4) ఎద్దు
47. 'వారిజ గర్భుడు' అనే పదానికి వ్యుత్పత్యర్థం?
    1) శివుడు 2) సూర్యుడు
    3) చంద్రుడు 4) బ్రహ్మ
48. 'దర్శనం' అనే పదానికి నానార్థం కానిది?
    1) చూపు 2) కావ్యం 3) అద్దం 4) శాస్త్రం
49. ఊహాతీతం - ఇది ఏ సంధి?
    1) అత్వ సంధి 2) గుణ సంధి
    3) సవర్ణదీర్ఘ సంధి 4) ఇత్వ సంధి
50. సుకృతి అనేది ఏ గణం?
    1) భగణం 2) సగణం 3) రగణం 4) నగణం
51. బోడోని గుడిసెలో బొచ్చోడు దాగున్నాడు - ఈ పొడుపునకు విడుపు?
    1) మామిడిపండు 2) కోడిగుడ్డు
    3) కనుపాప 4) చందమామ
52. సంబోధన, ఆశ్చర్యం, సంతోషం, భయం మొదలైన పదాల తర్వాత ఉపయోగించే విరామ చిహ్నం?
    1) ? 2) , 3) ! 4) .

ఈ అపరిచిత గద్యం చదివి, ప్రశ్నలకు సమాధానాలను గుర్తించండి.

రాత్రిపూట ముఖ్యంగా చందమామ కనిపించని సమయంలో ఆకాశం వంక చూస్తే మనకు పుట్టలు పుట్టలుగా నక్షత్రాలు కనిపిస్తాయి. మన కళ్లతో ఎన్ని నక్షత్రాలు చూడగలం? అన్న ప్రశ్నకు వెంటనే జవాబు చెప్పడం కష్టం. ఎందుకంటే ఈ విశ్వంలో కొన్నివేల కోట్ల నక్షత్రాలు ఉన్నప్పటికీ వాటిలో మన కంటికి కనిపించేవి కేవలం కొన్ని వందలు మాత్రమే. రాత్రంతా ఓపిగ్గా కూర్చొని లెక్కబెడితే, తెల్లారేసరికి కేవలం పదిహేను లేదా పదహారు వందల నక్షత్రాలను మాత్రమే లెక్కపెట్టగలరని అనుభవజ్ఞులు పేర్కొంటున్నారు.

53. పుట్టలు పుట్టలుగా అంటే?
    1) అందంగా 2) చిక్కగా
    3) ఎక్కువగా 4) తక్కువగా
54. ఈ పాఠ్యాంశంలో ఏ ప్రశ్నకు వెంటనే జవాబు చెప్పడం కష్టం?
    1) మన కళ్లతో ఎన్ని నక్షత్రాలను లెక్కపెట్టగలం?
    2) రాత్రంతా ఓపిగ్గా కూర్చొని నక్షత్రాలను చూడగలమా?
    3) మనం ఏ సమయంలో నక్షత్రాలను చూడగలం?
    4) మన కళ్లతో ఎన్ని నక్షత్రాలను చూడగలం?

Key

1-4	11-4	21-3	31-2	41-3	51-2
2-1	12-2	22-3	32-1	42-4	52-3
3-3	13-4	23-2	33-4	43-1	53-3
4-1	14-4	24-4	34-4	44-3	54-4
5-4	15-2	25-1	35-3	45-2	
6-3	16-3	26-2	36-3	46-1	
7-4	17-3	27-2	37-1	47-4	
8-2	18-1	28-3	38-3	48-2	
9-2	19-2	29-3	39-4	49-3	
10-3	20-4	30-3	40-3	50-4	

ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజబిలిటీ టెస్ట్ (ఏపీ టెట్)

పేపర్ - I మోడల్ పేపర్

No.of Questions: 150 **Marks: 150** **Time: 2.30 hrs**

(నిన్నటి పేజీ తరువాయి)

55. ఉపాధ్యాయుడు సమగ్రంగా బోధించడానికి కావలసింది?
1) ఉద్దేశాలు 2) లక్ష్యాలు
3) లక్ష్యాలు - స్పష్టీకరణలు 4) స్పష్టీకరణలు

56. వాచకాభివృద్ధి దేనిపై ఆధారపడి ఉంటుంది?
1) పరిసరాలు 2) తల్లిదండ్రులు
3) గురువులు 4) పాఠశాల

57. ఆధునిక బోధనా పద్ధతిని అనుసరించి భాషాబోధన దేనితో ప్రారంభం కావాలని అధ్యయన శాస్త్రం చెబుతోంది?
1) లేఖనం 2) శ్రవణం
3) పఠనం 4) భాషణం

58. ఉపవాచకానికి మరో పేరు కానిది?
1) క్షుణ్ణపఠన వాచకం 2) విస్తారపఠన వాచకం
3) పూరణ వాచకం 4) గౌణ వాచకం

59. జనరంజకమైన దృశ్యోపకరణాల్లో ఒకటి-
1) పాఠ్యపుస్తకాలు 2) టీవీ
3) మెరుపు అట్టలు 4) కార్టూన్లు

60. చదువులో విద్యార్థుల వెనుకబాటుతనాన్ని నివారించి వారిని అభివృద్ధి చేయడానికి తోడ్పడే మూల్యాంకనం?
1) లోప నిర్ధారణ మూల్యాంకనం
2) నిరంతర రూపణ మూల్యాంకనం
3) సంకలన మూల్యాంకనం
4) ప్రాగుప్తీకరణ మూల్యాంకనం

Language - II (English)

61. Choose the synonym for the word 'Pardon' from the alternatives given below.
1) Give 2) Punish
3) Forgive 4) Furnish

62. The negative feeling you get when you do something wrong is .....
A) Guilt B) Gilt
1) Only A 2) Only B
3) Either A or B 4) Both A & B

63. Choose the correct prefix to build the word. The meaning of word is given.
..... hold = look at or see something or somebody.
1) With 2) Up 3) Over 4) Be

64. Choose the word with correct spelling to fill in the blank.
Ashoka became ..... after he had won the war against Kalinga.
1) Magnanimous 2) Magananimus
3) Magnanems 4) Magnanemous

65. I can't ..... his unusual behaviour in this matter.
1) account for 2) ask after
3) call for 4) call at

66. Fill in the blank with appropriate modal verb.
One ..... abide by the laws.
1) may 2) could 3) need 4) should

67. Choose the correct article for the following.
He is ..... European.
1) a 2) an 3) the 4) No article

68. Fill in the blank with suitable preposition.
I prefer coffee ..... tea.
1) with 2) to 3) in 4) 1 & 2

69. 'How' or 'What a' followed by the remainder of the sentence is a/ an.....
1) Assertive sentence
2) Imperative sentence
3) Optative sentence
4) Exclamatory sentence



70. Hyderabad is the largest city in South India. (the positive degree is .....)
1) No other city in South India is as large as Hyderabad
2) Some cities in South India are as large as Hyderabad
3) Very few cities in South india is as big as Hyderabad
4) 1 & 3

71. Keep your mouth shut, ...
Choose the right question tag to complete the sentence.
1) do you? 2) didn't you?
3) can't you? 4) aren't you?

72. Rani said to Ravi, "I will come to your house tomorrow".
The correct reported speech for the above sentence is:
1) Rani told Ravi that she would come to his house the next day.
2) Rani said Ravi that she would come to his house the next day.
3) Rani told Ravi that she would come his house tomorrow. 4) 1 & 2

73. She will write a letter.
Which of the following is the passive form for the above sentence?
1) A letter is written to her
2) A letter is written by her
3) A letter will be written by her
4) Both 1 & 3

74. Choose the verb form that can be used in 'simple past tense'.
1) Talk 2) Talked 3) Is talking 4) Talking

75. She writes a letter.
The correct 'Yes or No' question of this sentence is.
1) Does she write a letter?
2) Did she write a letter?
3) Who writes a letter?
4) What does she write?

76. 'The night was perfectly calm.
The word 'perfectly' is a/ an
1) Verb 2) Noun 3) Adjective 4) Adverb

77. If I worked hard, I ..... in the examination.
Choose the correct verb to complete the sentence.
1) would pass 2) will pass
3) would passed 4) Both 1 & 2

78. Although he is poor, he is honest.
The underlined word is:
1) A co-ordinate conjunction
2) A subordinate conjunction
3) A phrase 4) Both 1 & 2

79. Choose the grammatically correct sentence.
1) I will come to your house yesterday.
2) I have been teaching since 2008.
3) I write a novel today.
4) Both 1 & 3

80. What is the tone of the given sentence?
'Would you please give me your pen?'
1) Formal 2) Informal
3) Semi formal 4) None of these

Directions (Q.81-84): Read the passage carefully and answer the questions that follow.

The last half my life has been lived in one of those painted epochs of human history during which the world is getting worse and past victories which had seemed to be definitive have turned out to be only temporary. When I was young, Victorian optimism was taken for granted. It was thought that freedom and prosperity would spread gradually through out the world by orderly process, and it was hoped that cruelty, tyranny, and injustice would continually diminish. Hardly anyone thought of the 19th century as a brief interlude between past and future barbarism.

81. The author feels sad about the later part of his life because,
1) He was nostalgic about his childhood
2) The world had not become prosperous
3) The author had not won any further victories
4) The world was painfully disturbed during that period of time

82. The victories of past:
1) Brought permanent peace and prosperity
2) Ended cruelty, tyranny and injustice
3) Proved to be temporary events
4) Filled men with a sense of pessimism

83. The word 'definitive' used in the passage means:
1) Defined 2) Final
3) Temporary 4) Incomplete

84. During the Victorian age people believed that:
1) Strife would increase
2) There would be unlimited freedom
3) Wars would be fought on an bigger scale
4) Peace would prevail and happiness would engulf the whole world

85. Learning a language is a
1) Gradual process 2) Fast process
3) Instant process 4) None

86. The unit of teaching in direct method is:
1) Word 2) Sentence 3) Phrase 4) None

87. 'Role Play' is an activity for promoting.
1) Speaking 2) Listening
3) Reading 4) Listening and speaking

88. According to the new pattern of education, evaluation is a/ an ..... process.
1) Bipolar 2) Tripolar
3) Unipolar 4) Automatic

89. A good text book of English should possess:
1) Reading material
2) Pictures and illustrations
3) Cultural content
4) All of the above

90. Which of the following is the base of remedial teaching?
1) Self-examination 2) Text book test
3) Diagnostic test 4) Aptitude test

Mathematics

91. కిందివాటిలో అకరణీయ సంఖ్యలు ఏవి?
1) $\sqrt{5}$ 2) $\sqrt{25}$ 3) $\sqrt{7}$ 4) $\sqrt{1.5}$

92. 12.378 యొక్క వ్యవధి, అవధిల మధ్య తేడా?
1) 76 2) 78 3) 86 4) 2

93. శ్రీనగర్‌లో మధ్యాహ్నం 12 గంటల సమయంలో ఉష్ణోగ్రత 10°C ఉంది. ప్రతి గంటకు 2°C చొప్పున తగ్గితే, ఎన్ని గంటల సమయంలో 0°C కంటే 8°C తక్కువగా ఉంటుంది?
1) ఉదయం 9 గం. 2) రాత్రి 9 గం.
3) ఉదయం 6 గం. 4) రాత్రి 6 గం.

94. 833843 ను 11తో నిశ్శేషంగా భాగించాలంటే ఆ సంఖ్యకు కలపాల్సింది?
1) 1 2) 2 3) 4 4) 0

95. $\frac{5}{8}, \frac{7}{12}, \frac{13}{16}, \frac{16}{29}, \frac{3}{4}$ లలో పెద్ద భిన్నం ఏది?
1) $\frac{16}{29}$ 2) $\frac{3}{4}$ 3) $\frac{13}{16}$ 4) $\frac{7}{12}$

96. ఒక క్రమ బహుభుజి భుజం పొడవు 3.5 సెం.మీ. దాని చుట్టుకొలత 17.5 సెం.మీ. అయితే బహుభుజి భుజాల సంఖ్య?
1) 10 2) 8 3) 6 4) 5

97. $\frac{x}{4}$ లో 16% ఎంత?
1) $\frac{x}{16}$ 2) $\frac{x}{64}$ 3) $\frac{x}{20}$ 4) $\frac{x}{25}$

98. 6 సంఖ్యల సగటు 12. అందులో 4 సంఖ్యల సగటు 10. అయితే మిగిలిన రెండు సంఖ్యల సగటు ఎంత?
1) 12 2) 14 3) 16 4) 18

99. 18 పుస్తకాలు కొన్నధర 20 పుస్తకాలు అమ్మిన ధరకి సమానమైతే నష్టశాతం?
1) 10 % 2) 20% 3) 5% 4) 15%

100. రూ.12,500 అప్పుగా ఇస్తే 4 సంవత్సరాల్లో 15,500 అయితే బారువడ్డీ ప్రకారం వడ్డీరేటు?
1) 4% 2) 5% 3) 7% 4) 6%

101. ఒక తొట్టెలో 3/5 వ వంతును 1 నిమిషంలో నింపితే, మిగిలిన భాగం నింపడానికి పట్టే సమయం?
1) 40 సె. 2) 40 ని. 3) 20 సె. 4) 20 ని.

102. రూ.7,500 పై సంవత్సరానికి 4% వడ్డీ రేటుతో 2 సంవత్సరాలకు అయ్యే చక్రవడ్డీ?
1) రూ.8,112 2) రూ.602
3) రూ.632 4) రూ.612

103. ఒక ట్రైపీజియంలోని భుజాల మధ్య బిందువులు కలిపితే ఏర్పడేది ఏది?
1) దీర్ఘచతురస్రం 2) సమాంతర చతుర్భుజం
3) రాంబస్ 4) చతురస్రం

104. త్రిభుజ భుజాలకు సమాన దూరంలో ఉండేది, శీర్షాలకు సమాన దూరంలో ఉండేది వరుసగా .....
1) పరివృత్త కేంద్రం, అంతరవృత్త కేంద్రం
2) అంతరవృత్త కేంద్రం, పరివృత్త కేంద్రం
3) లంబ కేంద్రం, గురుత్వ కేంద్రం
4) గురుత్వ కేంద్రం, అంతరవృత్త కేంద్రం

Key

55-3	65-1	75-1	85-1	95-3
56-1	66-4	76-4	86-2	96-4
57-4	67-1	77-1	87-4	97-4
58-1	68-2	78-2	88-2	98-3
59-4	69-4	79-2	89-4	99-1
60-1	70-1	80-1	90-3	100-4
61-3	71-3	81-4	91-2	101-1
62-1	72-1	82-3	92-1	102-2
63-4	73-3	83-2	93-2	103-2
64-1	74-2	84-4	94-1	104-2

ఆంధ్రప్రదేశ్ టీచర్ ఎలిజబిలిటీ టెస్ట్ (ఏపీ టెట్)

పేపర్ - I మోడల్ పేపర్

No.of Questions: 150 | Marks: 150 | Time: 2.30 hrs

(నిన్నటి పేజీ తరువాయి)

105. రెండు సౌష్ఠవ రేఖలు లేనిది?
1) సమబాహు త్రిభుజం 2) రాంబస్
3) లంబకోణ సమద్విబాహు త్రిభుజం 4) అర్ధవృత్తం

106. ఒక గది పొడవు 4 మీ., వెడల్పు 3 మీ. గదిలో ఉంచగలిగిన అతిపెద్ద కర్ర పొడవు?
1) 5 మీ. 2) 7 మీ. 3) 1 మీ. 4) 2 మీ.

107. ఒక ఘనం సంపూర్ణతల వైశాల్యం 24 చ.మీ. అయితే దాని భుజం?
1) 4 మీ. 2) 6 మీ. 3) 1 మీ. 4) 2 మీ.

108. అర్ధవృత్తం చుట్టుకొలత 18 చ.మీ. అయితే దాని వ్యాసం?
1) 22 సెం.మీ. 2) 35 సెం.మీ.
3) 7 సెం.మీ. 4) $3\frac{1}{2}$ సెం.మీ.

109. 12, 15, x, 19, 25, 44 దత్తాంశం సగటు 25 అయితే x విలువ?
1) 35 2) 45 3) 55 4) 65

110. ఘాత సమితిలోని మూలకాల సంఖ్య 1024 అయితే సమితిలో మూలకాలెన్ని?
1) 8 2) 10 3) 12 4) 24

111. కనిష్ఠ విలువ 3, వ్యాప్తి 22 అయితే గరిష్ఠ విలువ ఎంత?
1) 22 2) 25 3) 28 4) 19

112. $5^{x-3} = 1$ అయితే x = ...
1) 1 2) 3 3) 2 4) 4

113. $x^2 - x - 2 \div 4x^2 - 4 =$
1) $\frac{x}{x-2}$ 2) $\frac{4x}{x+1}$
3) $\frac{x+1}{4x}$ 4) $\frac{x-2}{4(x-1)}$

114. రాంబస్ కర్ణాలు 14 సెం.మీ., 48 సెం.మీ. అయితే భుజం సెం.మీ.లలో
1) 100 సెం.మీ. 2) 50 సెం.మీ.
3) 25 సెం.మీ. 4) 10 సెం.మీ.

115. Mathematics అనే పదానికి మూలమైన Arsmathematica అనే పదం కింది ఏ భాషకు చెందింది?
1) గ్రీకు 2) లాటిన్ 3) ఇటలీ 4) రోమన్

116. "Going beyond information given" అనే గ్రంథంలో నిర్మాణాత్మక సిద్ధాంతాన్ని సోదాహరణంగా వివరించిన విద్యావేత్త?
1) డేవిడ్ అసుబెల్ 2) సోక్రటీస్
3) బ్రూనర్ 4) పియాజె

117. 1, 2 తరగతుల సంగ్రహణాత్మక మదింపులో మౌఖిక పరీక్షలకు ఎంత శాతం మార్కులు కేటాయించాలి?
1) 20% 2) 30% 3) 40% 4) 50%

118. గణిత పరికరాల పెట్టెలో ఉన్న ఉపకరణాల సంఖ్య?
1) 7 2) 6 3) 8 4) 5

119. ప్రస్తుతం అమల్లో ఉన్న 1 నుంచి 5వ తరగతి వరకు ఉన్న గణిత పాఠ్య పుస్తకాల్లోని 'ఆలోచించండి - చర్చించండి' అనే అభ్యాసాన్ని ఒక ఉపాధ్యాయుడిగా మీరు ఎలా నిర్వహిస్తారు?
1) మొత్తం తరగతిగది కృత్యం 2) జట్టు కృత్యం
3) వ్యక్తిగత కృత్యం 4) ఏ కృత్యంగానైనా

120. ఒక సమస్యను సాధించడానికి సరైన పద్ధతిని ఎన్నుకున్న నిహాల్ అనే విద్యార్థిలో నెరవేరిన విద్యా ప్రమాణం ఏది?
1) సమస్యా సాధన 2) కారణాలు - నిరూపణలు
3) వ్యక్తపరచడం 4) అనుసంధానం

Science Content & Methods

121. వడదెబ్బకు చేయాల్సిన ప్రథమ చికిత్స ఏది?
1) శరీరాన్ని తడిబట్టతో తుడవడం
2) చల్లటి నీరు తాగించడం
3) పండ్ల రసాలు ఇవ్వడం 4) ఉప్పు తినిపించడం

122. మానవ శరీరంలో సుమారు ఎన్నో వంతు నీరు ఉంటుంది?
1) $\frac{3}{4}$ 2) $\frac{2}{3}$ 3) $\frac{4}{5}$ 4) $\frac{4}{3}$

123. ఎడారి మొక్కలను ..... అంటారు?
1) జీరోఫైట్స్ 2) జీవం ఉన్న రాళ్లు
3) తక్కువ నీటిలో పెరిగే మొక్కలు
4) పైవన్నీ

124. శరీరంలో అధికంగా ఉండే కొవ్వు కింది ఏ కణాల్లో నిల్వ ఉంటుంది?
1) గుండె 2) చర్మ కణాలు
3) పిత్తాశయం 4) అడిపోస్ కణజాలం

125. దాదాపు 8 కి.మీ. దూరం నుంచి వాసన చూసి ఆహారాన్ని పసికట్టేది?
1) గద్ద 2) గబ్బిలం 3) షార్క్‌చేప 4) తాబేలు

126. కంటి లోపల ఉన్న కక్ష్య?
1) నేత్రోదక కక్ష 2) కాచవత్ కక్ష
3) తర్పక కక్ష 4) శుక్ల కక్ష

127. నీటిని ఏర్పరచడానికి హైడ్రోజన్, ఆక్సిజన్ సంయోగం చెందే నిష్పత్తిని ఏమంటారు?
1) నీటి లక్షణం 2) నీటి సంఘటనం
3) ఆయతన సంఘటనం 4) నీటి విఘటనం

128. రెండు వాలు దర్పణాల మధ్య కోణం 60° అయితే వాటి మధ్య ఏర్పడే ప్రతిబింబాల సంఖ్య?
1) 7 2) 3 3) 11 4) 5

129. స్వేచ్ఛగా పైకి విసిరిన వస్తువు ..... తో ప్రయాణిస్తుంది?
1) ద్రవ్యరాశి 2) బలం
3) త్వరణం 4) రుణత్వరణం

130. గాజు బల్బు ఏయే వాయువులతో నిండి ఉంటుంది?
1) ఆక్సిజన్, నియాన్ 2) హీలియం, నియాన్
3) హీలియం, ఆర్గాన్ 4) పైవేవీకాదు

131. కఠిన జలంలో రుణ అయాన్‌లను .....తో తొలగిస్తారు?
1) H^+ 2) H^- 3) OH^- 4) OH^+

132. కుళ్లిన కోడిగుడ్డు వాసన కలిగి ఉండే వాయువు?
1) ఆక్సిజన్ 2) హైడ్రోజన్ సల్ఫైడ్
3) హీలియం 4) నియాన్

133. 'విజ్ఞానశాస్త్రం మనం ఎలా ఉండాలో నేర్పే రాశి' అని పేర్కొన్నది?
1) ఎ.డబ్ల్యు గ్రీస్ 2) ఆర్.హెచ్.మెక్ ఆర్థర్
3) ఐన్‌స్టీన్ 4) కార్ల్ పియర్సన్

134. 'రూబ్రిక్స్' అనేవి -
1) ఒక రకమైన బోధనాభ్యసనోపకరణాలు
2) ఒక రకమైన మదింపు సాధనాలు
3) ఉపాధ్యాయుడి పరిశీలన పత్రాలు
4) విద్యార్థి తయారు చేసే పజిల్స్

135. రాజీవ్‌గాంధీ ప్రాథమిక శిక్షా మిషన్ ఆధ్వర్యంలో 'ప్రశిక' కార్యక్రమాన్ని కింది ఏ రాష్ట్రంలో ప్రవేశపెట్టారు?
1) కర్ణాటక 2) మధ్యప్రదేశ్
3) ఆంధ్రప్రదేశ్ 4) ఒడిశా

Social Studies Content & Methods

136. కిందివారిలో రాజ్యాంగ ముసాయిదా కమిటీలో సభ్యులు కానివారు ఎవరు?
1) గోపాలస్వామి అయ్యంగార్
2) అల్లాడి కృష్ణస్వామి అయ్యంగార్
3) సయ్యద్ మహ్మద్ సాదుల్లా
4) హెచ్.సి.ముఖర్జీ

137. బాలల హక్కుల పరిరక్షణ కోసం నిర్వహిస్తోన్న టోల్ ఫ్రీ నెంబర్ ఏది?
1) 18004253525 2) 18003254255
3) 18004235255 4) 180032542525



138. 2011 దేశ జన గణనను అనుసరించి దేశంలో అత్యధిక, అత్యల్ప జనసాంద్రత ఉన్న రాష్ట్రాలు వరుసగా .....
1) అరుణాచల్‌ప్రదేశ్, బిహార్
2) బిహార్, అరుణాచల్‌ప్రదేశ్
3) పశ్చిమ్ బంగ, సిక్కిం 4) తమిళనాడు, అసోం

139. సుభాష్ చంద్రబోస్ భారత జాతీయ సైన్యాన్ని ఎక్కడ ఏర్పాటు చేశారు?
1) బానంకాన్ 2) సింగపూర్ 3) దిల్లీ 4) జపాన్

140. 1952లో జరిగిన మొట్టమొదటి సాధారణ ఎన్నికల్లో ఓటుహక్కు ఉపయోగించుకున్న ఓటర్ల శాతం?
1) 48% 2) 46% 3) 55% 4) 58%

141. రసూల్ అనే వ్యక్తి శరీర పదార్థ సూచిక 27గా నమోదైంది. అయితే అతడి పోషకాహార స్థాయికి సంబంధించి కిందివిధంగా వ్యాఖ్యానించవచ్చు?
1) పోషకాహార లోపం ఉంది
2) అవసరమైనంత పోషకాహారం అందుతోంది
3) ఊబకాయం ఉంది 4) ఊబకాయం లేదు

142. కింది ఏ రాజ్యాంగ సవరణ ద్వారా విద్యను ప్రాథమిక హక్కుగా గుర్తించారు?
1) 84వ రాజ్యాంగ సవరణ 2001
2) 86వ రాజ్యాంగ సవరణ 2002
3) 89వ రాజ్యాంగ సవరణ 2003
4) 91వ రాజ్యాంగ సవరణ 2004

143. 1929లో చేసిన శారదా చట్టం ప్రకారం కనీస వివాహ వయసు ఎంత?
1) 21 సం. 2) 18 సం. 3) 16 సం. 4) 14 సం.

144. WALTA చట్టం ప్రకారం వర్షపు నీటి పరిరక్షణ, చెట్లు నాటడం అనే బాధ్యతలు ఏ ప్రభుత్వ శాఖ పరిధిలోకి వస్తాయి?
1) భూగర్భ వనరుల శాఖ 2) గనుల శాఖ
3) అటవీ శాఖ
4) మున్సిపల్ పరిపాలనా, పట్టణాభివృద్ధి శాఖ

145. భారతదేశంలో మొట్టమొదటి వార్తాపత్రిక అయిన 'బెంగాల్ గెజిట్' ఎక్కడి నుంచి ప్రచురితమైంది?
1) బొంబాయి 2) కలకత్తా
3) దిల్లీ 4) హైదరాబాద్

146. ఏ నాట్యంలో ఒక్కరు మాత్రమే పాల్గొంటారు?
1) ధింసా 2) గుస్సాడి 3) సదిర్ 4) కురవంజి

147. క్రికెట్‌లో మొదటి ఒక రోజు అంతర్జాతీయ పోటీ కింది ఏ దేశాల జట్ల మధ్య జరిగింది?
1) దక్షిణాఫ్రికా, ఆస్ట్రేలియా
2) న్యూజిలాండ్, వెస్టిండీస్
3) ఇంగ్లండ్, ఆస్ట్రేలియా 4) శ్రీలంక, ఇంగ్లండ్

148. సాంఘికశాస్త్రం 'సమాజాన్ని' అధ్యయనం చేస్తుందని నిర్వచించినవారు?
1) జాన్ వి.మైకెల్స్ 2) జేమ్స్ హేమ్మింగ్స్
3) జె.ఎఫ్.ఫారెస్టర్ 4) వెస్లీ, రాన్స్పె

149. సాంఘికశాస్త్ర వ్యవస్థీకరణ ఉపగమాల్లో భాగమైన క్రమబద్ధ శిక్షణ ఉపగమాన్ని మొట్ట మొదటిసారి ఉపయోగించినవారు?
1) జాన్ పియాజె 2) బ్రూనర్
3) అసు, బెల్స్ 4) వైగాట్‌స్కీ

150. నిరంతర సమగ్ర మూల్యాంకనం కింది ఏ విద్యా సంవత్సరం నుంచి అమలవుతోంది?
1) 2011 -12 2) 2012 -13
3) 2013 -14 4) 2014 -15

Key

105-4	115-2	125-3	135-2	145-2
106-1	116-3	126-2	136-4	146-3
107-4	117-3	127-2	137-1	147-3
108-3	118-1	128-4	138-2	148-3
109-1	119-2	129-4	139-2	149-1
110-2	120-1	130-3	140-2	150-2
111-2	121-1	131-1	141-3	
112-2	122-2	132-2	142-2	
113-4	123-1	133-3	143-4	
114-3	124-4	134-2	144-4	

(తిరుపతి శ్రీప్రజ్ఞ నిపుణులు ఈ నమూనా ప్రశ్న పత్రాన్ని రూపొందించారు)

ఉద్యోగాలు

ఎయిర్‌ఫోర్స్ కామన్ అడ్మిషన్ ఆన్‌లైన్ టెస్ట్

భారత వైమానికి దళం ఫ్లయింగ్, గ్రౌండ్ డ్యూటీ (టెక్నికల్, నాన్ టెక్నికల్) విభాగాల్లో ఉన్నత స్థాయి ఉద్యోగాల భర్తీకి నిర్వహించే ఎయిర్‌ఫోర్స్ కామన్ అడ్మిషన్ ఆన్‌లైన్ టెస్ట్ (ఏఎఫ్‌క్యాట్) ప్రకటన విడుదలైంది.

★ ఏఎఫ్ క్యాట్ ఎంట్రీ/ ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ/ ఎంఈటీ ఎంట్రీ.

★ విభాగాలు: ఫ్లయింగ్, గ్రౌండ్ డ్యూటీ (టెక్నికల్, నాన్ టెక్నికల్) ఎన్‌సీసీ స్పెషల్ ఎంట్రీ (ఫ్లైయింగ్), మెటియొరాలజీ బ్రాంచ్ గ్రౌండ్ డ్యూటీ (నాన్ టెక్నికల్)

★ అర్హత: సాధారణ డిగ్రీ, ఇంజినీరింగ్ డిగ్రీతో పాటు సంబంధిత సబ్జెక్టుల్లో పీజీ, డిగ్రీతోపాటు ఎన్‌సీసీ సర్టిఫికెట్. నిర్దేశించిన శారీరక ప్రమాణాలు ఉండాలి.

★ వయసు: ఫ్లయింగ్ బ్రాంచ్ పోస్టులకు జులై 1, 2019 నాటికి 20 నుంచి 24 ఏళ్ల లోపు ఉండాలి. మిగిలినవాటికి 20 నుంచి 26 ఏళ్ల లోపు ఉండాలి.

11. ఇంద్రజ 5వ తరగతి చదువుతోంది. ఆమెకు సెలవు రోజుల్లో హోంవర్క్ చేయడం ఇష్టం ఉండదు. ఆటలాడటానికి ఇష్టపడుతుంది. కానీ టీచర్ తనను ఇష్టపడదనే భయంతో హోంవర్క్ చేయడంలో ఉన్న ప్రేరణ?
1) సాంఘిక 2) బాహ్య
3) అంతర 4) సాధన

12. ఉపాధ్యాయుడు తరగతిలో ఒక భావాన్ని కథారూపంలో చెప్పి, అదే విషయాన్ని విద్యార్థులతో ఇతరులకు చెప్పించాడు. దీని ద్వారా ఆయన విద్యార్థుల్లో దేన్ని మాపనం చేయాలని భావించాడు?
1) పునరభ్యసనం
2) వైఖరులు
3) గుర్తింపు 4) పునఃస్మరణ

13. క్రికెట్ ఆడటంలో విఫలమవుతున్న మిత్రుణ్ని గమనించిన ఒక వ్యక్తి అతనికి తగిన మెల కువలను సూచించి, రాణించేటట్లు సహాయం చేశాడు. అయితే ఇక్కడ జరిగిన అభ్యసనా బదలాయింపు ఏది?
1) ప్రతికూల 2) శూన్య
3) అనుకూల 4) ద్విపార్శ్వ

14. బోధన పట్ల విద్యార్థుల వైఖరిని దేని ద్వారా మాపనం చేయవచ్చు?
1) నిర్ధారణ మాపనులు
2) ఇంటర్వ్యూలు
3) ప్రక్షేపక పరీక్షలు
4) 1, 2

15. విద్యార్థుల్లో సహాయ, సహకార ప్రవృత్తులను అధ్యయనం చేయడానికి ఒక నిర్దిష్ట, నియంత్రిత నన్నివేశంలో గమనించడం అనేది ఏ పద్ధతి?
1) సహజ పరిశీలన పద్ధతి
2) వ్యక్తి అధ్యయన పద్ధతి
3) పరిప్రశ్న పద్ధతి
4) నియంత్రిత పరిశీలన పద్ధతి

16. ఎబ్బింగన్ ప్రకారం, ఒక వ్యక్తి తాను నేర్చుకున్న దానిలో ఆరో రోజు చివరకు జరిగే విస్మృతి శాతం ఎంత?
1) 50% 2) 25%
3) 60% 4) 75%

17. నిరంతర సమగ్ర మూల్యాంకనం ప్రకారం 'ఒక విద్యా సంవత్సరంలో మూల్యాంకనం నిరంతరం జరపాలి' అనడంలో అర్థం?
1) బోధనాభ్యసన ప్రక్రియకు ముందు, నిర్వహణ సమయంలో, తర్వాత
2) బోధనాభ్యసన ప్రక్రియలో భాగంగా మాత్రమే
3) బోధనాభ్యసన ప్రక్రియ పూర్తి అయిన తర్వాత మాత్రమే
4) బోధనాభ్యసన ప్రక్రియ ప్రారంభంలో మాత్రమే

18. ఉపాధ్యాయుడు తన పాఠశాలలోని సహ ఉపాధ్యాయులతో సరైన సంబంధాలను నెల కొల్పుకోలేక, ఒత్తిడికి గురయ్యాడు. ఆ ప్రభావాన్ని తరగతిలో విద్యార్థులపై మాపించడం ద్వారా ఉపశమనం పొందడం అనేది?
1) ప్రక్షేపణం 2) విస్తాపనం
3) దమనం 4) ప్రతిగమనం

19. శివుడు ఏ దశలో తనకు కనిపించే అన్ని మూర్తభావనల గురించి పరిపరి విధాలుగా ప్రశ్నిస్తూ అన్వేషకుడిగా ప్రవర్తిస్తాడు?
1) పూర్వ కౌమారదశ
2) ఉత్తర బాల్యదశ
3) పూర్వ బాల్యదశ
4) యవ్వనారంభ దశ

20. ప్రాథమిక స్థాయిలో విద్యార్థి, తన ఉపాధ్యాయుడి రాతవనిని గమనించి, తాను అదే విధంగా రాయడాన్ని అలవర్చుకొన్నాడు. దీనిలో ఇమిడి ఉన్న అభ్యసన సిద్ధాంతం?
1) యత్నదోష అభ్యసనం
2) అంతర దృష్టి అభ్యసనం
3) సాంఘిక అభ్యసనం
4) కార్యక్రమయుత అభ్యసనం

21. RTE Act, 2009 ప్రకారం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థుల సంఖ్య 200 కంటే ఎక్కువగా ఉంటే ప్రధానోపాధ్యాయుడు కాకుండా, ఉపాధ్యాయ, విద్యార్థి నిష్పత్తి ఎంతకు మించకుండా ఉండాలి?
1) 1 : 20 2) 1 : 30
3) 1 : 35 4) 1 : 40

22. విద్యనభ్యసించ గల బుద్ధిమాంద్యత పిల్లల ప్రజ్ఞాలబ్ధి దాదాపుగా ఏ విధంగా ఉంటుంది?
1) 50 - 70 2) 1 - 20
3) 20 - 39 4) 30 - 50

23. రహీం తన పన్నెండు సంవత్సరాల వయసులోనే పదో తరగతిలో ఉత్తమ శ్రేణిలో ఉత్తీర్ణుడయ్యాడు. అంటే అతని మానసిక వయసు, శారీరక వయసు కంటే?
1) ఎక్కువ 2) తక్కువ
3) సమానం 4) అత్యల్పంగా

24. పియాజే ప్రకారం కింద పేర్కొన్న ఏ దశలో పిల్లలు సమస్యా పరిష్కారంలో ఒకే కోణంలో కాకుండా భిన్నకోణాల్లో ఆలోచించడం, మానసిక ప్రాక్కల్పనలను పరీక్షించడం ద్వారా పరిష్కరిస్తారు?
1) ఇంద్రియ చాలక దశ
2) మూర్త ప్రచాలక దశ
3) అమూర్త ప్రచాలక దశ
4) పూర్వ ప్రచాలక దశ

25. పిల్లలు తమ ప్రపంచాన్ని అన్వేషించి, అనుభవాల ద్వారా అభ్యసనాన్ని గావిస్తారు, కానీ బహుమతులు, పునర్బలనాల ద్వారా కాదు. ఇది ఏ వాదం?
1) ప్రవర్తనా వాదం
2) సంజ్ఞానాత్మక వాదం
3) సంసర్గ వాదం 4) మనోవిశ్లేషణ

26. ఉపాధ్యాయుడు, బోధనాభ్యసన ప్రక్రియ జరపడానికి ప్రణాళికలు తయారుచేయడం ఏ బోధనా దశకు చెందుతుంది?
1) ప్రతిచర్యాత్మక
2) పరస్పర చర్యాత్మక
3) ఉత్తర చర్యాత్మక
4) పూర్వ చర్యాత్మక

27. ప్రభావంతమైన బోధన, శిక్షణ, ఇతర సదుపాయాలు కల్పించినప్పటికీ, పరిపక్వత లేని కారణంగా విద్యార్థిలో అభ్యసన జరుగలేదు. దీన్ని వివరించే అభ్యసన సూత్రం ఏది?
1) పునర్బలనం 2) అభ్యాస
3) ఫలితం 4) సంసిద్ధత

28. అయితో తరగతి పరిసరాల విజ్ఞాన బోధనా భ్యసన ప్రక్రియలో విద్యార్థుల ఆలోచనలు, భావాలు, సూచనలు వెలిబుచ్చడానికి అవకాశమిస్తూ, ప్రేరేపిస్తూ, తానూ ప్రక్రియలో పాల్గొంటూ కొనసాగిస్తే ఆ ఉపాధ్యాయుడికి కింది ఏ నాయకత్వ లక్షణాలు ఉన్నాయి?
1) సహభాగి నాయకత్వం
2) అనుమతి పూర్వక
3) జోక్యరహిత నాయకత్వం
4) నిర్దేశిత నాయకత్వం

29. కింది అభ్యసనా సిద్ధాంతాల్లో 'ప్రతిస్పందన' కు అధిక ప్రాధాన్యం ఇచ్చింది ఏది?
1) బ్రూనర్ బోధనా సిద్ధాంతం
2) స్కిన్నర్ కార్యసాధక నిబంధనం
3) థార్న్ డైక్ యత్న - దోష అభ్యసనం
4) పావ్‌లోవ్ శాస్త్రీయ నిబంధనం

30. కింది వాటిలో విద్యార్థుల్లో మానసిక చలనాత్మకరంగ వికాసానికి అత్యధికంగా దోహదపడే కృత్యం ఏది?
1) వ్యాసరచన పోటీలు
2) ఆటలాడటం
3) నమూనా పార్లమెంట్
4) ఉపన్యాస పోటీలు

లాంగ్వేజ్-I (తెలుగు)

సూచన (ప్ర. 31-32): కింది పద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి.

రాజు మరణించె నొకతార రాలిపోయె
కవియు మరణించె నొకతార గగనమెక్కె
రాజు జీవించె రాతి విగ్రహములందు
సుకవి జీవించె ప్రజల నాలుకలయందు

31. రాజు మరణించినప్పుడు ప్రకృతిలో జరిగిన మార్పు ఏమిటి?
1) భూలోక ప్రజలు ఏడ్చారు
2) ప్రజలు నిందించారు
3) ఆకాశంలో నక్షత్రం రాలిపోయింది
4) ఒక నక్షత్రం ఆకాశంలో వెలిసింది

32. మరణానంతరం ప్రజల నాలుకలపై జీవించిన వారెవరు?
1) రాజు 2) మంత్రి
3) సుకవి 4) గాయకుడు

సూచన (ప్ర. 33-34): కింది గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి.

చాళుక్యులు తెలుగు భాషలో శాసనాలు వేయించారు. వీళ్లే కాలంనాటి లిపి తెలుగు కన్నడ భాషల కలగలుపుగా కనిపిస్తుంది. పశ్చిమాంధ్ర ప్రాంతాన్ని పాలించిన చోళులు సైతం తెలుగు లిపిలో శాసనాలు వేయించారు. చోళ వంశ రాజైన ఎరికల్ ముత్తురాజు అనే పాలకుడు వేయించిన శాసనం ఎర్రగుడిపాడులో లభించింది. ఇదే మనకు లభించిన తొలి తెలుగు శాసనం.

33. చాళుక్యల శాసనాల్లో కనిపించే భాష?
1) తెలుగు 2) కన్నడం
3) ప్రాకృతం
4) తెలుగు-కన్నడ లిపి

34. తొలి తెలుగు శాసనమైన ఎర్రగుడిపాడు శాసనాన్ని వేయించిన రాజ వంశీయులు?
1) చాళుక్యులు 2) చోళులు
3) విష్ణుకుండినులు
4) శాలంకాయనులు

35. 'తెలుగు పూలు' శతక రచయిత ఎవరు?
1) కరుణశ్రీ
2) నార్ల వెంకటేశ్వర రావు
3) నార్ల చిరంజీవి
4) ఏలూరిపాటి అనంతరామయ్య

36. 'కొట్టిన పిండి' అనేది దేనికి సంబంధించింది?
1) పొడుపు పదం 2) జాతీయం
3) సామెత 4) నానుడి

37. 'కర్షక వీరుల కాయంనిండా/ కాలువగట్టే ఘర్మ జలానికి ధర్మ జలానికి / ఘర్మ జలానికి ఖరీదు లేదోయ్' అనే వాక్యాలు శ్రీశ్రీ రచించిన ఏ గ్రంథంలోనివి?
1) మరో ప్రస్థానం
2) మహా ప్రస్థానం
3) ఖడ్గసృష్టి 4) చరమ రాత్రి

38. 'స్వాతంత్ర్యపు జెండా' గేయ రచయిత?
1) గరిమెళ్ల సత్యనారాయణ
2) శంకరంబాడి సుందరాచార్య
3) దేవులపల్లి కృష్ణశాస్త్రి
4) వేదుల సత్యనారాయణశాస్త్రి

39. 'జారిన గుండె' పాఠ్యభాగం ఏ ప్రక్రియకు చెందింది?
1) నాటిక 2) కథానిక
3) వ్యాసం 4) జానపద కవిత

40. నుమతీ శతక కర్త?
1) సోమన 2) బద్దెన
3) మారన 4) మంచన

41. 'మ్రోగిన గంటలు' పాఠ్యభాగ రచయిత?
1) కృష్ణశాస్త్రి 2) గురజాడ
3) కరుణశ్రీ 4) స్ఫూర్తిశ్రీ

42. 'కుసుమోపదేశం' పాఠ్యభాగ రచయిత?
1) దాశరథి 2) కాళోజీ
3) కరుణశ్రీ
4) వానమామలై వరదాచార్యులు

43. కరుణశ్రీ అసలు పేరు?
1) జంధ్యాల జయకృష్ణశాస్త్రి
2) జంధ్యాల పాపయ్యశాస్త్రి
3) జంధ్యాల వెంకటేశ్వరశాస్త్రి
4) జంధ్యాల మహతీశంకర్

44. 'కూనలమ్మ పదాలు' పాఠ్యభాగ రచయిత?
1) అనిశెట్టి 2) ఆరుద్ర
3) సోమసుందర
4) దేవీప్రియ

45. 'కలిమి గల లోభి కన్నను / విలసితముగ పేదమేలు వితరణియైనన్' అనే పద్యపాదాలు ఏ శతకంలోనివి?
1) సుమతీ శతకం
2) వేమన శతకం
3) గువ్వల చెన్న శతకం
4) కుమారీ శతకం

46. కింది వాటిలో జాషువా బిరుదు కానిది ఏది?
1) పద్మభూషణ్ 2) కవికోకిల
3) కవిసామ్రాట్
4) నవయుగ కవి చక్రవర్తి

47. 'అతిథి మర్యాద' పాఠ్యభాగ రచయిత?
1) చామర్తి కనకయ్య
2) ఉషశ్రీ
3) పురాణపండ మల్లయ్యశాస్త్రి
4) పురాణం సుబ్రహ్మణ్య శర్మ

48. 'కూలీ నుంచి కళా ప్రపూర్ణ వరకు' పేరుతో స్వీయ చరిత్ర రాసుకున్న కవి?
1) జాషువా 2) బోయి భీమన్న
3) ఎస్.టి. జ్ఞానానందకవి
4) ఇనాక్

49. దధ్యోజనం పదాన్ని విడదీసి రాస్తే?
1) దధ్య + యోజనం
2) దధి + ఓజనం
3) దధ్య + ఓజనం 4) దధి + భోజనం

50. సంబోధన, సంతోషం, భయం మొదలైన భావాలను తెలిపే పదాల తర్వాత ఉపయోగించే చిహ్నం?
1) సంపూర్ణ విరామం
2) స్వల్ప విరామం 3) ఆశ్చర్యార్థకం
4) ఉద్ధరణ చిహ్నాలు

సమాధానాలు

1) 1	2) 3	3) 1	4) 4	5) 1
6) 2	7) 3	8) 3	9) 3	10) 1
11) 2	12) 4	13) 2	14) 4	15) 4
16) 4	17) 1	18) 2	19) 2	20) 3
21) 4	22) 1	23) 1	24) 3	25) 2
26) 4	27) 4	28) 1	29) 2	30) 2
31) 3	32) 3	33) 4	34) 2	35) 3
36) 2	37) 2	38) 3	39) 2	40) 2
41) 3	42) 4	43) 2	44) 2	45) 3
46) 3	47) 2	48) 3	49) 2	50) 3

ఏపీ టెట్ పేపర్ - 1 మోడల్ పేపర్

Questions: 150 | **Marks: 150** | **Time: 150 Minutes**

నిన్నటి 'విద్య' తరువాయి..

51. చంపకమాల పద్యానికి గణాలు?
1) భ, ర, న, భ, భ, ర, వ
2) న, జ, భ, జ, జ, జ, ర
3) మ, న, జ, న, త, త, గ
4) స, భ, ర, న, మ, య, వ

52. 'జగన్నాథుడు' పదంలో ఉన్న సంధి?
1) యణాదేశ సంధి 2) గుణ సంధి
3) వృద్ధి సంధి 4) అనునాసిక సంధి

53. 'శశ విషాణం' అనే జాతీయానికి అర్థం?
1) చంద్రుడి మీది పాషాణం
2) కుందేటి కొమ్ము 3) చంద్రుడిలో మచ్చ
4) చంద్రుడిలో వెన్నెల

54. లోక స్థితిని మించి అతిశయించి వర్ణించి చెప్పే అలంకారం?
1) స్వభావోక్తి 2) అతిశయోక్తి
3) రూపకం 4) ఉత్ప్రేక్ష

55. వ్యవస్థీకరించిన జ్ఞాన భాగమే?
1) విద్యా ప్రణాళిక 2) పాఠ్య ప్రణాళిక
3) బోధనాభ్యసనం 4) అభ్యసనానుభవం

56. 'మాతృభాష తల్లిపాలవంటిది. పరభాష దాది పాలవంటిది' అని చెప్పినవారు?
1) గురజాడ అప్పారావు
2) వీరేశలింగం
3) కొమర్రాజు లక్ష్మణరావు
4) మహాత్మా గాంధీ

57. తెలుగు పాఠ్య పుస్తకాల్లో ముఖ్యంగా ప్రధాన వాచకం ఏ పఠనానికి ఉద్దేశించింది?
1) మౌన పఠనం 2) విస్తార పఠనం
3) బృంద పఠనం 4) క్షుణ్ణ పఠనం

58. విద్యార్థుల్లో ఆనందానుభూతిని, రసానుభూతిని పెంపొందించే సాహిత్య ప్రక్రియ, ఆ ప్రక్రియను బోధించే పద్ధతి?
1) గద్యం - ప్రవచన పద్ధతి
2) పద్యం - ప్రశంసాపద్ధతి
3) వ్యాకరణం - సూత్ర వివరణ పద్ధతి
4) కథ - కథన పద్ధతి

59. వర్ణ చిత్రాలు, రేఖా చిత్రాలు, మెరుపు అట్టలు అనేవి ఏ ఉపకరణాలు?
1) బహుమితీయ ఉపకరణాలు
2) ఏక పార్శ్వ ఉపకరణాలు
3) ద్విపార్శ్వ ఉపకరణాలు
4) త్రిపార్శ్వ ఉపకరణాలు

60. పిల్లల భాగస్వామ్యం, ప్రతిస్పందనలు, రాత అంశాలు లఘు పరీక్షతో కూడిన మూల్యాంకనం ఏది?
1) నిర్మాణాత్మక మూల్యాంకనం
2) లోప నిర్ధారణ మూల్యాంకనం
3) పర్యవేక్షణ కొరకు మూల్యాంకనం
4) ప్రాగుక్తిక మూల్యాంకనం

ENGLISH

61. He may be innocent. I do not know.
These two sentences can be combined as..
1) He may be innocent that I do not know
2) I do not know that he may be innocent
3) I do not know whether he is innocent
4) I do not know whether if he is innocent

62. He turned out to be a sharper.
The meaning of the phrasal verb 'turned out' is:
1) Stood 2) Confessed
3) Posed 4) Proved

63. Choose the sentence that expresses possibility in the negative sentence.
1) It may not be true
2) It won't be true
3) It cannot be true
4) It mustn't be true

64. Choose the sentence that has a noun clause.
1) It is certain that he will be late
2) She asked him for money
3) I helped her many times
4) He won't go there

65. My brother, who is a doctor, has gone to America.
The part of the sentence, 'who is a doctor' in the above sentence is:
1) A finite clause
2) A defining relative clause
3) A non-defining relative clause
4) A main clause

66. I am much relieved to hear it, __
Supply the correct question tag.
1) am n't I? 2) are n't I?
3) is n't it? 4) is n't I?

67. With all his wealth he is not happy.
This sentence has :
1) One main clause
2) One relative clause
3) One defining relative clause
4) One non-defining relative clause

68. You have two cameras.
Choose the correct 'Yes' / 'No' question of the sentence above.
1) Have you two cameras?
2) Will you have two cameras?
3) Do you have two cameras?
4) Do you has two cameras?

69. He died fighting ___ his country.
Choose the correct prepositional phrase to fill in the blank.
1) by reason of 2) on behalf
3) in regard to 4) because of

70. Petrol is _____ more by a rupee from tomorrow onwards.
Choose the correct verb to fill in the blank.
1) cost 2) costed
3) to cost 4) costing

71. You _____ what I mean.
Choose the correct phrase to fill in the blank.
1) know enough well
2) know well enough
3) well know enough
4) enough know well

72. As soon as he heard the news he wrote to me.
The meaning of this sentence can be expressed as:
1) No sooner did he hear the news than he wrote to me
2) He heard the news, and, after a while he wrote to me
3) He wrote to me before he heard the news
4) He heard the news hence he wrote to me

73. Choose the word that can be used to write an adverbial clause of reason.
1) Because 2) If
3) However 4) Just

74. Choose the correct noun phrase with the correct order of adjectives.
1) An old expensive Italian car
2) An Italian car old expensive
3) An expensive old Italian car
4) An Italian car expensive old

75. He walks as though he _____ drunk.
Choose the correct verb that fits the context.
1) was 2) were
3) has 4) doesn't have

76. Having rested we continued our journey.
In the above sentence, 'Having rested' is :
1) A present perfect participle
2) A present participle
3) A past participle
4) A perfect participle

77. He ran as fast as he could
This is:
1) A simple sentence
2) A compound sentence
3) A complex sentence
4) A compound complex sentence

78. I first met him ____ year ago.
Identify the article that fits best.
1) a 2) an 3) the
4) No article required

79. No other Chief Minister is so lucky as Kumara Swamy.
Choose the superlative degree of this sentence.
1) Kumara Swamy is the most luckiest Chief Minister
2) Kumara Swamy the luckiest Chief Minister
3) Kumara Swamy is the most lucky Chief Minister
4) Kumara Swamy is the luckiest Chief Minister

80. Choose the correct spelling of the word.
1) Treachrous 2) Trecherous
3) Trechearous 4) Treacherous

81. Where ____ this new book?
Choose the correct verb and subject to complete this question.
1) did you buy
2) have you bought
3) did you bought
4) do you buy

Directions(Q.No.82-86): Read the following passage and choose the correct answer.

Lorde: I keep a journal and write in it fairly regularly. I get a lot of my poems out of it. It's like the raw material for my poems. Sometimes I'm blessed with a poem that comes in the form of a poem, but other times I've worked for two years on a poem.

For me, there are two very basic and different processes for revising my poetry. One is recognizing that a poem has not yet become itself. In other words, I mean that the feeling, the truth that the poem is anchored in is somehow not clearly clarified inside of me and as a result it lacks something. Then it has to be refelt. Then there's the other process which is easier. The poem is itself but it has rough edges that need to be refined. That kind of revision involves picking the image that is more potent of tailoring it so that it carries the feeling. That's an easier kind of re-writing and re-feeling.

82. From where could this account have been taken?
1) A journal 2) A news paper
3) An interview 4) An essay

83. Lorde is probably a ____
1) poet 2) novelist
3) dramatist 4) painter

84. Another word in the second paragraph that means rewriting is ____
1) Re-feeling 2) Recognizing
3) Picking 4) Revising

85. According to the writer the two processes involved in revising her work are ____
1) Complex and confusing
2) Clear yet different
3) Difficult and complex
4) Easy and anchored

86. The person named Lorde in the passage writes in a journal ____
1) Very regularly
2) Rarely 3) All the time
4) Fairly regularly

87. Listening to someone while chatting with him ____
1) Focused listening
2) Formal listening
3) Attentive listening
4) Casual listening

88. In warnings we use ____
1) Fall and rise 2) Falling tone
3) Rising tone 4) Rise and fall

89. Loud reading provides scope for ____
1) Better comprehension
2) Learning spelling
3) None of these
4) Correct pronunciation

90. Which is the first stage among the following in planning a lesson?
1) Presentation stage
2) Performance stage
3) Practice stage
4) Feedback stage

MATHEMATICS

91. కింది వాటిలో కచ్చితమైన వర్గం ఏది?
1) $x^4 + 22x^2 + 121$
2) $t^2 - 4t + 16$
3) $25d^2 - 28d + 4$
4) $m^4 - 6m^2 + 36$

92. $(5^0 - 7^0) \times 100^0 = ?$
1) 1 2) 200
3) 2 4) 0

93. $a^m = a^n$ అయితే కింది వాటిలో సరైంది?
1) $m - n \neq 0$ 2) $m = n$
3) $m + n = 0$ 4) $mn = 1$

94. ఒక దత్తాంశం 7 అంశాల సగటు 32, దీనికి ఒక అంశం 48 కలిపితే దీని ఫలిత సగటు విలువ?
1) 70 2) 40
3) 34 4) 43

95. $\frac{x}{5}, x, \frac{x}{4}, \frac{x}{2}, \frac{x}{3}$ ల మధ్యగతం $8 (x > 0)$ అయితే x విలువ?
1) 14 2) 33
3) 10 4) 24

96. ఒక పట్టణంలో వారం రోజుల పాటు నమోదైన ఉష్ణోగ్రతలు వరుసగా 42°, 35°, 44°, 33°, 45°, 42°. అయితే సగటు ఉష్ణోగ్రత ఎంత?
1) 14.166° 2) 33.166°
3) 10.166° 4) 40.166°

97. కింది గ్రాఫ్ 4వ తరగతి విద్యార్థులు ఇష్టపడే ఐస్‌క్రీమ్ రకాల గురించి తెలియజేస్తుంది. అయితే వారిలో ఎన్నో వంతు మంది చాక్లెట్ రకాన్ని ఇష్టపడతారు?



1) $\frac{1}{2}$ 2) $\frac{6}{7}$ 3) $\frac{1}{5}$ 4) $\frac{4}{15}$

98. ఒక లంబకోణ త్రిభుజంలో లంబకోణం చేసే భుజాల పొడవులు 6 సెం.మీ., 8 సెం.మీ., అయితే ఆ త్రిభుజ వైశాల్యం? (వ.సెం.మీ.)
1) 24 2) 48
3) 10 4) 14

99. 'π' అనేది ఒక ____ సంఖ్య.
1) కరణీయ 2) అకరణీయ
3) వాస్తవ 4) పూర్ణ

100. కింది వాటిలో సరైంది?
1) త్రిభుజ వైశాల్యం $= \frac{1}{3} \times$ (సమాంతర చతుర్భుజ వైశాల్యం)
2) త్రిభుజ వైశాల్యం = ¼ × (సమాంతర చతుర్భుజ వైశాల్యం)
3) త్రిభుజ వైశాల్యం = ½ × (సమాంతర చతుర్భుజ వైశాల్యం)
4) త్రిభుజ వైశాల్యం = 2 × (సమాంతర చతుర్భుజ వైశాల్యం)

సమాధానాలు

51) 2 52) 4 53) 2 54) 2 55) 2
56) 3 57) 4 58) 2 59) 2 60) 1
61) 3 62) 4 63) 3 64) 1 65) 3
66) 2 67) 1 68) 3 69) 2 70) 3
71) 2 72) 1 73) 1 74) 3 75) 2
76) 4 77) 3 78) 1 79) 4 80) 4
81) 1 82) 3 83) 1 84) 4 85) 2
86) 4 87) 3 88) 1 89) 4 90) 4
91) 1 92) 4 93) 2 94) 3 95) 4
96) 4 97) 4 98) 1 99) 1 100) 3

ఏపీ టెట్ పేపర్ - 1 మోడల్ పేపర్

Questions: 150 | **Marks: 150** | **Time: 150 Minutes**

నిన్నటి 'విద్య' తరువాయి..

101. జాన్ ఒక పిజ్జాలో 4వ భాగాన్ని ఒక నిమిషంలో తింటాడు. అయితే ఒక పిజ్జా, అందులో నగభాగాన్ని ఎంత సమయంలో తింటాడు? (నిమిషాల్లో)
1) 9 2) 12 3) 6 4) 10

102. స్వామి ఒక్కో గ్లాసులో 200 మి.లీ. చొప్పున కొన్ని గ్లాసుల్లో మొత్తం 2లీ. పాలు పోశాడు. అయితే వాటితో మొత్తం ఎన్ని గ్లాసులు నింపాడు?
1) 9 2) 12 3) 10 4) ఏదీకాదు

103. '19 మార్చి 1954' సంఖ్యారూపంలో?
1) 19/04/1954 2) 19/03/1954
3) 19/02/1954 4) 19/03/1957

104. ఏ వారమైనా ____ మొదలవుతుంది.
1) ఆదివారం 2) మంగళవారం
3) శుక్రవారం 4) ఏదీకాదు

105. ఒక ఏనుగు బరువు 5 టన్నులు. నీలి తిమింగలం బరువు ఏనుగు బరువు కంటే 35 రెట్లు అధికం అయితే, నీలి తిమింగలం బరువెంత? (టన్నుల్లో)
1) 165 2) 175
3) 185 4) 155

106. కింది వాటిలో సౌష్ఠవాక్షం లేనిది?
1) ♡ 2) ⇨
3) 8 4) K

107.
1) ⬭ 2) ⌓
3) ⟷ 4) ⌒

108. త్రిభుజ గురుత్వ కేంద్రం (G), ఆ త్రిభుజంలోని ఏ సరళ రేఖల మిళిత బిందువు?
1) భుజాల లంబ సమద్విఖండన రేఖలు
2) త్రిభుజకోణ సమద్విఖండన రేఖలు
3) ఉన్నతులు 4) మధ్యగత రేఖలు

109. పటం నుంచి AC, ADలు O నుంచి సమాన దూరంలో ఉంటే?



1) AC = CO 2) AD = DO
3) AC = AD 4) AO = AC

110. కింది వాటిలో ఆయిలర్ సూత్రం ఏది?
1) F + V = E + 2
2) F − E = V − 2 3) F + V = E − 2
4) F + E = V − 2

111. ప్రకటన వెల రూ. 250, డిస్కౌంట్ 10% అయితే అమ్మిన వెల? (రూపాయల్లో)
1) 275 2) 225
3) 200 4) 212

112. $3^a = 27^6$ అయితే a = ?
1) 9 2) 2 3) 18 4) 6

113. $\frac{-4}{9}, \frac{-5}{12}, \frac{-7}{18}, \frac{-2}{3}$ లలో పెద్ద సంఖ్య?
1) $\frac{-7}{18}$ 2) $\frac{-5}{12}$ 3) $\frac{-2}{3}$ 4) $\frac{-4}{9}$

114. సంకలన సహచర ధర్మాన్ని అక్షరాల్లో తెలిపితే:
1) a(b × c) = (a × b) × c
2) a + (b + c) = (a + b) + c
3) a + b = b + a
4) a + b = c

115. కింది వాటిలో ఇచ్చిన సమస్యలను, దాని వర్గణ కేటాయించిన స్థలంలో సాధించే షీట్?
1) వర్క్‌షీట్ 2) కృత్యాధార షీట్
3) డామినో కార్డ్ 4) ఏదీకాదు

116. వైగోట్‌స్కీ ప్రకారం పరస్పర బోధన వల్ల ఏది సంభవించడంతో విద్యార్థులు పాఠ్య అవబోధనకు క్రమంగా బాధ్యత వహిస్తారు?
1) ZPD 2) సారువ
3) సామాజిక స్కఫోల్డింగ్
4) ఇన్‌స్ట్రక్షనల్ స్కఫోల్డింగ్

117. గణిత గ్రంథాలయంలోని పుస్తకాలు ఎవరి ఆధ్వర్యంలో ఉండాలి?
1) ప్రధానోపాధ్యాయుడు
2) డ్రిల్ మాస్టర్ (పీఈటీ)
3) గణిత ఉపాధ్యాయుడు
4) ఏ ఉపాధ్యాయుడైనా

118. 'విద్యార్థి అకరణీయ సంఖ్యలతో సాంద్రత ధర్మాన్ని సమర్థిస్తాడు.' అనే అంశం ఏ విద్యా ప్రయోజనం?
1) వ్యక్తీకరణ 2) అనుసంధానం
3) ప్రాతినిధ్యవరచడం
4) కారణాలు - నిరూపణలు

119. 'లెక్కించనివారు లెక్కలోకి రారు' అని ప్రవచించిన వారెవరు?
1) అనటోల్ ఫ్రాన్స్ 2) యూక్లిడ్
3) భాస్కరాచార్య 4) నాథానియోల్ వెస్ట్

120. నమూనా వార్షిక పథకంలో చేర్చే అంశాలు?
1) యూనిట్ పూర్తి చేయాల్సిన నెల
2) యూనిట్ పేరు, సబ్ యూనిట్
3) పీరియడ్‌ల సంఖ్య, క్షేత్ర పర్యటనలు
4) పైవన్నీ

ENVIRONMENTAL STUDIES

121. మానవుడి నోటిలో రెండుసార్లు ఏర్పడే దంతాల సంఖ్య?
1) 12 2) 20 3) 32 4) 8

122. మొదటి ప్రపంచ యుద్ధంలో అంతిమంగా ఓడిన దేశం?
1) జపాన్ 2) ఇటలీ
3) జర్మనీ 4) చైనా

123. సైనా నెహ్వాల్ ఏ క్రీడలో ప్రవీణురాలు?
1) క్రికెట్ 2) షూటింగ్
3) బ్యాడ్మింటన్ 4) టెన్నిస్

124. ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో ఎర్రమల కనుమల్లో జన్మించే నది?
1) చిత్రావతి 2) కుందేరు
3) పాపాఘ్ని 4) చెయ్యేరు

125. 'లౌకిక, సామ్యవాద' అనే పదాలను రాజ్యాంగ ప్రవేశికలో ఎప్పుడు చేర్చారు?
1) 1970 2) 1972
3) 1976 4) 1974

126. కింది వాటిలో సరికాని వాక్యం?
1) తుఫాను అంటే అధిక పీడన వ్యవస్థ
2) గాలి వేగమే తుఫాను ఏర్పడటానికి కారణం
3) తుఫానులు ఎక్కువ వర్షం, బలమైన గాలులతో నష్టం కలిగిస్తాయి
4) తుఫానుల్లో కన్ను లాంటి ఆకారాలు ఏర్పడతాయి

127. మిత్ర కూటమిలోని సభ్య దేశాలు?
1) ఇంగ్లండ్, ఫ్రాన్స్, రష్యా
2) ఇంగ్లండ్, జర్మనీ, ఆస్ట్రియా
3) ఇంగ్లండ్, రష్యా, ఆస్ట్రియా
4) అమెరికా, జపాన్, రష్యా

128. సామాజిక వ్యవస్థాపనలోని ప్రాథమిక అంశం ఏది?
1) సమాజం 2) సంస్థ
3) కుటుంబం 4) కులం

129. 2 కిలోల ద్రవ్యరాశి ఉన్న వస్తువు 20 మీ. ఎత్తు నుంచి కిందపడితే స్థితిశక్తిలో నష్టం?
1) 400 J 2) 300 J
3) 200 J 4) 100 J

130. కృత్రిమ అద్దకాలు, ఔషధాలు, పేలుడు పదార్థాలు, పరిమళ ద్రవ్యాల్లో దేని ఉత్పత్తులను ఉపయోగిస్తారు?
1) కోక్ 2) కోల్‌గ్యాస్
3) నాచురల్ గ్యాస్ 4) కోల్‌తార్

131. గ్రీన్‌విచ్ సమయం ఉదయం 10 గంటలైతే భారత్‌లో సమయం ఎంత?
1) ఉదయం 4.30 గంటలు
2) సాయంత్రం 4.30 గంటలు
3) సాయంత్రం 3.30 గంటలు
4) ఉదయం 3.30 గంటలు

132. మనదేశ జనాభా ఏ సంవత్సరం తర్వాత నిరంతరాయంగా పెరుగుతోంది?
1) 1901 2) 1911
3) 1921 4) 1931

133. పలువని చదునైన రేకులుగా మార్చగలిగే పదార్థాలను ఏమంటారు?
1) స్థరణీయ పదార్థాలు
2) విచరణ పదార్థాలు
3) వికిరణ పదార్థాలు
4) అనుసరణీయ పదార్థాలు

134. కింది వాటిలో సరైన జతలు ఏవి?
ఎ) కుంతకాలు - విసరడం
బి) రదనికలు - చీల్చడం
సి) చర్వణకాలు - నమలడం
డి) అగ్రచర్వణకాలు - కొరకడం
1) ఎ, బి 2) బి, సి
3) సి, డి 4) ఎ, డి

135. బ్లాక్ స్థాయిలో మండల ప్రజాపరిషత్తులను సిఫారసు చేసింది?
1) బల్వంత్‌రాయ్ మెహతా కమిటీ
2) అశోక్ మెహతా కమిటీ
3) 73వ రాజ్యాంగ సవరణ
4) జస్టిస్ హనుమంతరావు కమిటీ

136. నీటి స్థితులకు సంబంధించి సరైన క్రమం?
1) మంచు → నీరు → నీటి ఆవిరి
2) మంచు → నీటి ఆవిరి → నీరు
3) నీరు → మంచు → నీటి ఆవిరి
4) నీటి ఆవిరి → మంచు → నీరు

137. అడవుల విస్తీర్ణం ఎక్కువగా ఉన్న రాష్ట్రం?
1) మహారాష్ట్ర 2) ఒడిశా
3) మధ్యప్రదేశ్ 4) గుజరాత్

138. 'మాన్‌సూన్' అనే పేరును ఏ దేశ వర్తకులు సూచించారు?
1) పర్షియన్‌లు 2) అరబ్బులు
3) గ్రీక్‌లు 4) రోమన్లు

139. కింది వాటిలో స్పర్శ గ్రాహకాలు ఏవి?
1) టాక్టైల్ రిసెప్టర్స్ 2) ఫొటో రిసెప్టర్స్
3) పాసీనియన్ రిసెప్టర్స్
4) నాసిసెప్టర్స్

140. శైవలాలు ఏ తరగతికి చెందుతాయి?
1) థాలోఫైటా 2) బ్రయోఫైటా
3) టెరిడోఫైటా 4) ఏదీకాదు

141. కింది వాటిలో సరైన వరుస క్రమం ఏది?
ఎ) గ్రహణి బి) నాశిక కుహరం
సి) స్వరపేటిక డి) వాయునాళం
1) ఎ, సి, బి, డి 2) బి, ఎ, సి, డి
3) బి, సి, డి, ఎ 4) బి, సి, ఎ, డి

142. NFCPను విస్తరించండి.
1) National Flood Control Programme
2) National Flood Control Plan
3) Nation Flood Control Project
4) Non-Flood Control Programme

143. రాజ్యంలో ఒక పరిపాలక బృందం ఉండి, వేలమంది కలిసి పాలన చేస్తూ తమని తాము 'రాజు' అని పిలుచుకున్న మహా జనపదం ఏది?
1) అస్మక 2) మగధ
3) వత్స 4) వజ్జి

144. రోగ నిరోధక శక్తిని పెంచే విటమిన్?
1) ఎ 2) బి 3) డి 4) సి

145. 'ఎవరు సంపాదించుకుంటే వారి ఆస్తి' ఈ వాక్యం దేనికి సంబంధించింది?
1) భావన 2) సామాన్యీకరణం
3) సూత్రం 4) నియమం

146. వినియోగంలో లేని సృష్టీకరణ ఏది?
1) శాస్త్ర పరిశీలనలను వ్యాఖ్యానించడం
2) రేఖాపటాలను, దత్తాంశాలను వ్యాఖ్యానించడం
3) అనుమతిని రాబట్టడం
4) ప్రాగుక్తీకరించడం

147. 'సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తులు' అనే అంశాన్ని అవగాహన పరచడానికి ఉపయోగించే చార్ట్?
1) ఫ్లో చార్ట్ 2) టైమ్‌లైన్ చార్ట్
3) వంశవృక్ష చార్ట్ 4) టేబుల్ చార్ట్

148. 'ఉపాధ్యాయుడు మార్గదర్శి అయితే కరికులం ఒక మార్గం' అని పేర్కొన్నదెవరు?
1) కన్నింగ్ హాం 2) జె. బెన్నెట్
3) బార్నిస్, డగ్లస్ 4) కె.జి. సాయిదిన్

149. వెబ్‌లోని వెబ్‌పేజీని చేసేందుకు తప్పనిసరిగా అవసరమయ్యే సాఫ్ట్‌వేర్?
1) బ్రౌజర్
2) ఇంటర్నెట్ సర్వీస్ ప్రొవైడర్ (ISP)
3) సెర్చ్ ఇంజన్‌లు
4) URL

150. బహుళైచ్ఛిక ప్రశ్నల్లో ఊహించే కారక సూత్రం?
1) $S = \frac{R-W}{N-1}$ 2) $S = \frac{R}{N-1} - W$
3) $S = R - \frac{W}{N-1}$ 4) $S = R - \frac{W}{N+1}$

సమాధానాలు

101) 3	102) 3	103) 2	104) 1
105) 2	106) 4	107) 2	108) 4
109) 3	110) 1	111) 2	112) 2
113) 1	114) 2	115) 1	116) 1
117) 3	118) 4	119) 1	120) 4
121) 2	122) 3	123) 3	124) 2
125) 3	126) 1	127) 1	128) 3
129) 1	130) 4	131) 3	132) 3
133) 1	134) 2	135) 2	136) 1
137) 3	138) 2	139) 1	140) 1
141) 2	142) 1	143) 4	144) 4
145) 1	146) 2	147) 2	148) 2
149) 1	150) 3		

ఏపీ టెట్/డీఎస్సీ కౌన్సెలింగ్

టెట్ పేపర్-2లో సైన్స్ విభాగంలో ఏయే అంశాల నుంచి ఎక్కువగా ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంది? రివిజన్‌లో ఏ అంశాలపై ప్రధానంగా దృష్టి సారించాలి? - విశ్రమ్, ఏలూరు.

టెట్ పేపర్-2లో సైన్స్ విభాగానికి 30 మార్కులు కేటాయించారు. ఇందులో 24 మార్కులు కంటెంట్ నుంచి 6 మార్కులు మెథడాలజీకి సంబంధించి ప్రశ్నలు వస్తాయి. జీవశాస్త్రంలో 12 ప్రశ్నలు కంటెంట్ నుంచి, 3 ప్రశ్నలు మెథడాలజీ నుంచి వస్తాయి. భౌతిక-రసాయన శాస్త్రంలో కంటెంట్ నుంచి 12 ప్రశ్నలు, మెథడాలజీ నుంచి 3 ప్రశ్నలు వస్తాయి.

- జంతు, వృక్షకణాల భేదాలు, కణ ఆవిష్కరణ, చరిత్ర, శాస్త్రవేత్తల కృషి, జంతు వృక్ష కణజాలాల రకాలు వాటి ఉనికి, విధులపై ఎక్కువగా ప్రశ్నలు వచ్చే అవకాశం ఉంటుంది.
- మొక్కల్లో దారువు, పోషక కణజాలం, జంతువుల్లో వివిధ ఉపకణా కణజాలాలు, సంధాయక కణజాలమైన రక్తం, అస్థి, మృదులాస్థి, టెండన్‌లు, కండరాలు. వీటినిన్నింటిపై ఎక్కువగా దృష్టి పెట్టాలి.
- మొక్కల నిర్మాణంలో వేరు, కాండం, పత్రం విధులు, వాటి నిర్మాణం, వివిధ జీవక్రియలు ముఖ్యంగా కిరణజన్యసంయోగక్రియ, శ్వాసక్రియ, విసర్జనలో ద్వితీయ జీవక్రియోత్పన్నాలు ముఖ్యమైనవి.
- జంతువుల్లో ముఖ్యంగా మానవునికి చెందిన జీర్ణవ్యవస్థ, గ్రంథులు, ఎంజైమ్‌లు, శ్వాసక్రియ-రకాలు, విసర్జన - కిడ్నీ నిర్మాణం, రక్త ప్రసరణ, గుండె నిర్మాణం, నాడీ వ్యవస్థ -మెదడు నిర్మాణం, అంతస్రావీ గ్రంథులు, హార్మోన్‌లు, ప్రత్యుత్పత్తి వ్యవస్థ రకాలు తదితర అనేక అంశాలను క్షుణ్ణంగా చదవాలి.
- తేనెటీగలు సెరికల్చర్, ఆక్వాకల్చర్ సూక్ష్మ జీవులు వాటి వలన కలిగే మేలు, అవి కలిగించే వ్యాధులు. (సూక్ష్మజీవి పేరు, వాహకం, వ్యాధి పేరు, లక్షణాలు) ముఖ్యమైనవి.
- పర్యావరణ అంశాలు, పర్యావరణానికి హాని కలిగించే పదార్థాలు, వివిధ రకాల కాలుష్యాలు, జైవిక వ్యవస్థాపన, వృద్ధీకరణ, గ్లోబల్ వార్మింగ్, గ్రీన్‌హౌస్ ఎఫెక్ట్, కర్బన, నత్రజని వలయాలను చూసుకోవాలి.

ఎక్కువ మార్కులు సాధించాలంటే!

- జన్యువర్తిత పంటలు, జన్యుచికిత్స, జీన్ బ్యాంక్‌ల గురించి నేర్చుకోవాలి.
- చిత్రాల ఆధారంగా జీవశాస్త్రాన్ని చదవడం వల్ల ఎక్కువ రోజులు గుర్తుంటాయి.
- అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల సాయంతో సందేహాలను నివృత్తి చేసుకోవాలి.
- నాణ్యమైన మాదిరి ప్రశ్నాపత్రాలను అభ్యసన చేయాలి
- శాస్త్రీయ పదాలను, శాస్త్రీయ నామాలను పునశ్చరణ చేయాలి.
- వర్గీకరణలో శాస్త్రీయ నామాలు, కుటుంబాలు వర్గాలను గుర్తుపెట్టుకోవాలి.
- శాస్త్రీయ పదాలను గుర్తుంచుకోవడం కష్టం. ఉదాహరణకు జ్ఞానేంద్రియాలైన కన్ను, చెవి నిర్మాణాల్లో ఎన్నో భాగాలు ఉన్నాయి. వాటిన్నింటినీ పునశ్చరణ చేయాలి.



పి. నీలకంఠయ్య,
సబ్జెక్టు నిపుణులు

ఏపీ టెట్ పేపర్-2 (సోషల్ స్టడీస్) గ్రాండ్ టెస్ట్ P-1

1. శిశువు వికాసాన్ని (Deveopment) పెంపొందించవచ్చు అని బలంగా నమ్మే వ్యక్తి ఈ కింది వాటిలో దేని ప్రాముఖ్యతను అంగీకరించడు?
1. జన్యు కారకాలు 2. సమ వయస్కుల ప్రభావం
3. ఇంటి దగ్గర బొమ్మలతో ఆడుకోవడం
4. తల్లిదండ్రులతో శిశువు వ్యవహరించడం
A) 1 B) 2 C) 3 D) 4

2. వికాస నియమము / సూత్రం కానిది.
1. వికాసం క్రమానుగతమైనది
2. సాధారణం - నుంచి నిర్దిష్టం వైపు కొనసాగుతుంది
3. తిరోగమనం 4. నిరంతర ప్రక్రియ
A) 1 B) 2 C) 3 D) 4

3. శిశువుని తన తల్లి దగ్గర నుంచి అమ్మమ్మ తీసుకోగానే శిశువు ఏడ్వడం అనేది.
1. సాంఘిక వ్యాకులత 2. ఉద్వేగ వ్యాకులత
3. శత్రు వ్యాకులత 4. వేరు చేసే వ్యాకులత
A) 1 B) 2 C) 3 D) 4

4. రావెన్ ప్రోగ్రెసివ్ మ్యాట్రిసెస్ పరీక్ష అనేది.
1. మూర్తిమత్వ అంచనా పరీక్ష
2. వైఖరి మాపన పరీక్ష
3. శాబ్దిక ప్రజ్ఞా పరీక్ష
4. సంస్కృత రహిత ప్రజ్ఞా పరీక్ష
A) 1 B) 2 C) 3 D) 4

5. కింది వాటిలో అభిరుచికి సంబంధించి సరైనది.
1. ఒక ప్రత్యేక రంగంలో రాణించగల్గడం
2. పరిసరాలతో అనుగుణ్యత చెందడం
3. గమ్యం వైపు ప్రేరేపించబడటం
4. అభిప్రాయాన్ని బయటకు వ్యక్తపరచడం
A) 1 B) 2 C) 3 D) 4

6. పదో తరగతి పూర్తయిన, ఒక విద్యార్థికి ఇంటర్మీడియెట్‌లో ఎంపిసి గ్రూపు తీసుకోవడం ఇష్టం లేదు. అలాగని చదువు మానుకోవడం ఇష్టం లేదు. కాని విద్యార్థి తల్లిదండ్రులు చదివితే ఎంపిసి చదువు (లేద) చదువు మానుకో అని ఒత్తిడి చేస్తే విద్యార్థి ఎదుర్కొనే సంఘర్ష రకం.
1. ఉపగమ - ఉపగమ 2. వరిహార - పరిహార
3. ఉపగమ - పరిహార 4. ద్వి ఉపగమ - ద్వి పరిహార
A) 1 B) 2 C) 3 D) 4

7. వ్యక్తి మూర్తిమత్వ వికాసం మీద నేరుగా ప్రభావం చూపే అంతఃస్రావిక గ్రంథి.
1. అవటు గ్రంథి 2. అధివృక్క గ్రంథి
3. పియూష గ్రంథి 4. క్లోమ గ్రంథి
A) 1 B) 2 C) 3 D) 4

8. గన్‌మాన్‌కు సంబంధించిన వైఖరి మాపని.
1. సాంఘిక అంతర మాపని
2. తుల్య ప్రత్యక్ష విరామ మాపని
3. సంచిత మాపని 4. నిర్ధారణ మాపని
A) 1 B) 2 C) 3 D) 4

9. కింది వాటిలో 'వ్యక్తంతర్గత (intra) వైయక్తిక భేదాలకు' చెందినది.
1. రాజు చేతిరాత రాణి కంటే బాగుంటుంది
2. రాణి చేతిరాత రాజు కంటే బాగుంటుంది
3. రాజు చేతిరాత తరగతి గదిలో అందరి కంటే బాగుంటుంది 4. రాజు చేతిరాత బాగుంటుంది. కానీ లెక్కలు సరిగా చేయలేడు
A) 1 B) 2 C) 3 D) 4

10. యవ్వనారంభ దశ అనేది.
1. మానసిక పరిణతి 2. శారీరక పరిణతి
3. సాంఘిక పరిణతి 4. ఉద్వేగ పరిణతి
A) 1 B) 2 C) 3 D) 4

11. వెష్లర్ చిన్న పిల్లల ప్రజ్ఞా మాపని అనేది.
1. సాధ్యాశాలు 2. అవబోధన
3. పదజాలం 4. సమాచారం
1) 1 మ్రాతమే 2) 1, 2 మరియు 3
3) 1 మరియు 3 4) పైవన్నీ
A) 1 B) 2 C) 3 D) 4

12. కింది వాటిలో ఆర్.హెచ్. హెబీఘర్యట్‌కి సంబంధించిన భావన.
1. ఉద్వేగాత్మక ప్రజ్ఞ 2. ఉద్వేగ కెథార్సిస్
3. వికాస కృత్యం 4. వికాస దశలు
A) 1 B) 2 C) 3 D) 4

13. ఒక ఉపాధ్యాయురాలు తన విద్యార్థిని ముందురోజు నేర్చుకున్న పద్యాన్ని అప్పజెప్పమన్నది. ఆ విద్యార్థి తన సొంత పద్యాన్ని అప్పజెప్పింది. మీరు ఆ ఉపాధ్యాయురాలైన మీరు చేసే మొదటి పని.
1. ఆజ్ఞ మీరినందుకు విద్యార్థిని దండించడం
2. పట్టించుకోకుండా నిశ్శబ్దంగా ఉండటం
3. విద్యార్థికి మళ్లీ ఇంకోసారి అలా చేయవద్దని చెప్పడం
4. విద్యార్థి ప్రతిభను మెచ్చుకోవడం.
A) 1 B) 2 C) 3 D) 4

14. ఒక ఉపాధ్యాయురాలు ప్రాథమిక పాఠశాల విద్యార్థుల క్రమశిక్షణ మీద పాఠశాల నియమాళి ప్రభావం చూపును అని తలచినచో ఇందులో స్వతంత్ర చరం.
1. ఉపాధ్యాయురాలు 2. విద్యార్థుల క్రమశిక్షణ
3. పాఠశాల నియమావళి 4. యాసిఫాం
A) 1 B) 2 C) 3 D) 4

15. కోల్‌బర్గ్ ప్రతిపాదించిన ఈ దశలోనే శిశువు ఉపాధ్యాయుడు ఇచ్చిన హోమ్‌వర్క్‌ను పూర్తిచేయుట తన బాధ్యత అని చెబుతాడు.
1. సాంప్రదాయక నైతిక స్థాయిలోని నాలుగో దశ
2. సాంప్రదాయక నైతిక స్థాయిలోని మూడో దశ
3. పూర్వ సంప్రదాయ నైతికస్థాయిలోని రెండో దశ
4. పూర్వ సంప్రదాయ నైతికస్థాయిలోని ఒకటో దశ
A) 1 B) 2 C) 3 D) 4

16. ఒక విద్యార్థి బడితోటలో సేకరించిన మొక్కలను పుష్పించే మొక్కలు, పుష్పించని మొక్కలు అని రెండు రకాలుగా వర్గీకరిస్తే ఆ విద్యార్థి ప్రవర్తనలో మార్పు.
1. జ్ఞానాత్మక రంగం
2. మానసిక చలనాత్మక రంగం
3. ప్రయోగాత్మక రంగం 4. భావావేశ రంగం
A) 1 B) 2 C) 3 D) 4

17. గైగెటస్కీ ప్రకారం అభ్యసనంలో సామీప్య వికాస మండలాన్ని చేరుకునేలా చేసే ప్రక్రియ.
1. స్కఫోల్డింగ్ 2. షేపింగ్
3. ట్రైనింగ్ 4. పరిసెప్షన్
A) 1 B) 2 C) 3 D) 4

18. భాగాల కన్నా మొత్తము ప్రధానం అన్నవారు.
1. ప్రవర్తనావాదులు 2. గెస్టాల్ట్ వాదులు
3. 1, 2 4. పై వాటిలో ఏదీకాదు
A) 1 B) 2 C) 3 D) 4

19. బండూరు సామాజిక అభ్యసన ప్రక్రియలో సరైన క్రమము.
1. ప్రేరణ, అవధానము, ధారణ మరియు పునరుత్పాదక
2. అవధానము, ప్రేరణ, పునరుత్పాదన మరియు ధారణ
3. అవధానము, ధారణ పునరుత్పాదన మరియు ప్రేరణ
4. ప్రేరణ, పునరుత్పాదన, ధారణ మరియు అవధానము
A) 1 B) 2 C) 3 D) 4

20. కింది వాటిలో అభ్యసనానికి సంబంధించి సరికానిది.
1. ఇది సహజాత ప్రవర్తన 2. బదలాయించబడే ప్రక్రియ
3. జీవితాంత ప్రక్రియ 4. అభ్యసనం సంచితమైనది
A) 1 B) 2 C) 3 D) 4

21. సాధనా ప్రేరణను (Achievement Motivation) కొలుచుటకు ఉపయోగించేది.
1. స్టాన్‌ఫోర్డ్ బీన్ ప్రజ్ఞాపరీక్ష 2. వెష్లర్ మాపని
3. టివిటి పరీక్ష 4. ఏ మాపనీ అందుబాటులో లేదు
A) 1 B) 2 C) 3 D) 4

22. కుడి చేతితో స్కూల్ బ్యాగ్ పట్టుకొని నడుస్తున్న విద్యార్థి కొంచెం సేపు తరవాత ఎడమ చేతిలోకి బ్యాగ్‌ను మార్చుకొని నడవడం అనేది.
1. శూన్య బదలాయింపు 2. పార్శ్వ బదలాయింపు
3. ఏక పార్శ్వ బదలాయింపు 4. ద్విపార్శ్వ బదలాయింపు
A) 1 B) 2 C) 3 D) 4

23. అబ్రహం మాస్లో అవసరాల అనుక్రమణిక సిద్ధాంతం ఏ వాదానికి చెందినది.
1. ప్రవర్తనా వాదం 2. మానవతా వాదం
3. గెస్టాల్ట్ వాదం 4. కార్యకరణ వాదం
A) 1 B) 2 C) 3 D) 4

24. కింది వాటిలో స్మృతి దోహదకారి కానిది.
1. వల్లెవేయడం 2. ఆత్మస్థయిర్యం
3. అవధానం 4. ఆత్మన్యూనత
A) 1 B) 2 C) 3 D) 4

25. కింది వాటిలో సరికానిది.
1. డిస్‌ఫేసియా - గణితపరమైన లోపం
2. డిస్ లెక్సియా - పఠన పరమైన వైకల్యం
3. డిస్ గ్రాఫియా - రాత పరమైన వైకల్యం
4. క్రిటినిజమ్ - మానసిక వైకల్యం
A) 1 B) 2 C) 3 D) 4

26. సంవత్సరాంతంలో కోర్సు అయిన తరవాత విద్యార్థుల సాధనపై తుది నిర్ణయం తీసుకోవడం కోసం వారిని పరీక్షించే విధానం.
1. అభ్యసనం కొరకు పరిగణన
2. అభ్యసనం యొక్క పరిగణన
3. అభిరుచుల యొక్క పరిగణన
4. బోధన యొక్క పరిగణన
A) 1 B) 2 C) 3 D) 4

27. 10వ తరగతి పూర్తయి కాలేజీలో చేరిన ఒక విద్యార్థి ఎవరితో స్నేహం చేయాలి అనే విషయంలో బాగా ఒత్తిడికి లోనవుతున్నాడు. ఈ సందర్భంలో అవసరమైన మార్గదర్శకత్వం.
1. విద్యా మార్గదర్శకత్వం 2. వ్యక్తిగత మార్గదర్శకత్వం
3. ఔద్యోగిక మార్గదర్శకత్వం 4. సామాజిక మార్గదర్శకత్వం
A) 1 B) 2 C) 3 D) 4

28. ఏ రకమైన నాయకత్వ శైలిలో విద్యార్థులకు ఉపాధ్యాయుడు అంటే సహజమైన గౌరవం ఉంటుంది.
1. నిర్దేశిత నాయకత్వం 2. అనుజ్ఞ నాయకత్వం
3. సహభాగి నాయకత్వం 4. అధికారయుత నాయకత్వం
A) 1 B) 2 C) 3 D) 4

29. విద్యాహక్కు చట్టం 2009కి సంబంధించి సరికానిది.
1. ఎలిమెంటరీ విద్య వరకు ఉచితంగా అందిస్తారు
2. 1వ తరగతి అడ్మిషన్లలో పేద పిల్లలకు 25% సీట్లు కేటాయించాలి 3. అడ్మిషన్ టెస్ట్ ద్వారా విద్యార్థులకు 1వ తరగతి అడ్మిషన్ ఇవ్వాలి 4. ఎలిమెంటరీ విద్య పూర్తిచేసిన వారికి ధృవీకరణ పత్రం ఇవ్వాలి.
A) 1 B) 2 C) 3 D) 4

30. జాతీయ విద్యా ప్రణాళిక చట్రం- 2005 రూపకల్పనకు సంబంధించి స్టీరింగ్ కమిటీ చైర్మన్.
1. ప్రొఫెసర్ శాంతా సిన్హా 2. ప్రొఫెసర్ యశ్‌పాల్
3. ప్రొఫెసర్ మృణాల్ మీరి 4. ప్రొఫెసర్ అనిల్ సద్గోపాల్
A) 1 B) 2 C) 3 D) 4

Group Question

31. ఈ కింది పద్యాన్ని చదివి 31, 32, 33 ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.
వారి చరవతారమున, వారధిలో జోర బాణి క్రోధవి స్తారగుడైన యా నిగమ తస్కర వీర నిశా చరేంద్రునిన్ జేరి వధించి వేములు చిక్కెడలించి విరంచికిన్ మహో దారతి నిచ్చతీవెగద ధాశరధీ! కరుణాపయోనిధీ!

31. వేదాలను దొంగిలించినది ఎవరు?
1. సోమకాసురుడు 2. నరకాసురుడు
3. తారకాసురుడు 4. పై వారందరూ
A) 1 B) 2 C) 3 D) 4

32. ఈ పద్యము ఏ వృత్తానికి చెందినది.
1. చంపకమాల 2. ఉత్పలమాల 3. ఆటవెలది 4. శార్దూలం
A) 1 B) 2 C) 3 D) 4

33. "విరించి" అంటే అర్థం?
1. బ్రహ్మ 2. విష్ణువు 3. శివుడు 4. ఇంద్రుడు
A) 1 B) 2 C) 3 D) 4

34. 'యాత్ర' అనే పదానికి వికృతి?
1. యజ్ఞము 2. జాతర 3. బోగము 4. సింగము
A) 1 B) 2 C) 3 D) 4

35. కింది వాటిలో షష్ఠి విభక్తి ప్రత్యయం ఏది?
1. వలన 2. నిన్ 3. కొరకు 4. యొక్క
A) 1 B) 2 C) 3 D) 4

Group Question

ఈ కింది గద్యాన్ని చదివి 36, 37, 38 ప్రశ్నలకు జవాబులు గుర్తించండి.

ఆంధ్ర కవిత్వంలో ఒక ప్రత్యేకమైన ప్రక్రియగా 'ప్రబంధం విశిష్టతను సంతరించుకుంది. రాయల యుగాన్ని 'ప్రబంధ యుగం' అన్నారు. రాయల కాలంలో వెలువడిన కావ్యాలకు ప్రబంధాలు అని పేరు. ప్రకృష్టమైన బంధం గలది ప్రబంధం. వర్ణనా ప్రాధాన్యం గలది, శృంగార రస ప్రధానమైనది. ఏక నాయకత్వం గలది. అనువాదం కాని ఇతివృత్తం గలది. జాతి వార్తా చమత్కారాలు గలది ప్రబంధం. ఎరన కవిత్వంలో బీజ ప్రాయంగా ఉండి, శ్రీనాథుని కవిత్వంతో మొలకెత్తి రాయల కాలంలో లత వేసి ఫలాలనిచ్చింది ప్రబంధ వృక్షం అంటారు. ప్రబంధం అనగానే మనుచరిత్ర గుర్తుకు వస్తుంది.

36. ప్రబంధ యుగం అని ఏ శతాబ్దాన్ని పిల్చుస్తారు.
1. 15 2. 16 3. 17 4. 14
A) 1 B) 2 C) 3 D) 4

37. ప్రబంధ కవిత్వ ముఖ్య ప్రయోజనమేది?
1. శృంగార రసం 2. రసానందం
3. 1, 2 4. హాస్యరసం
A) 1 B) 2 C) 3 D) 4

38. ప్రబంధం ఎవరి కవిత్వంలో బీజప్రాయంగా ఉంది?
1. నన్నయ 2. ఎరన 3. శ్రీనాథుడు 4. పోతన
A) 1 B) 2 C) 3 D) 4

39. తామర తీగ, పద్మినీ అనే పర్యాయ పదాలు గల పదం.
1. నళిని 2. నరుడు 3. వసుధ 4. నది
A) 1 B) 2 C) 3 D) 4

40. 'ముక్కున వేలేసుకోవడం' అనేది ఒక.
1. జాతీయం 2. మాటల గుంపు 3. లోకోక్తి 4. సూక్తి
A) 1 B) 2 C) 3 D) 4

41. 'రుసులు' పదంలోని తుది అచ్చునకు ముందున్న అచ్చు?
1. ఉపధ 2. ఉత్తమం 3. లోపధ 4. ఉపోత్తమం
A) 1 B) 2 C) 3 D) 4

42. ఉపధృష్ట, సోమయాజి ఏ రకమైన అర్థమార్పునకు ఉదాహరణలు.
1. అర్థ వ్యాకోచం 2. అర్థ సంకోచం
3. లోకనిరుక్తి 4. అర్థ గ్రామ్యత
A) 1 B) 2 C) 3 D) 4

43. 'ఆమె టీవీ చూస్తూ నిద్రపోయింది' ఈ వాక్యంలోని క్రియలు.
1. క్ష్వార్థం, భూతకాల సమాపక క్రియ
2. చేదర్థకం, భూతకాల సమాపక క్రియ
3. శత్రర్థకం, భూతకాల సమాపక క్రియ
4. అనర్థకం, భూతకాల సమాపక క్రియ
A) 1 B) 2 C) 3 D) 4

44. పరవస్తు చిన్నయసూరి పద్య సాహిత్యానికి రాసిన ప్రామాణిక వ్యాకరణం.
1. ఆంధ్రశబ్ద చింతామణి 2. ప్రౌఢ వ్యాకరణం
3. ఆంధ్రభాషా భూషణం 3. త్రిలింగ లక్షణం
A) 1 B) 2 C) 3 D) 4

45. ద్విపద ప్రక్రియకు పునరుజ్జీవం పోసిన కవి.
1. పాల్కురికి సోమన 2. గౌరన
3. శ్రీనాథుడు 4. అనంతామాత్యుడు
A) 1 B) 2 C) 3 D) 4

46. కింది వాటిలో నిత్య బహువచనం కానిది?
1. నీరు 2. పాలు 3. కందులు 4. బంగారం
A) 1 B) 2 C) 3 D) 4

47. బోయి భీమన్నగారి ఏ రచనకు కేంద్ర సాహిత్య అకాడమీ అవార్డు లభించింది.
1. జానపదుని జాబులు 2. పాలేరు
3. గుడిసెలు కాలిపోతున్నై 4. మానవుని మరో మజిలీ
A) 1 B) 2 C) 3 D) 4

48. సామాన్య వాక్యాలు సంశ్లిష్ట వాక్యంగా ఏర్పడేటప్పుడు కలిగే మార్పు.
1. ఉప వాక్యాలలోని నామ పదాలు క్రియా పదాలుగా మారడం 2. ఉప వాక్యాలలోని సమాపక క్రియలు నామ పదాలుగా మారడం 3. ఉప వాక్యాలలోని సమాపక క్రియలు అసమాపక క్రియలుగా మారడం 4. ఉప వాక్యాలలోని అసమాపక క్రియలు సమాపక క్రియలుగా మారడం
A) 1 B) 2 C) 3 D) 4

49. శ్రీశ్రీ 1+1= 1 మహాప్రస్థానం అనేవి?
1. రేడియో నాటికలు, భావకవిత్వం
2. యాత్రా చరిత్ర, నాటికలు
3. రేడియో నాటికలు, అభ్యుదయ కవిత్వం
4. అభ్యుదయ కవిత్వం, స్వీయ చరిత్ర
A) 1 B) 2 C) 3 D) 4

50. 'వజ్రాలు' అనేవి ఏ సంధి రూపం.
1. రుగాగమ సంధి 2. సరళాదేశ సంధి
3. లు, ల, నల సంధి 4. జశ్త్వ సంధి
A) 1 B) 2 C) 3 D) 4

51. క్రియారహితం కాని వాక్యం.
1. గిరిజనులు ఆమాయకులు 2. సముద్రపు లోతు అనంతం
3. ఊబిలో దిగకూడదు4. కుచేలుడు శ్రీకృష్ణుని స్నేహితుడు
A) 1 B) 2 C) 3 D) 4

ఏపీ టెట్ పేపర్-2 (సోషల్ స్టడీస్) గ్రాండ్ టెస్ట్

(మిగిలిన తరువాయి)

52. తెలుగులో తొలి యక్షగానమేది?
1. అక్కమహాదేవి చరిత్ర 2. సౌభరి చరితం
3. వాలి విజయం 4. సుగ్రీవ విజయం
A) 1 B) 2 C) 3 D) 4

53. 'పిచ్చుక కుంట్లు' అనే జానపద కళాకారులు ఏ కులాన్ని ఆశ్రయించి జీవిస్తున్నారు?
1. కమ్మ, బలిజ 2. బ్రాహ్మణ, క్షత్రియ
3. యాదవ, రెడ్లు 4. వైశ్య బ్రాహ్మ
A) 1 B) 2 C) 3 D) 4

54. 'చతుర్ముఖుడు' ఇది ఏ సమాసము?
1. విశేషణ పూర్వపద కర్మధారయము
2. ద్విగు సమాసము 3. బహువ్రీహి 4. ద్వంద్వము
A) 1 B) 2 C) 3 D) 4

55. ఉత్తమ నికష లక్షణాల్లో ఒకటి.
1. సమగ్రత 2. క్లుప్తత 3. స్వాభావికత 4. లాక్షణికత
A) 1 B) 2 C) 3 D) 4

56. అప్రయత్నంగా అలవడి జీవితాంతం వెన్నంటి ఉండే భాష.
1. ప్రాంతీయభాష 2. దైవ భాష
3. దేశ భాష 4. మాతృభాష
A) 1 B) 2 C) 3 D) 4

57. ఛాత్రోపాధ్యాయుల బోధన నైపుణ్యాలను అభివృద్ధి చేయడానికి ఉపాధ్యాయ శిక్షణ సంస్థల్లో అనుసరించే పద్ధతి.
1. కృత్యాధార బోధన పద్ధతి
2. సూక్ష్మ బోధన పద్ధతి
3. కార్యక్రమయుత బోధన పద్ధతి
4. డాల్టన్ పద్ధతి
A) 1 B) 2 C) 3 D) 4

58. వేలి తొడుగులు, వేలి తొడుగులు, ముఖాల తొడుగులు మున్నగు బోధనోపకరణాలు.
1. తోలు బొమ్మల వంటివి 2. ఆట వస్తువుల వంటివి
3. తినుబండారాల వంటివి 4. కాగితపు బొమ్మల వంటివి
A) 1 B) 2 C) 3 D) 4

59. మన ప్రస్తుత విద్యా ప్రణాళికలోని లోపము.
1. వ్యాసక్తులు ఎక్కువ 2. చాలా విశాలమైనది
3. నైపుణ్యమునకు ప్రాధాన్యం ఎక్కువ
4. పరీక్షల ప్రాబల్యము ఎక్కువ
A) 1 B) 2 C) 3 D) 4

60. ఒక విద్యార్థి 'బోధన' అనే పదాన్ని పదే పదే 'భోధన' అని ఉచ్చరిస్తున్నాడు. ఆ విద్యార్థి ఉచ్చారణను సరిచేయడానికి ఉపాధ్యాయుడు చేయవలసినది.
1. రేడియో సాయం తీసుకోవడం
2. టేప్ రికార్డర్ సాయం తీసుకోవడం
3. స్థానిక వక్తల సాయం తీసుకోవడం
4. విసుగుపుట్టి ఆ విద్యార్థిని వదిలివేయడం
A) 1 B) 2 C) 3 D) 4

61. She wrote all her answers neatly and correctly.
The underlined part is_____
1. Noun 2. Verb 3. Adverb 4. Conjunction
A) 1 B) 2 C) 3 D) 4

62. Identify the correct set of words to fill the blank in the sentence.
If you do not water the plant, _____
1. it would die 2. it will die
3. it would have died 4. it dies
A) 1 B) 2 C) 3 D) 4

63. Work hard or you will fail. (Which of the following gives the same meaning)
1. If you work hard, you will fail
2. If you work hard, you won't fail
3. Work hard but you will fail
4. If you don't work hard, you will not fail
A) 1 B) 2 C) 3 D) 4

64. Nobody completed the work. (Choose the suitable passive form)
1. The work was completed
2. The work was not completed
3. The work is completed
4. The work is not completed
A) 1 B) 2 C) 3 D) 4

65. Mahi said to Anandini "Did you play for your school team?"
(Convert into Indirect speech)
1. Mahi asked Anandini if she would play for her school team.
2. Mahi asked Anandini if she played for her school team.
3. Mahi asked Anandini if she had played for her school team.
4. Mahi asked Anandini if she plays for her school team.
A) 1 B) 2 C) 3 D) 4

66. Sikkim is one of smallest states in India. (Convert into positive degree)
1. Very few states in India are as small as Sikkim.
2. Very few states in India are not as small as Sikkim.
3. No other state in India is as small as Sikkim.
4. Some other states in India are not least as small as Sikkim.
A) 1 B) 2 C) 3 D) 4

67. _____beauty of Nurjahan is famous all over the world.
1. A 2. An 3. The 4. No article
A) 1 B) 2 C) 3 D) 4

68. Choose the suitable prepositions. I said _____ you, "I am thinking ___ going to America. I have actually dreamt ____ it.
1. to, of, of 2. of, to, to
3. to, of, to 4. of, of, to
A) 1 B) 2 C) 3 D) 4

69. Everybody is the master of his fate. Choose the suitable question tag.
1. is n't he? 2. are they?
3. are n't they? 4. was n't she?
A) 1 B) 2 C) 3 D) 4

70. Krishna read the Ramayana yesterday. (Choose the suitable question)
1. Do Krishna read the Ramayana yesterday?
2. Did Krishna read the Ramayana yesterday?
3. Does Krishna read the Ramayana yesterday?
4. Has Krishna read the Ramayana yesterday?
A) 1 B) 2 C) 3 D) 4

71. Anandini is the cleverest girl. (Choose the suitable comparative form)
1. Anandini is cleverer than most other girls.
2. Some other girls are at least as clever as Anandini.
3. Anandini is cleverer than many other girls.
4. Anandini is cleverer than any other girl.
A) 1 B) 2 C) 3 D) 4

72. In spite of being poor, he is honest. (Convert into compound sentence)
1. He is poor so honest
2. He is poor and honest
3. He is poor yet honest
4. He is poor and so honest
A) 1 B) 2 C) 3 D) 4

73. I can speak English. I can speak Hindi too.
(Which of the following gives the same Idea?)
1. I can speak not only English and Hindi.
2. I can speak only English but no Hindi.
3. I can speak only English, Hindi.
4. I can speak not only English but also Hindi.
A) 1 B) 2 C) 3 D) 4

74. The subscription that matches the salutation as "Dear sir,"
1. Yours lovingly 2. yours faithfully
3. Ever yours 4. Yours affectionately
A) 1 B) 2 C) 3 D) 4

75. He used to write novels.
The expression is____
1. a wish 2. an order
3. past habit 4. a request
A) 1 B) 2 C) 3 D) 4

76. The teacher _____ (teach) when the principal_____ (enter) the room.
Choose the suitable verb forms.
1. is teaching, entered
2. was teaching, enter
3. was teaching, entered
4. were teaching, entered
A) 1 B) 2 C) 3 D) 4

77. Part - A Part - B

Part - A	Part - B
1) Misogynist	( ) a) Life history written by somebody else.
2) Monogamy	( ) b) A life history written by one self.
3) Autobiography	( ) c) A practice of having one wife or husband.
4) Biography	( ) d) One who hates women.

1. 1 - a, 2 - b, 3 - c, 4 - d
2. 1 - d, 2 - c, 3 - b, 4 - a
3. 1 - a, 2 - b, 3 - c, 4 - d
4. 1 - c, 2 - d, 3 - a, 4 - b
A) 1 B) 2 C) 3 D) 4

78. Shall we see a film this evening?
The expression is _____
1. asking a question
2. order 3. suggestion 4. offer
A) 1 B) 2 C) 3 D) 4

79. I know the boy who is intelligent.
It is_____
1. Adjective phrase 2. Adjective clause
3. Adverb clause 4. Noun clause
A) 1 B) 2 C) 3 D) 4

80. He does n't lose his hope at any time. (Choose the suitable opposite form of the underlined word)
1. courage 2. despair
3. intimacy 4. friendship
A) 1 B) 2 C) 3 D) 4

Group Question

Read the following passage and choose the correct answers to the questions (81, 82, 83, 84) give after.

Ants display strange social life some ants are motivated and they are forced to work as slaves. Beetles and crickets live long with the ants and clean up their nests. Ants play games, look after the sick and have funeral rites. No one is allowed to be lazy. A naturalist did an experiment by keeping an ant with mud till its head. A fellow ant saw this but found it difficult to take it out. Then it brought a few more companions and helped their fellow to come out. Ants also have reasoning powers. They cross steam by going over the bodies of their living companions.

81. Some ants are forced to work as_____
1. victims 2. slaves 3. workers 4. men
A) 1 B) 2 C) 3 D) 4

82. No ant is allowed to be_____
1. active 2. free 3. lazy 4. separate
A) 1 B) 2 C) 3 D) 4

83. Ants have _____ powers.
1. thinking 2. guessing
3. reasoning 4. working
A) 1 B) 2 C) 3 D) 4

84. How do ants cross a stream?
1. going over the bodies of living companions.
2. going over the leaves
3. going over the sticks
4. going over the waves
A) 1 B) 2 C) 3 D) 4

85. Grammar is learnt inductively in_____
1. Grammar translation method
2. Bilingual method 3. Reading method
4. Direct method
A) 1 B) 2 C) 3 D) 4

86. Judgment about the pass or fail of a candidate comes under_____
1. Formative Evaluation
2. Summative Evaluation
3. both 1 & 2 4. Diagnostic Evaluation
A) 1 B) 2 C) 3 D) 4

87. The Education commission has identified English as a _____
1. library language 2. regional language
3. scientific language 4. global language
A) 1 B) 2 C) 3 D) 4

88. _____Reading is done for getting every detail of text.
1. Extensive reading 2. Intensive reading
3. silent reading 4. none
A) 1 B) 2 C) 3 D) 4

89. Each languages chooses its own system of speech sounds and has different word for objects.
The feature of language_____
1. systematic 2. arbitrary
3. displacement 4. prevarication
A) 1 B) 2 C) 3 D) 4

90. _____contains a series of transparent still pictures in colour are black and white.
1. chart 2. flash card 3. Film strip 4. picture
A) 1 B) 2 C) 3 D) 4

91. ఉష్ణోగ్రత విలోమం అంటే
1. భూమి ఉపరితలంపై ఉష్ణోగ్రత స్థిరంగా ఉండటం
2. పైకి వెళ్లేకొద్దీ ఉష్ణోగ్రత తగ్గడం
3. పైకి వెళ్లేకొద్దీ ఉష్ణోగ్రత స్థిరంగా ఉండటం
4. పైకి వెళ్లే కొద్దీ ఉష్ణోగ్రత పెరగడం
A) 1 B) 2 C) 3 D) 4

92. మొదటగా ప్రపంచ పటాలను ఎవరు తయారుచేశారు?
1. బాబిలోనియన్లు 2. సుమేరియన్లు
3. గ్రీకులు 4. బ్రిటీష్‌వారు
A) 1 B) 2 C) 3 D) 4

93. ఎస్కిమోలు సంబరాలు జరుపుకొనేటప్పుడు ఆచారాలు నిర్వహించే వ్యక్తి.
1. పిల్లాస్ 2. వైకింగ్ 3. యూపిక్ 4. షమాన్లు
A) 1 B) 2 C) 3 D) 4

94. కింది వాటిలో సరికానిది.
1. తీరప్రాంతాల్లో బావులను తవ్వడం సులభం
2. మైదానాల్లో మందమైన ఇసుక, కంకర పొరలు ఉండవు
3. నీరు, మైదానాల నుంచి పీఠభూములకు ప్రవహిస్తుంది
4. భూగర్భ జలాలు చాలా కాలానికి ఎండిపోతాయి
A) 1 B) 2 C) 3 D) 4

95. చేపలు పట్టడానికి అనుకూలంగా ఉండే సముద్ర చలనం.
1. తరంగాలు 2. సముద్ర ప్రవాహాలు
3. పోటు, పాటు 4. పర్వవేల తరంగాలు
A) 1 B) 2 C) 3 D) 4

96. ఉమ్మడి అటవీ యాజమాన్యం ఉద్దేశం.
1. అడవులను వర్గీకరించడం
2. అడవులు నరకకుండా సంరక్షించడం
3. అటవీశాఖ, స్థానిక ప్రజలు కలసి చెట్లు నాటడం
4. అడవుల్లోని గిరిజనులను తొలగించడం
A) 1 B) 2 C) 3 D) 4

97. కోలోసీమ అంటే.
1. బొగ్గు గని 2. బొగ్గు పొర
3. బొగ్గు గని ముఖ ద్వారం 4. నల్లని పొర
A) 1 B) 2 C) 3 D) 4

98. 'డిబ్లింగ్' అంటే.
1. పర్వత ప్రాంతాల్లో విత్తనాలు నాటే విధానం
2. మైదాన ప్రాంతాల్లో విత్తనాలు నాటే విధానం
3. పీఠ భూముల్లో విత్తనాలు నాటే విధానం
4. పంటలు కోయడం
A) 1 B) 2 C) 3 D) 4

సమాధానాలు

1) A	18) B	35) D	52) D	69) C	86) B
2) C	19) C	36) B	53) C	70) B	87) A
3) B	20) A	37) B	54) C	71) D	88) B
4) D	21) C	38) B	55) A	72) C	89) B
5) C	22) D	39) A	56) D	73) D	90) C
6) B	23) B	40) A	57) B	74) B	91) D
7) A	24) D	41) D	58) A	75) C	92) A
8) C	25) A	42) A	59) D	76) C	93) D
9) D	26) B	43) C	60) B	77) B	94) C
10) B	27) B	44) D	61) D	78) C	95) C
11) D	28) C	45) B	62) B	79) B	96) C
12) C	29) C	46) D	63) B	80) B	97) B
13) D	30) B	47) C	64) B	81) B	98) A
14) C	31) A	48) C	65) C	82) C	
15) A	32) B	49) C	66) A	83) C	
16) A	33) A	50) C	67) C	84) A	
17) A	34) B	51) C	68) A	85) D	

ఏపీ టెట్ పేపర్-2 (సోషల్ స్టడీస్) గ్రాండ్ టెస్ట్

(నిన్నటి కొనసాగింపు)

99. ఓల్గా నది కలిసే సముద్రం.
1. నల్ల సముద్రం 2. కాస్పియన్ సముద్రం
3. మధ్యధరా సముద్రం 4. అట్లాంటిక్ మహాసముద్రం
A) 1 B) 2 C) 3 D) 4

100. బహుళ ప్రమాదాల ప్రాంతం అంటే.
1. ఒక విపత్తు అనేక ప్రాంతాలలో రావడం
2. ఒక ప్రాంతంలో అనేక విపత్తులు రావడం
3. ఒక విపత్తు అనేక దేశాలలో రావడం
4. మూడు ఖండాలలో ఒకేసారి విపత్తు రావడం
A) 1 B) 2 C) 3 D) 4

101. ఈ కింది వాటిలో మహానగరం ఏది?.
1. హైదరాబాద్ 2. చెన్నై 3. అహ్మదాబాద్ 4. కోల్‌కతా
A) 1 B) 2 C) 3 D) 4

102. సైమూన్ అనేది?
1. జపాన్‌లోని స్థానిక ఉష్ణ పవనం
2. న్యూజిలాండ్‌లోని స్థానిక ఉష్ణపవనం
3. అరేబియాలోని స్థానిక ఉష్ణ పవనం
4. ఆల్ప్స్ పర్వతాల్లోని స్థానిక ఉష్ణ పవనం
A) 1 B) 2 C) 3 D) 4

103. హిమనీనదం ఏ ప్రక్రియ ద్వారా రాళ్లను కోతకు గురిచేస్తుంది.
1. కోయడం 2. ఘర్షణ 3. రాపిడి 4. భక్షణ
A) 1 B) 2 C) 3 D) 4

104. ట్రాక్ అంటే?
1. ఒకే దిశలో స్థిరంగా పయనించే గాలులని అర్థం
2. ఒకే స్థాయిలో పయనించే నీరు అని అర్థం
3. ఒకే స్థాయిలో పెరిగే గాలుల వేగం అని అర్థం
A) 1 B) 2 C) 3 D) 4
4. ఒకే స్థాయిలో గాలులు ఉండే ప్రాంతం అని అర్థం

105. కింది వాటిలో సరికానిది.
1. ఊటి నీలగిరి పర్వతాల్లో కలదు
2. తూర్పు కనుమల్లో ఎత్తయిన శిఖరం ఆరోమా కొండ
3. పశ్చిమ కనుమల్లో ఎత్తయిన శిఖరం డొడబెడ్డ
4. దేశంలో పొడవైన కాలువ థార్ ఎడారికి నీటిని అందిస్తుంది
A) 1 B) 2 C) 3 D) 4

106. ముంబై 73°C తూర్పు రేఖాంశంపై ఉంది. కలకత్తా 83°C తూర్పు రేఖాంశంపై ఉంది. భారత్‌లో సమయం సాయంత్రం 6 గంటలు అయినప్పుడు ఈ రెండు ప్రదేశాల్లో స్థానిక సమయం ఎంత?
1. సాయంత్రం 6.22, సాయంత్రం 5.22
2. సాయంత్రం 5.22, సాయంత్రం 6.22
3. సాయంత్రం 5.35, సాయంత్రం 6.22
4. సాయంత్రం 6.22, సాయంత్రం 5.38
A) 1 B) 2 C) 3 D) 4

107. అశోకుని శాసనాలు ఎక్కువ భాగం ఏ భాషలో ఉన్నాయి.
1. ప్రాకృత భాష 2. సంస్కృత భాష
3. ద్రావిడ భాష 4. తమిళ భాష
A) 1 B) 2 C) 3 D) 4

108. క్షాంతమూలుడు
1. శాతవాహన రాజు 2. ఇక్ష్వాక రాజు
3. నంద రాజు 4. కనిష్క రాజు
A) 1 B) 2 C) 3 D) 4

109. 'సర్ - ఎ - ఖాస్' అనగా.
1. నిజాం సొంత జాగీర్ 2. దేశ్‌ముఖ్‌ల జాగీర్
3. ఇనాం భూముల నుంచి వచ్చే ఆదాయం
4. దొరల సొంత భూమి
A) 1 B) 2 C) 3 D) 4

110. జ్యోతిబా ఫూలే మరణానంతరం సత్యశోధక్ సమాజ్ బాధ్యతలను చేపట్టింది ఎవరు?
1. పండిత రమాబాయి సరస్వతి
2. తారాబాయి షిండే
3. కేశవ చంద్రసేన్ 4. సావిత్రిబాయి ఫూలే
A) 1 B) 2 C) 3 D) 4

111. 'బెంగాల్ కెమికల్స్ వర్క్స్'ను ఎవరు ప్రారంభించారు.
1. ప్రఫుల్ల చంద్రరే 2. జంషెడ్‌జీ టాటా
3. ఆర్.సి.దత్ 4. దాదాబాయ్ నౌరోజి
A) 1 B) 2 C) 3 D) 4

112. హనుమకొండలో వేయి స్తంభాల దేవాలయాన్ని ఎవరు నిర్మించారు.
1. పోలరాజు-2 2. రుద్రదేవుడు
3. గణపతి దేవుడు 4. రుద్రమదేవి
A) 1 B) 2 C) 3 D) 4

113. 'లాస్ట్ సప్పర్' ను చిత్రించింది.
1. మైఖేలెంజలో 2. రాఫెల్
3. మార్టిన్ లూథర్ 4. లియోనార్డో డావిన్సి
A) 1 B) 2 C) 3 D) 4

114. ఫ్రెంచ్ సమాజంలో మొదటి ఎస్టేట్‌లో ఎవరుంటారు.
1. కులీన వర్గం 2. మతాధిపతులు
3. రైతులు, చేతివృత్తి కళాకారులు
4. చిన్న రైతులు, భూమి లేని కూలీలు
A) 1 B) 2 C) 3 D) 4

115. ఆవిరి యంత్రం కనుగొన్నది ఎవరు?
1. మాథ్యూ బౌల్టెన్ 2. అబ్రహాం డర్బీ
3. జేమ్స్‌వాట్ 4. హెన్రీకోర్ట్
A) 1 B) 2 C) 3 D) 4

116. ఆధునిక చైనా నిర్మాత.
1. సన్‌యెట్ - సెన్ 2. మావో జెడాంగ్
3. మావో సెటుంగ్ 4. ఛౌ ఎన్ లై
A) 1 B) 2 C) 3 D) 4

117. 'జియానిస్ట్ ఉద్యమం' మొదలు పెట్టింది.
1. అమెరికన్లు 2. ఇండియన్లు
3. అరబ్బులు 4. యూదులు
A) 1 B) 2 C) 3 D) 4

118. 'జల్ జంగల్ జమీన్' నినాదం ఇచ్చింది.
1. భగత్‌సింగ్ 2. అల్లూరి సీతారామరాజు
3. కొమురం భీం 4. బిర్సా ముండా
A) 1 B) 2 C) 3 D) 4

119. 'పై టై' భాషలో పైరా పైబీ అనగా.
1. చెట్లను హత్తుకోవడం
2. కాగడాలు పట్టుకున్నవాళ్లు
3. మద్యాన్ని నిషేధించడం 4. నిశ్శబ్ద లోయ
A) 1 B) 2 C) 3 D) 4

120. అద్వైత్య సిద్ధాంతాన్ని బోధించింది.
1. శంకరాచార్యులు 2. రామానుజులు
3. మధ్వాచార్యులు 4. నింబార్కుడు
133. మానవ శరీరంలో రక్తనాళాలు లేని ఏకైక భాగం ఏది?
1) దృఢస్తరం 2) కటకం
3) నేత్ర పటలం
4) కార్నియా (శుక్ల పటలం)

134. వెన్నెముకలోని ఎముకల సంఖ్యకు సంబంధించి కింది వాటిలో సరైంది ఏది?
1) 22 2) 26 3) 24 4) 28

135. అత్యధిక పాలు ఇచ్చే గేదె జాతి ఏది?
1) జాఫ్రాబాడి 2) హర్యానా
3) ముర్రా 4) నాగపురి

136. విటమిన్స్ అనే పదాన్ని మొదట సూచించిన వారెవరు?
1) హాప్‌కిన్స్ 2) లిండ్
3) లెవోయిజర్ 4) ఫంక్

137. కింది వాటిలో ఏ విటమిన్ లోపం వల్ల ఎర్ర రక్తకణాల జీవిత కాల పరిమితి తగ్గుతుంది?
1) K - విటమిన్ 2) A - విటమిన్
3) D - విటమిన్ 4) E - విటమిన్

138. మానవ శరీరంలో అతి తక్కువ పరిమాణంలో ఉండే మూలకం ఏది?
1) అయోడిన్ 2) ఫ్లోరిన్
3) జింక్ 4) మాంగనీస్

139. కింది వాటిలో బంగాళాదుంప దేనికి సంబంధించింది?
1) రూపాంతరం చెందిన వేరు
2) రూపాంతరం చెందిన కాండం
3) రూపాంతరం చెందిన పత్రం
4) రూపాంతరం చెందిన పుష్పం

140. కలుపు మొక్కల నివారణకు వాటి సహజ శత్రువులను ఏ పద్ధతిలో ఉపయోగిస్తారు?
1) జీవక్రియ పద్ధతి
2) పంటమార్పిడి పద్ధతి
3) భౌతిక పద్ధతి 4) రసాయనిక పద్ధతి

141. మానవుని దంతసూత్రం $\frac{2123}{2123}$ అయితే మానవుని దంతాల్లో ఉన్న కోర దంతాల సంఖ్య ఎంత?
1) 6 2) 8 3) 4 4) 12

142. కింది వాటిలో పత్రాల ద్వారా శాఖీయోత్పత్తి జరుపుకొనే మొక్క ఏది?
1) పసుపు 2) కందగడ్డ
3) చిలగడదుంప 4) రణపాల

143. పరాగనాళంలోని రెండో పురుష కేంద్రకం వ్యవస్థిత కేంద్రకంతో కలిస్తే ఏర్పడేది?
1) ఫలం 2) సంయుక్త బీజం
3) పిండం 4) అంకురచ్ఛదం

144. నీటి కొరత ఉండటం వల్ల బాష్పోత్సేక ప్రక్రియను తగ్గించుకోవడానికి పత్రాలు వేటిలో ముళ్లుగా మారి ఉంటాయి?
1) రణపాల 2) అకేసియా
3) కాక్టస్ 4) హైబిస్కస్

సైన్స్ మెథడాలజీ

145. ప్రస్తుతం పాఠశాలల్లో నిర్వహించే FA, SA పరీక్షలు ఏ రకమైనవి?
1) సాధన పరీక్షలు 2) ప్రజ్ఞా పరీక్షలు
3) మూర్తిమత్వ పరీక్షలు
4) నిష్పాదన పరీక్షలు

146. వివేక్.. వైజ్ఞానిక సంఘ కార్యక్రమాల్లో పాల్గొనడం వల్ల విజ్ఞాన శాస్త్ర విషయాలు తెలుసుకున్నాడు. ఇది ఏ విద్యకు సంబంధించింది?
1) నియత విజ్ఞాన శాస్త్ర విద్య
2) నిర్బంధ విజ్ఞాన శాస్త్ర విద్య
3) అనియత విజ్ఞాన శాస్త్ర విద్య
4) సమగ్ర విజ్ఞానశాస్త్ర విద్య

147. ప్రసన్న తన విద్యార్థులను పంట పొలాల్లోకి తీసుకెళ్లి మొక్కల్లోని తెగుళ్ల గురించి బోధించింది. ప్రవీణ్ తన విద్యార్థులకు సీతాకోక చిలుక జీవిత చరిత్ర దశలను ప్రొజెక్టర్ ద్వారా వివరించాడు. ప్రణీత తన విద్యార్థులకు ఆక్వేరియం ద్వారా ఆవరణ వ్యవస్థ గురించి తెలిపింది. అయితే వీరు అందించిన అనుభవాలు వరుసగా..?
1) ప్రసన్న - ప్రతినిధిత్వ, ప్రవీణ్ - పరోక్ష, ప్రణీత - ప్రత్యక్ష
2) ప్రసన్న - పరోక్ష, ప్రవీణ్ - ప్రత్యక్ష, ప్రణీత - పరోక్ష
3) ప్రసన్న-ప్రత్యక్ష, ప్రవీణ్- ప్రతినిధిత్వ, ప్రణీత - ప్రత్యక్ష
4) ప్రసన్న - ప్రతినిధిత్వ, ప్రవీణ్ - ప్రత్యక్ష, ప్రణీత- ప్రతినిధిత్వ

148. కింది వారిలో ఎవరి ప్రవర్తనా మార్పు అవగాహనకు సంబంధించింది కాదు?
1) శ్రీకర్.. జంతువులకు మొక్కలకు మధ్య భేదాలు తెలియజేశాడు
2) శ్రీధర్.. గ్రాఫ్ ద్వారా జనాభా పెరుగుదలను వివరించాడు
3) శ్రీవల్లి.. గ్రహానికి బృహస్పతి అని ఉదహరించింది
4) శ్రీజ.. ప్రయోగ పరికరాలను సేకరించింది

149. పాఠ్య ప్రణాళిక, సిలబస్‌లకు సంబంధించి కింది ప్రవచనాల్లో సరైంది ఏది?
1) రెండూ ఒకటే. పర్యాయపదాలు మాత్రమే
2) సిలబస్‌లో సహపాఠ్య కార్యక్రమాలు ఉండవు. పాఠ్య ప్రణాళికలో ఉంటాయి
3) పాఠ్య ప్రణాళిక తరగతి గదికి పరిమితం
4) పాఠశాలలో జరిగే అన్నీ కృత్యాలను కలిపి సిలబస్ అంటారు

150. 'కంప్యూటర్ ఏ రకమైన బోధనోపకరణం?
1) కృత్యాధార 2) శ్రవణ
3) దృశ్య 4) దృశ్య - శ్రవణ

సమాధానాలు

101) 4	102) 4	103) 2	104) 4
105) 2	106) 4	107) 3	108) 1
109) 1	110) 2	111) 2	112) 3
113) 3	114) 2	115) 1	116) 1
117) 4	118) 4	119) 2	120) 3
121) 4	122) 2	123) 2	124) 2
125) 1	126) 3	127) 2	128) 3
129) 1	130) 3	131) 3	132) 4
133) 4	134) 2	135) 3	136) 4
137) 1	138) 4	139) 2	140) 1
141) 3	142) 4	143) 4	144) 3
145) 1	146) 3	147) 3	148) 4
149) 2	150) 1		

ఏపీ టెట్ పేపర్ -2 మాదిరి ప్రశ్నలు



జంపాన సుధాకర్
డైరెక్టర్,
ప్రతిభ కోచింగ్ సెంటర్,
విజయవాడ.

సోషల్ కంటెంట్ & మెథడాలజీ

1. గ్రీనిచ్‌లో సమయం ఉదయం 10 గంటలైతే భారత్‌లో సమయం ఎంత?
1) ఉదయం 4.30 గంటలు
2) సాయంత్రం 4.30 గంటలు
3) సాయంత్రం 3.30 గంటలు
4) ఉదయం 3.30 గంటలు

2. ద్వీపకల్ప పీఠభూమిలో ఎక్కువగా విస్తరించిన నేలలు?
1) ఎర్ర నేలలు 2) నల్లరేగడి నేలలు
3) ఒండ్రు నేలలు 4) ఇసుక నేలలు

3. మానవ అభివృద్ధి నివేదికలోని ప్రామాణికం కాని అంశం?
1) తలసరి ఆదాయం
2) విద్యాస్థాయి 3) ఆరోగ్య స్థితి
4) జాతీయాదాయం

4. కింది వాటిలో అంతిమ వస్తువు కానిది?
1) కారు 2) నోట్‌బుక్
3) టివి 4) టైర్లు

5. ఉపరితల వాయు ప్రవాహాలను ఏమంటారు?
1) జెట్ ప్రవాహాలు 2) బోరా
3) మిస్ట్రల్ 4) చినూక్

6. స్వచ్ఛంద భౌతిక శ్రమను ఏమని అంటారు?
1) నస్‌బంది 2) శ్రమదానం
3) భూదానం 4) చరాయ్ బంది

7. 2011 జనాభా గణన ప్రకారం స్త్రీల అక్షరాస్యతా శాతం 65.46% కాగా, పురుషుల అక్షరాస్యతా శాతం?
1) 81.14% 2) 82.14%
3) 83.14% 4) 84.14%

8. సువర్ణభూమి అంతర్జాతీయ విమానాశ్రయం ఎక్కడ ఉంది?
1) థాయ్‌లాండ్ 2) బర్మా
3) నేపాల్ 4) భూటాన్

9. 'కొయినా' ఆనకట్ట ఏ రాష్ట్రంలో ఉంది?
1) ఆంధ్రప్రదేశ్ 2) మహారాష్ట్ర
3) కర్ణాటక 4) ఒడిశా

10. భారతదేశ గ్రామాల్లో ప్రధాన ఉత్పత్తి కార్యకలాపం?
1) పరిశ్రమలు 2) వ్యవసాయం
3) ప్రభుత్వ పనులు 4) ప్రైవేటు పనులు

11. కింది వాటిలో అంగన్‌వాడీకి వచ్చే పిల్లల వయసు ఈ సంవత్సరాల మధ్య ఉంటుంది.
1) 1-6 2) 1-3
3) 3-5 4) 6-14

12. చిప్కో ఉద్యమం ఏ సంవత్సరంలో ఆరంభమైంది?
1) 1940 2) 1950
3) 1960 4) 1970

13. మొదట ప్రపంచ యుద్ధానికి పూర్తి బాధ్యత వహించవలసిన దేశం?
1) ఇటలీ 2) ఫ్రాన్స్
3) జర్మనీ 4) రష్యా

14. ''కామింటర్న్'' అనే అంతర్జాతీయ సంస్థలో ముఖ్యపాత్ర పోషించినవారు?
1) లెనిన్ 2) స్టాలిన్
3) ఎమ్.ఎన్.రాయ్ 4) నెహ్రూ

15. 1937లో చైనా పై దండెత్తిన దేశం?
1) అమెరికా 2) ఇంగ్లాండ్
3) జపాన్ 4) కొరియా

16. 'అక్ష రాజ్యాల'ని ఏ దేశాలను అంటారు?
1) జర్మనీ, జపాన్, ఇటలీ
2) ఇంగ్లాండ్, అమెరికా, ఫ్రాన్స్
3) రష్యా, పోలెండ్, ఫ్రాన్స్,
4) జర్మనీ, పోలెండ్, అమెరికా

17. కేబినెట్ మిషన్ ఏర్పాటైన సంవత్సరం?
1) 1942 2) 1945
3) 1937 4) 1946

18. లాల్ బహదూర్ శాస్త్రి మరణించిన సంవత్సరం?
1) 1966 2) 1967
3) 1968 4) 1969

19. భారతదేశంలో ప్రజాస్వామ్యానికి పరీక్షా కాలంగా పేర్కొనిన సంవత్సరం?
1) 1960-1970 2) 1975-85
3) 1985-1995 4) 1995-2000

20. ''వాద్దత్త భూమి'' అని దేన్ని అంటారు?
1) ఇరాన్ 2) ఇరాక్
3) ఆఫ్ఘనిస్తాన్ 4) పాలస్తీనా

21. 'గ్లాస్ నోస్ట్' అనే సంస్కరణలను ఆరంభించినవారు?
1) సోల్జ్ నిత్సన్ 2) ఆండ్రే సఖరోవ్
3) గోర్బచేవ్ 4) బావా మహలియా

22. సమాచారాన్ని పొందడానికి పౌరులు చెల్లించాల్సిన రుసుము?
1) రూ. 5-10 2) రూ. 10-15
3) రూ. 15-20 4) రూ. 20-25

23. 1389లో సిల్క్ మ్యాప్‌ను తయారు చేసినవారు?
1) ఆల్‌ఇద్రిసి 2) టాలెమి
3) డిమింగ్ హాన్‌యితు
4) హెకేషియస్

24. పోస్టాక్ కేంద్రం ఎక్కడ ఉంది?
1) ఆర్కిటిక్ ప్రాంతం
2) అంటార్కిటికా 3) ఆస్ట్రేలియా
4) అమెరికా

25. మకరరేఖ పై సూర్యుడు ఏరోజున ప్రకాశిస్తాడు?
1) డిసెంబరు 22 2) ఫిబ్రవరి 22
3) మార్చి 21 4) సెప్టెంబరు 23

26. టాబూ అంటే?
1) బూట్లు 2) చెక్క పడవ
3) భాష 4) నిషిద్ధ ఆచారం

27. అడవుల హక్కుల చట్టాన్ని ఏ సంవత్సరంలో చేశారు?
1) 2004 2) 2000
3) 2002 4) 2008

28. 'లాగము' అని తెలియచేయడానికి ఎన్ని హాలేజీ గంటలు కొట్టాలి?
1) 2 2) 3 3) 10 4) 4

29. కింది వాటిలో 'పణ' ఏ కాలానికి చెందిన ప్రామాణిక నాణెం?
1) మౌర్యులు 2) సింధు నాగరికత
3) మొఘల్‌లు 4) ఆర్యులు

30. 2009లో అతితక్కువ చేనేత మగ్గాలున్న రాష్ట్రం?
1) తమిళనాడు 2) ఆంధ్రప్రదేశ్
3) పంజాబ్ 4) కర్ణాటక

31. భారతదేశం మందుల ఉత్పత్తిలో ఎన్నో స్థానాన్ని ఆక్రమించింది?
1) 5 2) 2 3) 4 4) 6

32. నిజాం సొంత జాగీరును ఏమనేవారు?
1) సర్ఫ్-ఎ-అమీన్
2) సర్ఫ్-ఎ-జమీనా
3) సర్ఫ్-ఎ-ఖుదా 4) సర్ఫ్-ఎ-ఖాస్

33. మొదటి మహిళా గ్రాడ్యుయేట్ ప్రతినిధి కాదంబరి గంగూలి ఏ నగరానికి చెందినవారు?
1) కలకత్తా 2) చెన్నై
3) హైదరాబాద్ 4) తిరుపతి

34. గాంధీజీ అహ్మదాబాద్‌లో ఏ సంవత్సరంలో నేత కార్మికుల సమ్మెకు నాయకత్వం వహించారు?
1) 1915 2) 1918
3) 1922 4) 1927

35. హైదరాబాద్‌లో ఆర్య సమాజం ఎప్పుడు ఏర్పడింది?
1) 1891 2) 1892
3) 1893 4) 1894

36. భారత రాజ్యాంగ సభలో ఎంత మంది మహిళలు ఉన్నారు?
1) 14 2) 15 3) 16 4) 13

37. ప్రస్తుతం లోక్‌సభలో సీట్ల సంఖ్య?
1) 525 2) 530 3) 585 4) 545

38. 'ఖుద్ కాస్త్' అంటే?
1) రైతుల భూములు
2) రాజుల భూములు
3) జమీందారుల భూములు
4) పేదల భూములు

39. 'వనికి హక్కు' ఎన్నో అధికరణంలో పొందుపర్చారు?
1) 40 2) 42 3) 41 4) 39

40. 86వ రాజ్యాంగ సవరణ జరిగిన సంవత్సరం?
1) 2000 2) 2002
3) 2005 4) 2012

41. దళితులు 'ఆది ఆంధ్రులు' అని చెప్పినవారు?
1) నారాయణ గురు 2) భాగ్యరెడ్డి వర్మ
3) అంబేద్కర్ 4) కందుకూరి

42. సహకార తోలుబొమ్మలు తయారీ కేంద్రం ఎక్కడ ఉంది?
1) బళ్లారి 2) కడప
3) కర్నూలు 4) అనంతపురం

43. 'అమృత బజార్'' పత్రిక సంపాదకుడు ఎవరు?
1) శిశిర్ కుమార్ ఘోష్
2) సురేంద్రనాథ్ బెనర్జీ
3) సుబ్రమణ్య అయ్యర్
4) బాలగంగాధర్ తిలక్

44. 'దూస్‌రా', 'రివర్స్ స్వింగ్'లు రెండింటినీ ఏ దేశం రూపొందించింది?
1) దక్షిణ ఆఫ్రికా 2) వెస్ట్ ఇండీస్
3) పాకిస్తాన్ 4) ఇండియా

45. 'సునామీ' ఏ దేశపు భాషా పదం?
1) భారత్ 2) శ్రీలంక
3) జపాన్ 4) రష్యా

46. బిందు అపర్ణ ముంబై నుంచి భువనేశ్వర్ వెళ్లింది. ఆమె ఏ దిక్కు వైపుకు వెళ్ళింది?
1) ఉత్తర 2) దక్షిణ
3) తూర్పు 4) పడమర

47. ఆకాశంలో చిన్న నీటి బిందువులు చుట్టూ ఉన్న సూక్ష్మమైన దుమ్ము లేదా పొగతో కలిసి నిదానంగా నీటి బిందువులు పరిమాణం పెరిగి ఏమి ఏర్పడతాయి?
1) వాయురాశులు 2) చక్రవాతాలు
3) ప్రవాహాలు 4) మేఘాలు

48. గ్రానైట్, కడప సున్నపు రాతి పొరలు ఏ రాయికి ఉదాహరణ?
1) గట్టి రాతిపొర 2) మృదువైన రాతిపొర
3) తేలికైన రాతిపొర 4) పైవన్నీ

49. ఎంతమంది దిద్దినా ఒకే ఫలితం రావటం?
1) విశ్వసనీయత 2) విషయనిష్టత
3) సప్రమాణత 4) ఉపయోగిత

50. కొత్త నియమం బోధించడానికి అనువైన విధానం?
1) నిగమనాత్మక దృక్పథం
2) విశ్లేషణాత్మక దృక్పథం
3) ఆగమనాత్మక దృక్పథం
4) సంశ్లేషణ దృక్పథం

51. ప్రాజెక్ట్ పద్ధతికి భూమికైన వాదం?
1) ఆదర్శవాదం
2) వ్యవహార సత్తావాదం
3) ప్రకృతివాదం 4) ఏదీకాదు

52. దేనిని పాఠశాలలో ప్రవేశపెట్టిన నిజజీవిత భాగంగా చెప్పవచ్చు?
1) కరికులం 2) సిలబస్
3) మూల్యాంకనం 4) ప్రాజెక్టు

53. పంటల విస్తరణను తెలిపే పటాలు?
1) డిస్ట్రిబ్యూషన్ మ్యాప్‌లు
2) వెజిటేషన్ మ్యాప్‌లు
3) బతిమెట్రిక్ మ్యాప్‌లు
4) క్లైమేటిక్ మ్యాప్‌లు

54. 'మనచిత్ర లేఖన శాస్త్రం' కింది వాటిలో దేనిలో భాగం?
1) చరిత్ర 2) సాంఖ్యకశాస్త్రం
3) భూగోళశాస్త్రం 4) ఆర్టోగ్రఫీ

55. కింది వాటిలో ద్విపార్శ్వ, త్రిపార్శ్వ ఉపకరణాలు?
1) తోలు బొమ్మలు, నమూనాలు
2) డయోరమ, నమూనాలు
3) కార్టూన్లు, మాదిరులు
4) ఫోటోగ్రాఫ్, పటాలు

56. పోస్టర్ అనేది?
1) ద్విపార్శ్వ బోధనోపకరణం
2) త్రిపార్శ్వ బోధనోపకరణం
3) ప్రదర్శన బల్ల 4) ఏదీకాదు

57. 'చారిత్రక కట్టడాలు' అనే పాఠం విన్న విద్యార్థి గోల్కొండ కోటను సందర్శించాడు. అయితే నెరవేరిన లక్ష్యం?
1) వైఖరి 2) ప్రశంస
3) నైపుణ్యం 4) అభిరుచి

58. 'ఈజిప్ట్ నాగరికత' పాఠం విన్న విద్యార్థి పిరమిడ్ నమూనాను తయారుచేశాడు. అయితే నెరవేరిన లక్ష్యం?
1) అభిరుచి 2) వైఖరి
3) ప్రశంస 4) నైపుణ్యం

59. 'రోడ్డు భద్రతా విద్య' పాఠాన్ని 6 నుంచి 10 తరగతుల వరకు ఏ పద్ధతిలో చేర్చారు?
1) కాలక్రమ రీతి
2) వర్తులాకార ఉపగమం
3) సహసంబంధ రీతి 4) అంశ రీతి

60. ఒక పరిసరానికి, శాస్త్రానికి, కళకు సంబంధించిన సమగ్ర విభాగాన్ని ఏమంటారు?
1) కరికులం 2) సిలబస్
3) యూనిట్ 4) ప్రాజెక్ట్

సమాధానాలు

1) 3 2) 2 3) 4 4) 4 5) 1
6) 2 7) 2 8) 1 9) 2 10) 2
11) 1 12) 4 13) 3 14) 3 15) 3
16) 1 17) 4 18) 1 19) 2 20) 4
21) 3 22) 1 23) 3 24) 2 25) 1
26) 4 27) 4 28) 4 29) 1 30) 3
31) 3 32) 4 33) 1 34) 2 35) 2
36) 2 37) 4 38) 3 39) 3 40) 2
41) 2 42) 4 43) 1 44) 3 45) 3
46) 3 47) 4 48) 1 49) 2 50) 3
51) 2 52) 4 53) 2 54) 3 55) 3
56) 1 57) 4 58) 4 59) 2 60) 3

సోషల్ మెథడాలజీ

1. నిర్మాణాత్మక మదింపులో ప్రాజెక్ట్ పనులకు కేటాయించే మార్కులు?
1) 5 2) 10 3) 15 4) 20

2. 68 మార్కులు వచ్చిన విద్యార్థిని ఏ గ్రేడ్‌తో సూచిస్తారు?
1) A+ 2) B+ 3) A 4) B

3. సాంఘిక శాస్త్రాన్ని ప్రవేశపెట్టాలని సిఫార్సు చేసిన కమిటీ?
1) సెకండరీ విద్యా కమిటీ
2) కొఠారి 3) ఈశ్వర్‌భాయ్ పటేల్
4) 1986 జాతీయ విద్యా విధానం

4. తక్కువ ఖర్చుతో బోధనోపకరణాలను తయారు చేయడం ఏ విలువ?
1) ప్రయోజన విలువ
2) వృత్తి విలువ 3) సృజనాత్మక విలువ
4) సౌందర్య విలువ

5. ఒక సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుడు 'ద్రవ్యం' అనే పాఠం బోధిస్తున్నాడు. పాఠం మధ్యలో 'కరెన్సీ మార్పు' అంశాన్ని జత చేసి బోధించాడు. అయితే ఉపాధ్యాయుడు సాధించిన విద్యా ప్రమాణం?
1) విషయావగాహన
2) విషయాన్ని చదివి అర్థం చేసుకొని వ్యాఖ్యానించడం
3) సమాచార నైపుణ్యం
4) సమకాలీన విషయాలపై ప్రతిస్పందించడం

6. విద్యార్థి అడవులు విస్తరించి ఉన్న ప్రాంతాన్ని విశ్లేషణ చేశాడు. దీనిలో దాగి ఉన్న లక్ష్యం?
1) జ్ఞానం 2) అవగాహన
3) వినియోగం 4) నైపుణ్యం

7. ప్రాజెక్ట్ పద్ధతి పితామహుడు ఎవరు?
1) జాన్ డ్యూయి 2) కిల్‌పాట్రిక్
3) స్టివెన్‌సన్ 4) బెలార్డ్

8. సహభాగస్వామ్య అభ్యాసనంలో ఒక గ్రూప్‌లో విద్యార్థుల సంఖ్య సాధారణంగా..
1) 2-3 మంది 2) 3-4 మంది
3) 4-5 మంది 4) 4-6 మంది

9. బడిబాట కార్యక్రమంలో భాగంగా ఉపాధ్యాయులు గ్రామంలోని విద్యార్థుల తల్లిదండ్రులను కలవడం అనేది?
1) సమాజాన్ని పాఠశాల వద్దకు తీసుకురావడం
2) పాఠశాలను సమాజం వద్దకు తీసుకురావడం
3) పాఠశాలను విద్యార్థుల వద్దకు తీసుకురావడం
4) పాఠశాలను సరళీకృతం చేయడం

10. అగ్నిమాపక కేంద్రం అనేది ఏ రకమైన వనరు?
1) సాంస్కృతిక వనరు
2) ఆర్థిక వనరు 3) ప్రభుత్వ వనరు
4) చారిత్రక వనరు

సమాధానాలు

1) 2 2) 2 3) 1 4) 3
5) 4 6) 3 7) 2 8) 4
9) 2 10) 3

-డి. అంజనేయులు,
సబ్జెక్ట్ నిపుణులు

ఏపీ టెట్ పేపర్ -2 మాదిరి ప్రశ్నలు

P-1

మ్యాథమెటిక్స్ & మెథడాలజీ

1. $\sqrt[4]{81} - 8\sqrt[3]{343} + 15\sqrt[5]{32} + \sqrt{225} = ?$
   1) 0 2) 8 3) −8 4) 16
2. సంకలన తత్సమాంశం లేని సంఖ్యా సమితి?
   1) R 2) W 3) Q 4) Q'
3. కింది వాటిలో సరైంది ఏది?
   1) $4\frac{1}{5}$ అంతం కాని ఆవర్తన దశాంశం
   2) రెండు కరణీయ సంఖ్యల లబ్ధం మరొక కరణీయ సంఖ్య
   3) $\log_{10} 0.01 + \log_{2018} 2018 + \log_{2018} 1 = 0$
   4) 2030 నుంచి 5 తీసివేస్తే అది సంపూర్ణ వర్గ సంఖ్య అవుతుంది
4. సాధారణ వడ్డీతో కొంత సొమ్ముపై 2 ఏళ్లలో అయిన మొత్తం రూ. 2240. 5 ఏళ్లలో అయిన మొత్తం రూ. 2600. అయితే అసలు?
   1) రూ. 1500 2) రూ. 2000
   3) రూ. 1800 4) రూ. 2200
5. గణేష్ ఒక వస్తువును దాని ప్రకటన వెలపై 25% డిస్కౌంట్‌కు కొని రూ. 660కు అమ్మగా అతనికి 10% లాభం వస్తే ప్రకటన వెల?
   1) రూ. 500 2) రూ.700
   3) రూ. 800 4) రూ. 200
6. సాగర్ ఒక పనిని 20 రోజుల్లో చేయగా, వినయ్ 25 రోజుల్లో చేస్తాడు. ఇద్దరు కలిసి 5 రోజులు చేసిన తర్వాత వినయ్ వదిలేశాడు. మిగిలిన పనిని సాగర్ ఎన్ని రోజుల్లో పూర్తి చేయగలడు?
   1) 10 2) 11 3) 12 4) 13
7. కింది వాటిలో సరైంది ఏది?
   1) $x^2 - 3x + 2$ బహుపది శూన్యాలు 2,1
   2) $x^3 - 23x^2 + 142x - 120$కు ఒక కారణాంకం $(x - 1)$
   3) $x^3+y^3+z^3 - 3xyz = \frac{1}{2}(x + y + z)[(x - y)^2 + (y - z)^2 + (z - x)^2]$
   4) పైవన్నీ
8. $4x - 6y = 15$, $2x - 3y = 5$ రేఖీయ సమీకరణాల జతకు ____
   1) ఏకైక సాధన ఉంటుంది
   2) సాధన ఉండదు
   3) అనంత సాధనలు ఉంటాయి
   4) ఏదీకాదు
9. 10, 7, 4, ..., − 62 అంక శ్రేఢిలో చివరి నుంచి 11 వ పదం?
   1) −32 2) −34
   3) −42 4) −56
10. కింది వాటిలో శూన్య సమితి?
    1) $\{x : x \in N, (x - 1)(x - 2) = 0\}$
    2) $\{x : x, 7$ గుణిజం$\}$
    3) $\{x : x \in N, x \le 1\}$
    4) $\{x : x$ అనేది 2చే నిశ్శేషంగా భాగించబడే బేసి ప్రధాన సంఖ్య$\}$
11. పటంలోని షేడ్ చేసిన ప్రాంతంను సూచించేది?



    1) $(A - B) \cup (B - A)$
    2) $(A \cup B) - (A \cap B)$
    3) 1, 2 4) ఏదీకాదు
12. ఇచ్చిన పటంలో LM||AB, $AL = x - 3$, $AC = 2x$, $BM = x - 2$ $BC = 2x + 3$ అయితే x =?



    1) 7 2) 8
    3) 9 4) 10
13. ఇచ్చిన పటం నుంచి x విలువ?



    1) 70° 2) 110°
    3) 84° 4) 46°
14. A(6, 5), B(−4, 3) బిందువులకు సమాన దూరంలో y- అక్షంపై ఉండే బిందువు?
    1) (0, 9) 2) (9, 0)
    3) (0, 5) 4) (5, 0)
15. బిందువులు (1, 2), (−1, K), (−3, −4) సరేఖీయాలైతే K విలువ?
    1) 1 2) 2 3) −1 4) −2
16. సమబాహు త్రిభుజం ఎత్తు చతురస్ర భుజానికి సమానమైతే వాటి వైశాల్యాల నిష్పత్తి?
    1) $\sqrt{3} : 4$ 2) $4 : \sqrt{3}$
    3) $\sqrt{3} : 1$ 4) $1 : \sqrt{3}$
17. ఒక వృత్తం చుట్టుకొలత, వ్యాసార్ధాల భేదం 37 సెం.మీ. అయితే దాని వైశాల్యం ఎంత?
    1) 144 చ.సెం.మీ 2) 154 చ.సెం.మీ
    3) 164 చ.సెం.మీ 4) 192 చ.సెం.మీ
18. ఒక స్తూపాకార ట్యాంక్ 6160 ఘ.మీ. సామర్థ్యం కలిగి ఉంది. దాని భూ వ్యాసార్ధం 14 మీ. అయితే ఆ ట్యాంకు లోతు? (మీటర్లలో)
    1) 8 2) 10 3) 12 4) 15
19. కింది వాటిలో సరైంది ఏది?
    1) ఆరోహణ, అవరోహణ సంచిత పౌనఃపున్య వక్ర రేఖల ఖండన బిందువు x - నిరూపకం మధ్యగతంను సూచిస్తుంది
    2) వృత్త రేఖాచిత్రంలో అన్ని త్రిజ్యాంతరాల కోణాల మొత్తం 180°
    3) బాహుళకం = 3 మధ్యగతం − 2 సగటు
    4) పైవన్నీ
20. ఒక పౌనఃపున్య విభాజన పట్టికలో N = 70, L = 40, F = 24, C = 10, f = 20 అయితే మధ్యగతం?
    1) 44.5 2) 45.5
    3) 46.5 4) 47.5
21. రెండు పాచికలను దొర్లించినప్పుడు రెండు పాచికలపై కనిపించే సంఖ్యల మొత్తం 8 అయ్యే ఘటన సంభావ్యత?
    1) $\frac{5}{36}$ 2) $\frac{1}{6}$ 3) $\frac{7}{36}$ 4) $\frac{1}{4}$
22. కింది వాటిలో సరైంది ఏది?
    1) $\sin\theta = \frac{3}{5}$ అయితే $\sec\theta = \frac{5}{4}$
    2) $\tan 48° \cdot \tan 16° \cdot \tan 42° \cdot \tan 74° = 1$
    3) $(\sin\theta + \cos\theta)^2 + (\sin\theta - \cos\theta)^2 = 2$
    4) పైవన్నీ
23. ఒక పర్వత శిఖరం నుంచి 200 మీ. దూరంలో ఉన్న ఒక బిందువు నుంచి 60° కోణంలో శిఖరాన్ని చూస్తే పర్వత శిఖరం ఎత్తు?
    1) 100 మీ. 2) $100\sqrt{3}$ మీ.
    3) $200\sqrt{3}$ మీ. 4) పైవన్నీ
24. $\sec\theta(1 - \sin\theta)(\sec\theta + \tan\theta) =$ ____
    1) 0 2) −1 3) 1 4) ఏదీకాదు
25. 'ఆత్మ యొక్క ఉత్తమోత్తమమైన అభ్యాసం, ప్రపంచ వృత్తులన్నింటిలోను ఇది చక్కనిది' అని గణితాన్ని నిర్వచించినవారు?
    1) పాస్కల్ 2) జార్జి బెర్నార్డ్‌షా
    3) కార్ల్ పియర్‌సన్ 4) బెంజిమెన్ ఫ్రాంక్లిన్
26. కింది వాటిలో మొదటి భాస్కరాచార్యుని గ్రంథం కానిది?
    1) మహా భాస్కరీయ 2) లఘు భాస్కరీయ
    3) సిద్ధాంత శిరోమణి
    4) ఆర్యభట్టీయ భాష్యం
27. సంశ్లేషణ, విశ్లేషణ అనే లక్ష్యాలు ఏ రంగానికి చెందినవి?
    1) జ్ఞానాత్మక రంగం
    2) మనోవికాస రంగం
    3) మానసిక చలనాత్మక రంగం
    4) భావావేశ రంగం
28. కన్నులను, చెవులను అనుసంధానం చేస్తూ విద్యార్థుల ఏకాగ్రతను పెంపొందించేది?
    1) మౌఖిక పని 2) రాతపని
    3) ఆవర్తనం 4) ప్రాజెక్టు
29. కింది వాటిలో దీర్ఘకాలిక ప్రణాళిక
    1) వార్షిక పథకం 2) యూనిట్ పథకం
    3) సబ్ యూనిట్ పథకం
    4) పాఠ్య పథకం
30. పెద్ద గుణకారాలు సులభంగా వేటిని ఉపయోగించి చేయవచ్చు?
    1) నేపియర్ పట్టీలు 2) ఘనాకారపు కడ్డీలు
    3) క్యుసినేయర్ పట్టీలు
    4) డామినోలు

సమాధానాలు

1) 3	2) 4	3) 4	4) 2
5) 3	6) 2	7) 4	8) 2
9) 1	10) 4	11) 3	12) 3
13) 2	14) 1	15) 3	16) 4
17) 2	18) 2	19) 4	20) 2
21) 1	22) 4	23) 3	24) 3
25) 2	26) 3	27) 1	28) 1
29) 1	30) 1		

– యార్లగడ్డ వనంరాజు,
సబ్జెక్టు నిపుణులు

సైన్స్

1. కింది వాటిలో సరికాని జత ఏది?
   1) డెసిబుల్ - ధ్వనికి ప్రమాణం
   2) హార్స్ పవర్ - సామర్థ్యానికి ప్రమాణం
   3) నాటికల్ మైల్ - దూరానికి ప్రమాణం
   4) సెల్సియస్ - ఉష్ణానికి ప్రమాణం
2. ఒక వర్షపు చినుకు గాలిలో పడుతున్నపుడు
   1) దాని వేగం పెరుగుతూ ఉంటుంది
   2) దాని వేగం తగ్గుతూ ఉంటుంది
   3) కొంతసేపటి వరకు దాని వేగం పెరిగి తర్వాత స్థిరపడుతుంది
   4) కొంత స్థిరమైన వేగంతో పడుతూ తర్వాత దాని వేగం పెరుగుతుంది
3. చక్రంలో 'బాల్ బేరింగ్' పని ఏమిటి?
   1) ఘర్షణను పెంచడం
   2) గతిజ ఘర్షణను దొర్లుడు ఘర్షణగా మార్చడం
   3) స్థితిజ ఘర్షణను గతిజ ఘర్షణగా మార్చడం
   4) సులభంగా తిరగడానికి
4. భూమి నుంచి లోలకం ఉన్న ఒక గడియారాన్ని చంద్రుని మీదకు తీసుకుని వెళ్తే దాని డోలనాలు?
   1) నెమ్మదిస్తాయి
   2) వేగంగా కదులుతుంది
   3) భూమిపై ఉన్నట్లే ఉంటుంది
   4) పనిచేయదు
5. విద్యుత్ బల్బు నందు గాజు బుడ్డీని మూసివేయడానికి కారణం?
   1) ఫిలమెంట్‌ను ఆక్సీకరణ నుంచి రక్షించడం
   2) ఉష్ణోగ్రతను క్రమపరచడం
   3) ఆర్ద్రత ప్రభావం నుంచి రక్షణ
   4) పైవన్నీ
6. కింది వాటిలో అతి తక్కువ ఉష్ణోగ్రత చూపేది?
   1) సెల్సియస్ స్కేలుపై 1°
   2) కెల్విన్ స్కేలుపై 1°
   3) ఫారన్‌హీట్ స్కేలుపై 1°
   4) రాయుమర్ స్కేలుపై 1°
7. పదార్థం స్థితిని తెలిపే నూతన ఆవిష్కరణ?
   1) ఘన రూపం
   2) బోస్, ఐన్‌స్టీన్ సంగ్రహణ
   3) ప్లాస్మా 4) ద్రవ రూపం
8. పరమాణు సిద్ధాంతాన్ని ప్రతిపాదించిన శాస్త్రవేత్త?
   1) అవగాడ్రో 2) డాల్టన్
   3) న్యూటన్ 4) పాస్కల్
9. కింది వాటిలో సంయోజనీయ సమ్మేళనం ఏది?
   1) కాల్షియం క్లోరైడ్
   2) మెగ్నీషియం ఫ్లోరైడ్
   3) సోడియం క్లోరైడ్
   4) కార్బన్ టెట్రా క్లోరైడ్
10. కొన్ని శీతల పానీయాల సీసాల లేబుల్‌ల పై అసిడిటీ నియంత్రకాలు ఉన్నట్లు చూపుతాయి. ఇవి కింది ఏ పదార్థం ద్వారా అసిడిటీని నియంత్రిస్తాయి.
    1) కార్బన్ డై ఆక్సైడ్
    2) బైకార్బనేట్ లవణాలు
    3) 1, 2
    4) కార్బన్ డై ఆక్సైడ్, నున్నం
11. 'ఫిలాసఫర్ ఊల్' అని దేన్ని అంటారు?
    1) జింక్ క్లోరైడ్ 2) జింక్ ఆక్సైడ్
    3) జింక్ నైట్రేట్ 4) జింక్ బ్రోమైడ్
12. జతపరచండి.

జాబితా - I	జాబితా - II
ఎ) వజ్రం	1) కాల్షియం
బి) చలువరాయి	2) సిలికాన్
సి) ఇసుక	3) అల్యూమినియం
డి) కెంపు	4) కార్బన్

    1) ఎ- 1, బి- 2, సి- 3, డి- 4
    2) ఎ- 2, బి- 3, సి- 1, డి- 4
    3) ఎ- 4, బి- 1, సి- 2, డి- 3
    4) ఎ- 4, బి- 3, సి- 2, డి- 1
13. చాక్లెట్‌లు ఆరోగ్యానికి హానికరం ఎందుకంటే వీటిలో
    1) జింక్ ఫాస్ఫైడ్ ఉంటుంది
    2) నికెల్ ఉంటుంది
    3) ఫ్లోరైడ్ ఉంటుంది
    4) బ్రోమిన్ ఉంటుంది
14. కొత్తిమీరలో ఉపయోగపడే భాగాలు?
    1) వేర్లు, పత్రాలు
    2) పత్రాలు, పుష్పాలు
    3) పత్రాలు, ఎండు పండ్లు
    4) పుష్పాలు, పండ్లు
15. టైఫాయిడ్‌కు వ్యతిరేకంగా పనిచేసే యాంటి బయాటిక్?
    1) పెన్సిలిన్ 2) జవహరీన్
    3) సెఫలోస్పోరిన్ 4) క్లావిసిన్
16. కింది వృక్షకణాల్లో కేంద్రకం లేనిది?
    1) విభాజ్యకణవళి
    2) మూలకేశాలు
    3) సహకణాలు
    4) పోషకకణజాలం
17. కింది వాక్యాలను పరిశీలించండి.
    ఎ) ఇతర క్షీరదాల్లో వలె మానవునిలో స్త్రీ, పురుష లింగత్వం వేరుగా ఉంటాయి
    బి) క్షీరదాల్లో బీజకోశాలు జతగా ఉండి అవి అండం, శుక్రకణాలను ఏర్పరుస్తాయి
    సి) మగవారిలో శుక్రకణాలు ఎప్పుడైనా విడుదలవుతాయి. కానీ స్త్రీలలో నెలకోసారి మాత్రమే అండం విడుదలవుతుంది.
    డి) మానవుడు ఏకలింగ జీవి.
    మానవుని ప్రత్యుత్పత్తికి సంబంధించి పై వాటిలో సరైంది?
    1) ఎ, బి, సి, డి
    2) ఎ, బి, సి
    3) ఎ, బి, డి 4) బి, సి, డి
18. మెదడులో మజ్జాముఖం కండర చలనం, ప్రతీకార చర్యా చాపానికి కేంద్రం. దీనికి ప్రమాదం జరిగితే
    1) జారినట్లుగా, నియంత్రించినట్లుగా నడవడం
    2) కదలికలు వణుకుతున్నట్లుగా, మాటలో తడబాటు
    3) అసమతుల్య చలనాలు
    4) ఎలాంటి ప్రమాదం జరగదు
19. డయాబిటిస్ ఇన్‌సిపిడస్ లక్షణాలు
    1) తక్కువ మూత్రప్రావం, తక్కువ దాహం
    2) అధిక మూత్రప్రావం, తక్కువ దాహం
    3) అధిక మూత్రప్రావం, అధిక దాహం
    4) తక్కువ మూత్రప్రావం, ఎక్కువ దాహం
20. దంపతులు ఒక మగ పిల్లవాడిని దత్తత తీసుకున్నారు. కొన్ని సంవత్సరాలు తర్వాత వారికి మగ కవల పిల్లలు జన్మించారు. ఆ దంపతుల రక్త వర్గాలు AB^+, O^-. ముగ్గురు కుమారుల రక్తవర్గాలు A^+, B^+, O^+ అయితే దత్తత తీసుకున్న కుమారుడి రక్త వర్గం?
    1) O^+ 2) A^+
    3) B^+
    4) చెప్పడానికి ఈ సమాచారం సరిపోదు
21. నిఫా వైరస్ పారా మిక్సోవైరిడే కుటుంబానికి చెందింది. దీనికి 'నిఫా' అనే పేరు రావడానికి కారణం?
    1) మలయాళంలో 'నిఫా అంటే 'ప్రమాదం'అనే అర్థం
    2) మలేషియాలో సుంగాయ్ నిఫా అనే గ్రామంలో మొదట బయల్పడినది
    3) సింగపూర్‌లో మొదట సోకిన పంది పేరు నిఫా
    4) హెండో వైరస్ గబ్బిలాల ద్వారా వ్యాపించడం
22. నీటి ఎద్దడి ఉన్న ప్రాంతాల్లో ఆకుల సైజు తగ్గిపోతుంది కారణం?
    1) జీవక్రియలను తగ్గించడం
    2) బాష్పోత్సేకాన్ని తగ్గించడం
    3) సహజ పెరుగుదలను ప్రోత్సహించడం
    4) జంతువుల నుంచి రక్షించడం
23. కింది వాటిలో మన దేశంలో మిశ్రమ పంటగా సాగుచేయనిది ఏది?
    1) గోధుమ - ఆవాలు
    2) గోధుమ - శనగలు
    3) వరి - వేరుశనగ
    4) వేరుశనగ - సూర్యకాంతి మొక్క
24. పరిణామ క్రమంలో పాములు చరమాంగాలను పోగొట్టుకోవడాన్ని తెలిపే అంశం?
    1) బొరియల్లో నివశించడానికి అనుకూలం
    2) ప్రకృతి వరణం
    3) తన పూర్వీకుల కంటే భిన్నంగా ఉండడానికి
    4) ఏదీకాదు

సమాధానాలు

1) 4	2) 3	3) 2	4) 1
5) 4	6) 3	7) 2	8) 2
9) 4	10) 1	11) 2	12) 3
13) 2	14) 1	15) 3	16) 1
17) 1	18) 2	19) 3	20) 1
21) 2	22) 2	23) 2	24) 1

ఏపీ టెట్ పేపర్-III మాదిరి ప్రశ్నలు



డాక్టర్ పి.వి.సుబ్బారావు

సబ్జెక్టు నిపుణులు

తెలుగు

1. 'రుషి వంటి నన్నయ్య, రెండో వాల్మీకి' అని ప్రశంసించిన వారు?
1) శ్రీనాథుడు 2) వేటూరి ప్రభాకర శాస్త్రి
3) విశ్వనాథ సత్యనారాయణ
4) జి.వి. సుబ్రహ్మణ్యం

2. 'శబ్ద శాసనుడు' అనేది ఎవరి బిరుదు?
1) తిక్కన 2) నన్నయ
3) నాచన సోమన 4) పోతన

3. 'నీయట్టి సత్పుత్రుండని దానినై యుండు దాననే!' అని పలికిన భారతంలోని పాత్ర ఏది?
1) ద్రౌపది 2) కద్రువ
3) వినత 4) శకుంతల

4. తిక్కనను 'ఉభయకవి మిత్రుడు' అని ప్రశంసించిన కవి ఎవరు?
1) శ్రీనాథుడు 2) కేతన
3) మారన 4) ఎర్రన

5. ఆంధ్ర మహాభారతంలో 'భగవద్గీత సారాంశం' ఏ పర్వంలో ఉంది?
1) ఆది పర్వం 2) ఉద్యోగ పర్వం
3) భీష్మ పర్వం 4) అనుశాసన పర్వం

6. ఎర్రన సూక్తి వైవిత్రిని ప్రశంసించిన కవి?
1) శ్రీనాథుడు 2) పోతన
3) మారన 4) మంచన

7. పోతనను 'తెలుగుల పుణ్యపేటి' అని వర్ణించిన కవి?
1) కరుణశ్రీ
2) విశ్వనాథ సత్యనారాయణ
3) పింగళి లక్ష్మీకాంతం
4) వానమామలై వరదాచార్యులు

8. 'నన్నయ కుంతి కంటే, ఎర్రన కుంతి గదు సరి' అని వ్యాఖ్యానించిన విమర్శకుడు?
1) జి.వి. సుబ్రహ్మణ్యం
2) జి. నాగయ్య 3) పింగళి లక్ష్మీకాంతం
4) దివాకర్ల వెంకటావధాని

9. 'బాల్య క్రీడలు' పాఠ్యభాగాన్ని భాగవతం లోని ఏ స్కంధం నుంచి గ్రహించారు?
1) సప్తమ స్కంధం 2) అష్టమ స్కంధం
3) దశమ స్కంధం 4) తృతీయ స్కంధం

10. 'గౌరన హరిశ్చంద్రోపాఖ్యానం' ఏ ప్రక్రియకు చెందింది?
1) పద్య కావ్యం 2) చంపూ కావ్యం
3) ద్విపద కావ్యం
4) మంజరీ ద్విపద కావ్యం

11. కింది వాటిలో గౌరన బిరుదు ఏది?
1) కవిబ్రహ్మ
2) నవీన గుణనాథుడు
3) ప్రబంధ పరమేశ్వరుడు
4) సరస సాహిత్య విచక్షణుడు

12. ప్రబంధ లక్షణాలున్న తొలి కావ్యం ఏది?
1) నిర్వచనోత్తర రామాయణం
2) హరివంశం 3) నృసింహ పురాణం
4) ఉత్తర హరివంశం

13. 'భాషలిట్టే వేరు పరతత్వ మొక్కటే' అని పలికిన శతకకర్త ఎవరు?
1) బద్దెన 2) వేమన
3) ధూర్జటి 4) పాల్కురికి సోమన

14. తెలుగులో తొలి 'దృష్టాంత అలంకార శతకం' ఏది?
1) సుమతీ శతకం 2) వేమన శతకం
3) భాస్కర శతకం 4) దాశరథి శతకం

15. 'కరువైనను బంధు జనుల/ కడకేగకుమీ / పరులకు మర్మము సెప్పకు' అని ప్రబోధించిన శతక కర్త?
1) బద్దెన 2) వేమన
3) కంచర్ల గోపన్న 4) ఏనుగు లక్ష్మణ కవి

16. వివిధ శతకాలు, వాటి కర్తలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత ఏది?
1) నారాయణ శతకం - పోతన
2) దాశరథి శతకం - కంచెర్ల గోపన్న
3) కుమార శతకం - ఉప్పల సత్యనారాయణ
4) సర్వేశ్వర శతకం - యథావాక్కుల అన్నమయ్య

17. శ్రీశ్రీ 'ప్రతిజ్ఞ' ఖండికను ఏ కవితా ఉద్యమానికి మేనిఫెస్టోగా విమర్శకులు పేర్కొన్నారు?
1) భావ కవితా ఉద్యమం
2) అభ్యుదయ కవితా ఉద్యమం
3) దిగంబర కవితా ఉద్యమం
4) విప్లవ కవితా ఉద్యమం

18. తొలి తెలుగు వీథిక 'ఆంధ్ర దీపిక' రచయిత ఎవరు?
1) సి.ఆర్. రెడ్డి 2) మామిడి వెంకయ్య
3) రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ
4) వేటూరి ప్రభాకర శాస్త్రి

19. 'మా ప్రయత్నం' పాఠ్యభాగం వీథిక రచయిత ఎవరు?
1) ఓల్గా 2) వసంతకన్నాభిరన్
3) కల్పనా కన్నాభిరన్
4) పై వారందరూ

20. 'అజంతా చిత్రాలు-యాత్ర చరిత్ర' పాఠ్య భాగ రచయిత ఎవరు?
1) కొడవటిగంటి కుటుంబ రావు
2) నార్ల వెంకటేశ్వర రావు
3) పిలకా గణపతి శాస్త్రి
4) జిడ్డు కృష్ణమూర్తి

21. పుట్టపర్తి వారి సంగీత సాహిత్య నృత్య ప్రాధాన్యతలతో 'త్రివేణీ సంగమం'గా విలసిల్లిన కావ్యం?
1) మేఘదూతం 2) షాజీ
3) శివతాండవం 4) పెనుగొండ లక్ష్మి

22. 'ప్రేరణ' పాఠ్యభాగం ఎవరి ఆత్మకథ?
1) పి.వి. నరసింహ రావు
2) అబ్బుల్ కలాం 3) శ్రీశ్రీ
4) కందుకూరి వీరేశలింగం

23. 'అభ్యుదయం' పదాన్ని విడదీస్తే?
1) అభ్య + ఉదయం
2) అభ్యు + ఉదయం
3) అభి + ఉదయం 4) అభ + ఉదయం

24. 'శారదా లేఖలు' రచయిత ఎవరు?
1) చలం 2) త్రిపురనేని గోపీచంద్
3) బోయి భీమన్న
4) కనుపర్తి వరలక్ష్మమ్మ

25. 'సుగ్రీవ విజయం' అనే యక్షగాన రచయిత ఎవరు?
1) కందుకూరి రుద్రకవి
2) అద్దంకి గంగాధర కవి
3) రఘునాథ నాయకుడు
4) విజయ రాఘవ నాయకుడు

26. సావిత్రీ బాయి ఆత్మకథను తెలుగులోకి అనువదించిన వారు?
1) రంగనాయకమ్మ 2) ఓల్గా
3) చాగంటి తులసి 4) జయప్రద

27. 'మానవ మేధాశక్తికి మహత్తర గోపురం పాణిని వ్యాకరణం' అని ప్రశంసించిన వారెవరు?
1) సి.పి. బ్రౌన్ 2) రైబర్న్
3) బ్లూమ్‌ఫీల్డ్ 4) కాల్డ్వెల్

28. 'తెలుగు కన్నడ భాషలు ఒకే తల్లికి పుట్టిన కవల పిల్లలు' అని వర్ణించిన పండితుడు?
1) సి.ఆర్. రెడ్డి
2) రాళ్లపల్లి అనంతకృష్ణ శర్మ
3) నిడుదవోలు వెంకట రావు
4) ఆర్.వి.యస్. సుందరం

29. 'నన్నయ్యను నరేంద్రుని బొందలోనే నిద్ర పోనీయ్' అని వ్యాఖ్యానించిన దిగంబర కవి?
1) జ్వాలాముఖి 2) నిఖిలేశ్వర్
3) మహాస్వప్న 4) నగ్నముని

30. 'పంటిల్లు' స్త్రీ వాద కవితా రచయిత్రి?
1) సావిత్రి 2) పాటిబండ్ల రజని
3) విమల 4) జయప్రద

31. 'కొత్త గబ్బిలం' దళిత కావ్య రచయిత?
1) కత్తి పద్మారావు 2) ఎండ్లూరి సుధాకర్
3) శిఖామణి 4) సతీష్ చందర్

32. 'నయన కాంతివే కాకులను దహించునది' అనే వ్యుత్పత్తి ఉన్న పదం ఏది?
1) భల్లూకం 2) వ్యాఘ్రం
3) ఉలూకం 4) నక్క

33. 'రవి ఊరికి వెళ్లి మామిడి పళ్లు తెచ్చాడు' ఈ వాక్యంలో ఉన్న క్రియలు?
1) ఛేదర్థక భూతకాలిక క్రియలు
2) క్త్వార్థక భూతకాలిక క్రియలు
3) శత్రర్థక భవిష్యత్ కాలిక క్రియలు
4) ఛేదర్థక వర్తమాన కాలిక క్రియలు

34. నిట్టూర్పు పదంలో ఉన్న సంధి?
1) ఆమ్రేడిత సంధి
2) ద్విరుక్త టకార సంధి
3) టుగాగమ సంధి 4) రుగాగమ సంధి

35. కింది వాటిలో అవ్యయీభావ సమాసానికి ఉదాహరణలు ఏవి?
1) ఛాయావృక్షం, పూబోడి
2) భూతబలి, సర్వభీతుడు
3) యథాశక్తి, ప్రతిదినం
4) కపోత వృద్ధం, పీతాంబరం

36. 'ధనుస్సు' అనే పదానికి పర్యాయ పదాలు?
1) విరిని, కోదండం, శరాసనం
2) విల్లు, స్వాపతేయం, ద్యుమ్నం
3) చాపం, వల్లరి, దండడి
4) చాపం, కార్ముకం, సింగిణి

37. కింది వాటిలో అర్థనంకోచం జరిగిన పదాలు ఏవి?
1) చందమామ, వస్తాదు
2) ఆరాద్యుడు, సీసా, పత్రం
3) సీసా, నూనె, ముష్టి కోక
4) ఛాందసుడు, కైంకర్యం, పత్రం

38. 'అణ్యాయుధం' పదంలో ఉన్న సంధి?
1) గుణ సంధి 2) సవర్ణదీర్ఘ సంధి
3) యణాదేశ సంధి 4) జశ్త్వసంధి

39. 'మ-న-జ-న-త-త-గ' అనే గణాలున్న పద్యం?
1) మత్తేభం 2) ఉత్పలమాల
3) శార్దూలం 4) చంపకమాల

40. 'ఉల్లి చేసే మేలు తల్లి కూడా చేయదు' అనేది?
1) జాతీయం 2) నానుడి
3) సామెత 4) పొడుపు కథ

పఠనావగాహన(ప్ర.సం. 41 - 44): కింది అపరిచిత గద్యాన్ని చదివి ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి.

వ్యక్తి, వ్యక్తిత్వం, వ్యక్తిత్వ వికాసం- ఈ మూడు ఒక త్రయం. పుట్టిన ప్రతి మనిషికి ఒక వ్యక్తిత్వం ఉంటుంది. దాన్ని నిరంతరం కాపాడుకుంటూ, అభివృద్ధి పరచుకుంటూ ఉండాలి. అప్పుడే వ్యక్తులు గొప్ప వ్యక్తులవుతారు.

వ్యక్తిత్వ వికాసానికి మన కులంగానీ, మన మతంగానీ మన పదవిగానీ కొలమానాలు కావు. కోట్ల ఆస్తులు కూడబెట్టుకొని ఎవరికీ చిన్న సహాయం చెయ్యని వాళ్లకంటే, అడుక్కొచ్చిన అన్నాన్ని ఇతరులకు పంచి, తినే భిక్షగాడు గొప్ప వ్యక్తి. పెద్ద పదవిలో ఉంటూ ఎవరికీ ఏమీ చెయ్యని అధికారి కంటే, చిన్న పదవిలో ఉంటూ తనకు చేతనైన రీతిలో సామాన్యులకు సహాయం చేసే వ్యక్తి నిస్సందేహంగా గొప్ప వాడు. కాబట్టి వ్యక్తిత్వం కుల, మత, ధనాది అంశాలకు అతీతమైంది. ఉన్నతమైంది. కుల మతాలు వ్యక్తికి గుర్తులు తప్ప వ్యక్తిత్వానికి గుర్తులు కావు. వ్యక్తి సమాజంలో వ్యక్తులతో కలిసిమెలిసి జీవించడమే వ్యక్తిత్వ వికాసం.

41. వ్యక్తిత్వం అనేది?
1) ప్రతి మనిషికీ పుట్టుకతో వస్తుంది
2) ప్రతి మనిషికీ పరిసరాలను బట్టి వస్తుంది
3) ప్రతి మనిషికీ ఇతరుల నుంచి వస్తుంది
4) ప్రతి మనిషి నేర్చుకుంటే వస్తుంది

42. మనుషులు మనీషులుగా మారాలంటే?
1) వ్యక్తిత్వాన్ని కుదించుకోవాలి
2) వ్యక్తిత్వాన్ని నిరంతరం అభివృద్ధి పరచుకోవాలి
3) వ్యక్తిత్వాన్ని స్వార్థానికి వదులుకోవాలి
4) వ్యక్తిత్వాన్ని చులకన చేసుకోవాలి

43. వ్యక్తిత్వ వికాసానికి కొలమానాలు ఏవి?
1) కులమతాలు 2) పదవిలో ఉండటం
3) కోట్లు సంపాదించడం
4) కుల, మత, పదవులకు అతీతంగా ఉండటం

44. వ్యక్తిత్వ వికాసానికి తొలిమెట్టు ఏది?
1) వ్యక్తి అహంకారంతో ప్రకటించడం
2) వ్యక్తి ఒంటరిగా జీవించడం
3) సమాజంలో వ్యక్తి కలసి మెలసి జీవించడం
4) వ్యక్తి అజ్ఞాతంగా జీవించడం

పఠనావగాహన (ప్ర.సం.45-48): కింది అపరిచిత పద్యాన్ని చదివి, ఇచ్చిన ప్రశ్నలకు సమాధానాలు గుర్తించండి.

నెట్టన యిట్టి యల్కమది నిల్పితి రక్కెస తాల్మిజిచ్చొడిఁ
గట్టినయట్ల పెద్దయును కాలము దీనికి నాఱుటెన్నడుం
బుట్టదు దుష్ట నిగ్రహము పూని జగంబుల గాచు నట్టి తో
బుట్టువు తీవ్ర తేజమునఁ బొల్చిన భర్తలు గల నమ్యతా!

45. పద్య తాత్పర్యాన్ని బట్టి ఈ మాటలు పల్కిన పాత్ర ఏది?
1) సుభద్ర 2) ద్రౌపది
3) రుక్మిణి 4) సత్యభామ

46. ఈ పద్యంలో 'జగంబులఁ గాచు తోబుట్టువు' ఎవరు?
1) అర్జునుడు 2) ధర్మరాజు
3) భీముడు 4) శ్రీకృష్ణుడు

47. ఈ పద్యంలో ఛందస్సు ఏది?
1) శార్దూలం 2) మత్తేభం
3) ఉత్పలమాల 4) చంపకమాల

48. ఈ పద్యంలో అలంకారం ఏది?
1) ఉత్ప్రేక్ష 2) ఉపమ
3) దృష్టాంతం 4) రూపకం

తెలుగు - మెథడాలజీ

49. వాచిక చర్యకు ముఖ్య ఆధారం ఏది?
1) అభిప్రాయావళి 2) పరిపృచ్ఛ
3) ప్రశ్నావళి 4) వైఖరీనిష్ఠ

50. 'భాషకు మూలం కొన్ని ధాతువులే' అని ప్రతిపాదించినవారు?
1) గార్గి 2) కాత్యాయనుడు
3) ఎవెన్ గార్డినర్ 4) యాస్కాచార్యుడు

51. 'పర భాషా మాధ్యమంలో విద్యాబోధన సోపానాలు లేని సౌధం లాంటిది' అని వ్యాఖ్యానించిన వారెవరు?
1) మహాత్మా గాంధీ
2) రవీంద్రనాథ్ ఠాగూర్
3) సర్వేపల్లి రాధాకృష్ణన్
4) జవహర్‌లాల్ నెహ్రూ

52. మాక్స్‌ముల్లర్ ప్రతిపాదించిన భాషోత్పత్తి వాదం ఏది?
1) బౌబౌ వాదం 2) పూహూ వాదం
3) డింగ్ డాంగ్ వాదం
4) యెహీహో వాదం

53. భాషా నైపుణ్యాల్లో కఠినతరమైంది ఏది?
1) శ్రవణం 2) భాషణం
3) పఠనం 4) లేఖనం

54. 'పఠనం కంటే లేఖనం సులువైన నైపుణ్యం' చెప్పిన విద్యావేత్త?
1) మాంటిస్సోరి 2) రైబర్న్
3) బ్రూనర్ 4) ప్రోబెల్

55. ఉపాధ్యాయుడు తన కళాకేంద్రమైన పాఠశాలలో తన లక్ష్యాలకు అనుగుణంగా తీర్చిదిద్దుకోవటానికి విద్యార్థిని సామగ్రిగా వినియోగించుకునేందుకు ఉపయోగపడే సాధనమే విద్యా ప్రణాళిక' అని వ్యాఖ్యానించిన విద్యావేత్త?
1) అల్‌బర్ట్ 2) వించ్
3) కన్నింగ్ హోం 4) పాల్ హర్స్ట్

56. విద్యా ప్రణాళిక నిర్మాణంలో పాటించాల్సిన ప్రమాణాలు?
1) విద్యార్థిని ఉత్తమ పౌరుడిగా తీర్చిదిద్దడం, జీవనోపాధి కల్పించడం
2) సామాజిక చైతన్యాన్ని కలిగించడం
3) విద్యార్థి కేంద్రంగా విద్యాప్రగతికి బాటలు వేయడం
4) పైవన్నీ

57. ప్రధాన వాచక ఉద్దేశాలు ఏవి?
1) విద్యార్థుల్లో భాషా సామర్థ్యాల పెంపొందించడం
2) విద్యార్థుల్లో క్షుణ్ణ పఠనాభివృద్ధితో శబ్దార్థ జ్ఞానాన్ని పెంపొందించడం
3) విద్యార్థుల్లో భాషా సాహిత్య జ్ఞానాలను పెంపొందించడం
4) పైవన్నీ

58. పద్య బోధనలో ఉపాధ్యాయుడు పాటించాల్సిన ఉత్తమ పద్ధతి?
1) ఖండ పద్ధతి 2) పూర్ణ పద్ధతి
3) తాత్పర్య పద్ధతి
4) ప్రతిపదార్థ తాత్పర్య పద్ధతి

59. గద్య బోధనలో ఉపాధ్యాయుడు పాటించాల్సిన ఉత్తమ పద్ధతి?
1) కథాకథన పద్ధతి 2) ప్రవచన పద్ధతి
3) ప్రశ్నోత్తర పద్ధతి 4) చర్చా పద్ధతి

60. బోధనా లక్ష్యాలు ఆధారంగా నిర్వహించే మూల్యాంకనాన్ని ఏమంటారు?
1) సామర్థ్యాధారిత మూల్యాంకనం
2) లక్ష్యాధారిత మూల్యాంకనం
3) లోప నిర్ధారణ మూల్యాంకనం
4) నిర్మాణాత్మక మూల్యాంకనం

సమాధానాలు

1) 3	2) 2	3) 3	4) 2	5) 3
6) 1	7) 2	8) 2	9) 3	10) 3
11) 4	12) 3	13) 2	14) 3	15) 1
16) 3	17) 2	18) 2	19) 4	20) 2
21) 3	22) 2	23) 3	24) 4	25) 1
26) 2	27) 3	28) 3	29) 2	30) 3
31) 2	32) 3	33) 2	34) 2	35) 3
36) 4	37) 2	38) 3	39) 3	40) 3
41) 1	42) 2	43) 4	44) 3	45) 2
46) 4	47) 3	48) 2	49) 3	50) 4
51) 2	52) 3	53) 4	54) 1	55) 3
56) 4	57) 4	58) 2	59) 3	60) 2

ఏపీ టెట్ కమ్ టీఆర్‌టీ మోడల్ పేపర్

సమయం: 2గం. 30ని. | మొత్తం ప్రశ్నలు: 160 | మార్కులు: 80

పార్ట్ - IV
కంటెంట్, మెథడాలజీ

41. 'మిన్ను వ్రాలినా' అని వశిష్ఠుడు హరిశ్చంద్రుని పరంగా ఉపయోగించాడు కదా: ఈ జాతీయాన్ని ఏ సందర్భంలో ఉపయోగిస్తారు?
1) ఎట్టి పరిస్థితుల్లోనూ జరగదు
2) ఎప్పుడో ఒకప్పుడు జరగవచ్చు
3) నిత్యం జరుగుతుంది 4) జరిగినా జరగవచ్చు

42. కింది కవులు, వారి బిరుదులను జతపరచండి.
i) బలిజేపల్లి లక్ష్మీకాంతం a) ఆంధ్రవాల్మీకి
ii) కిరీటి వేంకటాచార్యుడు b) రసద్రష్ట
iii) వావికొలను సుబ్బారావు c) పుంభావ సరస్వతి
iv) అడవి బాపిరాజు d) శ్లేషయమక చక్రవర్తి
1) i-b, ii-d, iii-a, iv-c 2) i-c, ii-b, iii-a, iv-d
3) i-d, ii-c, iii-a, iv-b 4) i-c, ii-d, iii-a, iv-b

43. ఆ మంత్రణమునందు వచ్చే ప్రత్యయమేది?
ఎ) ఇ 2) టి 3) తి 4) ఓ

44. 'హరిశ్చంద్ర' ఈ పదంలో ఏ సంధి ఏర్పడింది?
1) జశ్త్వ సంధి 2) శ్చుత్వ సంధి
3) విసర్గ సంధి 4) అనునాసిక సంధి

45. అజాదిత్వమునకు ఉదాహరణ?
1) కెందావ - చెందావ 2) స్కూలు - ఇస్కూలు
3) గురించి - గూర్చి 4) పావురం - పారువం

46. తెలివి తక్కువవాడు, చిన్నపిల్ల చేష్టలు చేసేవాడు అని అర్థమిచ్చే పదమేది?
1) బాలిశుడు 2) టక్కరి
3) అవివేకి 4) పాంథుడు

47. 'రక్షాబంధనము' నవల రచయిత?
1) త్రిపురనేని గోపీచంద్
2) శ్రీపాద సుబ్రహ్మణ్యశాస్త్రి
3) విశ్వనాథ సత్యనారాయణ 4) విద్వాన్ విశ్వం

48. విధవ, ముండ అనేవి దేనికి ఉదాహరణలు
1) సభ్యోక్తి 2) మృదూక్తి
3) అర్థగ్రామ్యత 4) అర్థసౌమ్యత

49. సరసపుటలుక అనేది ఏ సంధి?
1) పుంప్వాదేశ, ద్విరుక్తటకారం
2) పుంప్వాదేశ, టుగాగమ
3) ఉత్వసంధి, టుగాగమ 4) పుంప్వాదేశ, నుగాగమ

50. పురుషోత్తముడు ఏ సమాసం?
1) విశేషణపూర్వపదం 2) విశేషణ ఉత్తరపదం
3) ఉపమాన పూర్వపదం 4) ఉపమాన ఉత్తరపదం

51. 'నల్లగలువ' ఏ సంధి?
1) నుగాగమ సంధి 2) సరళాదేశ సంధి
3) గసడదవాదేశ సంధి 4) పుంప్వాదేశ సంధి

52. హారతి, హాజరు, హాయి అనే పదాలు ఏ అన్యదేశ పదాలు?
1) కన్నడం 2) తమిళం
3) మలయాళం 4) ఒరియా

53. తెలుగులో చిత్రకవిత్వానికి ఆద్యుడు?
1) శ్రీశ్రీ 2) తిక్కవరపు పఠాభి
3) శ్రీరంగం నారాయణబాబు
4) నాయని సుబ్బారావు

54. "ఈ జంట నగరాలు - హేమంత శిశిరాలు" అనేది ఎవరి రచన?
1) గంగినేని వేంకటేశ్వరరావు
2) వానమామలై వరదాచార్యులు
3) ఉత్పల సత్యనారాయణ 4) ఇరివెంటి కృష్ణమూర్తి

55. "సిలువెక్కగలిగినవాడే సింహాసనానికి అర్హుడు" అనే సూక్తి చెప్పింది?
1) గుంటూరు శేషేంద్రశర్మ 2) సి.వి. కృష్ణారావు
3) కొత్తపల్లి శ్రీమన్నారాయణ
4) మాచిరాజు దేవీప్రసాద్

56. "కష్టజీవులం మేము, కమ్యూనిష్టులం, ఔనన్నా కాదన్నా అదే ఇష్టం" అన్నది?
1) శివసాగర్ 2) కె.వి. రమణారెడ్డి
3) వరవరరావు 4) సుబ్బారావు పాణిగ్రాహి

57. "దిగంబర కవిత్వంలో కవిత్వం మాత్రం ఎక్కడా లేదు" అని దిగంబర కవిత్వాన్ని విమర్శించింది?
1) రాచమల్లు రామచంద్రారెడ్డి
2) దేవులపల్లి కృష్ణశాస్త్రి 3) అనిశెట్టి సుబ్బారావు
4) అబ్బూరి రామకృష్ణారావు

58. స్త్రీవాద లక్ష్యాలు సంపూర్ణంగా ఉన్న స్త్రీవాద కవితా సంకలనం?
1) బందిపోట్లు 2) నీలి మేఘాలు
3) ముసుగులేసి చూడు 4) గురిచూసి పాడే పాట

59. కిందివాటిలో ఏది ద్విపద ప్రక్రియలో లేదు?
1) వాశిష్ఠ రామాయణం 2) అష్టమహిషీ కళ్యాణం
3) నీలాసుందరి పరిణయం 4) నవనాథ చరిత్ర

స్కూల్ అసిస్టెంట్స్ - తెలుగు

60. యక్షగానాల్లో పాత్రోచిత భాషను ప్రవేశపెట్టింది?
1) కంకంటి పాపరాజు 2) కందుకూరి రుద్రకవి
3) విజయరాఘవుడు 4) శహాజీ

61. హరిబ్రహ్మేశ్వర కవి రాసిన శతకం?
1) పిల్లి శతకం 2) టెంకాయ చిప్ప శతకం
3) చీపురు పుల్ల శతకం 4) వినసకర్ర శతకం

62. చిన్నయసూరి ఏ భాష ప్రయోగానికి అనర్హం అన్నారు?
1) దేశ్య పదాలు 2) తత్సమ పదాలు
3) ప్రాకృత పదాలు 4) గ్రామ్య పదాలు

63. షష్ఠీ సమాసంలో ఉకార, రుకారములకు అచ్చు పర మగునపుడు ఆగమంగా వచ్చే సంధి?
1) నుగాగమం 2) రుగాగమం
3) టుగాగమం 4) యడాగమం

64. ములికి అనే పదంలో ఉపోత్తమేత్తము ఏది?
1) ల్ 2) క్ 3) ఇ 4) ఉ

65. బక్కెట అనే పదాన్ని ఏ ప్రాంతంలో 'చేద' అంటున్నారు?
1) పూర్వ మండలం 2) మధ్య మండలం
3) దక్షిణ మండలం 4) ఉత్తర మండలం

65. "సార్ కోప్పడతారేమో" ఇది ఏ వాక్యం?
1) సంభావనార్థకం 2) విధ్యర్థకం
3) సామర్థ్యార్థకం 4) సందేహార్థకం

66. సరస భావన, చమత్కార ఖేలన, ఇంపూ, కుదింపూ అనేవి ఏ ప్రక్రియ లక్షణాలు?
1) ద్విపద 2) కరపత్రం 3) గజల్ 4) గల్పిక

67. కార్యకారణ సంబంధం ఉన్న వాక్యమేది?
1) ఆయన డాక్టరా? యాక్టరా?
2) అడిగినా నాకు ఇవ్వలేదు
3) అడిగితే లేదనకుండా ఇస్తాడు
4) అడిగి లేదనిపించుకోవడం ఎందుకు?

68. శారద చట్టం మన దేశంలో ఎందుకు తీసుకొచ్చారు?
1) వరకట్న నిర్మూలన
2) బాల్య వివాహాల నిర్మూలన
3) నిరక్షరాస్య నిర్మూలన
4) పేదరిక నిర్మూలన

69. మాత్సర్యం - పదానికి వికృతిని గుర్తించండి.
1) మత్యం 2) మచ్చెం 3) మచ్చ 4) మచ్చర

70. నిర్జితము అంటే అర్థం?
1) వర్షం 2) మేఘం 3) పిడుగు 4) భయం

71. శ్రేష్ఠం, యుక్తం అనేవి ఏ పదానికి నానార్థాలు?
1) భళి 2) లెస్స 3) శెభాష్ 4) తుచ్ఛం

72. సరిత్తు అనే పదానికి పర్యాయ పదాలు?
1) కడలి, అంబుధి 2) పయోధరం, జలధరం
3) నది, వాహిని 4) తటాకం, సరస్సు

73. నన్నయను ప్రథమాచార్యుడనీ, అధర్వుడిని ద్వితీయాచార్యుడని పొగిడినవారు?
1) అహోబల పండితుడు 2) అప్పకవి
3) చిన్నయసూరి
4) బహుజనపల్లి సీతారామాచార్యులు

74. అష్టాదశ వర్ణనలు మొదట ఏ కావ్యంలో కనిపిస్తాయి?
1) మహాభారతం 2) కావ్యాలంకార సంగ్రహం
3) కావ్యాలంకార చూడామణి 4) కుమారసంభవం

75. "కనుగొని కోపవేగమున నిప్పులు కన్నులరాల" ... ఈ పద్య రచయిత?
1) తిక్కన 2) ఎఱన 3) నాచన సోమన 4) పోతన

76. "కవి తార్కిక కేసరి" బిరుదాంకితుడు?
1) తాళ్లపాక చిన్నన్న
2) తాళ్లపాక పెదతిరుమలాచార్యుడు
3) క్షేత్రయ్య 4) సవరం చినానారాయణ కవి

77. "కేవల కల్పనా కథలు కృత్రిమ రత్నము లాద్య సత్కథల" ... పద్య రచయిత?
1) పింగళి సూరన
2) అయ్యలరాజు రామభద్రుడు
3) భట్టుమూర్తి 4) నంది తిమ్మన

78. 'వైజయంతీ విలాసం' అని ఏ కావ్యానికి పేరు?
1) రాధికా స్వాంతనం
2) కృష్ణార్జున సంవాదం
3) యయాతి చరిత్ర
4) విప్రనారాయణ చరిత్ర

79. 'రావణదమ్మీయము' అనే ధ్వర్థి కావ్య రచయిత?
1) కంకంటి పాపరాజు
2) పిండిప్రోలు లక్ష్మణకవి
3) కాకుమాను మూర్తి కవి
4) కళువె వీరరాజు

80. 'ధేను రత్నము' ఇది ఏ సమాసం?
1) షష్ఠీ తత్పురుష 2) విశేషణ పూర్వపద
3) ఉపమాన పూర్వపద 4) ఉపమాన ఉత్తరపద

81. 'అభోజ్యములట' ఇది ఏ సంధి?
1) ఉత్వ సంధి 2) త్రిక సంధి
3) ఇత్వ సంధి 4) యణాదేశ సంధి

82. క్రియా ధాతువుల మీద 'వచ్చు-ఇచ్చు' ప్రత్యయాలు చేరి దేన్ని కలిగిస్తాయి?
1) హేతువును 2) అనుమతిని
3) విధిని 4) సామర్థ్యాన్ని

83. ధర్మార్థ కామ మోక్షేషు వైచక్షణ్యం కళాసుచ .... అనే కావ్య ప్రయోజనాన్ని తెలియజేసింది?
1) జగన్నాథ పండితుడు 2) ఆనందవర్ధనుడు
3) భామహుడు 4) దండి

84. ఉత్పాద్య కావ్యానికి ఉదాహరణ?
1) ఆంధ్రమహాభారతం 2) మనుచరిత్ర
3) భాగవతం 4) కళాపూర్ణోదయం

85. 'ఇష్టార్థ వ్యవచ్ఛిన్నా పదావళీ కావ్యమ్' అని కావ్య నిర్వచనాన్ని పేర్కొన్నది?
1) దండి 2) భామహుడు
3) వామనుడు 4) కుంతకుడు

86. శబ్ద పల్లవానికి ఉదాహరణ?
1) కిందపడు 2) బుద్ధి చెప్పు
3) ఇష్టపడు 4) సంతోషపెట్టు

87. 'విద్యావతి దండకం' ఎవరి రచన?
1) లింగనమఖి కామేశ్వర కవి
2) పుష్పగిరి తిమ్మన
3) గణవరపు వేంకట కవి
4) విజయరాఘవుడు

88. ముద్దు పళని ఎవరి ఆస్థాన కవయిత్రి?
1) ముద్దళగిరి 2) శహాజీ
3) శరభోజి 4) ప్రతాపసింహుడు

89. అల్లసాని వాని యల్లిక జిగిబిగి, ముక్కు తిమ్మనార్యు ముద్దుపలుకు, పాండురంగ విభుని పదగుంఫనము తన కవితా లక్షణాలని పేర్కొన్నది?
1) తెనాలి రామకృష్ణుడు 2) భట్టుమూర్తి
3) కాకమాను మూర్తికవి 4) కృష్ణాధ్వరి

90. "నిధి చాలా సుఖమా! రాముని సన్నిధి చాలా సుఖమా" అని త్యాగయ్య ఏ రాజు ఆహ్వానాన్ని తిరస్కరించాడు?
1) శరభోజి 2) శహాజీ 3) ఏకోజీ ఇ) శివాజీ

91. నాగానందం నాటకంలో ఉత్తమ పాత్రలకు గ్రాంథిక భాషను, హీనపాత్రలకు ప్రాకృత భాషను ఉపయోగించింది ఎవరు??
1) కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రి
2) వేదం వేంకట్రాయశాస్త్రి
3) పానుగంటి లక్ష్మీనరసింహం
4) చిలకమర్తి లక్ష్మీనరసింహం

92. 'అంతరంగ కథనం' - అనేది ఎవరి ఆత్మకథ?
1) బుచ్చిబాబు
2) స్థానం నరసింహారావు
3) కుందుర్తి ఆంజనేయులు
4) అయ్యదేవర కాశేశ్వరరావు

93. 'రైలు తప్పిన పట్టాలు' అనే సంపాదకీయ వ్యాసం రాసింది?
1) నార్ల వెంకటేశ్వరరావు
2) నండూరి రామ్మోహనరావు
3) తాపీ ధర్మారావు
4) విద్వాన్ విశ్వం

94. 'ఇల్లాలి ముచ్చట్లు' అనేది ఎవరి వ్యాస సంకలనం?
1) పురాణం సీత
2) కొలకలూరి ఇనాక్
3) పింగళి లక్ష్మీకాంతం
4) వాకాటి పాండురంగారావు

95. రచనకు, పాఠకుడికి మధ్య వారధిగా నిలిచే ప్రక్రియ?
1) సంపాదకీయం 2) విమర్శ
3) పీఠిక 4) వ్యాసం

96. ధాత్వర్థ వ్యాపారాశ్రయాన్ని ఏమంటారు?
1) కర్త 2) కర్మ 3) క్రియ 4) పురుష

97. సలాం, గులాం అని ఏ మాండలికంలో ఉపయోగిస్తారు?
1) పూర్వ మండలం 2) మధ్య మండలం
3) దక్షిణ మండలం 4) ఉత్తర మండలం

98. సంఖ్యావాచకాల చివర డు, రు, లు ఉంటే వాటి మీద వచ్చే ఔపవిభక్తి ప్రత్యయాలు?
1) ఇ, టి 2) టి, తి
3) టి, ఇంటి 4) తి, ఇంటి

99. కర్మధారయంబు నందు పేర్వాది శబ్దములకు అచ్చు పరమగునపుడు టుగామం...?
1) నిత్యముగానగు 2) విభాషనగు
3) బహుళముగానగు 4) ఆదేశమగు

100. తళుకు + గజ్జెల సంధి చేసేటప్పుడు మధ్యలో వచ్చే వర్ణకం?
1) న్ 2) న 3) ని 4) ను

101. ఉపమాన ఉత్తరపద కర్మధారయ సమాసం కానిది?
1) కరకమలము 2) జుంటితేనె
3) ధేనురత్నము 4) అడుగుదమ్ములు

102. యజ్ఞం పదానికి వికృతి?
1) యాగం 2) ఆజ్ఞ 3) జన్నం 4) జతనం

103. కిసలయం - ఈ పదానికి సమానార్థక పదాలు?
1) లతాంతం, విరి 2) దళం, పత్రం
3) కోపం, ఆగ్రహం 4) చిగురు, పల్లవం

ఏపీ టెట్ కమ్ టీఆర్‌టీ మోడల్ పేపర్

సమయం: 2 గం. 30 ని. | మొత్తం ప్రశ్నలు: 160 | మార్కులు: 80

నిన్నటి తరువాయి

పార్ట్ - 4
కంటెంట్, మెథడాలజీ

104. "భారమైన జడలు కలిగినవాడు" అనే వ్యుత్పత్తి ఉన్న పదాన్ని గుర్తించండి.
1) ధూర్జటి 2) భాస్కరుడు
3) జడనిధి 4) శివుడు

105. కిందివాటిలో బహుళ సంధిని గుర్తించండి.
1) ద్విరుక్తటకారాదేశ సంధి 2) త్రిక సంధి
3) ఆమ్రేడిత సంధి 4) పుంప్వాదేశ సంధి

106. నారాయణ భట్టు, రుద్రమదేవి, మల్లారెడ్డి, కవి సార్వభౌముడు లాంటి నవలలు రాసి, చారిత్రక నవలా పితామహుడిగా పేరుగాంచింది?
1) పిలకా గణపతిశాస్త్రి
2) వట్టికోట ఆళ్వారుస్వామి
3) నోరి నరసింహాశాస్త్రి
4) విశ్వనాథ సత్యనారాయణ

107. అ - య - హ అనే అక్షరాలకు పరస్పరం యతి చెల్లుట...
1) ఎక్కటి యతి 2) ప్రాది యతి
3) వర్గ యతి 4) సరస యతి

108. దోఃకీలిత మణికటక యు
రఃకలితరమాబీరమా
రంజిత సుజనాం... ఇందులోని ప్రాస
1) దుష్కర ప్రాస 2) ధ్వంధ్వ ప్రాస
3) ప్రాది ప్రాస 4) అంత్య ప్రాస

109. వ్యాస వాహిని అనే వ్యాస సంపుటిని రాసింది?
1) కొమర్రాజు లక్ష్మణరావు
2) కోరాడ రామకృష్ణయ్య
3) రాళ్లపల్లి అనంతకృష్ణశర్మ
4) సి. నారాయణరెడ్డి

110. రాజు నాజ్ఞ - తటాకంబు నుదకము - లక్ష్మీవల్ల భుడు అనే సమాసాలు?
1) సిద్ధ సమాసాలు 2) సాధ్య సమాసాలు
3) ఆచ్ఛిక సమాసాలు 4) మిశ్ర సమాసాలు

111. కిందివాటిలో ఏకదేశి సమాసాన్ని గుర్తించండి?
1) అర్ధరాత్రి 2) అనూహ్యం
3) అజ్ఞాని 4) కవిత్రయం

112. "తీర్మానములు గావించి యున్నారు" ఈ వాక్యాన్ని మనం ఎలా మాట్లాడుతాం?
1) తీర్మానాలు చేయుదురు
2) తీర్మానాలు చేస్తారు
3) తీర్మానాలు చేస్తున్నారు
4) తీర్మానాలు చేశారు

113. రుతువుకు సంబంధం ఉన్న పండుగను గుర్తించండి.
1) దసరా 2) సంక్రాంతి
3) ఉగాది 4) వినాయక చవితి

114. నైతిక, సామాజిక విలువలు ఇతివృత్తంగా కలిగిన పాఠమేది?
1) మ్రోగిన గంటలు 2) ఓ కూనలమ్మ
3) మణిపూసలు 4) జారిన గుండె

115. భార్యయేల అనే పదాలు సంధి జరిగినప్పుడు అత్వ సంధిలో ఏ బహుళకార్యం జరిగింది?
1) ప్రవృత్తి 2) అప్రవృత్తి
3) విభాష 4) అన్యత్వం

116. 'కుయ్యో! మొర్రో'యని వారయ్యెడ సుగ్రీవుకడకు నరిగిరి భీతిన్' గీత గీసిన పదాలు?
1) ఉపసర్గలు 2) అముఖ్య కర్మలు
3) విశేషణాలు 4) అవ్యయాలు

117. "ఆధునిక కవిత్వం అర్థం కాలేదంటే ఆధునిక జీవి తమే అర్థం కాలేదు" అన్నది?
1) శ్రీశ్రీ 2) సి. నారాయణరెడ్డి
3) ఆరుద్ర 4) పింగళి లక్ష్మీకాంతం

118. 'చెయ్యెత్తి జైగొట్టు తెలుగోడా, గతమెంతో ఘనకీర్తి గలవాడా' అనే గేయ రచయిత?
1) తుమ్మల సీతారామమూర్తి చౌదరి
2) వేములపల్లి శ్రీకృష్ణ
3) రాయప్రోలు సుబ్బారావు
4) గురజాడ అప్పారావు

119. "కోటి గొంతుల కిన్నెర మీటుకొనుచు, కోటి గుండెల కంజరి కొట్టుకొనుచు" రాసినవారు?
1) విశ్వనాథ సత్యనారాయణ
2) తుమ్మల సీతారామమూర్తి చౌదరి
3) విద్వాన్ విశ్వం 4) శ్రీశ్రీ

120. "కుల మతాల గీసుకున్న గీతల జొచ్చి, పంజరాన కట్టు పడను నేను" అని చెప్పుకున్నది?
1) బసవరాజు అప్పారావు
2) గురజాడ అప్పారావు
3) బాలగంగాధర తిలక్
4) గుర్రం జాషువా

121. "తొలి తారక తేజం, యువ వీరుని తేజం, క్రాంతి కాల జాగృతియై" అని భగత్‌సింగ్ గురించి వర్ణించింది?
1) ఆవంత్స సోమసుందర్
2) బాలగంగాధర తిలక్
3) శ్రీశ్రీ 4) బెల్లంకొండ రామదాసు

122. అసర మల్లినాథ సూరి అని పేరెన్నికగన్నవారు?
1) వేదం వేంకట్రాయశాస్త్రి
2) కాయప్రోలు సుబ్బారావు
3) కందుకూరి వీరేశలింగం
4) కొమర్రాజు లక్ష్మణరావు

123. "వచన రంగంలో ఒక చిన్న కథ తప్ప పంతులు గారు చేయలేని ప్రక్రియ మరేదీ లేదన" కందుకూరి వీరేశలింగంగారిని మెచ్చుకున్నది?
1) శ్రీశ్రీ 2) సి. నారాయణరెడ్డి
3) వేటూరి ప్రభాకరశాస్త్రి
4) దివాకర్ల వేంకటావధాని

124. 'విద్యుత్తులా ఊహించగల మనకు మద్యంలా పారే పాత ఛందస్సు పనికిరాదు' అన్నది?
1) బాలగంగాధర తిలక్
2) దాశరథి కృష్ణమాచార్యులు
3) కుందుర్తి ఆంజనేయులు
4) శ్రీరంగం శ్రీనివాసరావు

125. "అమ్మ ఒక వైపు, దేవతలంతా ఒకవైపు సరితూచ మంటే నేను ఒదిగేను అమ్మవైపు" అని అమ్మ గొప్పతనాన్ని కమ్మగా వర్ణించింది?
1) సి. నారాయణరెడ్డి
2) విశ్వనాథ సత్యనారాయణ
3) గురజాడ అప్పారావు 4) చలం

126. బాణం, గాజుకుండ, దెబ్బ అనే పదాలు ఏ పదానికి నానార్థాలుగా ఉన్నాయి?
1) పరివారం 2) పరిఘము
3) పరిగణన 4) పరిహాసం

127. తక్కువ మాటల్లో పాఠకులను ఆకట్టుకునేలా, ఆలోచించేలా చేయగలగడం ఏ ప్రక్రియ లక్షణం?
1) సంపాదకీయం 2) వార్తా వ్యాఖ్య
3) పీఠిక 4) గల్పిక

128. "శ్రద్ధగా వల్లెవేసి చెప్పండి" ఇది ఏ పురుషలో ఉంది?
1) ప్రథమ పురుష 2) ఉత్తమ పురుష
3) మధ్యమ పురుష 4) ఉభయ పురుష

129. ఆదిమానవుడు ఏ, ఓ అనే ధ్వనులతో సైగలు చేసేవారు. ఆ సంకేతాలే భాషకు మూలమని కొందరు భాషావాదులు వాదించారు. ఆ వాదన?
1) డింగ్ - డాంగ్ వాదం 2) ధాతు జన్యవాదం
3) టట్ - టట్ వాదం 4) ధ్వన్యనుకరణ సిద్ధాంతం

130. నాటకాల్లో స్వగతంలో విషయాన్ని వ్యక్తపరుస్తుంటారు. అలా వ్యక్తం చేయడాన్ని ఏమంటారు?
1) ఢిమము 2) విష్కంభం
3) నాంది 4) ప్రస్తానం

131. "పరభాష ద్వారా బోధన అంటే సోపానాలు లేని సౌధం" లాంటిదని చెప్పినవారు...
1) రవీంద్రనాథ్ ఠాగూర్
2) కొమర్రాజు లక్ష్మణరావు
3) మహాత్మాగాంధీ
4) శ్రీనివాసన్ అయ్యంగార్

స్కూల్ అసిస్టెంట్స్ - తెలుగు

132. ఆంగ్ల పండితులు తెలుగుభాషను "The Italian of the east" అని అభివర్ణించారు. వారు తెలుగుభాషలో ఏ సౌందర్యాన్ని చూసి అలా పొగిడారు.
1) తెలుగు క్రియాంత భాష అని
2) తెలుగు హలంత భాష అని
3) తెలుగు అజంత భాష అని
4) తెలుగు అతి ప్రాచీన భాష అని

133. మాధ్యమిక దశల్లో విద్యార్థుల్లో కలిగించే మాతృభాష బోధనోద్దేశాల్లో ఒకటి...
1) కథలు, పాటలు, మాటల ద్వారా సంభాషణను నేర్పించడం
2) వాచిక చర్య ద్వారా స్పష్టోచ్చారణ, నిర్దుష్ట లేఖనంలో శిక్షణ ఇవ్వడం
3) స్వీయ రచనలను ప్రోత్సహించడం
4) సాహిత్య పఠనాభిలాషను పెంపొందించడం

134. తెలుగు అధికార భాష అమలుకు అనధికార బిల్లు స్థానంలో అధికార బిల్లును ప్రవేశపెట్టిన నాటి విద్యాశాఖ మంత్రి?
1) కాసుబ్రహ్మానందరెడ్డి
2) బూర్గుల రామకృష్ణారావు
3) వావిలాల గోపాలకృష్ణయ్య
4) పి.వి. నరసింహారావు

135. త్రిభాషా సూత్రం లక్ష్యంగా దేశంలో విద్యార్థులు మూడు భాషలు నేర్చుకోవాలి. కానీ హిందీ భాషను వ్యతిరేకిస్తూ నవోదయ పాఠశాలను కూడా తీసుకోని రాష్ట్రమేది?
1) తమిళనాడు 2) హరియాణా
3) కేరళ 4) అసోం

136. 'విజ్ఞాన సముపార్జనకు వ్యావహారిక భాషే ఉత్తమమని చెప్పింది?
1) కొమర్రాజు లక్ష్మణరావు
2) గిడుగు రామమూర్తి పంతులు
3) గురజాడ అప్పారావు
4) కందుకూరి వీరేశలింగం

137. సుదీర్ఘ కాలంలో విద్యాప్రణాళిక మొత్తంపై సాధించాల్సిన ప్రవర్తనా మార్పుల మొత్తాన్ని ఏమంటారు?
1) స్పష్టీకరణాలు 2) లక్ష్యాలు
3) గమ్యాలు 4) మూల్యాంకనాలు

138. ఒక విద్యార్థి నన్నయ 11వ శతాబ్దానికి చెందినవాడని, ఆదికవి, వాగనశాసనుడు అనే బిరుదులున్నాయని, ఆయన రచనలు ఆంధ్రశబ్ద చింతామణి, ఆంధ్రమహాభారతం అని ఉపాధ్యాయుడితో చెబితే, ఆ విద్యార్థికి కలిగిన జ్ఞానం?
1) విషయ జ్ఞానం
2) భాషా జ్ఞానం
3) సాహిత్య జ్ఞానం
4) పై మూడూ సరైనవే

139. లత అనే విద్యార్థి తాను రాసిన వ్యాసంలో పెడవెదిన పెట్టు, భగీరథ ప్రయత్నం లాంటి జాతీయానికి నేటి బాలలే - రేపటి పౌరులు, పోరునష్టం - పొందులాభం అనే లోకోక్తులు ఉపయోగించింది. ఆమెలో ఏ సృష్టీకరణలు పెంపొందాయి?
1) సంస్కృతీ, సంప్రదాయాలు
2) సముచిత మనోవైఖరులు
3) సృజనాత్మకత
4) భాషాభిరుచి

140. మనదేశానికి అనసూయ, సావిత్రి, సీత, సుమతి లాంటి పతివ్రతాశిరోమణుల వల్ల గొప్ప పేరు వచ్చిందని విద్యార్థులు గ్రహించారు. ఇది ఏ సృష్టీకరణను తెలియజేస్తుంది.
1) సముచిత మనోవైఖరులు
2) సంస్కృతీ, సంప్రదాయాలు
3) సృజనాత్మకత
4) రసానుభూతి

141. ఒక యూనిట్‌ను పూర్తిచేసి, మరో యూనిట్‌ను చేపట్టడానికి ముందే వారి ప్రావీణ్యతాస్థాయిని మూల్యాంకనం చేయటానికి ఏది తోడ్పడుతుంది.
1) కనీస అభ్యసన స్థాయి
2) నిరంతర సమగ్ర మూల్యాంకనం
3) నిర్మాణాత్మక మూల్యాంకనం
4) సంగ్రహణాత్మక మూల్యాంకనం

142. లోకాన్ని చూడటానికి కన్ను ఎంత అవసరమో, లోక జ్ఞానాన్ని పొందడానికి అవసరమైన భాషానైపుణ్యం?
1) శ్రవణం 2) భాషణం
3) లేఖనం 4) పఠనం

143. ఒక విద్యార్థి జ్ఞానం అనే పదాన్ని 'గ్యానం'గా ఉచ్చరించాడు. ఇది కింది ఏ దోషం?
1) ధారాళంగా మాట్లాడలేని దోషం
2) వేగోచ్చారణ దోషం
3) ధ్వనులను తారుమారు చేసే దోషం
4) సమస్వరరాహిత్య దోషం

144. Bad spelling is the result of bad hearing అని నొక్కి చెప్పిందెవరు?
1) ఆర్. హెచ్. దవే 2) రైబర్న్
3) బి.ఎన్. ఝా 4) ఫిలిప్స్ టేలర్

145. విద్యార్థి సాధించాల్సిన విద్యా లక్ష్యాలు నెరవేరడానికి పాఠశాల నిర్వహించే కార్యకలాపాల సమూహమే..
1) విద్యా ప్రణాళిక 2) పాఠ్య ప్రణాళిక
3) జాతీయ ప్రణాళిక 4) మౌలిక విద్యా ప్రణాళిక

146. ప్రధాన వాచకం, ఉపవాచకం ద్వారా నేర్చుకున్న వాటిని పునర్బలనం చేకూర్చుకోవడానికి తోడ్పడేది?
1) నిఘంటువులు 2) పరామర్శ గ్రంథాలు
3) కృషి పుస్తకం 4) అధ్యాపక దర్శిని

147. ఒక సంపూర్ణ భావాన్ని కవి రెండు మూడు పద్యాల్లో సమకూర్చి ఉంటే, భాషాబోధకుడు ఆ పద్యాలన్నింటిని ఒక ప్రమాణంగా తీసుకుని అందులోని భావాన్ని స్థూలరూపంలో బోధించే పద్ధతిని ఏమంటారు?
1) ఖండ పద్ధతి 2) పూర్ణ పద్ధతి
3) పఠన పద్ధతి 4) ప్రతిపదార్థ పద్ధతి

148. గద్యం రచించడంలో తమ శిల్ప సౌందర్యాన్ని ప్రదర్శించిన మహారచయితలను గుర్తించండి.
1) కృష్ణమాచార్యులు, అన్నమయ్య
2) కందుకూరి వీరేశలింగం, గిడుగు రామమూర్తి పంతులు
3) చిలకమర్తి లక్ష్మీనరసింహం, చలం
4) పానుగంటి లక్ష్మీనరసింహం, చిన్నయసూరి

ఏపీ టెట్ కమ్ టీఆర్‌టీ మోడల్ పేపర్

సమయం: 2 గం. 30 ని. | **మొత్తం ప్రశ్నలు: 160** | **మార్కులు: 80**

నిన్నటి తరువాయి

149. ప్రాథమిక దశలో విద్యార్థులకు బోధించడానికి సరైన వ్యాకరణ బోధన పద్ధతి ఏది?
1) ప్రాయోగిక వ్యాకరణ బోధన
2) నైమిత్తిక వ్యాకరణ బోధన
3) రూపాత్మక వ్యాకరణ బోధన
4) ఔపన్యాసిక పద్ధతి

150. ఉపవాచక బోధనలో ఉత్తమ పద్ధతి ఏది?
1) పరిశోధన పద్ధతి
2) ఉపన్యాస పద్ధతి
3) పఠన పద్ధతి
4) కథాకథన పద్ధతి

151. భాషా ప్రయోగశాలలో ప్రధానమైన బోధనోపకరణం?
1) రేడియో 2) టెలివిజన్
3) టేప్‌రికార్డర్ 4) కంప్యూటర్

152. విద్యార్థులకు సంబంధించిన విషయాలు, ఉపాధ్యాయులకు సంబంధించిన శిక్షణా కార్యక్రమాలను మన రాష్ట్ర ప్రభుత్వం ఏ ఛానల్‌లో ప్రత్యక్ష ప్రసారం చేస్తోంది?
1) మన టీవి 2) మా టీవి
3) సప్తగిరి 4) దూరదర్శన్-I

153. కింది ఏ పదాలు రాయడంలో, పలకడంలో తేడాలు కనిపిస్తున్నాయి?
1) దుఃఖం, ఫలం 2) కర్తృత్వం, క్ష్యార్థం
3) వస్తాడు, తెస్తాడు 4) బ్రహ్మ, బహ్మి

154. భాషా బోధకుడు విద్యార్థులతో ఎందుకు సహ పాఠ్యకార్యక్రమాలను చేయించాలి?
1) విద్యార్థుల్లో సృజనాత్మక శక్తులను వెలికి తీయడానికి
2) తోటి పిల్లలతో స్నేహంగా మెలగడానికి
3) సమాజంలోని చెడును తుంచి వేయడానికి
4) ఉపాధ్యాయుడి ప్రతిభా పాటవాలను నిరూపించుకోవడానికి

155. సారస్వత సంఘంలో గౌరవాధ్యక్షులుగా ఎవరు ఉంటారు?
1) భాషోపాధ్యాయుడు
2) ప్రధానోపాధ్యాయుడు
3) విద్యార్థుల నాయకుడు
4) పాఠశాలలోని సీనియర్ ఉపాధ్యాయుడు

156. పాఠశాలకు గుండె లాంటిది ఏది?
1) తరగతి గది
2) ప్రధానోపాధ్యాయుల గది
3) గ్రంథాలయం
4) కంప్యూటర్ గది

157. ఒక ఉపాధ్యాయుడు వేమన పద్యంలోని "పురుషులందు పుణ్యపురుషులు వేరయ" అనే పద్యపాదాన్ని బోధించే సందర్భంలో విద్యార్థులకు పురాణ పురుషుల గురించి వివరించారు. ఆయనకు ఈ బోధనలో ఏవి సహాయకారిగా పనిచేశాయి?
1) పరామర్శ గ్రంథాలు
2) మూల గ్రంథాలు
3) తెలుగు వాచకాలు
4) కృషీ పుస్తకం

158. ఒక అంశాన్ని బోధించిన వెంటనే పరీక్షించడానికి అనువైంది, స్వల్ప కాలంలో నిర్వహించడానికి అనుకూలమైంది?
1) నిర్మాణాత్మక మూల్యాంకనం 2) నికష
3) పరిగణనం 4) పరీక్ష

స్కూల్ అసిస్టెంట్స్ - తెలుగు

159. కిందివాటిలో మంచి ప్రశ్నపత్రం లక్షణం కానిది?
1) స్మృతిని పరిశీలించేదిగా ఉండాలి
2) ప్రశ్న స్పష్టంగా, సరైన పదజాలంతో ఉండాలి
3) ఎవరు ఎన్నిసార్లు ప్రశ్నించినా ఒకే మార్కులు రావాలి
4) తెలివి ఉన్నవారిని, వెనుకబడినవారిని గుర్తించేదిగా ఉండాలి.

160. ప్రస్తుతం సంగ్రహణాత్మక మూల్యాంకనం ఎన్ని మార్కులకు నిర్వహిస్తున్నారు?
1) 50 2) 100 3) 80 4) 70

సమాధానాలు

41) 1	65) 4	90) 1	115) 2	140) 2
42) 4	66) 3	91) 2	116) 4	141) 1
43) 4	67) 3	92) 1	117) 1	142) 4
44) 2	68) 2	93) 4	118) 2	143) 3
45) 2	69) 4	94) 1	119) 3	144) 2
46) 1	70) 3	95) 3	120) 4	145) 1
47) 2	71) 2	96) 1	121) 1	146) 3
48) 3	72) 3	97) 4	122) 1	147) 2
49) 2	73) 1	98) 3	123) 4	148) 4
50) 2	74) 4	99) 2	124) 2	149) 1
51) 3	75) 1	100) 4	125) 1	150) 4
52) 1	76) 2	101) 2	126) 2	151) 3
53) 2	77) 3	102) 3	127) 1	152) 1
54) 3	78) 4	103) 4	128) 3	153) 4
55) 3	79) 2	104) 1	129) 3	154) 1
56) 4	80) 4	105) 2	130) 2	155) 2
57) 1	81) 1	106) 3	131) 1	156) 3
58) 2	82) 2	107) 4	132) 3	157) 1
59) 3	83) 3	108) 1	133) 3	158) 2
60) 4	84) 4	109) 4	134) 4	159) 1
61) 3	85) 1	110) 2	135) 1	160) 3.
62) 4	86) 2	111) 1	136) 2	
63) 1	87) 3	112) 4	137) 3	
64) 3	88) 4	113) 3	138) 1	
65) 2	89) 3	114) 2	139) 3	



సాధన, అమలుతోనే మెరుగైన పనితీరు

వృత్తిగత జీవితంలో మెరుగైన పనితీరును ప్రదర్శించడానికి సాధన, అమలు అనే రెండు ప్రక్రియలను నిరంతరం కొనసాగించక తప్పదు. వృత్తిలో ఎదుగుదలకు అవసరమయ్యే కొత్త నైపుణ్యాలను నేర్చుకొని వాటిని సాధన చేయడం ద్వారా తప్పులను సరిదిద్దుకోవడం, ఆ తర్వాత వాటిని దోషరహితంగా అమలు చేయడం ద్వారా సత్ఫలితాలు పొందడాన్ని అలవాటుగా మార్చుకోవాలి.

– ఎడ్వర్డో బ్రిసెనో, గ్రోత్ మైండ్‌సెట్ కోచ్



మీ లక్ష్యాలు స్పష్టంగా ఉన్నాయా?

లక్ష్యాలు స్పష్టంగా ఉండేలా చూసుకోవడం ముఖ్యం. అందుకోసం మీరు ఆ లక్ష్యం ద్వారా ఏం సాధించాలనుకుంటున్నారో, దాన్ని నిర్దేశించుకోవడం వెనుక ఉద్దేశమేంటో వివరంగా కాగితంపై రాయండి. దాన్ని చేరుకోవడానికి మీ సమగ్ర ప్రణాళికను ఆవిష్కరించండి. లక్ష్యసాధన దిశగా మీ పురోగతిని ఎలా కొలుస్తారో పేర్కొనండి. అప్పుడే మీ లక్ష్యం మీకు స్పష్టంగా కనపడుతుంది.

– జాన్ బ్రూసియో, బిజినెస్ కోచ్



ఇలా చేస్తే.. నాయకుడిగా విజయం!

నాయకుడిగా మీరు విజయం సాధించాలంటే..

- వాస్తవాలు ఎంత కఠినంగా ఉన్నా దాచకుండా మాట్లాడేయండి.
- వైఫల్యానికి బాధ్యత తీసుకోండి. విజయాన్ని ఇతరులతో పంచుకోండి.
- అవతలివారికి అర్థంకాని ఎత్తులు వేయండి.
- పూర్తిస్థాయి శక్తిసామర్థ్యాలను ప్రదర్శించేలా మీ బృంద సభ్యులను ప్రోత్సహించండి.
- తాత్కాలిక ప్రయోజనాల కన్నా దీర్ఘకాలిక ఫలితాలకు పెద్దపీట వేయండి.

– శరణ్ శ్రీవత్స, వ్యాపారవేత్త

ఏపీ టెట్ కమ్ టీఆర్‌టీ మోడల్ పేపర్

పార్ట్ - IV
కంటెంట్, మెథడాలజీ

సమయం: 2 : 30 గంటలు | **మొత్తం ప్రశ్నలు: 160** | **మార్కులు: 80**

స్కూల్ అసిస్టెంట్స్ - గణితం

41. 3 : 4 నిష్పత్తికి 4 : 5 విలోమ నిష్పత్తికి బహుళ నిష్పత్తి 45 : x అయితే x విలువ ఎంత?
1) 48 2) 16 3) 36 4) 18

42. 175 మంది పనివారు 36 రోజుల్లో 3150 మీ. పొడవైన కాలువను తవ్వగలరు. అయితే 3900 మీ. పొడవైన కాలువను ఎంతమంది 24 రోజుల్లో తవ్వగలరు?
1) 300 2) 325 3) 450 4) 600

43. ఒక కంపెనీ కిందటి నెల అమ్మకాల మొత్తం ₹ 98,700 అయితే ఈ మొత్తాన్ని 35% పెంచాలనుకుంటే మొత్తం అమ్మకాలు ఎంత?
1) ₹ 1,14,250 2) ₹ 1,63,350
3) ₹ 1,33,245 4) ₹ 1,45,700

44. ఒక కుర్చీని ₹ 350లకు అమ్మితే $12\frac{1}{2}$% నష్టం వస్తుంది. అయితే కొన్నవెల ఎంత?
1) ₹ 390 2) ₹ 300 3) ₹ 280 4) ₹ 400

45. ఒక సెల్‌ఫోన్‌ను ₹ 750లకు అమ్మితే వ్యాపారికి 10% నష్టం వస్తుంది. అయితే 5% లాభం పొందాలంటే అమ్మాల్సిన ధర ఎంత?
1) ₹ 825 2) ₹ 875 3) ₹ 850 4) ₹ 725

46. ఒక తయారీదారుడు రేడియో కొన్న వెల ₹ 1,500. అతడు కొన్న వెలపై 20% అధికంగా ప్రకటన వెల నిర్ణయించాడు. ఆ వస్తువుపై 10% రుసుము ఇస్తే అతడికి వచ్చే లాభశాతం ఎంత?
1) 8% 2) 10% 3) 12% 4) 20%

47. ఏ వడ్డీ రేటున 4 ఏళ్ల కాలంలో మొత్తం అసలులో $\frac{7}{4}$ వ వంతు అవుతుంది?
1) $12\frac{3}{4}$% 2) $18\frac{3}{4}$% 3) $12\frac{1}{2}$% 4) $16\frac{2}{3}$%

48. ఏ చక్రవడ్డీ రేటున ₹ 1,600 లపై 2 సం.లలో ₹ 1, 936 మొత్తం అవుతుంది?
1) $4\frac{1}{6}$% 2) $12\frac{2}{3}$% 3) 25% 4) $12\frac{1}{2}$%

49. అజయ్ ఒక పనిని 12 రోజుల్లో, విజయ్ అదే పనిని 6 రోజుల్లో చేస్తే ఇద్దరూ కలిసి ఆ పని ఎన్ని రోజుల్లో చేస్తారు?
1) 6 2) 4 3) 5 4) 9

50. కిందివాటిలో ఏది సత్యం?
1) 'సున్నా'తో భాగహారం నిర్వచించబడదు
2) ఆకరణీయ సంఖ్యలు వ్యవకలనం దృష్ట్యా స్థిత్యంతర ధర్మాన్ని పాటించవు
3) గుణకార విలోమం వ్యవస్థితంకాని ఆకరణీయ సంఖ్య "0"
4) పైవన్నీ

51. Π విలువను 4 దశాంశ స్థానాల వరకు కనుక్కున్న భారతీయ గణిత శాస్త్రవేత్త?
1) ఆర్యభట్ట 2) భాస్కరాచార్యుడు
3) బ్రహ్మగుప్తుడు 4) మహావీరాచార్యుడు

52. $\frac{-9}{2}, \frac{5}{18}$ ల వ్యుత్క్రమాల లబ్ధానికి $\frac{-4}{5}$ సంకలన విలోమం కలిపితే వచ్చే ఫలితం?
1) 0 2) 1 3) 2 4) 3

53. $0.\overline{54} + 0.\overline{36}$ =
1) $0.\overline{85}$ 2) $0.\overline{90}$ 3) $0.\overline{75}$ 4) $0.\overline{60}$

54. $\frac{\sqrt{3}+\sqrt{2}}{\sqrt{3}-\sqrt{2}} = a + b\sqrt{6}$ అయితే a = ?
1) 3 2) 4 3) 5 4) 2

55. 12, 15, 18 లతో భాగిస్తే ప్రతిసారీ 5 శేషం వచ్చే అయిదంకెల గరిష్ఠ సంఖ్య ఎంత?
1) 99999 2) 99902 3) 99904 4) 99905

56. '6000' లను ఏ కనిష్ఠ సంఖ్యతో భాగిస్తే అది పరిపూర్ణ వర్గం అవుతుంది?
1) 5 2) 10 3) 15 4) 20

57. కిందివాటిలో పైథాగరియన్ త్రికం కానిది ఏది?
1) (3, 4, 5) 2) (5, 12, 13)
3) (7, 24, 25) 4) (8, 9, 10)

58. రెండు ఆసన్న కోణాల మొత్తం 180° అవుతుంది. అలాంటి కోణాల జతను ..... అంటారు.
1) సంపూరకాలు 2) రేఖీయద్వయం
3) పూరక కోణాలు 4) సంయుగ్మ కోణాలు

59. ఇచ్చిన పటంలో బాణం గుర్తు కలిగిన రేఖా ఖండాలు సమాంతరాలైతే x విలువ?



1) 40° 2) 60°
3) 50° 4) 35°

60. త్రిభుజం ABC లో మూడు భుజాల మధ్య బిందువులను కలుపుతూ గీసిన రేఖా ఖండాలు DE, EF, FD అయితే ΔABC వైశాల్యం : ΔDEF వైశాల్యం =
1) 1 : 4 2) 2 : 3 3) 4 : 1 4) 1 : 5

61. ABCD సమాంతర చతుర్భుజంలో రెండు ఆసన్న కోణాలు $\angle A$, $\angle B$ల కోణ సమద్వి ఖండన రేఖలు P వద్ద ఖండించుకుంటే $\angle APB$ ఎంత?
1) 180° 2) 90° 3) 60° 4) 45°

62. ABC లంబకోణ త్రిభుజంలో ఒక వృత్తాన్ని అంతర్లిఖించారు. రెండు భుజాల పొడవులు 6 సెం.మీ., 8 సెం.మీ. అయితే వృత్త వ్యాసార్ధం ఎంత? (సెం.మీ.లలో)
1) 2 2) 3 3) 4 4) 5

63. రెండు సరూప త్రిభుజాల వైశాల్యాలు 81 సెం.మీ.^{2}, 49 సెం.మీ.^{2} పెద్ద త్రిభుజంలో గీసిన లంబం పొడవు 4.5 సెం.మీ. అయితే చిన్న త్రిభుజంలో లంబం పొడవు ఎంత? (సెం.మీ.లలో)
1) 2 2) 2.5 3) 3.5 4) 4

64. రెండు బహుభుజుల భుజాల సంఖ్య నిష్పత్తి 1 : 2, వాటి అంతర కోణాల నిష్పత్తి 2 : 3 అయితే ఆ బహుభుజుల భుజాల సంఖ్య ఎంత?
1) 4, 8 2) 6, 12 3) 5, 10 4) 7, 14

65. ఒక 'సమాంతర చతుర్భుజం' చక్రీయమైతే....
1) చతురస్రం 2) ట్రెపీజియం
3) దీర్ఘచతురస్రం 4) ఏదీకాదు

66. 5 సెం.మీ. వ్యాసార్ధం ఉన్న వృత్తానికి బాహ్య బిందువు నుంచి గీసిన స్పర్శరేఖ పొడవు 12 సెం.మీ. అయితే కేంద్రం నుంచి బాహ్యబిందువుకు ఉన్న దూరం ఎంత? (సెం.మీ.లలో)
1) 7 2) 13 3) 12 4) 15

67. ఒక త్రిభుజ వైశాల్యం, దీర్ఘచతురస్ర వైశాల్యానికి సమానం. దీర్ఘచతురస్రం పొడవు, వెడల్పులు వరుసగా 20 సెం.మీ. 15 సెం.మీ., త్రిభుజ భూమి 30 సెం.మీ. అయితే త్రిభుజ ఎత్తు ఎంత? (సెం.మీ.లలో)
1) 10 2) 12 3) 15 4) 20

68. సమబాహు త్రిభుజ ఎత్తు $8\sqrt{3}$ సెం.మీ. అయితే వైశాల్యం ఎంత? (సెం.మీ.^{2} లలో)
1) $8\sqrt{3}$ 2) $64\sqrt{3}$ 3) $12\sqrt{3}$ 4) $16\sqrt{3}$

69. ఒక రాంబస్ భుజం, కర్ణాలు వరుసగా 5 సెం.మీ., 8 సెం.మీ. అయితే వైశాల్యం ఎంత? (సెం.మీ.^{2} లలో)
1) 24 2) 12 3) 36 4) 18

70. 14 సెం.మీ. వ్యాసార్ధం ఉన్న అర్ధ వృత్తంలో అతి పెద్ద త్రిభుజం ఉంచగలిగిన త్రిభుజం ఆక్రమించని ప్రాంత వైశాల్యం ఎంత? (సెం.మీ.^{2} లలో)
1) 116 2) 115 3) 112 4) 120

71. 108 మి.మీ. ఘనపరిమాణం ఉన్న నీటి ట్యాంకులో నిమిషానికి 60 లీటర్ల చొప్పున నీరు పడుతుంటే, ఆ ట్యాంకు పూర్తిగా నిండటానికి ఎంత కాలం పడుతుంది?
1) 20 గం. 2) 30 గం. 3) 16 గం. 4) 18 గం.

72. ఒక దీర్ఘచతురస్రాకార దళసరి కాగితం 44 సెం.మీ. × 18 సెం.మీ. కొలతలు కలిగి ఉంది. దాన్ని పొడవు వెంబడి మట్టి స్తూపంగా మారిస్తే, స్తూపం సంపూర్ణ తల వైశాల్యం ఎంత?
1) 1200 సెం.మీ.^{2} 2) 1000 సెం.మీ.^{2}
3) 1300 సెం.మీ.^{2} 4) 1100 సెం.మీ.^{2}

73. షాట్‌పుట్‌కి ఉపయోగించే లోహపు గోళం వ్యాసార్ధం 4.9 సెం.మీ. లోహం సాంద్రత 7.8 గ్రా/ ఘనపు సెం.మీ అయితే షాట్‌పుట్ ద్రవ్యరాశి కనుక్కోండి.
1) 3.45 kg 2) 3.85 kg 3) 3.63 kg 4) 3.49 kg

74. ఒక గోళం, స్తూపం, శంకువు ఒకే ఎత్తు, ఒకే వ్యాసార్ధం కలిగి ఉన్నాయి. అయితే వాటి వక్రతల వైశాల్యాల నిష్పత్తి ఎంత?
1) 4 : 4 : $\sqrt{5}$ 2) 4 : $\sqrt{5}$: 4
3) 4 : 3 : $\sqrt{5}$ 4) $\sqrt{5}$: 4 : 4

75. స్తూపాకార బీకరులో కొంతభాగాన్ని నీటితో నింపారు. బీకరు వ్యాసం 7 సెం.మీ. దాంతో 1.4 సెం.మీ. వ్యాసం ఉన్న గోళాకార చలువరాళ్లు ఎన్ని వేస్తే దానిలో నీటి మట్టం 5.6 సెం.మీ. మేరకు పెరుగుతుంది?
1) 60 2) 900 3) 250 4) 150

76. 'అరిథ్‌మెటికా' అనే గ్రంథాన్ని రచించింది?
1) డయోఫాంటస్ 2) హిప్పార్కస్
3) ఆర్కిమెడిస్ 4) సర్ రొనాల్డ్ ఎ ఫిషర్

77. a, b, c లు ధన వాస్తవ సంఖ్యలు, $\frac{a+b-c}{c} = \frac{a-b+c}{b} = \frac{-a+b+c}{c} = 1$
అయితే $\frac{(a+b)(b+c)(c+a)}{abc}$ విలువ =
1) 1 2) 8 3) 16 4) 20

78. $2x^3 + ax^2 + 3x - 5$, $x^3 + x^2 - 4x + a$ బహుపదులను $(x - 2)$ తో భాగిస్తే వచ్చే శేషాలు సమానం అయితే 'a' విలువ?
1) 1 2) $\frac{-12}{7}$ 3) $\frac{-13}{3}$ 4) $\frac{-12}{5}$

79. $2x^2 + Kx + 3 = 0$ వర్గసమీకరణానికి సమాన వాస్తవ మూలాలుంటే K విలువ ఎంత?
1) 2 2) $2\sqrt{6}$ 3) 6 4) 3

80. $5x - 4y + 8 = 0$, $7x + 6y - 9 = 0$ రేఖీయ సమీకరణాల జతలు
1) ఖండన రేఖలు 2) సమాంతర రేఖలు
3) ఏకీభవించే రేఖలు 4) ఏదీకాదు

81. 3 తో భాగించబడే రెండంకెల సంఖ్యలు ఎన్ని?
1) 20 2) 30 3) 40 4) 50

82. 2, 8, 32, ... గుణశ్రేఢిలో ఎన్నో పదం '512' అవుతుంది?
1) 5 వ 2) 6 వ 3) 7 వ 4) 8 వ

83. ఒక గుణశ్రేఢి 8 వ పదం 192, సామాన్య నిష్పత్తి 2 అయితే 12 వ పదం ఎంత?
1) 2064 2) 3625 3) 3072 4) 4312

84. $\begin{bmatrix} 1 & 2 & -1/2 \\ 0 & -1 & 2 \\ -1/2 & 2 & 1 \end{bmatrix}$ మాత్రికా జాడ ఎంత?
1) 0 2) 1 3) 2 4) 3

85. $A = \begin{bmatrix} 3 & -3 & 4 \\ 2 & -3 & 4 \\ 0 & -1 & 1 \end{bmatrix}$ అయితే A^{-1} =
1) A 2) A^2 3) A^3 4) A^4

86. కిందివాటిలో ఏది సత్యం?
1) ఒక యాదృచ్ఛిక ప్రయోగంలో అన్ని పర్యవసానాల మొత్తం సంభావ్యత '1'
2) నిశ్చిత ఘటన సంభావ్యత '1'
3) అసంభవ ఘటన సంభావ్యత '0' 4) పైవన్నీ

87. ఒక సంచిలో ఒకే సైజున్న 5 ఆకుపచ్చ రంగు, 3 నీలం రంగు, 2 ఎరుపు రంగు, 2 పసుపు రంగు గోళీలు ఉన్నాయి. వీటి నుంచి యాదృచ్ఛికంగా గోళీ తీస్తే, అది 'ఆకుపచ్చ రంగు' అయ్యే సంభావ్యత?
1) $\frac{3}{12}$ 2) $\frac{2}{12}$ 3) $\frac{1}{12}$ 4) $\frac{5}{12}$

88. బాగా కలిపిన పేకముక్కల కట్టలో 52 కార్డుల నుంచి ఒక కార్డు తీస్తే అది ఏస్ అయ్యే సంభావ్యత?
1) $\frac{1}{13}$ 2) $\frac{12}{13}$ 3) $\frac{1}{26}$ 4) $\frac{5}{36}$

89. ఓజీవ్ వక్రాలను ఉపయోగించి కనుక్కోగల కేంద్రీయ స్థానపు కొలత?
1) వ్యాప్తి 2) సగటు 3) మధ్యగతం 4) బాహుళకం

90. ఒక దత్తాంశం సగటు '9'. ప్రతి అంశాన్ని 3 తో గుణించి 1 కలిపితే వచ్చిన కొత్త ఫలితానికి సగటు?
1) 27 2) 28 3) 29 4) కనుక్కోలేం

91. 10 అంశాల సగటు 16.3. ఒక అంశం 23 బదులుగా 32 అని తప్పుగా నమోదు చేస్తే, సరైన సగటు?
1) 16.4 2) 17.4 3) 15.4 4) 16.5

92. $\frac{x}{4}, x, \frac{x}{5}, \frac{x}{3}, \frac{x}{2}$ అంశాల మధ్యగతం '5' అయితే x ఎంత?
1) 12 2) 13 3) 14 4) 15

93. వర్గీకృత పౌనఃపున్య విభాజనానికి మధ్యగతం కనుక్కునే సూత్రం?
1) $l + \left(\frac{\frac{n}{2} - c_f}{f}\right) \times h$ 2) $a + \left(\frac{\Sigma f_i u_i}{\Sigma f_i}\right) \times h$
3) $a + \left(\frac{\Sigma f_i d_i}{\Sigma f_i}\right)$ 4) ఏదీకాదు

94. సోపాన చిత్రంలో దీర్ఘచతురస్ర వెడల్పు ..... ను సూచిస్తుంది.
1) పౌనఃపున్యం 2) తరగతి అంతరం
3) మధ్యవిలువ 4) ఏదీకాదు

95. $f(x) = 1 + x + x^2 + ... + x^{100}$ అయితే $f'(x)$=
1) 5000 2) 5500 3) 5050 4) 6050

96. $\frac{\cos x}{\sin x + \cos x}$ యొక్క అవకలజం?
1) $\frac{1}{1 + \sin 2x}$ 2) $\frac{-1}{1 + \sin 2x}$
3) $\frac{1}{1 + \cos 2x}$ 4) $\frac{-1}{1 + \cos 2x}$

97. $\sqrt{82}$ యొక్క ఉజ్జాయింపు విలువ కనుక్కోండి.
1) 9.056 2) 5.075 3) 8.056 4) 7.256

98. $\int \frac{1}{x + x\log x} dx$ =
1) $\log|1 + \log x| + c$ 2) $(1 + \log x) + c$
3) $\log x + c$ 4) $\frac{1}{\log x} + c$

99. $\int \frac{1}{\sqrt{9 - 25x^2}} dx$ =
1) $\frac{1}{5}\sin\left(\frac{5x}{3}\right) + c$ 2) $\frac{1}{5}\sin^{-1}\left(\frac{5x}{3}\right) + c$
3) $\frac{1}{5}\cos^{-1}\left(\frac{5x}{3}\right) + c$ 4) ఏదీకాదు

100. $\int_0^5 (x + 1)\, dx$ =
1) $\frac{25}{2}$ 2) $\frac{35}{4}$ 3) $\frac{35}{2}$ 4) $\frac{25}{4}$

ఏపీ టెట్ కమ్ టీఆర్‌టీ మోడల్ పేపర్

సమయం: 2 గం. 30 ని. | మొత్తం ప్రశ్నలు: 150 | మార్కులు: 80

నిన్నటి పేజీ తరువాయి

101. x అక్షానికి సమాంతరంగా ఉన్న $A(x_1, y_1)$, $B(x_2, y_1)$ బిందువుల మధ్య దూరం?
1) $|y_2 - y_1|$ యూ. 2) $|x_2 - x_1|$ యూ.
3) $|x_2 - y_1|$ యూ. 4) ఏదీకాదు

102. x- అక్షంపై ఉంటూ బిందువులు (2, -5), (-2, 9) లకు సమాన దూరంలో ఉన్న బిందువు ఏది?
1) (-7, 10) 2) (-7, 0) 3) (6, 0) 4) (-5, 0)

103. బిందువులు (3, 0), (-1, 4) లతో ఏర్పడే రేఖాఖండాల మధ్య బిందువును కనుక్కోండి.
1) (7, 3) 2) (3, 5) 3) (2, 1) 4) (1, 2)

104. బిందువు A (-6, 10), B (3, -8) లతో ఏర్పడే రేఖా ఖండాన్ని బిందువు (-4, 6) ఏ నిష్పత్తిలో విభజిస్తుంది?
1) 7 : 2 2) 3 : 7 3) 2 : 7 4) 7 : 3

105. బిందువులు (1, -1), (-4, 6), (-3, -5) శీర్షాలుగా ఉన్న త్రిభుజం వైశాల్యమెంత? (చ.యూ.లలో)
1) 24 2) 16 3) 18 4) 20

106. బిందువులు P(2, 5), Q(x, 3) ల మీదుగా వెళ్లే రేఖావాలు 2 అయితే x విలువ ఎంత?
1) 0 2) 1 3) 2 4) 3

107. (2, 3) బిందువు మీదుగా వెళ్తూ, అంతర ఖండాల మొత్తం సున్నా అయ్యే సరళరేఖా సమీకరణం?
1) x - y + 5 = 0 2) x + y + 1 = 0
3) x + y - 1 = 0 4) x - y + 1 = 0

108. A(6, 3, -4), B(-2, -1, 2) లను కలిపే రేఖాఖండం $\overline{AB}$ మధ్య బిందువుకు (3, -1, 2) బిందువుకు మధ్య ఉన్న దూరం? (యూనిట్లలో)
1) $\sqrt{14}$ 2) $\sqrt{15}$ 3) $\sqrt{18}$ 4) $\sqrt{19}$

109. $\tan A = \frac{3}{4}$, అయితే $\sec A$ =
1) $\frac{5}{3}$ 2) $\frac{5}{7}$ 3) $\frac{5}{4}$ 4) $\frac{4}{5}$

110. 6 సెం.మీ. వ్యాసార్ధం కలిగిన వృత్తంలో ఒక జ్యా కేంద్రం వద్ద 60° కోణం చేస్తుంది. అయితే జ్యా పొడవు ఎంత? (సెం.మీ.లలో)
1) 5 2) 6 3) 7 4) 8

111. $\cos 7A = \sin(A - 6°)$, 7A అల్పకోణం అయితే A విలువ?
1) 15° 2) 18° 3) 12° 4) 19°

112. A, B లు లఘుకోణాలు, $\tan A = \cot B$ అయితే A + B =
1) 90° 2) 180° 3) 60° 4) 45°

113. టవరుతో ఒకే సరళరేఖపై ఉండే 4 మీ., 9 మీ. దూరంలో ఉన్న రెండు బిందువుల నుంచి టవరు కొనను పరిశీలించి చేసే ఊర్ధ్వకోణాలు పూరకాలు అయితే టవరు ఎత్తు ఎంత?
1) 4 మీ. 2) 5 మీ. 3) 6 మీ. 4) 7 మీ.

114. $f(x) = |\sin x|$ యొక్క ఆవర్తనం =
1) 2Π 2) $\frac{\Pi}{2}$ 3) $\frac{\Pi}{3}$ 4) Π

115. $(A+B) = 45°$ అయితే $(\cot A - 1)(\cot B - 1)$ =
1) 1 2) 2 3) 3 4) 4

116. $\sin\left(\cos^{-1}\left(\frac{3}{5}\right) + \cos^{-1}\left(\frac{12}{13}\right)\right)$ విలువ =
1) $\frac{63}{65}$ 2) $\frac{64}{65}$ 3) $\frac{62}{63}$ 4) $\frac{63}{67}$

117. $\cos h^2x - \sin h^2x$ =
1) 0 2) 1 3) 2 4) 3

118. $\bar{a}$, $\bar{b}$ లు పరస్పరం లంబంగా ఉంటే $\bar{a}.\bar{b}$ =
1) 0 2) 1 3) -1 4) 2

119. $3\bar{i} + 4\bar{j}$, $-5\bar{i} + 7\bar{j}$ లు రెండు భుజాలుగా ఉన్న త్రిభుజ వైశాల్యం? (చ.యూ.లలో)
1) 10 2) $\frac{21}{4}$ 3) $\frac{41}{2}$ 4) $\frac{25}{2}$

120. $|\bar{a}| = 13$, $|\bar{b}| = 5$, $\bar{a}.\bar{b} = 60$ అయితే $|\bar{a} \times \bar{b}|$ =
1) 30 2) 26 3) 24 4) 25

121. కొన్ని స్వానుభవ విషయాలు, అనిర్వచిత పదాలు, స్వీకృతాలు, నిరూపితమైన సత్యాలపై ఆధారపడిన హేతువాదం?
1) ఆగమన హేతువాదం 2) నిగమన హేతువాదం
3) ఆగమన - నిగమన హేతువాదం
4) నిగమన - ఆగమన హేతువాదం

122. పైథాగరస్‌కు చెందిన విషయం?
ఎ) ఒక లంబకోణ త్రిభుజంలోని కర్ణంపై వర్గం మిగిలిన రెండు భుజాల వర్గాల మొత్తానికి సమానం అనే సిద్ధాంతం.
బి) 1 నుంచి 2n + 1 వరకు ఉన్న బేసి సంఖ్యల మొత్తం ఎల్లప్పుడూ ఒక కచ్చితమైన వర్గం అవుతుంది.
సి) ఫాదర్ ఆఫ్ జామెట్రీగా గౌరవం పొందారు
డి) సెంటర్ ఆఫ్ గ్రావిటీస్ గ్రంథ రచయిత
1) ఎ, డి 2) ఎ, బి, డి 3) ఎ, బి, సి 4) ఎ, బి

123. విద్యార్థి తరగతి గదిలో నేల చుట్టుకొలత కనుక్కోవడానికి గణిత పరికరాల పెట్టెలోని స్కేలును ఎంపిక చేసుకోవడం ఏ లక్ష్యానికి చెందిన స్పష్టీకరణను తెలుపుతుంది?
1) జ్ఞానం 2) అవగాహన
3) వినియోగం 4) నైపుణ్యం

124. కిందివాటిలో నిగమన పద్ధతికి చెందిన గుణం?
ఎ) సమస్యా సాధనలో వేగాన్ని, నైపుణ్యాన్ని పెంపొందిస్తుంది
బి) సంక్షిప్త పద్ధతి
సి) అభ్యసనకు, పునశ్చరణకు తగిందిడి) అవగాహనకు ఉపయోగపడుతుంది
1) ఎ, బి 2) ఎ, బి, సి
3) ఎ, సి, డి 4) పైవన్నీ

125. సంశ్లేషణ పద్ధతికి చెందిన గుణం?
ఎ) ఎలాంటి సందేహాలకు తావులేదు
బి) ఇది ఒక ఆలోచన ప్రక్రియ
సి) సాధారణ సమస్యలను సాధించడానికి ఉపయోగపడుతుంది
డి) విషయాన్ని సంక్షిప్తంగా, సోపానాల యుక్తంగా చెప్పడంలో నైపుణ్యం అభివృద్ధి చెందుతుంది
1) ఎ, బి 2) సి, డి 3) ఎ, సి 4) బి, డి

126. గణిత ప్రదర్శనలు ఏర్పాటు చేయడం అనేది కిల్ పాట్రిక్ ప్రకారం ఏ ప్రకల్పనను సూచిస్తుంది?
1) నిర్మాణాత్మక 2) ఆనందదాయక
3) ప్రజ్ఞా 4) జీవిత ఉపయోగ

127. కిందివాటిలో బౌద్ధికపరమైన కృత్యం?
1) ఆటలాడటం 2) విశ్లేషించడం
3) స్కేలుతో కొలవడం 4) చదవడం

128. విషయ విశదీకరణం అనే బోధనా సోపానం దేనికి చెందింది?
1) ఉన్ముఖీకరణ వ్యాసక్తులు 2) వికాస వ్యాసక్తులు
3) పర్యవసాన వ్యాసక్తులు 4) పైవేవీ కాదు

129. మన పరీక్షా విధానంలో 15% నుంచి 40% వరకు విషయతంత్ర ప్రశ్నలు ప్రవేశపెట్టాలని సూచించిన కమిషన్?
1) మొదలియార్ కమిషన్ 2) కొఠారి కమిషన్
3) ఈశ్వరీబాయ్ పటేల్ కమిషన్
4) హంటర్ కమిషన్

130. రాధాకృష్ణ అనే ఉపాధ్యాయుడు సౌమ్య అనే విద్యార్థినికి ఒక పరీక్షను 1.8.2018, 10.8.2018, 16.8.2018 న నిర్వహించినప్పుడు వచ్చిన మార్కులు 75, 76, 77 అయితే ఆ పరీక్ష లక్షణం?
1) సప్రమాణత 2) విశ్వసనీయత
3) వస్త్వాశ్రయత 4) విచక్షణా శక్తి

131. బ్లూప్రింట్ రూపకల్పనలో ప్రాధాన్యం ఇవ్వని భారత్వ పట్టిక?
1) లక్ష్యాల భారత్వ పట్టిక
2) విషయ భారత్వ పట్టిక
3) కఠినస్థాయి భారత్వ పట్టిక
4) ప్రశ్నల రకాల భారత్వ పట్టిక

132. నియత వ్యవస్థలో బోధనా కార్యక్రమంలో ముఖ్యంగా ఎదురయ్యే ప్రశ్నల్లో ఒకటి ఏం బోధించాలి? అనే ప్రశ్నకు సమాధానం?
1) బోధనాపద్ధతులు 2) విద్యాప్రణాళిక
3) ఉద్దేశాలు, లక్ష్యాలు, విలువలు 4) పైవన్నీ

133. 'మనిషికి చదవడం, రాయడం రాకపోయినా తన మనుగడ సాగించవచ్చు. కానీ లెక్కలు రానిదే నేటి సమాజంలో జీవించడం కష్టం' - ఇది ఏ విలువను తెలుపుతుంది?
1) ప్రయోజన విలువ 2) క్షమశిక్షణా విలువ
3) సాంస్కృతిక విలువ 4) సమాచార విలువ

స్కూల్ అసిస్టెంట్స్ - గణితం

134. కిందివాటిలో క్రమశిక్షణా విలువను సూచించేది?
ఎ) గణిత అధ్యయనంలో సమస్యా సాధనకు సరైన పద్ధతులను ఎంపిక చేసుకోవడం
బి) స్వేచ్ఛాయుతంగా ఆలోచించడం
సి) సృజనాత్మకత, విశ్లేషణాత్మక నిశిత పరిశీలన, కల్పనాశక్తి లాంటి ఆలోచనా సంబంధమైన నైపుణ్యాలను కలిగి ఉండటం
డి) హేతువాద ఆలోచనలను వినియోగించడం
1) ఎ, సి 2) బి, డి
3) ఎ, సి, డి 4) ఎ, బి, సి, డి

135. కిందివాటిలో ఉన్నతస్థాయిలో ఉన్న గణిత బోధనా ఉద్దేశం కానిది?
1) విశ్లేషణ, తార్కిక, వివేచన శక్తుల లాంటి ఆలోచన శక్తులను అభివృద్ధి పరచడం
2) నిత్యజీవిత సందర్భాల్లో నైపుణ్యాలను, వైఖరులను సఫలవంతంగా ఉపయోగించడం
3) విద్యార్థి నిత్యజీవిత సమస్యలను సాధించడానికి కావాల్సిన ప్రాథమిక గణిత నైపుణ్యాలను పెంపొందించడం
4) గణిత భావనలను సాధారణీకరించే సామర్థ్యం పొందడం

136. కిందివాటిలో అవగాహన లక్ష్యానికి చెందిన స్పష్టీకరణ?
ఎ) దోషాలను గుర్తించి, సరి చేయడం
బి) ఫలితాలను సరి చూడటం
సి) ఫలితాలను అంచనా వేయడం
డి) ఫలితాలను తెలపడం
1) ఎ, బి, సి 2) బి, సి, డి
3) ఎ, సి, డి 4) ఎ, బి, డి

137. 7 వ తరగతి చదివే కృష్ణతేజ అనే విద్యార్థి ఒక దీర్ఘ చతురస్ర వైశాల్య సూత్రాన్ని అతడి సొంత స్థలం వైశాల్యాన్ని కనుక్కోవడానికి ఉపయోగించాడు. ఆ విద్యార్థి సాధించిన లక్ష్యం?
1) జ్ఞానం 2) అవగాహన
3) వినియోగం 4) నైపుణ్యం

138. గణితమంటే "వివిధ వస్తువులను ఒక పేరుతో సూచించే ఒక కళ" అని నిర్వచించింది?
1) బెల్ 2) అరిస్టాటిల్
3) హెన్రీ పాయింకేర్ 4) ఫ్రాన్సిస్ బేకన్

139. కిందివాటిలో సంయోజక భావన కానిది?
1) లంబకోణ సమద్విబాహు త్రిభుజం
2) సమబాహు త్రిభుజం
3) రెండు చదరాలు లేదా రెండు వృత్తాలు
4) ఏదీకాదు

140. విద్యార్థి 5 అంకెల సంఖ్యను రాసి, దాన్ని వాక్య రూపంలో చెప్పడం ఏ విద్యాప్రమాణాన్ని సూచిస్తుంది?
1) వ్యక్తపరచడం 2) సమస్యా సాధన
3) కారణాలు - నిరూపణలు 4) అనుసంధానం

141. ఉపాధ్యాయుడు తన బోధనలో ఉపయోగించిన అభ్యాస కృత్యాల ఎంపిక, అభ్యసనంలో పునర్బలనం, స్వయం భావనాభివృద్ధి అంశాలకు ఉపకరించే మూల్యాంకనం ఏది?
1) రూపణ 2) సంకలన
3) లోపనిర్ధారణ 4) ప్రాగుక్తిక

142. సహజ జ్ఞానవాదం ప్రకారం గణితం అనేది?
ఎ) తర్కంతో సమానం బి) ఒక నిర్మాణాత్మక ప్రక్రియ
సి) తన విశ్వాన్ని తనే నిర్మించుకుంటుంది
డి) గణిత భావనలు మానవుడి ఆలోచనలో లీనమై ఉంటాయి.
1) ఎ, బి, సి 2) ఎ, బి, డి
3) బి, సి, డి 4) ఎ, సి, డి

143. ప్రస్తుతం అమల్లో ఉన్న పాఠ్యపథక నమూనాలో మాదిరి సమస్యలు అనేవి ఏ దశకు చెందుతాయి?
1) ఉన్ముఖీకరణ వ్యాసక్తులు 2) వికాస వ్యాసక్తులు
3) పర్యవసాన వ్యాసక్తులు 4) ఏదీకాదు

144. ట్రెపీజియం లాంటి బహుభుజాల వైశాల్యాలను గ్రాఫ్ కాగితం లేదా గ్రిడ్ కాగితంలో ఉన్న గళ్ల సంఖ్య ఆధారంగా అంచనా వేయగలిగి, సూత్ర సహాయంతో సరిచూడటం ఏ రకమైన విద్యాప్రమాణాన్ని సూచిస్తుంది?
1) సమస్యా సాధన 2) కారణాలు - నిరూపణలు
3) వ్యక్తపరచడం 4) అనుసంధానం

145. హెర్బార్ట్ పాఠ్యపథకం దశల వరుసక్రమం?
1) సన్నాహం, సమర్పణ, సంసర్గం, సాధారణీకరణం, అన్వయం, పునర్విమర్శ
2) అన్వయం, పునర్విమర్శ, సాధారణీకరణం, సంసర్గం సన్నాహం
3) పునర్విమర్శ, అన్వయం, సాధారణీకరణం, సంసర్గం, సమర్పణ, సన్నాహం
4) సమర్పణ, సన్నాహం, సంసర్గం, సాధారణీకరణం, పునర్విమర్శ, అన్వయం

146. KWL చార్టులోని అంశాలకు చెందనిది?
1) What they to known
2) What they want to know
3) What they learned 4) What they can do

147. కిందివాటిలో సత్య ప్రవచనం?
ఎ) పోర్ట్‌ఫోలియో అంటే విద్యార్థి అభ్యసనకు సంబంధించిన ఆధారాలను సేకరించి, తగిన రీతిలో భద్ర పరిచిన రికార్డు
బి) పోర్ట్‌ఫోలియోలో గణిత ప్రయోగశాల పనులు, క్విజ్, క్షేత్ర సందర్శనం నివేదిక, ప్రాజెక్ట్ నివేదిక, వ్యాసాలు, సమస్యలు ఉంటాయి.
సి) విద్యార్థులు వివిధ సందర్భాల్లో ప్రవర్తిస్తున్న తీరు, వివిధ సంఘటనలను రాతపూర్వకంగా వివరించేదే పోర్ట్‌ఫోలియో
డి) పోర్ట్‌ఫోలియో విద్యార్థుల ప్రగతిని తల్లిదండ్రులు, ఉన్నతాధికారులకు తెలపడమే కాకుండా, విద్యార్థుల స్వీయ మూల్యాంకనానికి తోడ్పడుతుంది.
1) ఎ, బి మాత్రమే 2) ఎ, బి, సి మాత్రమే
3) ఎ, బి, డి మాత్రమే 4) ఎ, బి, సి, డి

148. ప్రత్యేక అవసరాలు ఉన్న విద్యార్థుల అభ్యసనను మదింపు చేయడంలోని అంశం కానిది?
ఎ) వీరికి అనుకరణ శక్తి తక్కువ కాబట్టి, పటాలు వేయడం, ఆకారాలు - నమూనాలు చేయడం లాంటి అంశాలు మదింపులో ఉండకూడదు.
బి) జట్టు కృత్యాల్లో పాల్గొన్నప్పటికీ వ్యక్తిగతస్థాయిలోనే మదింపు చేయాలి.
సి) వీరి మదింపులో ఉపాధ్యాయులు, సమ్మిళిత విద్య కౌన్సెలర్లు, విషయ నిపుణులు, తల్లిదండ్రులు భాగస్వాములు కావాలి.
డి) వీరి మదింపులో బహుళైచ్ఛిక ప్రశ్నలు, పూరక ప్రశ్నలకు బదులుగా వ్యాసరూప ప్రశ్నలు ఉపయోగించాలి.
1) ఎ మాత్రమే 2) ఎ, డి మాత్రమే
3) బి, సి, డి మాత్రమే 4) బి, సి మాత్రమే

→

149. అంతర్ దృష్టి, తార్కిక వివేచన, విమర్శనాత్మక దృక్పథం, ఆ స్థాయికి తగిన పరిపక్వత, సమస్యలను సాధించడంలో జ్ఞానాన్ని, వినియోగించే శక్తిని పరీక్షించే అంశాలు పరీక్షాంశాలుగా కలిగిన పరీక్ష?
1) NTS 2) మ్యాథమెటికల్ ఒలింపియాడ్
3) National Mathematics Science Talent Test
4) APAMT పరీక్ష

150. 1 x 8 + 1 = 9, 12 x 8 + 2 = 98, 123 x 8 + 3 = 987 లో ఇమిడి ఉన్నది?
1) సౌష్ఠవం 2) క్రమం 3) నమూనా 4) అనుక్రమం

151. పెగ్ బోర్డుకు సంబంధించి సరైన ప్రవచనం?
ఎ) ఇది ఒక మంచి కృత్యోపకరణం
బి) పునరావృత సంకలనమే గుణకారం, పునరావృత వ్యవకలనమే భాగహారం అని అవగాహనపరచడానికి
సి) జ్యామితీయ ఆకారాలను ఏర్పరచడానికి
డి) జ్యామితీయ ఘనాకారాలను ఏర్పరచడానికి
1) ఎ, బి, సి, డి 2) ఎ, బి, సి
3) బి, సి, డి 4) ఎ, సి, డి

152. ..... విద్యార్థి తన సొంత బాధ్యతపై నిర్వర్తించాల్సింది, ఇది ఒక రకమైన స్వీయ అధ్యయనంగా ఉండి, తరగతి బోధనను తగ్గిస్తుంది.
1) మౌఖిక పని 2) రాత పని
3) ఆవర్తనం 4) నియోజనం

153. బోధన ఉద్దేశంగా మౌలిక ఆలోచన నమోదును పాఠ్యపుస్తకంగా నిర్వచించింది?
1) లాంగ్ 2) హాల్‌క్విస్ట్
3) ఛాంబర్స్ ఇంగ్లిష్ డిక్షనరీ 4) ఎన్‌సీఈఆర్‌టీ

154. కచ్చితమైన స్వభావం అంతుబట్టక విద్యార్థి మానసిక సంసిద్ధతను పరీక్షించే విధంగా ఉండే సమస్యలు?
1) కేచ్ సమస్యలు 2) అవాస్తవిక సమస్యలు
3) పజిల్స్ 4) అభ్యాసానికి తగినవి

155. అభ్యసనంలో సారూప భావనను ప్రవేశపెట్టింది వైగాట్స్కీ. అయితే సారూప అంటే?
1) Z.P.D. 2) Guidance
3) Schemata 4) Instructions

156. 'పదోతరగతి చదివే స్థాయి విద్యార్థి శ్రేఢులకు సంబంధించిన నిజ జీవిత సమస్యలను విశ్లేషణ చేస్తాడు' అనే స్పష్టీకరణ ఏ లక్ష్యానికి చెందింది?
1) జ్ఞానం 2) అవగాహన 3) వినియోగం 4) నైపుణ్యం

157. ప్యానెల్ బోర్డు వల్ల ఉపయోగం?
1) ఒక ఫార్ములాను రాబట్టడంలో సోపానాలను ఒక వరస క్రమంలో ప్రదర్శించడానికి
2) చిత్రాలను ప్రదర్శించడానికి
3) సమాంతర చతుర్భుజ వైశాల్యాన్ని దీర్ఘచతురస్రంతో పోల్చుతూ రాబట్టడానికి
4) పైవన్నీ

158. మందాభ్యాసకుల కోసం చేపట్టదగిన కార్యక్రమం?
ఎ) తరగతిలో 20 - 30 మంది విద్యార్థులు ఉండాలి
బి) గణితాన్ని విద్యార్థుల నిజజీవితానికి అన్వయించాలి
సి) బోధన వీలైనంత వరకు వ్యక్తిగతంగా ఉండాలి
డి) గణితాన్ని మొదటి పీరియడ్‌లో బోధించాలి
1) ఎ, బి 2) ఎ, బి, సి 3) బి, సి, డి 4) పైవన్నీ

159. మంచి యూనిట్ లక్షణం?
ఎ) ప్రత్యక్షమైన, వ్యక్తిపరమైన అనుభవాత్మక కృత్యాల ప్రాతిపదికగా ఉంటుంది
బి) విద్యార్థి జీవిత సంబంధ అన్వయాలు ఉండాలి
సి) అల్ప సామర్థ్యం ఉన్న విద్యార్థులు ఆ యూనిట్ పరిధిని దాటి వెళ్లే అవకాశం ఉండాలి
డి) కృత్యాల శ్రేణి అధికంగా ఉండాలి
1) ఎ, బి, సి 2) బి, సి, డి 3) ఎ, బి, డి 4) పైవన్నీ

160. పాఠ్యబోధన ఆసక్తికరంగా ఉండటానికి ఉపాధ్యాయుడికి ఉపయోగపడేది?
1) వార్షిక పథకం 2) యూనిట్ పథకం
3) పాఠ్య పథకం 4) పైవన్నీ

సమాధానాలు

41) 1	65) 3	89) 3	113) 3	137) 3
42) 2	66) 2	90) 2	114) 4	138) 3
43) 3	67) 4	91) 3	115) 2	139) 3
44) 4	68) 2	92) 4	116) 1	140) 1
45) 2	69) 1	93) 1	117) 2	141) 1
46) 1	70) 3	94) 2	118) 1	142) 3
47) 2	71) 2	95) 3	119) 3	143) 2
48) 1	72) 4	96) 2	120) 4	144) 1
49) 2	73) 2	97) 1	121) 2	145) 1
50) 4	74) 1	98) 1	122) 4	146) 4
51) 1	75) 4	99) 2	123) 4	147) 3
52) 1	76) 1	100) 3	124) 4	148) 4
53) 2	77) 2	101) 2	125) 2	149) 2
54) 3	78) 3	102) 2	126) 2	150) 3
55) 4	79) 2	103) 4	127) 2	151) 2
56) 3	80) 1	104) 3	128) 2	152) 4
57) 4	81) 2	105) 1	129) 1	153) 2
58) 2	82) 1	106) 2	130) 2	154) 1
59) 1	83) 3	107) 4	131) 3	155) 2
60) 3	84) 2	108) 1	132) 2	156) 3
61) 2	85) 3	109) 3	133) 1	157) 4
62) 1	86) 4	110) 2	134) 4	158) 2
63) 3	87) 4	111) 3	135) 3	159) 3
64) 1	88) 1	112) 1	136) 1	160) 3.

భావోద్వేగాల మీద పట్టు పెంచుకుందాం!

కొన్ని సందర్భాల్లో మన భావాలు ఉత్సాహాన్నీ, ఆనందాన్నీ కలిగిస్తాయి. కానీ నిరాశ, ఆందోళన, కోపం వంటివి మాత్రం ప్రతికూలంగా పనిచేస్తాయి. ఈ నేపథ్యంలో థిబాట్ మెరీస్ రాసిన 'మాస్టర్ యువర్ ఇమోషన్స్' పుస్తకం... భావోద్వేగాలను నియంత్రించడంలో, వాటిపై పట్టు సాధించడంలో మార్గదర్శకంగా సహాయపడుతుంది.

పుస్తకం



ఈ పుస్తకం ద్వారా ముఖ్యంగా కళాశాల విద్యార్థులు తమ మనోభావాలనూ, వాటి ప్రభావాన్నీ గుర్తిస్తూ, వాటిని సమర్థంగా ఎలా నియంత్రించాలో నేర్చుకోవచ్చు. దీనిలో ఉండే పాఠాలు మనఃస్థితిని పరిష్కరించుకోవడం కోసం సరళమైన పద్ధతులను అందిస్తాయి.

భావోద్వేగాలు ఎలా ఉంటాయో, అవి జీవితంపై ఏ విధంగా ప్రభావం చూపుతాయో తెలుసుకోవడం చాలా అవసరం. ఈ పుస్తకంలో భావోద్వేగాలను నాలుగు ప్రధాన కేటగిరీలుగా వివరించి, వాటినెలా నిర్వహించాలో సలహాలను ఇస్తారు.

1 ప్రతికూల భావాలు: కోపం, భయం, నిరాశ, అసూయ వంటివి ఉత్సాహాన్ని తగ్గిస్తాయి. రోజువారీ పనులు నెమ్మదిగా పూర్తవడానికి కారణం అవుతాయి.

2 సానుకూల భావాలు: సంతోషం, ప్రేమ, కృతజ్ఞత వంటివి జీవితం మీద సానుకూల ప్రభావం చూపిస్తాయి. ఇవి మనకు శక్తినీ, స్ఫూర్తినీ అందిస్తాయి.

3 తటస్థ భావాలు: ఇవి సానుకూలమూ, ప్రతికూలమూ కాకుండా ఉంటాయి. ఉదాహరణకు- నిరాసక్తత, ప్రశాంతత.

4 మిళిత భావాలు: కొన్ని సందర్భాల్లో మనకు ఒకేచోట సంతోషమూ, ఆందోళనా కలగవచ్చు. ఇలాంటి సందర్భాల్లో మన భావాలను అర్థం చేసుకోవడం కష్టం కావచ్చు.

ఎలా నియంత్రించాలి?

● **ధ్యానం:** ఇది ఉద్వేగాలను నియంత్రించడానికి అద్భుతమైన సాధనం. మనసును ప్రశాంతంగా ఉంచితే ఆలోచనలు క్రమబద్ధంగా మారుతాయి. భావాలు కూడా సానుకూలంగా మారతాయి.

కృతజ్ఞత: కృతజ్ఞత వ్యక్తీకరించడం వల్ల ఆనందం, ప్రశాంతత కలుగుతాయి. రోజూ జీవితంలో ఏదైనా ఒక సానుకూల విషయం కోసం కృతజ్ఞతతో ఉండడం భావోద్వేగాల నియంత్రణలో సహాయపడుతుంది.

● **వ్యాయామం:** శారీరక వ్యాయామం మానసిక ఆరోగ్యం మీద కూడా ప్రభావం చూపుతుంది. ఇది సంతోషకర భావాలను కలిగించడంలో సహాయపడుతుంది.

● **అనుకూల ఆలోచనలు:** ఆశావహంగా ఆలోచించడం ద్వారా భావాలను సానుకూలంగా మార్చుకోవచ్చు. ప్రతికూల ఆలోచనలను తగ్గించుకుని ఆ తరహా భావాల నుంచి బయటపడవచ్చు.

– రహ్మాన్ & సంపత్

No. of Questions: 100 **Max. Marks: 100** **Time: 120 Minutes**

PART- A

1. కష్టమైన పాఠాన్ని క్షుణ్ణంగా తెలుసుకోవ డానికి ఉత్తమమైంది?
1) ఉదయం సమయంలో చదవడం
2) సాధ్యమైనన్ని సార్లు పునరావృతం చేసుకోవడం
3) పాఠంపై బృంద చర్చను ఏర్పాటు చేసుకోవడం
4) పదిసార్లు దాన్ని రాయడం

2. ఎన్.సి.టి.ఇ. దేనికి సంబంధించింది?
1) సాంస్కృతిక, సాంకేతిక విద్య
2) నిర్బంధ విద్య 3) సాంకేతిక విద్య
4) ఉపాధ్యాయ విద్య

3. విద్యాయాత్ర నిర్వహించడంలో ఉద్దేశం...?
1) మిత్రులతో గడపడానికి అవకాశం ఇవ్వడం
2) అమిత ఆనందాన్ని కలగజేయడం
3) మొదటి శ్రేణి అవగాహన కల్పించడం
4) తనను వ్యక్తీకరించుకోవడానికి స్వేచ్ఛనీయడం

4. సరైన దాన్ని గుర్తించండి?
1) ఉపాధ్యాయుడు విద్యార్థులను తన బోధనలో భాగస్వాములను చేయాలి.
2) మధ్యాహ్న భోజనాన్ని విద్యార్థులు తప్పకుండా తినేలా ఉపాధ్యాయుడు ఒత్తిడి చేయాలి.
3) ప్రతిభావంతులైన విద్యార్థులకు ఉపాధ్యాయుడు వదిలివేయాలి.
4) నిబద్ధత లేని విద్యార్థులను ఉపాధ్యా యుడు వదిలివేయాలి.

5. ఆదర్శవంతుడైన ఉపాధ్యాయుడు?
1) నిరంతరం చదువుతుంటాడు
2) విద్యార్థులను ఉత్తేజపరిచి ప్రేరేపిస్తాడు
3) క్రమం తప్పకుండా విద్యార్థులకు బోధిస్తాడు
4) విద్యార్థుల అవసరాలను గమనిస్తాడు

6. కజిరంగా నేషనల్ పార్క్ ఎక్కడ ఉంది?
1) జబల్‌పూర్ 2) జోర్హట్
3) రాజ్‌కోట్ 4) నైనితాల్

7. 1775న సంవత్సరంలో 'టర్టిల్' అనే పేరున్న సైనిక జలాంతర్గామిని కనిపెట్టిన అమెరికా దేశస్థుడు?
1) మైకేల్ ఫారడే 2) జకారియన్ జాక్సన్
3) డేవిడ్ బుష్‌నెల్ 4) సర్ ఫ్రాంక్ విట్టెల్

8. భారతదేశంలో మొట్టమొదటి రైల్వే మార్గం నిర్మించిన సంవత్సరం?
1) 1854 2) 1844
3) 1843 4) 1853

9. 1976లో 42వ సవరణ అనంతరం భారత రాజ్యాంగంలో ప్రాథమిక విధుల సంఖ్య?
1) పన్నెండు 2) పది
3) పదకొండు 4) తొమ్మిది

10. 1953 సెప్టెంబరు 1వ తేదీన ఏర్పడిన ఆంధ్ర రాష్ట్ర రాజధాని?
1) వరంగల్ 2) హైదరాబాద్
3) గుంటూరు 4) కర్నూలు

11. We must__administrative expenses.
Choose the appropriate phrasal verb to fill in the blank.
1) cut in 2) cut off
3) cut down 4) cut out

12. When I arrived in the city, I felt like a___ out of water.
Choose the word that best fits in the blank.
1) snake 2) prawn
3) crab 4) fish

13. People say "The chess master Anandan has lost his memory."
The passive form of the above sentence is
1) People told that the memory had been lost by chess master Anandan.
2) It is said that the chess master Anandan has lost his memory.
3) People said, the chess master Anandan had lost his memory
4) It was told that chess master Anandan has lost his memory.

14. Ramu saw a full-blooded cobra when he was going to college.
Choose the most appropriate meaning of 'full-blooded'.
1) strong 2) intelligent
3) bad 4) fast

15. *The following sentence is divided into four parts and labelled as 'a, b, c and d'.*
Choose the part of the sentence that has an error
Bangladesh has come(a)/into(b)/existence(c)/thirty-six years ago.(d)
1) c 2) d 3) a 4) b

16. కవి సార్వభౌముడు శ్రీనాథుడు విద్వాంసు డిగా ఏ రాజు ఆస్థానంలో పనిచేశాడు?
1) ప్రోలయ వేమారెడ్డి
2) పెదకోమటి వేమారెడ్డి
3) ప్రౌఢదేవరాయలు 4) వీరభద్రారెడ్డి

17. 'మానవుడే నా సందేశం - మనుష్యుడే నా సంగీతం' అని ఎలుగెత్తి చాటిన కవి?
1) డా.సి.నారాయణరెడ్డి
2) సోమ సుందర్
3) శ్రీ శ్రీ 4) ఆరుద్ర

18. స్మిత కాంతి అంటే అర్థం?
1) చంద్రుని కాంతి 2) చిరునవ్వుల కాంతి
3) నక్షత్ర కాంతి 4) సూర్య కాంతి

19. చంద్రుడు, ఇంద్రుడు, ప్రభువు అనే పదాలకు నానార్థం?
1) రాజు 2) మంత్రి
3) దిక్పాలకుడు 4) యముడు

20. గౌరన రచించిన హరిశ్చంద్రోపాఖ్యానం ఏ ప్రక్రియకు చెందింది?
1) శతకం 2) నాటకం
3) కథా కావ్యం 4) ద్విపద

21. అత్యంత పదాన్ని విడదీసి రాస్తే?
1) అత + అంత 2) అత్య + అంత
3) అతి + అంత 4) అతః + అంత

22. స్వభావం చేత ఐశ్వర్యంగలవాడు అనే వ్యుత్పత్తి గల పదం?
1) ఐశ్వర్యం 2) విష్ణువు
3) ఈశ్వరుడు 4) ఇంద్రుడు

23. గరుత్మంతుని తల్లి పేరు?
1) శకుంతల 2) వినత
3) సమత 4) కద్రువ

24. ప్రబంధ పరమేశ్వరుడు, శంభుదానుడు అనే బిరుదులు ఉన్న కవి?
1) నన్నయ 2) తిక్కన
3) పోతన 4) ఎఱన

25. కింది వాటిలో నన్నయ కవితా లక్షణం ఏది?
1) నాటకీయత 2) అక్షరరమ్యత
3) రసాభ్యుచిత బంధం
4) వర్ణనా చాతుర్యం

26. మహాభారతానికి పరిశిష్ట గ్రంథం ఏది?
1) నృసింహపురాణం 2) భగవద్గీత
3) హరి వంశం 4) మహాభాగవతం

27. 'గుఱ్ఱం' నాటికకు మూలం?
1) కాశీమజిలీ కథలు
2) పరమానందయ్య కథలు
3) పంచతంత్ర కథలు
4) జానపద కథలు

28. 'శ్రీదేవి పాఠం చదివింది. శ్రీదేవి నిద్రపో యింది' వీటిని సంశ్లిష్ట వాక్యంగా రాయండి?
1) శ్రీదేవి పాఠం చదవకుండా నిద్రపోయింది
2) శ్రీదేవి పాఠం చదువుతూ నిద్రపోయింది
3) శ్రీదేవి పాఠం చదివి నిద్రపోయింది
4) శ్రీదేవి పాఠం చదవాలని నిద్రపోయింది

29. 'బంగారం' పదానికి ప్రకృతి రూపం?
1) నువర్ణం 2) పుత్తడి
3) శృంగారం 4) భృంగారం

30. కంతోక్తి పదంలో ఉన్న సంధిని గుర్తించండి?
1) జశ్త్వ సంధి 2) గుణ సంధి
3) యణాదేశ సంధి 4) సవర్ణదీర్ఘ సంధి

31. $\frac{3-\sqrt{3}}{5}, \frac{3+\sqrt{3}}{5}$ మూలాలుగా ఉన్న వర్గ బహుపది?
1) $25x^2 - 30x + 6$
2) $25x^2 + 30x - 6$
3) $25x^2 - 30x - 6$
4) $25x^2 + 30x + 6$

32. ఒక దుకాణాదారు ₹80తో కొన్ని పుస్తకాలు కొన్నాడు. ఒక వేళ అదే మొత్తంలో 4 పుస్తకాలు ఎక్కువ కొని ఉంటే ప్రతి పుస్తకం ఖరీదు ₹1 తగ్గుతుంది. అయితే అతడు కొన్న పుస్తకాల సంఖ్య?
1) 20 2) 16 3) 18 4) 22

33. $\sqrt{3}, 3, 3\sqrt{3}$..... గుణశ్రేఢిలో ఎన్నోపదం 729 అవుతుంది?
1) 6 2) 12 3) 9 4) 18

34. O కేంద్రంగా ఉన్న వృత్తానికి AP, AQలు A నుంచి గీసిన స్పర్శరేఖలు, $\angle POQ = 110°$ అయితే $\angle PAQ = ?$
1) 80° 2) 70°
3) 180° 4) 110°

35. ఒక వ్యక్తి 7 మీ. తూర్పునకు, అక్కడి నుంచి 24 మీ. ఉత్తరానికి వెళ్లాడు. అతను బయలు దేరిన స్థానం నుంచి ఉన్న దూరం?
1) 26 మీ. 2) 25 మీ.
3) 16 మీ. 4) 49 మీ.

36. ఒక సర్కస్ టెంట్ 4 మీ. ఎత్తు ఉన్న స్థూపంపై 105 మీ. వ్యాసం, 40 మీ. ఏటవాలు ఎత్తు ఉన్న శంఖం ఆకారంలో ఉంది. ఈ టెంట్ తయారీకి అవసరమయ్యే కాన్వాస్ వైశాల్యం ___ చ.మీ.
1) 7820 2) 7920
3) 9720 4) 2840

37. ఒక చెట్టు నీడ పొడవు, దాని ఎత్తుకు $\frac{1}{\sqrt{3}}$ రెట్టుంటే చెట్టు సూర్యునితో చేసే ఊర్ధ్వ కోణం?
1) 45° 2) 30° 3) 70° 4) 60°

38. ఒక సంచిలో 8 నీలి, 6 తెలుపు, 4 నలుపు బంతులు ఉన్నాయి. సంచి నుంచి ఒక బంతిని తీస్తే అది ఎరుపు బంతి అయ్యే సంభావ్యత?
1) 0 2) $\frac{4}{9}$ 3) $\frac{5}{18}$ 4) $\frac{7}{18}$

39. సంచిత పౌనఃపున్యాలను _____ ను గణించడంలో ఉపయోగిస్తారు?
1) సగటు 2) మధ్యగతం
3) బాహుళకం 4) వ్యాప్తి

40. 3, 3, 4, 5, 3, 5, 6, 3, 7, 9, 11, 7 బాహుళకం?
1) 3 2) 7 3) 6 4) 11

41. నీటి వక్రీభవన గుణకం?
1) 1.33 2) 1.5
3) 1.42 4) 1.36

42. ఇంద్ర ధనుస్సు ఏర్పడటానికి కారణం?
1) కాంతి పరిక్షేపణ
2) కాంతి వక్రీభవనం
3) కాంతి విక్షేపం
4) సంపూర్ణాంతర పరావర్తనం

43. R ఓమ్‌ల నిరోధం ఉన్న తీగను కరిగించి మరల నగం పొడవు ఉండే తీగలా మారిస్తే కొత్త నిరోధం?
1) $\frac{R}{4}$ 2) $\frac{R}{2}$ 3) R 4) 2R

44. కిర్‌ఛాఫ్ రెండో నియమాన్ని ___ అని కూడా అంటారు?
1) ఆవేశ నిత్యత్వ నియమం
2) శక్తి నిత్యత్వ నియమం
3) ద్రవ్యవేగ నిత్యత్వ నియమం
4) కోణీయ ద్రవ్యవేగ నిత్యత్వ నియమం

45. కింది వాటిలో యాంత్రిక శక్తిని విద్యుత్ శక్తిగా మార్చేది ఏది?
1) మోటార్ 2) బ్యాటరీ
3) జనరేటర్ 4) స్విచ్

46. ఇనుము తుప్పు పట్టకుండా ఇనుప వస్తువులపై జింక్‌తో పూతపూసే పద్ధతిని ఏమంటారు?
1) గాల్వనీకరణం 2) జింక్‌పూత
3) క్షయం 4) తుప్పు నివారణ

47. ఒక ద్రావణం ఎరుపు లిట్మస్‌ను నీలిరంగు గా మార్చింది. దాని pH విలువ ఎంత?
1) 1 2) 4 3) 5 4) 10

48. క్వాంటం సిద్ధాంతాన్ని ప్రతిపాదించింది?
1) బోర్ 2) సోమర్‌ఫెల్డ్
3) మాక్స్‌ప్లాంక్ 4) రూథర్‌ఫర్డ్

49. కింది వాటిలో సంవృత రక్త ప్రసరణ చూపే జత ఏది?
1) వానపాము, జలగ
2) మానవుడు, తిమింగలం
3) బొద్దింక, సిల్వర్ ఫిష్
4) టాడ్‌పోల్ లార్వా, చేప

50. దోస, కాకరలాంటి బలహీన కాండాలు ఉన్న మొక్కలు ప్రదర్శించేది?
1) రసాయనానువర్తనం
2) గురుత్వానువర్తనం
3) ఆధారానువర్తనం
4) కాంతి అనువర్తనం

51. కింది వారిలో జర్మనీలో నాజీ పార్టీ నేత ఎవరు?
1) స్టాలిన్ 2) హిట్లర్
3) పుతిన్ 4) కార్ల్ మార్క్స్

52. భారత రాజ్యాంగంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రధానమైందిగా గుర్తింపు పొందిన కేసు ఏది?
1) చంద్రశేఖర్ కేసు
2) సుభాష్ చంద్రబోస్ కేసు
3) కేశవానంద భారతీ కేసు
4) ఏదీకాదు

53. రాష్ట్రపతి పాలన గురించి వివరించే ఆర్టికల్ ఏది?
1) 356 2) 366
3) 376 4) 386

54. అంతర్జాతీయ న్యాయస్థానం ఏ నగరంలో ఉంది?
1) ద హేగ్ 2) న్యూయార్క్
3) జెనీవా 4) పారిస్

55. ప్రచ్ఛన్న యుద్ధం ఏయే దేశాల మధ్య ప్రారంభమైంది?
1) అమెరికా - రష్యా
2) భారత్ - పాకిస్తాన్
3) ఇరాన్ - ఇరాక్ 4) చైనా - జపాన్

56. ఒక ప్రాంతంలో, ఒక నిర్దిష్ట సమయంలోని వాతావరణ పరిస్థితులను ఏమంటారు?
1) వాతావరణం 2) వాయు సమ్మేళనం
3) శీతోష్ణస్థితి 4) ఉష్ణోగ్రత

57. ఏక కాలంలో రెండు కంటే ఎక్కువ పంటలు ఒకే పంట భూమిలో పండించడం:
1) బహుళ పంటలు
2) ఆధునిక వ్యవసాయం
3) శ్వేత విప్లవం 4) హరిత విప్లవం

58. ఒక దేశాభివృద్ధికి కొలబద్ధగా చూపదగిన మెరుగైన అంశం ఏది?
1) తలసరి ఆదాయం
2) స్థూల దేశీయోత్పత్తి
3) మానవ అభివృద్ధి సూచిక
4) అక్షరాస్యత శాతం

59. సహజ వనరులను అందించడంలో పర్యావ రణ సామర్థ్యాన్ని _____ అంటారు.
1) వనరుల సరఫరా విధి
2) శుద్ధి చేసే విధి
3) కాలుష్యం 4) అవపాతం

60. కింది వారిలో అంత్యోదయ కార్డులు ఎవరికి సంబంధించినవి?
1) పేదల్లో అత్యంత పేదలు
2) ధనికులు
3) దారిద్ర్య రేఖకు ఎగువన ఉన్న వ్యక్తులు
4) గ్రామాల్లోని పేదలందరూ

PART- B (సోషల్ స్టడీస్)

(సోషల్ స్టడీస్, మ్యాథమెటిక్స్, ఫిజికల్ సైన్స్, బయో సైన్స్ అభ్యర్థులకు 'పార్ట్-బి'లో 61-100 ప్రశ్నలను ఆయా సబ్జెక్టుల నుంచి ఇస్తారు.)

61. 'మహాభారత పర్వతాలు' హిమాలయా ల్లోని ఏ శ్రేణుల్లో ఉన్నాయి?
1) హిమాద్రి శ్రేణి 2) శివాలిక్ శ్రేణి
3) నిమ్న హిమాలయాలు
4) ఉన్నత హిమాలయాలు

62. భారతదేశ తూర్పు వైపు ఉన్న పీఠభూమి ఏది?
1) ఛోటానాగ్‌పూర్ పీఠభూమి
2) మాల్వా పీఠభూమి
3) భాగేల్‌ఖండ్ పీఠభూమి
4) బుందేల్‌ఖండ్ పీఠభూమి

63. ప్రపంచ అభివృద్ధి నివేదిక - 2012 ప్రకారం తలసరి ఆదాయం ఎన్ని అమెరికన్ డాలర్లు ఉంటే వాటిని 'ధనిక దేశాలు'గా ప్రకటిం చారు?
1) 11,500 2) 12,600
3) 12,850 4) 11,750

64. శిశు మరణాలు ఏ రాష్ట్రంలో తక్కువగా నమోదవుతున్నాయి?
1) పంజాబ్ 2) ఒడిశా
3) బిహార్ 4) హిమాచల్ ప్రదేశ్

65. 2011-12లో వ్యవసాయ రంగంలో ఎంత శాతం మంది ఉపాధి పొందారు?
1) 49% 2) 52%
3) 62% 4) 41%

66. ఉత్పత్తి అయిన అంత్య వస్తువుల, సేవల మార్కెట్ విలువను నమోదు చేసేది?
1) స్థూల జాతీయోత్పత్తి
2) స్థూల దేశీయోత్పత్తి
3) నికర జాతీయోత్పత్తి
4) నికర దేశీయోత్పత్తి

67. 'క్లైమోగ్రాఫ్' వేటిని సూచిస్తుంది?
1) ఒక ప్రదేశం రోజువారి సగటు అత్యధిక ఉష్ణోగ్రతలు, వర్షపాతాలు
2) ఒక ప్రదేశం నెలవారీ సగటు అత్యధిక, అత్యల్ప ఉష్ణోగ్రతలు, వర్షపాతాలు
3) ఒక ప్రదేశ సగటు శీతోష్ణస్థితి నిర్దేశించిన తేదీల్లో ఏ విధంగా ఉందో తెలుపుతుంది
4) ఒక ప్రదేశ సాంవత్సరిక సగటు ఉష్ణోగ్రత, వర్షపాతం, శీతోష్ణస్థితి

68. ప్రభుత్వాల ఖర్చును ఎవరు పర్యవేక్షిస్తారు?
1) రిజర్వ్ బ్యాంక్ చైర్మన్
2) ఆర్థిక సంఘం
3) కంప్ట్రోలర్ అండ్ ఆడిటర్ జనరల్
4) నీతి ఆయోగ్ చైర్మన్

69. కింది వారిలో రాష్ట్రపతి ఎన్నికల్లో ఓటు వేసే అధికారం లేని వారెవరు?
1) ఉపరాష్ట్రపతి 2) ప్రధానమంత్రి
3) లోక్‌సభ స్పీకర్ 4) విధానసభ స్పీకర్

70. కింది వాటిలో బ్రహ్మపుత్ర నదికి ఉపనది?
1) సాంగ్‌పో 2) సియాంగ్
3) దిహాంగ్ 4) దిబాంగ్

71. కృష్ణానది పరీవాహక ప్రాంతం ఏ రాష్ట్రంలో అత్యధికంగా ఉంది?
1) కర్ణాటక 2) ఆంధ్రప్రదేశ్
3) తెలంగాణ 4) మహారాష్ట్ర

72. భారత్‌లో తొలి సంపూర్ణ జనగణన ఏ సంవత్సరంలో జరిగింది?
1) 1872 2) 1881
3) 1901 4) 2001

73. జన గణన - 2011 ప్రకారం దేశ మొత్తం జనాభాలో వ్యవసాయ కూలీలు ఎంత శాతం మంది ఉన్నారు?
1) 29% 2) 30%
3) 31% 4) 32%

74. 'ప్రతి ఒక్కరికి కాలుష్య రహిత నీటిని, గాలిని పొందే హక్కు ఉంది' అని తెలిపే అధికరణ ఏది?
1) 14 2) 15 3) 19 4) 21

75. జాతీయ పోషకాహార సంస్థ ఎక్కడ ఉంది?
1) బెంగళూరు 2) న్యూఢిల్లీ
3) హైదరాబాద్ 4) లక్నో

76. 'భీంబేట్కా గుహలు' ఏ రాష్ట్రంలో ఉన్నాయి?
1) ఉత్తరప్రదేశ్ 2) బీహార్
3) ఉత్తరాఖండ్ 4) మధ్యప్రదేశ్

77. మెట్రోపాలిటన్ నగరంగా పరిగణించాలంటే ఉండాల్సిన కనీస జనాభా?
1) కోటి నుంచి పది కోట్ల వరకు
2) పది కోట్లకు పైగా
3) పది లక్షల నుంచి కోటి మధ్య
4) పది లక్షల లోపు

78. 'హీత్రో విమానాశ్రయం' ఏ నగరంలో ఉంది?
1) సింగపూర్ 2) దుబాయ్
3) బ్యాంకాక్ 4) లండన్

79. పురుషులు వలస వెళ్లడానికి కింది వాటిలో ప్రధాన కారణం ఏది?
1) ఉపాధి 2) వైద్య సౌకర్యాలు
3) వివాహం 4) పైవన్నీ

80. కింది వాటిలో వ్యవస్థీకృత రంగానికి చెందని దృగ్విషయం ఏది?
1) మెరుగైన ఆదాయం
2) కార్మిక చట్టాలు 3) ఉద్యోగ భద్రత
4) అనియత పని గంటలు

81. కాలానుగుణ వలసలకు ప్రధాన కారణం?
1) వాతావరణ అసమతుల్యత
2) నిరక్షరాస్యత, నిరుద్యోగం
3) ప్రాంతాల మధ్య అసమాన అభివృద్ధి
4) పైవన్నీ

82. యూరప్ చరిత్రలో 'ఆధునిక యుగం' ఎప్పుడు ప్రారంభమైంది?
1) క్రీ.శ. 1700 నుంచి
2) క్రీ.శ. 1800 నుంచి
3) క్రీ.శ. 1900 నుంచి
4) క్రీ.శ. 1600 నుంచి

83. గణతంత్ర వ్యవస్థ వర్ధిల్లిన పురాతన నగరం?
1) రోమ్ 2) పారిస్
3) వియన్నా 4) వెనిస్

84. 'ది ప్రైస్ ఆఫ్ ఫేలీ' గ్రంథకర్త ఎవరు?
1) ఎరాస్టస్ 2) ప్లేటో
3) సోక్రటీస్ 4) థామస్ మూర్

85. ఎగురుతున్న పక్షులను సంవత్సరాల తరబడి పరిశీలించి ఎగిరే యంత్రం నమూనాను రూపొందించిన వారెవరు?
1) మైఖెలెంజిలో 2) ఫిలిప్పో బ్రూనెల్లిస్చి
3) లియోనార్డో డావిన్సీ
4) అల్బ్రెక్ట్ డ్యూరర్

86. తొలిసారి వాస్తవ పరిమాణంలో శిల్పాలు చెక్కిన వారెవరు?
1) డొనాటెల్లో 2) వెసాలియస్
3) మైఖెలెంజిలో 4) గుటెన్ బర్గ్

87. 'ప్రిన్సిపియా మాథెమాటికా' రచించినవారు?
1) ఐన్‌స్టీన్ 2) న్యూటన్
3) గ్రెగరీ 4) గెలీలియో

88. ఫ్రెంచ్‌లో 'టెయిల్లే' అంటే?
1) పరోక్ష పన్ను 2) ప్రత్యక్ష పన్ను
3) చర్చి విధించే పన్ను
4) ద్రవ్య కొలమానం

89. 'ద స్పిరిట్ ఆఫ్ లాస్' గ్రంథ రచయిత ఎవరు?
1) జాన్‌లాక్ 2) థామస్ హబ్స్
3) రూసో 4) మాంటెస్క్యూ

90. 'జాకోబిన్ క్లబ్బులు' ఎవరితో ఏర్పడినవి?
1) మితవాద ప్రజాస్వామిక మేధావులతో
2) అతివాద ప్రజాస్వామిక మేధావులతో
3) తీవ్రవాద సామ్యవాదిక మేధావులతో
4) తీవ్రవాద విప్లవకారులతో

91. 'ఇటలీ ఏకీకరణ' ఏ సంవత్సరంలో జరిగింది?
1) 1870 - 71 2) 1872 - 73
3) 1875 4) 1874

92. 'జోల్వెరిన్' అనేది ఒక:
1) రహస్య విప్లవ సంఘం
2) వార్తాపత్రిక 3) సుంకాల సమాఖ్య
4) ప్రభుత్వ వ్యతిరేక సంఘాల కూటమి

93. 'ప్రజల రాజు'గా పేరొందిన వారెవరు?
1) 10వ చార్లెస్ 2) 16వ చార్లెస్
3) లూయీ బ్లాంక్ 4) లూయీ ఫిలిప్

94. 'యంగ్ ఇటలీ' అనే రహస్య సంఘాన్ని ఏర్పాటు చేసినవారు?
1) కౌంట్ కవూర్ 2) బిస్మార్క్
3) మాజినీ 4) గారిబాల్డి

95. 'పారిశ్రామిక విప్లవం' అనే పదాన్ని ఇంగ్లిష్‌లో ఉపయోగించిన తొలి వ్యక్తి?
1) మిషెలెట్ 2) ఎంగెల్స్
3) ఫిషర్ 4) ఆర్నాల్డ్ టోయిన్ బీ

96. 1825లో తొలి రైలు మార్గాన్ని ఏయే పట్టణాలను కలుపుతూ నిర్మించారు?
1) లాంక్‌షైర్ - బర్మింగ్ హాం
2) లివర్‌పూల్ - మాంచెస్టర్
3) స్టాక్టన్ - డార్లింగ్‌టన్
4) లండన్ - లెసిస్టర్ షైర్

97. ఏ దేశం నుంచి జర్మనీ 'లొరైన్' ఇనుప గనులను స్వాధీనం చేసుకుంది?
1) ఫ్రాన్స్ 2) ఇంగ్లండ్
3) ఇటలీ 4) ఆస్ట్రియా

98. జాతీయ ఆహార భద్రత చట్టాన్ని ఏ సంవత్సరంలో రూపొందించారు?
1) 2013 2) 2014
3) 2012 4) 2010

99. ఆహార నిపుణుల సూచన ప్రకారం ప్రతి గ్రామీణుడు ఎన్ని కాలరీల శక్తినిచ్చే ఆహారం తీసుకోవాలి?
1) 2100 2) 2200
3) 2300 4) 2400

100. అంత్యోదయ కార్డు ఉన్న కుటుంబానికి ప్రభుత్వం ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ఎన్ని కిలోల ఆహార ధాన్యాలను అందిస్తోంది?
1) 25 కిలోలు 2) 30 కిలోలు
3) 35 కిలోలు 4) 40 కిలోలు

సమాధానాలు

1) 3	2) 4	3) 3	4) 1	5)
6) 2	7) 3	8) 4	9) 3	10)
11) 3	12) 4	13) 2	14) 1	15)
16) 2	17) 3	18) 2	19) 1	20)
21) 3	22) 3	23) 2	24) 4	25)
26) 3	27) 2	28) 3	29) 4	30)
31) 1	32) 2	33) 2	34) 2	35)
36) 2	37) 4	38) 1	39) 2	40)
41) 1	42) 3	43) 3	44) 2	45)
46) 1	47) 4	48) 3	49) 3	50)
51) 2	52) 3	53) 1	54) 1	55)
56) 1	57) 1	58) 3	59) 1	60)
61) 3	62) 1	63) 2	64) 4	65)
66) 2	67) 2	68) 3	69) 1	70)
71) 1	72) 2	73) 2	74) 4	75)
76) 4	77) 3	78) 4	79) 1	80)
81) 3	82) 2	83) 4	84) 1	85)
86) 1	87) 2	88) 2	89) 4	90)
91) 1	92) 3	93) 4	94) 3	95)
96) 3	97) 1	98) 1	99) 4	100)

ప్రశ్న పత్రం రూపొందించినవారు:
పి.వి. సుబ్బారావు,
వై. వసంరాజు,
బొమ్మనబోయిన శ్రీనివాస్



పశ్చాత్తాపం కన్నా ప్రయత్నించి ఓడటం మేలు

చాలా మంది తమకు ఆసక్తి ఉన్న పనిని మొదలు పెట్టాలన్న కోరిక ఉన్నప్పటికీ, ఓటమి భయంతో సవాళ్లను స్వీకరించడానికి ఇష్టపడరు. దీంతో తమకు సౌకర్యవంతమైన చోటే అనాసక్తిగా పనిచేస్తూ ఉండిపోతారు. దీనివల్ల తమ కలలను సాకారం చేసుకోలేకపోవడమే కాదు, పని చేసిన రంగంలోనూ ఉన్నత స్థాయికి వెళ్లలేరు. దీంతో జీవిత చరమాంకంలో పశ్చాత్తాపానికి గురవుతుంటారు. చేయిదాటి పోయిన తర్వాత పశ్చాత్తాపం చెందేకన్నా ఓటమి ఎదురైనా సరే ప్రయత్నించడంలోనే సంతృప్తి ఉంటుందని గుర్తుంచుకోండి.

– డేవిడ్ లవ్‌జాయ్, పాడ్‌కాస్టర్



మస్క్ నుంచి ఇవి నేర్చుకుందామా!

ఎలాన్ మస్క్ విజయసూత్రాలు:
1.సాహసాలతో సావాసం: వినూత్నంగా ఆలోచించడం, సంప్రదాయాలను సవాల్ చేయడం.
2.అలుపెరగని కృషి: వారానికి 80-100 గంటలు శ్రమించడం, పట్టుదలతో అడ్డంకులను అధిగమించడం.
3.సమర్థ నాయకత్వం: స్పష్టమైన లక్ష్యాలతో జట్టుగా పనిచేస్తే దేన్నైనా సాధించొచ్చన్న విశ్వాసాన్ని బృందంలో నింపడం. 4.వ్యక్తిగత పురోగతి: ఇతరుల అభిప్రాయాలను స్వీకరించడం, ఆశావహదృక్పథాన్ని కొనసాగించడం.

– హర్ష్ గోయెంకా, వ్యాపారవేత్త



పనుల విభజనతో సమయం సద్వినియోగం

రోజూ ఉదయమే పనులను ప్రాధాన్యం ప్రకారం విభజించుకుంటే సమయాన్ని సద్వినియోగం చేసుకోగలం. తక్షణం చేయాల్సిన పనులకు ప్రాముఖ్యత ఇచ్చి వాటిని ముందుగా పూర్తి చేయాలి. ఆ తర్వాత కాస్త నెమ్మదిగా చేసినా పర్వాలేదనే పనులపై దృష్టి పెట్టాలి. మీరే స్వయంగా చేయాల్సిన అవసరం లేని పనులను ఇతరులకు అప్పగించడం ఉత్తమం. దీంతోపాటు మీకు పెద్దగా ఉపయోగపడని పనులను గుర్తించి వాటిని పూర్తిగా వదిలేయడమూ అవసరం.

– బ్రియాన్ ట్రేసీ, మోటివేషనల్ స్పీకర్